ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
హైదరాబాద్
24
బుధవారం 30 ఆగస్టు 2017



మంగళవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 27.1 | కనిష్ఠం 22.1 | వర్షసూచన

నో మెయింటెనెన్స్

దాదాపు 18ఏళ్ల కింద నిర్మించిన 10ఫ్లైఓవర్లు నిర్వహణ లోపంతో సమస్యాత్మకంగా మారుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే వాటి జీవిత కాలం తగ్గి ప్రమాదకరంగా మారవచ్చని నిపుణులు అంటున్నారు. ఫ్లైఓవర్ల నిర్మాణ సమయంలో కాలమ్స్‌పై భారం పడకుండా ఇనుప బేరింగులు ఏర్పాటు చేస్తారు. ఆ బేరింగ్స్‌కు ఆయిలింగ్ చేయాలి. అలా చేయకపోతే వైబ్రేషన్స్ వస్తుంటాయి. మూడేళ్ల కింద డబీర్‌పుర ఫ్లైఓవర్ మరమ్మతు పనులు చేపట్టినట్లే మిగతా వాటిని కూడా పట్టించుకోవాలి.

సెంటర్‌స్ప్రెడ్‌లో

తెలుగుతల్లి ఫ్లైఓవర్ రోడ్డు

మహిళా సీఐకి ఫోన్ వేధింపులు

దక్షిణ మండలం పరిధిలో పనిచేసే ఓ లేడీ ఇన్‌స్పెక్టర్‌కు రెండు రోజులుగా వస్తున్న ఫోన్ కాల్స్ ఆమెను అమితమైన ఆవేదనకు గురిచేశాయి. అశ్లీల భాషలో వస్తున్న ఈ ఫోన్స్ రౌడీ సైకో పని అని పోలీసులు భావిస్తున్నారు.

- అర్ధరాత్రి దాటాక అసభ్య కాల్స్
- మధ్యప్రదేశ్ నుంచి వస్తున్నట్లు గుర్తించిన పోలీసులు
- వాట్సప్, ఇంటర్నెట్, ప్రీపెయిడ్ నెంబర్లతో కాల్స్
- కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు
- నిర్భయ చట్టం కింద కేసు

వివరాలు 9

ఓ ఎగ్జిబిషన్‌ని ప్రారంభించిన హీరోయిన్ అతిథి

ఇక 'స్వచ్ఛ పఖ్వాడ'

- ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత

వివరాలు 3

శాడిస్ట్

- అనుమానంతో భార్యకు వైద్య పరీక్షలు

వివరాలు 11

హామ్స్‌టెక్ ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్ ఫ్రెషర్స్ డే వేడుకల్లో ఓ విద్యార్థిని..

ఆపరేషన్ హైవే

కేవలం 2,800 కోసం..
మొదటిసారి గంజాయి రవాణా చేసి ఇద్దరు జైలు పాలయ్యారు. ఇలా పోలీసులకు దొరికేది, కేసుల్లో చిక్కుకునేది పేదలే, పాత్రధారులే..! సూత్రధారి ఎప్పుడూ దొరకడు.

రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో పండించిన గంజాయిని నగరానికి చేర్చేందుకు స్మగ్లర్లు ఎంచుకున్న ప్రధాన మార్గాల్లో విజయవాడ హైవే ఒకటి. మళ్లీ ఇక్కడి నుంచి సిటీలో వివిధ ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. గంజాయిని పండించే వారికి స్మగ్లర్లు అడ్వాన్స్‌గా డబ్బులు చెల్లించి మరీ దందా నడిపిస్తున్నారు.

- స్మగ్లర్ల మనుషులు ప్రయివేటు వాహనాలలో గంజాయిని రవాణా చేస్తారు
- ముఠా నాయకుడు బస్‌లోనే ప్రయాణం
- సరుకు పట్టుబడ్డా.. లీడర్ పేరును బయటకు రానివ్వరు
- వాహనాలలో మహిళలను కూర్చోబెడతారు
- 2016లో పోలీసులు 20క్వింటాళ్ల సరుకును అబ్దుల్లాపూర్‌మెట్ దగ్గర పట్టుకున్నారు. అతిపెద్ద 'క్యాచ్' అది
- హైవే చుట్టుపక్కల కాలేజీలకు విచ్చల విడిగా సరఫరా.

వివరాలు 4

గంజాయి రాకెట్

3

అత్యాచార బాధితులకు కలెక్టర్ అండ..

- ప్రభుత్వ సాయంపై ఆరా
- ఫైళ్ల దుమ్ము దులుపుతున్న అధికారులు
- అత్యాచార కేసులను సీరియస్‌గా తీసుకోవాలని పోలీసులకు సూచన

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): అత్యాచార బాధితులకు కొండంత అండగా నిలుస్తోంది కలెక్టరమ్మ. దీంతో ఇప్పటి వరకు అత్యాచార బాధితుల సాయంపై ఊసేత్తని అధికారులు ఫైళ్ల దుమ్ము దులుపుతున్నారు.

కలెక్టర్ యోగితా రాణా

బాధితులకు ప్రభుత్వం తరపున అందించే సాయంపై కలెక్టర్ యోగితా రాణా దృష్టి సారించారు. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను ఆరా తీశారు. హైదరాబాద్‌లో ఇప్పటి వరకు 98మంది బాధితులు తమకు ఆర్థిక సాయం అందించాలని దరఖాస్తు చేసుకోగా కేవలం 42మందికి విడతల వారీగా సాయం అందుతోంది. ఇది కూడా ఆలస్యంగా అందుతుండడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరితగతిన సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేసు నమోదు చేయడంలో ఆలస్యం జరగకూడదని పోలీసు ఉన్నతాధికారులతో జరిగిన సమావేశంలో ఆమె పేర్కొన్నారు. త్వరితగతిన విచారణ జరిగేలా.. అన్ని విధాలుగా బాధితులకు అండగా ఉండేలా పనిచేయాలని కోరారు.

బాధితులకు బాసటగా.!

అత్యాచార బాధితులకు అండగా ఉండేందుకు వారిలో ధైర్యం నింపేందుకు ప్రభుత్వం భరోసా కేంద్రం ఏర్పాటు చేసింది. అత్యాచార బాధితులు సమాజంలో గర్వంగా బతికేలా కార్యక్రమాలు ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేస్తోంది. ఆర్థిక సాయం కింద బాధితురాలికి లక్ష రూపాయలు అందించాలని పేర్కొంది. కాగా బాధితులకు సరైన సాయం అందడం లేదు. ఈ పరిస్థితిని ఆరా తీసిన కలెక్టర్ వారికి త్వరితగతిన ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

సాయం అందించడం ఇలా...

- బాధితురాలు తనపై అత్యాచారం జరిగిందని పోలీసు స్టేషన్‌కు వస్తే వెంటనే కేసు నమోదు చేయాలి. ఆమెతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి. కించపరిచే మాటలు ఎట్టి పరిస్థితుల్లో మాట్లాడకూడదు. వివరాలు గోప్యంగా ఉంచాలి. ఆమెను భరోసా సెంటర్‌కు తరలించి కౌన్సెలింగ్ ఇప్పించాలి. అంతేకాదు ఆమె ధైర్యంగా బతికేలా ప్రభుత్వం తరపున అందే సాయం గురించి తెలియజేయాలి.
- కలెక్టరేట్‌లో దరఖాస్తు చేసుకున్నాక అధికారులు వారికి సహాయం తొందరగా అందేలా చర్యలు తీసుకోవాలి. వారికి అండగా నిలబడాలి. ఎఫ్ఐఆర్ నమోదైన కొద్ది రోజుల్లోనే ఆమెకు మొదటి విడత కింద 25వేల రూపాయలు అందించాలి.
- మెడికల్ రిపోర్టు వచ్చాక, చార్జిషీట్ నమోదు అనంతరం రెండో విడత కింద మరో 25వేల రూపాయలు అందించాలి.
- నేరం రుజువయ్యాక మిగిలిన యాభై వేల రూపాయలు బాధితురాలికి అందించాలి. ఇలా లక్ష రూపాయలు ఆమెకు చేరాలి. అవసరమైతే ఆమెకు ఉపాధి చూపించాలి.

నకిలీ బాబా మసాజ్ వైద్యం!

- కొబ్బరినూనె, విటమిన్ ట్యాబ్లెట్స్‌తో బురిడీ
- మగపిల్లాడి కోసం కోడలిపై అత్తామామల వేధింపులు
- ఆడపిల్ల పుట్టడంతో విడాకులిచ్చేందుకు భర్త సిద్ధం
- ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

చార్మినార్ : కొత్తగా పెళ్లయిన యువతి ఎన్నో ఆశలతో అత్తవారింటికి చేరింది. భర్త దుబాయ్‌లో ఉద్యోగం చేస్తుండడంతో మురిసిపోయింది. తల్లిని కాబోతున్నట్లు తెలియగానే పరవశించింది. మగపిల్లాడు పుట్టాలంటూ అత్తింటి వారి ఆదేశాలతో కుంగిపోయింది. నకిలీబాబాతో దువా చేస్తూ.. నరకాన్ని చవిచూపుతుంటే భరించలేకపోయింది. అన్నీ పంటిబిగువున దిగమింగింది. ఆడపిల్ల పుట్టిందని సాకుతో విడాకులకు సిద్ధమైన భర్త ప్రవర్తను తట్టుకోలేక పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదుచేసిన పోలీసులు బురిడీబాబాతో సహా అత్త, మామలను అరెస్ట్ చేశారు. మంగళవారం సాయంత్రం దక్షిణ మండలం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అడిషనల్ డీసీపీ బాబురావు, చార్మినార్ ఏసీపీ అశోక్ చక్రవర్తి, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి డీసీపీ వి.సత్యనారాయణ వివరాలు వెల్లడించారు.

ఆవిరైన ఆనందం..

నాంపల్లికి చెందిన మహ్మద్ ముజఫర్ హుస్సేన్ కూతురు హబీబ ఫాతిమా(19)కు మొగల్‌పురా నివాసి మహ్మద్ సాధిక్ కుమారుడు మహ్మద్ మన్సూర్ అలియాస్ సైఫ్‌తో గతేడాది ఆగస్టులో వివాహమైంది. అల్లుడు గల్ఫ్ అబుదాబిలో ఉద్యోగం చేస్తున్నాడనే ఉద్దేశంతో రూ.5లక్షల నగదు, 10తులాల బంగారం, 25 తులాల వెండి ఇచ్చి వైభవంగా పెళ్లి జరిపించారు. వివాహతంతు ముగిశాక హబీబా ఫాతిమా అత్తింటికి చేరింది. నెలరోజుల తరువాత భర్త మన్సూర్ ఉద్యోగ రీత్యా గల్ఫ్ వెళ్లిపోయాడు. అదే సమయంలో ఆమె గర్భవతి అని తెలియగానే ఆనందంతో మురిసిపోయింది. అత్తామామలు మహ్మద్ సాధిక్, సమీన సుల్తానా మాత్రం తమకు వారసుడే కావాలంటూ ఒత్తిడి తెచ్చారు. ఆడపిల్ల పుడితే పుట్టింటికి చేరడమేనంటూ వేధింపులు షురూ చేశారు. 2016 అక్టోబర్‌లో తమకు తెలిసిన బాబా షేక్ అబ్దుల్ రహీం అలియాస్ భైమియా(68) వద్దకు కోడలును తీసుకెళ్లారు.

బాబా వికృత చేష్టలు

తాను చెప్పినట్లు చేస్తే మగపిల్లవాడే పుడతాడంటూ బురిడీబాబా అత్తామామలను నమ్మించాడు. తాను చెప్పే వాటిలో దేన్ని ఆచరించకపోయినా వికటిస్తుందంటూ ముందుగానే హెచ్చరించాడు. వైద్యం ప్రారంభించేందుకు ముందుగానే రూ.20వేలు వసూలు చేశాడు. నకిలీ బాబా ఇదే అదునుగా వంకర బుద్ధి ప్రదర్శించాడు. హబీబ్‌ఫాతిమాకు శరీరంపై వివిధ భాగాలను తాకుతూ వికృత చేష్టలు చేశాడు. కొబ్బరి నూనెతో ఆమె పొట్టభాగంతో పాటు మిగిలిన శరీరభాగాల్లోనూ మర్ధన చేస్తూ ఏవో మంత్రాలు వల్లె వేసేవాడు. అతడి ప్రవర్తన ఇబ్బందిగా ఉందంటూ ఆమె అత్తామామలకు చెప్పింది. కానీ.. అబ్బాయి కావాలంటే అన్నీ భరించాల్సిందేనంటూ ఒత్తిడి తెచ్చారు. భర్తకు మొరపెట్టుకున్నా అంతే. ఈ నేపథ్యంలోనే ఫాతిమా అక్టోబర్ 31న అబూదాబిలోని భర్త వద్దకు వెళ్లింది. మగపిల్లాడి కోసం అత్తామామలు, బాబాతో తాను అనుభవిస్తున్న బాధను భర్తతో పంచుకుంది. వికృతాలకు భర్త అడ్డుకట్ట వేస్తాడని భావించిన ఆమెకు నిరాశే ఎదురైంది. అతడు కూడా తన తల్లిదండ్రులనే సమర్థించాడు. వారు చెప్పినట్లుగానే బాబా వద్దకెళ్లాలంటూ హుకుం జారీచేశాడు. 2017 జనవరిలో ఆమె నగరానికి తిరిగి వచ్చింది. కోడలు ఇంటికి రాగానే అత్తామామలు మళ్లీ బాబా వద్దకు తీసుకెళ్లారు. ఫిబ్రవరిలో ఆడపడుచు వసీమా తన అన్నకు స్టైల్‌గా ఉండటం ఇష్టమంటూ ఫాతిమా తలవెంట్రుకలు కత్తిరించింది. డెలివరీకి 10రోజుల ముందు ఆమె పుట్టింటికి చేరింది. 2017 మే 15న నాంపల్లిలోని ప్రైవేటు నర్సింగ్ హోమ్‌లో ఫాతిమా ఆడశిశువుకు జన్మనిచ్చింది.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ, బురిడీ బాబా(ఇన్‌సెట్‌లో)

ఆడపిల్ల పుట్టినందుకు జరిమానా...

ఆడపిల్ల పుట్టినప్పటి నుంచి అత్తామామలు, ఆడపడుచుల వేధింపులు మరింత పెరిగాయి. బాబా చెప్పినట్లు చేయకపోవడం వల్లనే అమ్మాయి పుట్టిందంటూ సూటిపోటిమాటలతో హింసించసాగారు. దానికి పరిహారంగా పుట్టింటి నుంచి రూ.10లక్షలు అదనంగా కట్నం తీసుకురావాలంటూ అత్తింటి కుటుంబ సభ్యులు అల్టిమేటం జారీచేశారు. గడువులోగా డబ్బులివ్వకపోతే విడాకులు తప్పవంటూ భర్త హెచ్చరించాడు. ఫాతిమా తల్లిదండ్రులు వియ్యంకులతో సంప్రదించడానికి ప్రయత్నించినా వారు మాట్లాడేందుకు నిరాకరించారు. 28-6-2017న ముస్లిం పర్సనల్ లా చట్టం ప్రకారం తలాఖ్ ఎ బయిన్ కింద అడ్వకేట్ ద్వారా విడాకులు పంపించారు. దీంతో తాను బాబా వికృత చేష్టలను ఎదిరించినందుకు ఆడపిల్ల పుట్టిందని, విడాకులు ఇచ్చారని అదనపు కట్నం డిమాండ్ చేశారని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జూలై 19న హబీబా ఫాతిమా చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మంగళవారం నకిలీ బాబా షేక్ అబ్దుల్ రహీం అలియాస్ భైమియా(68), అత్తామామలు సమీనా సుల్తాన, మహ్మద్ సాధిక్, తలవెంట్రుకలు కత్తిరించిన సబాపై నిర్భయ, వరకట్నం కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు డీసీపీ తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ఆడపిల్ల, మగ పిల్లాడు పుట్టడం దేవుడి చేతిలో ఉంటుందని బాధితురాలు హబీబాఫాతిమా వాపోయింది. ఆడపిల్ల పుట్టిందని నకిలీ బాబా వికృత చేష్టలను ఎదిరించినందుకే తనకు విడాకులు ఇచ్చారని వివరించింది. ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని ఆమె కోరింది. మగపిల్లల్ని పుట్టిస్తామంటూ డబ్బులు వసూలుచేసే మాయ బాబాలను నమ్మవద్దని సూచించింది.

\- బాధితురాలు హబీబాఫాతిమా

బహిరంగ ప్రకటన

ICICI Bank
ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి తమచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగిచెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. రుణవసతి క్రింద తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణ గ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో **సెప్టెంబర్ 08, 2017**న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము వేలము నిర్వహించుచున్నాము. ఒక వేళ ఈ వేలములో అత్యధిక మొత్తము పొందినచో సదరు మొత్తం సంబంధిత రుణగ్రహీతకు వాపస్ చేయబడును మరియు వేలం తరువాత మొత్తము తక్కువైనచో తగిన చట్టబద్ధ ప్రొసీడింగ్స్ ద్వారా రుణగ్రహీత నుండి మిగులు మొత్తము వసూలు చేయబడును. ముందస్తు సమాచారం లేకుండా వేలము నుండి దిగువ ఖాతాలలో దేనినైనను తొలగించు అధికారం ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది. తదుపరి ఎట్టి ముందస్తు నోటీసు ఇవ్వకనే వేలము తేదీని మార్చు హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు : గోదావరిఖని	
068205004024	అర్కుటి రాజమల్లు
068205005419	శ్రీనివాస్ లింగం
068205005360	బత్తుల సదానందం
068205005815	చొప్పరి ప్రమీల
శాఖ పేరు : హుజూరాబాద్, తెలంగాణ	
362905000022	సయ్యద్ సలీమ్
362905000700	ఎల్కటూరి శేఖర్
శాఖ పేరు : హైదరాబాద్-ఈస్ట్‌మారేడ్‌పల్లి	
111805000343	మహమ్మద్ అస్లాం
శాఖ పేరు : హైదరాబాద్-జూబ్లీహిల్స్	
007605004417	K రామ్‌చందర్
శాఖ పేరు : హైదరాబాద్-ఖైరతాబాద్	
000805016444	శ్రీధర్ రావు పాపరాజు
శాఖ పేరు : హైదరాబాద్-మలక్‌పేట	
059605000930	మహేశ్ మహంకాళి
శాఖ పేరు : హైదరాబాద్-ఎంజి రోడ్	
112105000584	శాంతి ప్రసాద్ S
శాఖ పేరు : హైదరాబాద్-నల్లకుంట	
037005005918	M R K Ch మనోహర్
037005006103	పోలు శేఖర్
శాఖ పేరు : హైదరాబాద్-సంజీవరెడ్డి నగర్	

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
007505013000	హరిచందన్ వాసు నన్నూరి
007505013120	సంధ్య పొట్లూరి
007505013393	రాజ శేఖర్ K
శాఖ పేరు : హైదరాబాద్-శ్రీనగర్ కాలనీ	
068005001706	రామకృష్ణ ప్రసాద్
శాఖ పేరు : హైదరాబాద్-జగిత్యాల	
280805000816	గొల్లపల్లి మల్లేశం
280805001759, 280805001760	కొప్పర్తి స్వామి
280805001829	మజీద్ మహమ్మద్
280805000052	తునికి రమణ
280805000736	శ్యాంసుందర్ T
280805000754	మామిడిపల్లి రవి
280805001802	[illegible]
280805001827	బండి మానస
శాఖ పేరు : పెద్దపల్లి	
068305009488	నెల్లూరి రాజేందర్
068305012122	రమేష్ పోచంపల్లి
068305012038	అడువల రమేష్
068305009268	గొట్టాల స్వామి
068305009549	అనకొండ తిరుపతి
068305004031	చొప్పరి శ్రీనివాస
068305005831	అప్పని తిరుపతి
068305009153	బండి సురేష్
068305010814, 068305010815	బిర్రు రాజేందర్

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
068305005247	కందుల కుమార్
068305006384	జంగా సతీష్
068305009426	గొస్కుల చిన్న లింగయ్య
068305009081	గుడ్ల శ్రీనివాస్
068305012187	బద చంద్రయ్య
068305009802	సయ్యద్ అజహర్
068305009858, 068305009911	సునీత సుర
068305010010	చెట్టిపల్లి రవి
068305012160	కొల్లూరల శ్రీనివాస్
068305010674	రేవెల్లి సదయ్య
068305010752	[illegible]
068305012060	మల్లికార్జున [illegible]
068305012123	మహేందర్ [illegible]
068305012135	పాషుద్దీన్ మహమ్మద్
068305012149	[illegible]
068305012162	తిరుపతి రాచకొండ
068305012176	[illegible]
068305012200	బాలసాని చంద్రమోహన్
శాఖ పేరు : సంజీవ రెడ్డి నగర్ మెయిన్	
236305000144	మధుసూదన్ వెలగపూడి
శాఖ పేరు : సిరిసిల్ల, తెలంగాణ	
363205000602	షేక్ గౌస్
363205000646	విష్ణు లింగ

సెప్టెంబర్ 08, 2017న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య http://gold.samil.in ద్వారా వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడును.తదుపరి సమాచారం, నియమ నిబంధనలు, వేలంలో పాల్గొనుటకు నమోదుపొందుట కొరకు ఆసక్తిగల కొనుగోలుదార్లు వెబ్‌సైట్/లు కు లాగాన్‌చేయవచ్చును లేదా వేలం పోర్టల్/లు లేదా బ్యాంక్‌ను సంప్రదించవచ్చును. కాలపరిమితి కారణంగా వేలం అదే రోజున పూర్తికాకపోతే అవే నియమ నిబంధనలపై తరువాతి రోజులలో కొనసాగుతుంది అని గమనించగలరు. ఒకవేళ ఖాతాదారు మరణించిన పక్షములో వేలమునకు సంబంధించిన అన్ని నిబంధనలూ వారి చట్టబద్ధ వారసులకు వర్తించును.

తేది : 29.08.2017
ప్రదేశం : హైదరాబాద్, కరీంనగర్

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ఉప్పల్-భగాయత్ లేఅవుట్‌లో లబ్ధిదారులకే రిజిస్ట్రేషన్

- వారసులకు సాధ్యం కాదంటున్న హెచ్ఎండీఏ
- స్టాంప్ డ్యూటీ మినహాయింపుపై స్పష్టత కరువు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఉప్పల్-భగాయత్ లేఅవుట్‌లో ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యేలా కనిపిస్తోంది. పన్నెండు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్లాట్ల కేటాయింపు చేయించినా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ దగ్గర మళ్లీ ఆగిపోయింది. లక్కీ డ్రా ద్వారా ప్లాట్ల కేటాయింపు, ఆ తర్వాత అధికారికంగా పత్రాల పంపిణీ జరిగి రెండు నెలలు కావస్తున్నా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మాత్రం ఇంకా ప్రారంభమే కాలేదు.

12ఏళ్ల కిందట అప్పటి ప్రభుత్వం మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టు కోసం ఉప్పల్-భగాయత్‌లో భూములను సేకరించింది. ఆ సమయంలో భూములు కలిగిన వారి పేర్ల మీదే ప్లాట్లను కేటాయించి లబ్ధిదారులుగా గుర్తించారు. ఈ మధ్య కాలంలో భూములిచ్చిన రైతుల వారసుల సంఖ్య పెరిగిపోయింది. లబ్ధిదారుల వారసులుగా తమ పేర్ల మీద రిజిస్ట్రేషన్లు చేయాలని ఉప్పల్-భగాయత్ రైతులంతా కోరుతున్నారు. మరోవైపు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ తరపున లబ్ధిదారులందరికీ ఉచితంగానే రిజిస్ట్రేషన్‌లు చేస్తుండడంతో రిజిస్ట్రేషన్ శాఖ నుంచి స్టాంప్ డ్యూటీని మినహాయించాలని కోరుతూ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది. ఈ నెల 16నుంచే రిజిస్ట్రేషన్‌లను చేస్తామని హెచ్ఎండీఏ ప్రకటించినా ఇప్పటి వరకూ ఒక్క ప్లాట్ కూడా రిజిస్ట్రేషన్ చేయించలేకపోయింది.

వారసులకు రిజిస్ట్రేషన్ చేయలేం

ఉప్పల్-భగాయత్ లేఅవుట్‌లో ప్లాట్లు పొందిన లబ్ధిదారులకు మాత్రమే రిజిస్ట్రేషన్లు చేసే అవకాశం ఉంది. వారి తరపున వారసులకు చేసే అవకాశం లేదు. ప్లాట్ల రిజిస్ట్రేషన్ల కోసం సుమారు రూ.40కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. ఈ స్థాయిలో డబ్బులు వెచ్చించడం కన్నా రిజిస్ట్రేషన్ల సమయంలో స్టాంప్ డ్యూటీని మినహాయించాలని ప్రభుత్వానికి లేఖ రాశాం. ఇప్పటి వరకు ఎలాంటి సమాధానం రాలేదు. ప్రభుత్వం నుంచి స్పష్టత వస్తేనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. అప్పటి వరకు వేచి చూడాల్సిందే.

\- టి.చిరంజీవులు, హెచ్ఎండీఏ కమిషనర్

‘స్వచ్ఛ పఖ్వాడ’.. కదులుతోంది విద్యాశాఖ..

● ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రతపై అవగాహన
● సెప్టెంబర్ ఒకటి నుంచి 15 వరకు కార్యక్రమాలు
● ప్రణాళికను రూపొందించిన కేంద్ర ప్రభుత్వం
● సన్నాహాలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ

స్వచ్ఛ భారత్‌లో విద్యార్థులు(ఫైల్)

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)

స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ విద్యాలయం కార్యక్రమంలో భాగంగా కేంద్రం సహకారంతో ప్రతీ పాఠశాలలో బాల బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లను నిర్మించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంది. కొన్నేళ్లుగా వినియోగంలో లేని మరుగుదొడ్లకు మరమ్మత్తులను చేపట్టింది. తాజాగా స్వచ్ఛతా పఖ్వాడ అనే కార్యక్రమంతో పాఠశాలల్లో పలు కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు కేంద్ర మానవవనరుల మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి కార్యక్రమాల జాబితాను పంపింది. దేశ వ్యాప్తంగా అన్ని పాఠశాల విద్యార్థుల్లో స్వచ్ఛతపై చైతన్యం తేవాలని సూచించింది.

ఒకటి నుంచి..

సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు విద్యార్థుల్లో చైతన్యం తీసుకొచ్చే కార్యక్రమాలు చేపట్టనున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, పాఠశాలల్లో కార్యక్రమాలు చేపట్టాలని విద్యాశాఖ ఉన్నతాధికారులు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మేడ్చల్ - మల్కాజ్‌గిరిజిల్లాలో మొత్తం 511 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో దాదాపు 83,320 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 381 ప్రాథమిక పాఠశాలల్లో 38,221 మంది విద్యార్థులు, 27 ప్రాథమికోన్నత పాఠశాలల్లో 4563 మంది, 103 ఉన్నత పాఠశాలలో 40,536 మంది విద్యార్థులు ఉన్నారు. స్వచ్ఛత పఖ్వాడను విజయవంతం చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ఎంఈఓలు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలల్లో చేపట్టాల్సిన కార్యక్రమాల జాబితాను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో సురక్షిత, పరిశుభ్రతా అలవాట్లు పెంచడం, వారిలో ప్రవర్తనా మార్పు తేవడం వంటి చర్యలను విద్యాశాఖ అధికారులు తీసుకుంటున్నారు. పాఠశాలల్లో మంచి నీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం వంటి చర్యలు చేపట్టనున్నారు. ఆయా కార్యక్రమాలను ఎప్పటికప్పుడు వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేసేందుకు ప్రత్యేకంగా పోర్టల్ రూపొందించారు. సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో షాగూన్ పోర్టల్‌లో ఈ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు పొందుపరచనున్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది.

స్వచ్ఛ భారత్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు(ఫైల్)

విజయవంతం చేస్తాం : డీఈవో ఉషారాణి

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన స్వచ్ఛతా పఖ్వాడ విజయవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాలల మేనేజ్‌మెంట్ కమిటీలతో సమావేశాన్ని నిర్వహించి, మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఈ మేరకు ఎంఈఓ, గెజిటెట్ ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించాం. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో జిల్లాలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తాం.

సర్కారు బడుల్లో చదువుతున్న విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించేందుకు విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. కేంద్రం రూపొందించిన ‘స్వచ్ఛ పఖ్వాడ’ అనే కార్యక్రమంలో భాగంగా ప్రణాళికలు రచిస్తోంది. గతంలో కేంద్ర ప్రభుత్వం పారిశుధ్యం, పచ్చదనం గల పాఠశాలలకు స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలను అందించింది.

రోజువారీగా కార్యక్రమాలు ఇలా..

● ఒకటిన ‘స్వచ్ఛతా శపథ్’

స్వచ్ఛత ఫఖ్వాడ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ ఒకటిన స్వచ్ఛతపై విద్యార్థులతో శపథం చేయించనున్నారు. పాఠశాలల్లో, వ్యక్తిగతంగా, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటిస్తామని ప్రమాణం చేయించాలి. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొననున్నారు.

● 2న స్వచ్ఛత అవగాహన దినం

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్‌ఎంసీ)ఆధ్వర్యంలో పాఠశాలల్లో సమావేశాలు నిర్వహిస్తారు. పరిశుభ్రతపై విద్యార్థులను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకోవాలి. చిన్నారులతో సమావేశాలు నిర్వహించడంతో పాటు తరగతుల్లో స్వచ్ఛతపై క్విజ్ పోటీలు నిర్వహించాలి.

● 3న శుభ్రత, మరమ్మతులు, ప్రణాళిక

పాఠశాలల్లో పారిశుధ్యంపై ఉపాధ్యాయులు పరిశీలించి, పరిశుభ్రంగా ఉంచాలి. చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు రూపొందించాలి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో శుభ్రపరచాలి.

● 7న చేతుల పరిశుభ్రత దినం

విద్యార్థులంతా భోజనం చేసే ముందు చేతులను పరిశుభ్రంగా కడుక్కునేలా అవగాహన కల్పించాలి. ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు విద్యార్థుల్లో చైతన్యం తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలి.

● 8న పర్సనల్ హైజీన్ డే..

పరిశుభ్రత పాటించడంలో విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు గానూ ఆడియో విజువల్ ప్రోగ్రామ్‌ను నిర్వహించాలి. పారిశుధ్యంపై రాసిన పుస్తకాలను విద్యార్థులకు అందించాలి. ఆరోగ్యంగా ఉండేలా పలు సూచనలు చేయాలి.

● 9న పరిశుభ్రత గదులపై అవగాహన దినం..

టాయిలెట్స్ వినియోగంపై విద్యార్థులకు వివరించాలి. ప్రత్యేకంగా పాఠశాలల యాజమాన్యాలు వారికి అవగాహన కల్పించాలి. నీటి వృథా, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, ఉద్యానవనం వంటిపై వాటిని చైతన్యం తేవాలి.

● 10న కమ్యూనిటీ అవగాహన దినం

పాఠశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్‌పై పరిసర ప్రాంతాల్లో అవగాహన కల్పించాలి. ర్యాలీలు నిర్వహించి, స్వచ్ఛత, పరిశుభ్రంపై నినాదాలు చేయాలి.

● 14న లేఖల రాత దినం..

పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్ల వినియోగంపై సర్పంచులు, పాఠశాలల యాజమాన్య కమిటీల ఆధ్వర్యంలో లేఖలు రాయించాలి. విద్యార్థులు రాసిన లేఖలతో డాక్యుమెంట్ చేయాలి. కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించాలి. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన పార్లమెంట్ సభ్యులను ఆహ్వానించాలి.

● 15న మీటింగ్ ద గవర్నమెంట్ డే

రాష్ట్ర స్థాయిలో విద్యాశాఖ మంత్రి, ఉన్నతాధికారులతో ఈ కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించనున్నారు.

కలిసిన లింకులు

● అమీర్‌పేట ఇంటర్‌చేంజ్ స్టేషన్‌తో వయాడక్ట్‌ల అనుసంధానం ● శరవేగంగా రాత్రింబవళ్లు పనులు
● మరో పది రోజుల్లో పూర్తి కానున్న సెగ్మెంట్ల బిగింపు ● చురుగ్గా ఇంటర్‌చేంజ్ స్టేషన్ నిర్మాణం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : అమీర్‌పేటలో మెట్రో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇంటర్‌చేంజ్ స్టేషన్‌తో రెండు కారిడార్లకు సంబంధించిన సెగ్మెంట్ల అనుసంధానం దాదాపు పూర్తయింది. మరో వారం పది రోజుల్లో పనులన్నీ పూర్తి చేసి ట్రాఫిక్‌ను యధావిధిగా వెళ్లేలా చేయనున్నారు. ఒకవైపు మెట్రో ప్రారంభానికి ముహూర్తం ఖరారు కావడం.. పెద్ద మొత్తంలో పనులు నిర్వహించాల్సి ఉండడంతో నిత్యం 800 మంది కార్మికులు, దేశ, విదేశాలకు చెందిన భారీ క్రేన్‌లు, ఇతర యంత్రాలను వినియోగిస్తూ పనులు నిర్వహిస్తున్నారు. అమీర్‌పేట అత్యంత రద్దీ ప్రాంతం కావడంతో ట్రాఫిక్‌ను ఈ నెల 3 నుంచి 45 రోజుల పాటు ట్రాఫిక్ మళ్లించి పనులు రేయింబవళ్లు నిర్వహిస్తున్నారు. ఇంటర్‌చేంజ్ స్టేషన్‌కు రెండు వైపులా మొత్తం 5 లైన్లకు సంబంధించిన సెగ్మెంట్లను బిగిస్తున్నారు. సోమవారం వరకు పంజాగుట్ట నుంచి వచ్చే ఎల్‌బీనగర్-మియాపూర్ కారిడార్‌కు సంబంధించిన సెగ్మెంట్లు మినహా మిగతా 4 మార్గాలతో అనుసంధానం పూర్తయిందని అధికారులు తెలిపారు. భారీ ఎత్తులో ఉన్న పిల్లర్ల మధ్య మెట్రో వయా డక్ట్ సెగ్మెంట్లను కూర్చోబెట్టడం చాలా క్లిష్టంగా మారింది. దీంతో ఎల్ అండ్ టీ ఇంజనీర్లు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ పనులను నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు ఎలాంటి ఆటంకాలూ లేకుండా సాఫీగా పనులు సాగుతున్నాయని ఎల్ అండ్ టీ ఇంజనీర్ ఒకరు తెలిపారు. మియాపూర్ నుంచి నాగోల్ వరకు మెట్రో రైళ్లు నడవాలంటే అమీర్‌పేట ఇంటర్‌చేంజ్ స్టేషన్ కీలకం కావడంతో రకరకాల పనులను ఆయా విభాగాలకు చెందిన నిపుణులు పర్యవేక్షిస్తున్నారు.

నవంబర్‌కు పూర్తి కానున్న పనులు..

మియాపూర్ టూ నాగోల్ వయా అమీర్‌పేట మీదుగా పరుగులు పెట్టనున్న మెట్రో రైలు ప్రాజెక్టులో అమీర్‌పేటలో నిర్మిస్తున్న ఇంటర్‌చేంజ్ స్టేషన్ అత్యంత కీలకమైంది. దేశంలోనే అతి పెద్ద ఇంటర్‌చేంజ్ స్టేషన్‌గా దీన్ని అభివర్ణిస్తున్నారు. అందుకే నిర్మాణ పనులను ఎల్ అండ్ టీ, హైదరాబాద్ మెట్రో రైలు ఇంజనీర్ల పర్యవేక్షణలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారు. మూడు అంతస్థుల్లో ఉండే ఇంటర్‌చేంజ్ స్టేషన్‌లో రెండు ఫ్లాట్‌ఫామ్స్‌తో పాటు టిక్కెటింగ్, షాపింగ్, ఇతర అవసరాల కోసం అత్యాధునిక రీతిలో మౌలిక వసతులను కల్పిస్తున్నారు. ఒకవైపు మెట్రో పిల్లర్లపై సెగ్మెంట్‌ల పనులు చేపడుతూనే స్టేషన్‌ల లోపల, ప్లాట్‌ఫామ్‌ల నిర్మాణం, రైల్వే ట్రాక్‌లు, విద్యుత్ కేబులింగ్ పనులను చేపట్టేందుకు ఆయా విభాగాల నిపుణులు ఇక్కడ నిత్యం పనిచేస్తున్నారు. ఇరు వైపులా సెగ్మెంట్ల బిగింపు పనులు పూర్తి కాగానే ట్రాఫిక్‌ను యధావిధిగా కొనసాగేలా చేయనున్నారు. సెగ్మెంట్ల పనులు పూర్తి కాగానే ట్రాక్ పనులు, కేబులింగ్, లిఫ్టులు, ఎస్కలేటర్లు, మెట్ల మార్గాల పనులు పూర్తి చేయనున్నారు. ఏదేమైనా నవంబర్ చివరి వారానికి పనులు పూర్తి చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించారు.

అమీర్‌పేటలో జరుగుతున్న మెట్రో పనులు

గంజాయి రవాణాపై
నగర కొత్వాల్ సీరియస్

- మత్తుపదార్థాల విక్రయాల కట్టడికి ఆదేశాలు
- 'ఆంధ్రజ్యోతి' కథనాలకు స్పందన

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యానికి హానికలిగించే మత్తుపదార్థాల సరఫరా, క్రయవిక్రయాలపై నిఘా మరింత పెంచాలని నగర పోలీసు కమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌ను డ్రగ్ ఫ్రీ సిటీగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు తనిఖీలు ముమ్మరం చేయాలని వివరించారు. రెండు రోజులుగా 'ఆంధ్రజ్యోతి' సిటీ ఎడిషన్‌లో ప్రచురితమైన గంజాయిరాకెట్ కథనాలపై సీపీ స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్ పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం. మాదకద్రవ్యాలను అదుపుచేయటంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. కల్తీ పదార్థాలను తయారుచేసి వ్యాపారులపై కేసులు నమోదుచేస్తున్నారు. ఇదే వేగంతో గుట్కా, పాన్‌మసాలా, గంజాయి తదితర నిషేధిత మత్తుపదార్థాలను నగరంలోకి చేరకుండా పూర్తిస్థాయిలో కట్టడి చేయాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీ వివరించారు.

గుట్టుగా.. మత్తెక్కిస్తున్నారు

- వైద్యుల ప్రిస్కిప్షన్ లేకుండా మందుల దుకాణాల్లో అమ్మకాలు
- నిర్వాహకుడి అరెస్టు.. పలు రకాల మందుల స్వాధీనం

టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మందులు

బంజారాహిల్స్: వైద్యుల ప్రిస్కిప్షన్ లేకుండా మత్తును కలిగించే మందులు విక్రయిస్తున్న ఫార్మసీ దుకాణంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం దాడిచేశారు. పలు రకాల మత్తు మందులను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ బి. లింబారెడ్డి తెలిపారు. మెహిదీపట్నం ఎల్ఐసీ కాలనీలో మహ్మద్ సర్ఫాజ్‌ఖాన్ ఎస్ఎస్ మెడికల్స్ పేరిట ఫార్మసీ షాపు నిర్వహిస్తున్నాడు. దగ్గు, జలుబు, మానసిక ఒత్తిడికి ఉపయోగించే మందులను అధికధరకు విక్రయిస్తున్నాడు. మత్తుకు అలవాటుపడిన ఎంతోమంది యువత పెద్దమొత్తంలో డబ్బులు చెల్లించి వీటిని కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. టాస్క్‌ఫోర్స్ వెస్ట్‌జోన్ ఇన్‌స్పెక్టర్ ఎల్. రాజారెడ్డి, మెహిదీపట్నం డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రవికిరణ్ బృందంతో కలిసి దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. నిందితుడు మత్తుమందులు విక్రయిస్తున్నట్టు గుర్తించారు. దుకాణం నుంచి కాఫ్ సిరప్స్-34 బాటిల్స్, అల్ప్రాజోలం-1780, స్పాస్మో ట్యాబ్లెట్స్ -192 సీజ్ చేశారు.

దంపతులను ఢీకొట్టిన టిప్పర్

భార్య మృతి.. భర్తకు గాయాలు

సాజిదా బేగం మృతదేహం

దుండిగల్: బైక్‌పై వెళ్తున్న దంపతులను టిప్పర్ ఢీకొట్టగా భార్య మృతి చెందగా.. భర్తకు గాయాలైన ఘటన మల్లంపేటలో మంగళవారం ఉదయం జరిగింది. కూకట్‌పల్లి ఎల్లమ్మబండకు చెందిన సాజిదాబేగం(40), ముక్తర్ భార్యాభర్తలు. సొంత పనిమీద మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో మల్లంపేట మీదుగా ఇస్నాపూర్‌కు బైక్‌పై వెళుతున్నారు. మల్లంపేట్ గ్రామ బస్టాండ్ సమీపంలో టిప్పర్(ఏపీ 27 యు 2358)ఎదురుగా వేగంగా దూసుకొచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాజిదాబేగం టిప్పర్ టైర్ల కిందపడడంతో అక్కడికక్కడే చనిపోయింది. ముక్తర్ తల, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. బాధితుల వద్ద ఉన్న ఫోన్ నెంబర్ల ఆధారంగా స్థానికులు వారి కుటుంబ సభ్యులకు, దుండిగల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్తర్ కుమారుడు ఎండీ సమీర్ ఫిర్యాదు మేరకు పోలీసులు సాజిదాబేగం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏజెన్సీ ఏరియా టు హైదరాబాద్

- గంజాయి స్మగ్లింగ్‌కు జాతీయ రహదారే రాచబాట
- శివారులోనే పట్టుకుంటున్న పోలీసులు
- అయినా నగరానికి చేరుతున్న సరుకు

హయత్‌నగర్ పోలీసులు అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద పట్టుకున్న గంజాయి (ఫైల్ ఫొటో)

గం'జాయ్' రాకెట్ 3

హయత్‌నగర్: ఏజెన్సీ ఏరియాల నుంచి పెద్ద మొత్తంలో గంజాయి నగరానికి సరఫరా అవుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాలైన వైజాగ్, అరకులోయ, పెద్దపల్లి, నర్సీపట్నం, ఖమ్మం ఏరియాలో అడవులు ఉండడంతో అక్కడ పండించిన గంజాయిని హైదరాబాద్‌కు కార్లు, ప్రత్యేకంగా తయారు చేయించుకున్న డీసీఎం వాహనాలు, కంటైనర్‌లలో చేరవేస్తున్నారు. స్మగ్లర్లు హైదరాబాద్ నుంచి ఢిల్లీ, ముంబై, మధ్యప్రదేశ్, గోవా, నారాయణఖేడ్ ప్రాంతాలకు గంజాయి తరలిస్తున్నారు. ముఖ్యంగా విజయవాడ జాతీయ రహదారి ద్వారానే పెద్ద మొత్తంలో గంజాయి నగరానికి తరలిస్తున్నట్టు తెలిసింది. పోలీసులు, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు తనిఖీల్లో కోట్ల రూపాయలు విలువ చేసే గంజాయిని నగర శివారు హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుస్టేషన్ల పరిధిలో పట్టుకుంటున్నప్పటికీ ఏదో ఒక విధంగా నగరానికి చేరవేస్తూనే ఉన్నారు. స్మగ్లర్లు ఏజెన్సీలో గంజాయిని పండించే వారి వివరాలు సేకరించి అడ్వాన్సుగా డబ్బులు ఇచ్చి గంజాయి సాగు చేయిస్తున్నట్టు సమాచారం. పోలీసులకు అనుమానం రాకుండా ఏజెన్సీ ఏరియాలకు ఆర్టీసీ బస్సులలో స్మగ్లర్లు వెళతారు. ప్రత్యేకంగా తయారు చేయించుకున్న వాహనాన్ని అక్కడికి తమ మనుషులతో పంపి గంజాయి తీసుకొస్తారు. ముఠాలో ప్రధాన వ్యక్తి మాత్రం ఆర్టీసీ బస్సులోనే వస్తాడు. గంజాయి వాహనాన్ని పోలీసులు పట్టుకున్నా ప్రధాన నిందితుడు తప్పించుకుంటున్నాడు. ప్రధాన వ్యక్తి కొన్ని సందర్భాలలో గంజాయి వాహనం ముందు కారులో కూర్చుని దిశా నిర్దేశం చేస్తుంటాడు. కారులో గంజాయి తీసుకువచ్చే క్రమంలో పోలీసులకు అనుమానం రాకుండా ఏదో రకంగా నగరానికి చేరవేయడం.. ఎక్కడపడితే అక్కడ గంజాయి లభిస్తుండడంతో యువత దానికి బానిసవుతోంది.

ఇంజనీరింగ్ కాలేజీల్లో విక్రయం

ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసుకుని గంజాయి విక్రయిస్తున్న ముఠా సభ్యులు ముగ్గురిని ఈ ఏడాది జనవరి 20న హయత్‌నగర్, ఐడీ పార్టీ పోలీసులు నల్లగొండ జిల్లా దేశ్‌ముఖ్‌లోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు విక్రయిస్తుండగా పట్టుకున్నారు. ఒక్కో ప్యాకెట్‌ను రూ. 200లకు విక్రయిస్తూ పోలీసులకు చిక్కారు. నిందితులలో ఎంబీఏ విద్యార్థి ఉండడం గమన్హారం. పోలీసులు ఎన్ని తనిఖీలు చేపట్టినా దొడ్డిదారిన గంజాయి నగరానికి తరలివస్తూనే ఉంది.

రెండేళ్లలో రూ. 2 కోట్ల గంజాయి పట్టివేత

20016 జూలై 4వ తేదీన అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద హయత్‌నగర్ పోలీసులు 20 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ. 2 కోట్లకు పైనే ఉంటుంది. ప్రత్యేకంగా తయారు చేసిన డీసీఎంలో 2016 కిలోల గంజాయి (84 ప్లాస్టింక్ బ్యాగ్‌లో) తూర్పు గోదావరి జిల్లా తుని నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా హయత్‌నగర్ పోలీసులు అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద పట్టుకున్నారు. ఇంత పెద్దమొత్తంలో గంజాయి దొరకడం ఇదే మొదటిసారి.

మే 22న అనకాపల్లి నుంచి హైదరాబాద్‌కు 2 కిలోల గంజాయి తరలిస్తుండగా పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగురోడ్డు వద్ద పోలీసులు పట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ. 20వేలకు పైగా ఉంటుంది. 2017 జూలై 6న వరంగల్ జిల్లా మహబుబాబాద్ నుంచి రూ. 4లక్షలు విలువ చేసే 130 కిలోల గంజాయిని నారాయణఖేడ్‌కు తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు బాటసింగారం మౌంట్ ఒపెరా వద్ద కాపు కాచి పట్టుకున్నారు.

రూ. 2,800 కోసం గంజాయి సరఫరా

పోలీసులకు చిక్కి జైలుపాలైన ఇద్దరు వ్యక్తులు

నిందితులు సాంబయ్యగౌడ్, స్వామిదాస్

చాదర్‌ఘాట్: చాలీచాలని వేతనం... ఇంటి అవసరాలకు చేసిన అప్పులు తీర్చలేకపోవడం.... డబ్బులు సంపాదించాలన్న ఆలోచన.. అందుకు వారిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం... బంధుత్వంతో ముడిపడింది. ఏదైనా చేయాలనుకున్నారు. గంజాయి సరఫరా చేయాలని నిర్ణయించుకుని రంగంలోకి దిగారు. ట్రిప్పుకు ఒక్కొక్కరికి రూ. 1,400 వస్తుండడంతో ఆశపడ్డారు. గంజాయి తీసుకుని నగరానికి రాగానే పోలీసులకు పట్టుబడి జైలు పాలయ్యారు. కొత్తగూడెం నివాసి సాంబయ్యగౌడ్ (31) నెలకు రూ.3వేల నుంచి రూ.4వేల వరకు సంపాదిస్తున్నాడు. మహబూబాబాద్ నివాసి స్వామిదాస్(38) బార్‌లో వెయిటర్‌గా పనిచేస్తూ నెలకు రూ.3వేలకు పైగా సంపాదిస్తున్నాడు.

మూడు నెలల క్రితం వరంగల్‌లో పరిచయమయ్యారు. తన అత్తగారిల్లు మహబూబాబాద్ అని చెప్పడంతోపాటు సాంబయ్యగౌడ్ మహబూబాబాద్‌కు వచ్చినప్పుడల్లా స్వామిదాస్ పనిచేసే బార్‌లోనే మద్యం తాగేవారు. వీరి పరిచయం మరింత పెరిగింది. సాంబయ్యగౌడ్ బావమరిది అనారోగ్యంతో ఆస్పత్రి పాలైనప్పుడు రూ.10వేల వరకు ఖర్చయింది. ఈ డబ్బులను అప్పుచేసి తీసుకురాగా వాటిని తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నాడు. మద్యం తాగే సమయంలో సాంబయ్యగౌడ్, స్వామిదాస్ ఇంటి సమస్యలు చెప్పుకోవడంతోపాటు ఆర్థిక ఇబ్బందులను పంచుకున్నారు. చేసే పనికి వచ్చే డబ్బు చాలడం లేదు. ఇంటి అవసరాల కోసం చేసిన అప్పులు తీర్చలేకపోవడంతో ఎలాగైనా డబ్బు సంపాదించాలనుకున్నారు.

గంజాయి వ్యాపారితో పరిచయం

వరంగల్‌లో సాంబయ్యగౌడ్, స్వామిదాస్‌కు ఏపీలోని విశాఖపట్నం నివాసి సుధాకర్ కూడా పరిచయమయ్యాడు. డబ్బు సంపాదించాలన్న ఆలోచన ఉంటే తనను సంప్రదించాలని సుధాకర్ సాంబయ్యగౌడ్‌కు పలుమార్లు చెప్పాడు. ఈ విషయాన్ని గుర్తు చేసుకున్న సాంబయ్యగౌడ్, స్వామిదాస్ కలిసి సుధాకర్‌కు ఫోన్ చేశారు. బ్యాగ్‌లో ఉన్న గంజాయి నగరానికి తీసుకెళ్తే రవాణా ఖర్చులు పోను ట్రిప్పుకు ఒక్కొక్కరికి రూ.1,400లు ఇస్తానని సుధాకర్ చెప్పడంతో అందుకు అంగీకరించారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి మూటలు

ఈనెల 22న నగరం నుంచి విజయవాడకు వెళ్లిన సాంబయ్యగౌడ్, స్వామిదాస్ అతడిని కలిసి ఆరు కిలోల గంజాయి బ్యాగు తీసుకున్నారు. మరుసటి రోజు విజయవాడ నుంచి నగరానికి బయలుదేరారు. సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ చేరుకున్న ఇద్దరూ చాదర్‌ఘాట్‌లోని న్యాగ్రా హోటల్‌లో బిర్యానీ తినేందుకు వెళ్లారు. అక్కడే ఉన్న తూర్పు మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులకు వారిపై అనుమానం వచ్చింది. వారి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో గంజాయి లభించింది.

ఆరు కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సాంబయ్యగౌడ్, స్వామిదాస్‌ను అరెస్టు చేసి చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించారు. ఎన్‌డీపీసీ యాక్ట్ 8సీ సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. సుధాకర్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

అక్రమ సంపాదనపై దృష్టి పెట్టొద్దు

డబ్బు కష్టపడి సంపాదించుకోవాలి. అక్రమ సంపాదనపై దృష్టిపెట్టొద్దు. సాంబయ్యగౌడ్, స్వామిదాస్ అక్రమ సంపాదనకుఆశపడి గంజాయి సరఫరా చేసేందుకు ప్రయత్నించి పట్టుబడ్డారు. సమాజంలో పరువు పోతుంది. కుటుంబసభ్యులు ఇబ్బంది పడతారనే అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే ఒకటి, రెండుసార్లు పోలీసుల నుంచి తపించుకున్నా ఎప్పటికైనా పట్టుబడతారు. అక్రమ దారుల్లో వెళ్లకుండా కష్టపడే మనస్థత్వాన్ని అలవర్చుకోవాలి.

- పి.రాజు, క్రైం ఇన్‌స్పెక్టర్, చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్

గంజాయి రవాణాపై
నగర కొత్వాల్ సీరియస్

- మత్తుపదార్థాల విక్రయాల కట్టడికి ఆదేశాలు
- 'ఆంధ్రజ్యోతి' కథనాలకు స్పందన

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్యానికి హానికలిగించే మత్తుపదార్థాల సరఫరా, క్రయవిక్రయాలపై నిఘా మరింత పెంచాలని నగర పోలీసు కమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌ను డ్రగ్ ఫ్రీ సిటీగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు తనిఖీలు ముమ్మరం చేయాలని వివరించారు. రెండు రోజులుగా 'ఆంధ్రజ్యోతి' సిటీ ఎడిషన్‌లో ప్రచురితమైన గంజాయిరాకెట్ కథనాలపై సీపీ స్పందించారు. ఈ మేరకు మంగళవారం ఉదయం లా అండ్ ఆర్డర్, టాస్క్‌ఫోర్స్ పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం. మాదకద్రవ్యాలను అదుపుచేయటంలో పోలీసులు చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. కల్తీ పదార్థాలను తయారుచేసి వ్యాపారులపై కేసులు నమోదుచేస్తున్నారు. ఇదే వేగంతో గుట్కా, పాన్‌మసాలా, గంజాయి తదితర నిషేధిత మత్తుపదార్థాలను నగరంలోకి చేరకుండా పూర్తిస్థాయిలో కట్టడి చేయాలని పోలీసు అధికారులు, సిబ్బందికి సీపీ వివరించారు.

గుట్టుగా.. మత్తెక్కిస్తున్నారు

- వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల దుకాణాల్లో అమ్మకాలు
- నిర్వాహకుడి అరెస్టు.. పలు రకాల మందుల స్వాధీనం

టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్న మందులు

బంజారాహిల్స్: వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తును కలిగించే మందులు విక్రయిస్తున్న ఫార్మసీ దుకాణంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం దాడిచేశారు. పలు రకాల మత్తు మందులను స్వాధీనం చేసుకున్నామని డీసీపీ బి. లింబారెడ్డి తెలిపారు. మెహిదీపట్నం ఎల్ఐసీ కాలనీలో మహ్మద్ సర్ఫాజ్‌ఖాన్ ఎస్ఎస్ మెడికల్స్ పేరిట ఫార్మసీ షాపు నిర్వహిస్తున్నాడు. దగ్గు, జలుబు, మానసిక ఒత్తిడికి ఉపయోగించే మందులను అధికధరకు విక్రయిస్తున్నాడు. మత్తుకు అలవాటుపడిన ఎంతోమంది యువత పెద్దమొత్తంలో డబ్బులు చెల్లించి వీటిని కొనుగోలు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. టాస్క్‌ఫోర్స్ వెస్ట్‌జోన్ ఇన్‌స్పెక్టర్ ఎల్. రాజారెడ్డి, మెహిదీపట్నం డివిజన్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రవికిరణ్ బృందంతో కలిసి దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. నిందితుడు మత్తుమందులు విక్రయిస్తున్నట్టు గుర్తించారు. దుకాణం నుంచి కాఫ్ సిరప్స్-34 బాటిల్స్, అల్ప్రాజోలం-1780, స్పాస్మో ట్యాబ్లెట్స్ -192 సీజ్ చేశారు.

దంపతులను ఢీకొట్టిన టిప్పర్

భార్య మృతి.. భర్తకు గాయాలు

సాజిదా బేగం మృతదేహం

దుండిగల్: బైక్‌పై వెళ్తున్న దంపతులను టిప్పర్ ఢీకొట్టగా భార్య మృతి చెందగా.. భర్తకు గాయాలైన ఘటన మల్లంపేటలో మంగళవారం ఉదయం జరిగింది. కూకట్‌పల్లి ఎల్లమ్మబండకు చెందిన సాజిదాబేగం(40), ముక్తర్ భార్యాభర్తలు. సొంత పనిమీద మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో మల్లంపేట మీదుగా ఇస్నాపూర్‌కు బైక్‌పై వెళుతున్నారు. మల్లంపేట్ గ్రామ బస్టాండ్ సమీపంలో టిప్పర్(ఏపీ 27 యు 2358)ఎదురుగా వేగంగా దూసుకొచ్చి వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాజిదాబేగం టిప్పర్ టైర్ల కిందపడడంతో అక్కడికక్కడే చనిపోయింది. ముక్తర్ తల, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. బాధితుల వద్ద ఉన్న ఫోన్ నెంబర్ల ఆధారంగా స్థానికులు వారి కుటుంబ సభ్యులకు, దుండిగల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్తర్ కుమారుడు ఎండీ సమీర్ ఫిర్యాదు మేరకు పోలీసులు సాజిదాబేగం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏజెన్సీ ఏరియా టు హైదరాబాద్

- గంజాయి స్మగ్లింగ్‌కు జాతీయ రహదారే రాచబాట
- శివారులోనే పట్టుకుంటున్న పోలీసులు
- అయినా నగరానికి చేరుతున్న సరుకు

హయత్‌నగర్ పోలీసులు అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద పట్టుకున్న గంజాయి (ఫైల్ ఫొటో)

హయత్‌నగర్: ఏజెన్సీ ఏరియాల నుంచి పెద్ద మొత్తంలో గంజాయి నగరానికి సరఫరా అవుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఏజెన్సీ ప్రాంతాలైన వైజాగ్, అరకులోయ, పెద్దపల్లి, నర్సీపట్నం, ఖమ్మం ఏరియాలో అడవులు ఉండడంతో అక్కడ పండించిన గంజాయిని హైదరాబాద్‌కు కార్లు, ప్రత్యేకంగా తయారు చేయించుకున్న డీసీఎం వాహనాలు, కంటైనర్‌లలో చేరవేస్తున్నారు. స్మగ్లర్లు హైదరాబాద్ నుంచి ఢిల్లీ, ముంబై, మధ్యప్రదేశ్, గోవా, నారాయణఖేడ్ ప్రాంతాలకు గంజాయి తరలిస్తున్నారు. ముఖ్యంగా విజయవాడ జాతీయ రహదారి ద్వారానే పెద్ద మొత్తంలో గంజాయి నగరానికి తరలిస్తున్నట్టు తెలిసింది. పోలీసులు, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు తనిఖీల్లో కోట్ల రూపాయలు విలువ చేసే గంజాయిని నగర శివారు హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసుస్టేషన్‌ల పరిధిలో పట్టుకుంటున్నప్పటికీ ఏదో ఒక విధంగా నగరానికి చేరవేస్తూనే ఉన్నారు. స్మగ్లర్లు ఏజెన్సీలో గంజాయిని పండించే వారి వివరాలు సేకరించి అడ్వాన్సుగా డబ్బులు ఇచ్చి గంజాయి సాగు చేయిస్తున్నట్టు సమాచారం. పోలీసులకు అనుమానం రాకుండా ఏజెన్సీ ఏరియాలకు ఆర్టీసీ బస్సులలో స్మగ్లర్లు వెళతారు. ప్రత్యేకంగా తయారు చేయించుకున్న వాహనాన్ని అక్కడికి తమ మనుషులతో పంపి గంజాయి తీసుకొస్తారు. ముఠాలో ప్రధాన వ్యక్తి మాత్రం ఆర్టీసీ బస్సు లోనే వస్తాడు. గంజాయి వాహనాన్ని పోలీసులు పట్టుకున్నా ప్రధాన నిందితుడు తప్పించుకుంటున్నాడు. ప్రధాన వ్యక్తి కొన్ని సందర్భాలలో గంజాయి వాహనం ముందు కారులో కూర్చుని దిశా నిర్దేశం చేస్తుంటాడు. కారులో గంజాయి తీసుకువచ్చే క్రమంలో పోలీసులకు అనుమానం రాకుండా ఏదో రకంగా నగరానికి చేరవేయడం.. ఎక్కడపడితే అక్కడ గంజాయి లభిస్తుండడంతో యువత దానికి బానిసవుతోంది.

ఇంజనీరింగ్ కాలేజీల్లో విక్రయం

ఇంజనీరింగ్ విద్యార్థులను టార్గెట్ చేసుకుని గంజాయి విక్రయిస్తున్న ముఠా సభ్యులు ముగ్గురిని ఈ ఏడాది జనవరి 20న హయత్‌నగర్, ఐడీ పార్టీ పోలీసులు నల్లగొండ జిల్లా దేష్‌ముఖ్‌లోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు విక్రయిస్తుండగా పట్టుకున్నారు. ఒక్కో ప్యాకెట్‌ను రూ. 200లకు విక్రయిస్తూ పోలీసులకు చిక్కారు. నిందితులలో ఎంబీఏ విద్యార్థి ఉండడం గమనార్హం. పోలీసులు ఎన్ని తనిఖీలు చేపట్టినా దొడ్డిదారిన గంజాయి నగరానికి తరలివస్తూనే ఉంది.

రెండేళ్లలో రూ. 2 కోట్ల గంజాయి పట్టివేత

20016 జూలై 4వ తేదీన అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద హయత్‌నగర్ పోలీసులు 20 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ. 2 కోట్లకు పైనే ఉంటుంది. ప్రత్యేకంగా తయారు చేసిన డీసీఎంలో 2016 కిలోల గంజాయి (84 ప్లాస్టింక్ బ్యాగ్‌లో) తూర్పు గోదావరి జిల్లా తుని నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా హయత్‌నగర్ పోలీసులు అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద పట్టుకున్నారు. ఇంత పెద్దమొత్తంలో గంజాయి దొరకడం ఇదే మొదటిసారి.

మే 22న అనకాపల్లి నుంచి హైదరాబాద్‌కు 2 కిలోల గంజాయి తరలిస్తుండగా పెద్దఅంబర్‌పేట్ ఔటర్ రింగురోడ్డు వద్ద పోలీసులు పట్టుకున్నారు. దీని విలువ సుమారు రూ. 20వేలకు పైగా ఉంటుంది. 2017 జూలై 6న వరంగల్ జిల్లా మహబుబాబాద్ నుంచి రూ. 4లక్షలు విలువ చేసే 130 కిలోల గంజాయిని నారాయణఖేడ్‌కు తరలిస్తుండగా టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ పోలీసులు బాటసింగారం మౌంట్ ఒపెరా వద్ద కాపు కాచి పట్టుకున్నారు.

రూ. 2,800 కోసం గంజాయి సరఫరా

పోలీసులకు చిక్కి జైలుపాలైన ఇద్దరు వ్యక్తులు

చాదర్‌ఘాట్: చాలీచాలని వేతనం... ఇంటి అవసరాలకు చేసిన అప్పులు తీర్చులేకపోవడం.... డబ్బులు సంపాదించాలన్న ఆలోచన.. అందుకు వారిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం... బంధుత్వంతో ముడిపడింది. ఏదైనా చేయాలనుకున్నారు. గంజాయి సరఫరా చేయాలని నిర్ణయించుకుని రంగంలోకి దిగారు. ట్రిప్పుకు ఒక్కొక్కరికి రూ. 1,400 వస్తుండడంతో ఆశపడ్డారు. గంజాయి తీసుకుని నగరానికి రాగానే పోలీసులకు పట్టుబడి జైలు పాలయ్యారు. కొత్తగూడెం నివాసి సాంబయ్యగౌడ్ (31) నెలకు రూ.3వేల నుంచి రూ.4వేల వరకు సంపాదిస్తున్నాడు. మహబూబాబాద్ నివాసి స్వామిదాస్(38) బార్‌లో వెయిటర్‌గా పనిచేస్తూ నెలకు రూ.3వేలకు పైగా సంపాదిస్తున్నాడు.

మూడు నెలల క్రితం వరంగల్‌లో పరిచయమయ్యారు. తన అత్తగారిల్లు మహబూబాబాద్ అని చెప్పడంతోపాటు సాంబయ్యగౌడ్ మహబూబాబాద్‌కు వచ్చినప్పుడల్లా స్వామిదాస్ పనిచేసే బార్‌లోనే మద్యం తాగేవారు. వీరి పరిచయం మరింత పెరిగింది. సాంబయ్యగౌడ్ బావమరిది అనారోగ్యంతో ఆస్పత్రి పాలైనప్పుడు రూ.10వేల వరకు ఖర్చయింది. ఈ డబ్బులను అప్పుచేసి తీసుకురాగా వాటిని తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నాడు. మద్యం తాగే సమయంలో సాంబయ్యగౌడ్, స్వామిదాస్ ఇంటి సమస్యలు చెప్పుకోవడంతోపాటు ఆర్థిక ఇబ్బందులను పంచుకున్నారు. చేసే పనికి వచ్చే డబ్బు చాలడం లేదు. ఇంటి అవసరాల కోసం చేసిన అప్పులు తీర్చలేకపోవడంతో ఎలాగైనా డబ్బు సంపాదించాలనుకున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి మూటలు

గంజాయి వ్యాపారితో పరిచయం

వరంగల్‌లో సాంబయ్యగౌడ్, స్వామిదాస్‌కు ఏపీలోని విశాఖపట్నం నివాసి సుధాకర్ కూడా పరిచయమయ్యాడు. డబ్బు సంపాదించాలన్న ఆలోచన ఉంటే తనను సంప్రదించాలని సుధాకర్ సాంబయ్యగౌడ్‌కు పలు మార్లు చెప్పాడు. ఈ విషయాన్ని గుర్తు చేసుకున్న సాంబయ్యగౌడ్, స్వామిదాస్ కలిసి సుధాకర్‌కు ఫోన్ చేశారు. బ్యాగ్‌లో ఉన్న గంజాయి నగరానికి తీసుకెళ్తే రవాణా ఖర్చులు పోను ట్రిప్పుకు ఒక్కొక్కరికి రూ.1,400లు ఇస్తానని సుధాకర్ చెప్పడంతో అందుకు అంగీకరించారు.

ఈనెల 22న నగరం నుంచి విజయవాడకు వెళ్లిన సాంబయ్యగౌడ్, స్వామిదాస్ అతడిని కలిసి ఆరు కిలోల గంజాయి బ్యాగు తీసుకున్నారు. మరుసటి రోజు విజయవాడ నుంచి నగరానికి బయలుదేరారు. సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ చేరుకున్న ఇద్దరూ చాదర్‌ఘాట్‌లోని న్యాగ్రా హోటల్‌లో బిర్యానీ తినేందుకు వెళ్లారు. అక్కడే ఉన్న తూర్పు మండలం టాస్క్‌ఫోర్స్ పోలీసులకు వారిపై అనుమానం వచ్చింది. వారి వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా అందులో గంజాయి లభించింది.

నిందితులు సాంబయ్యగౌడ్, స్వామిదాస్

ఆరు కిలోల గంజాయి, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సాంబయ్యగౌడ్, స్వామిదాస్‌ను అరెస్టు చేసి చాదర్‌ఘాట్ పోలీసులకు అప్పగించారు. ఎన్‌డీపీసీ యాక్ట్ 8సీ సెక్షన్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. సుధాకర్ పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

అక్రమ సంపాదనపై దృష్టి పెట్టొద్దు

డబ్బు కష్టపడి సంపాదించుకోవాలి. అక్రమ సంపాదనపై దృష్టిపెట్టొద్దు. సాంబయ్యగౌడ్, స్వామిదాస్ అక్రమ సంపాదనకుఆశపడి గంజాయి సరఫరా చేసేందుకు ప్రయత్నించి పట్టుబడ్డారు. సమాజంలో పరువు పోతుంది. కుటుంబసభ్యులు ఇబ్బంది పడతారనే అంశాలను దృష్టిలో పెట్టుకోవాలి. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే ఒకటి, రెండుసార్లు పోలీసుల నుంచి తపించుకున్నా ఎప్పటికైనా పట్టుబడతారు. అక్రమ దారుల్లో వెళ్లకుండా కష్టపడే మనస్థత్వాన్ని అలవర్చుకోవాలి.

- పి.రాజు, క్రైం ఇన్‌స్పెక్టర్, చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్

సైబర్ మాయగాళ్ల.. కొత్త ఎత్తులు

- డాక్టర్స్ ఈ-మెయిల్స్ హ్యాక్ చేస్తూ లక్షలు స్వాహా
- బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానమంటూ బురిడీ
- ఏడు నెలల వ్యవధిలో 222కు పైగా కేసుల నమోదు
- అవగాహన పెంచేందుకు కరపత్రాల పంపిణీ
- అప్రమత్తంగా ఉండాలంటున్న సైబర్ క్రైమ్ పోలీసులు

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ కంత్రీలు.. సైబర్ జాదూగాళ్లు కొత్త ఎత్తులతో బ్యాంకు ఖాతాలో సొమ్ము ఖాళీ చేస్తున్నారు. ఈ-మాయగాళ్ల మాటల వలలో చిక్కి ఉన్నత విద్యావంతులే కాదు.. చివరకు బ్యాంకు ఉద్యోగులు కూడా మోసపోతున్నారు. మోసాల ఉచ్చునుంచి బయటపడేందుకు పోలీసు యంత్రాంగం కొత్త టెక్నిక్స్ అవలంబిస్తుంటే.. ఈ-కేటుగాళ్లు తమ బుర్రకు మరింత పదనుపెట్టి నయా మార్గాలు ఎంచుకుని అమాయకులను నట్టేట ముంచుతున్నారు. పోలీసులు ఓ వైపు సైబర్‌నేరాలపై అవగాహన పెంపొందిస్తుంటే.. మరో వైపు సైలెంట్‌గా నైజీరియన్స్ యాక్షన్‌లోకి దిగుతున్నారు. ఫేస్‌బుక్ స్నేహాలు, ఈ-మెయిల్స్ హ్యాకింగ్ ద్వారా వ్యాపారులు, ఉద్యోగులను బురిడీ కొట్టిస్తున్నారు. ఫార్మాసిటీ కంపెనీలు, కార్పొరేట్ ఆస్పత్రులు, ప్రముఖ వైద్యులను లక్ష్యంగా చేసుకుని వారి ఈ-మెయిల్స్ హ్యాక్ చేసి లక్షలు స్వాహా చేశారు.

సెంటిమెంట్.. సైకాలజీ

హైదరాబాద్, ఢిల్లీ, ముంబై తదితర ప్రధాన నగరాల్లో నిత్యం బిజీగా ఉండే వైద్యుల వివరాలను ఆన్‌లైన్ ద్వారా నైజీరియన్స్ సేకరిస్తారు. వారి ఈ-మెయిల్ ఐడీ హ్యాక్ చేసి వివరాలు రాబడతారు. ఇన్ బాక్స్, సెంట్‌లో వైద్యులు ఎవరెవరితో ఎటువంటి లావాదేవీలు జరిపారు. స్నేహితుల్లో ఎవరెవరిని ఏ విధంగా సంభోదించేవారనే సమాచారం రాబడతారు. మిత్రుల్లో ఒకరి పేరును ఎంచుకుని డాక్టర్స్‌కు మిత్రుడి మెయిల్ నుంచే మెసేజ్ పంపుతారు. తాను విదేశాల్లో జరిగే కాన్ఫరెన్స్, రీసెర్చ్ ప్రోగ్రామ్స్‌కు వచ్చానంటూ నమ్మిస్తారు. తాను స్టే చేసిన హోటల్‌లో తన వస్తువులు, డబ్బు దొంగలు కొట్టేశారంటూ సెంటిమెంట్‌ను పండిస్తారు. అత్యవసరంగా రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకూ కావాలని కోరతారు. తాను రాగానే సొమ్ము సర్దుబాటు చేస్తానంటూ ఈ-మెయిల్ ద్వారానే బ్యాంకు ఖాతా, ఐఎఫ్ఎస్సీ కోడ్ పంపుతారు. సెంట్ మెసేజ్‌నుంచి వాటిని వెంటనే తొలగిస్తారు. స్నేహితుడు ఆపదలో ఉన్నాడనే భావనతో డాక్టర్స్ వెంటనే బ్యాంకు ఖాతాలోకి డబ్బు జమచేస్తున్నారు. కొద్దిరోజులు గడిచాక మిత్రులు కలిసినప్పుడు మాత్రమే తాము మోసపోయిన విషయం గుర్తిస్తున్నారు. నగరానికి చెందిన ఓ ప్రముఖ వైద్యుడికీ కొద్ది రోజుల క్రితం ఇదే తరహాలో స్నేహితుడి ఈ-మెయిల్ నుంచి డబ్బు కావాలంటూ టెక్ట్స్ వచ్చింది. నిజమని భావించి వైద్యుడు రూ.7లక్షలు మెసేజ్‌లో ఉన్న బ్యాంకు ఖాతాకు బదిలీ చేశాడు. అసలు విషయం తెలియటంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఫేస్‌బుక్.. మోసాల లుక్

అందమైన యువతుల ఫోటోలు.. ప్రొఫైల్స్‌తో ఫేస్‌బుక్‌లో ఖాతాలు ప్రారంభిస్తారు. తమతో స్నేహం చేసేందుకు ఆసక్తిచూపిన వారిలో వ్యాపారులు, ఉద్యోగులు, ప్రొఫెషనల్స్ అవసరాలకు అనుగుణంగా బిజినెస్ డీల్ కుదుర్చుకుంటారు. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ యువకుడుకి హెర్బల్‌సీడ్స్ బిజినెస్ ఒప్పందం కుదుర్చుకున్న నైజీరియన్స్ నిజమని నమ్మించేందుకు ఢిల్లీలోని హోటల్‌లో సమావేశం కూడా ఏర్పాటు చేయించారు. రూ.35 లక్షల వరకూ వసూలు చేశారు. ఇంగ్లండ్‌లో ఉంటున్న భారతీయ మహిళగా పరిచయం చేసుకుని పెళ్లి పేరుతో రూ.10లక్షల వరకూ బురిడీ కొట్టించారు.

మోసపోయేందుకు మూడే కారణాలు

ఆశ.. అవకాశం.. అవసరం.. ఈ మూడే సైబర్‌నేరగాళ్ల పెట్టుబడి. లాటరీ టిక్కెట్ కొనకుండానే కోట్లు వచ్చాయనగానే ఆశ పడతారు. బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం చేయాలని విషయాన్ని నిర్ధారించుకోకుండానే బ్యాంకు ఖాతా నెంబరు, ఓటీపీ అన్నీ చెప్పేస్తున్నారు. లక్షల పెట్టుబడితో కోట్లు వస్తాయనే ఆశ చూపగానే వలలో చిక్కుతున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్‌లో అధికశాతం బ్యాంకు ఖాతా మోసాలే నమోదవుతున్నాయి. బ్యాంకు ఖాతాను బ్లాక్ చేస్తామని చెప్పగానే తాము వివరాలన్నీ ఇచ్చామంటూ మోసపోయి వచ్చే బాధితులు ప్రతిరోజూ 10-15 మంది వరకూ ఉంటున్నారు. ఈ ఏడాది జనవరి-జూలై వరకూ 222 కేసులు నమోదైతే వీటిలో బ్యాంకు మోసాలే అధికమని ఇన్‌స్పెక్టర్ రవికిరణ్ తెలిపారు.

నాలుగంచెలు... ఐదు రకాల మోసాలు

మోసపోయేవాడు ఉన్నంత కాలం.. మోసగించేవాడు ఉంటాడనే నానుడి సైబర్‌నేరగాళ్ల విషయంలో ప్రత్యక్ష నిదర్శనం. ముంబై, ఢిల్లీలో మకాం వేసే నైజీరియన్స్ సైబర్ నేరాలకు సూత్రధారులు. అక్కడ దళారుల సాయంతో ఏజెంట్స్‌ను నియమించుకుంటారు. వారి ద్వారా బ్యాంకుఖాతాలు నిర్వహించేందుకు సబ్ ఏజెంట్లను తయారు చేస్తారు. బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన యువకులను దేశంలోని ప్రధానగరాలకు చేరవేస్తారు. అక్కడ బస్తీల్లో వారికి నివాసం కల్పిస్తారు. అదే ప్రాంతంలో నివాసం ఉంటున్నట్లుగా రూ.200లతో ఓటరు గుర్తింపుకార్డులు సంపాదిస్తారు. అది రాగానే రూ.150తో పాన్‌కార్డులకు దరఖాస్తు చేస్తారు. ఈ రెండూ చేతికి అందాక వేర్వేరు చిరునామాలతో బ్యాంకుల్లో సేవింగ్స్/కరెంట్ అకౌంట్స్ ప్రారంభిస్తారు. బ్యాంకు ఓటీపీ, మ్యాట్రిమోనీ, లాటరీ, వీసా-జాబ్, బిజినెస్ ఐదురకాల మోసాలతో ఆయా వర్గాలకు వలవేస్తారు. వలలో చిక్కగానే దళారులు రంగంలోకి దిగుతారు. బ్యాంకు ఖాతాల నెంబర్లు ఇస్తారు. డబ్బు జమకాగానే గంట వ్యవధిలో ఖాతాలో సొమ్ములు డ్రా చేస్తారు.

పిర్యాదు చేయండిలా

facebook- cybercrime police hyderabad
twitter@cybercrimehyd
Email- cybercell_hyd@hyd.tspolice.gov.in
gmail - acpccpshyd@gmail.com
whatsapp 94906 16330
acp, cybercrime 9490616152, 9490616010, 9490616779, 9490616187

అవగాహన కల్పిస్తున్నాం

క్రమేణా పెరుగుతున్న సైబరేనేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పెద్దఎత్తున కరపత్రాలు పంచుతున్నాం. సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నాం. ఇప్పటికీ చాలామందిలో మార్పురాకపోవటం చూస్తుంటే బాధేస్తుంది. బ్యాంకు అధికారులు ఎవరూ ఖాతాదారుల వ్యక్తిగత సమాచారం కోరరు. లాటరీ టికెట్ కొనుగోలు చేయకుండా డబ్బు ఎలా వస్తుందనేది చిన్న లాజిక్. ఈ మాత్రం ఆలోచిస్తే చాలు. నైజీరియన్స్ బారినపడే అవకాశమే ఉండదనేది మా సూచన. అనుమానం రాగానే పోలీసులకు పిర్యాదు చేయండి. మొబైల్, ఈ-మెయిల్స్‌కు వచ్చే సమాచారం ఎంతవరకూ వాస్తవమనేది ఒకటికి పదిసార్లు చెక్ చేసుకోవటం వల్ల మోసాల నుంచి బయటపడవచ్చు.

- రవికిరణ్, ఇన్‌స్పెక్టర్, హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీస్‌స్టేషన్

కాంట్రాక్ట్ పేరిట 10 లక్షలకు బురిడీ

పాత కేసులో నిందితుడి అరెస్టు

బంజారాహిల్స్: ప్రభుత్వరంగ కాంట్రాక్ట్ పొందేందుకు బ్యాంకు గ్యారంటీ ఇప్పిస్తామని నమ్మించి రూ. 10లక్షలకు టోకరా వేశారు. నిందితుల్లో ఇద్దరిని గతంలో అరెస్టు చేయగా.. పరారీలో ఉన్న సూత్రధారిని మంగళవారం అరెస్టు చేశారు. కోల్‌కతాకు చెందిన దీపక్ కుడేసియా, గోవింద్ యశ్వంత్ సాలోంకర్, సుమిత్ అగర్వాల్ ముఠాగా ఏర్పడ్డారు. 2012లో క్యోరిఓరెమిన్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీనాథ్‌రెడ్డిని కలిశారు. ఏపీ జెన్‌కో కాంట్రాక్ట్ ఇప్పిస్తామని.. సుమారు ఏడు కోట్ల రూపాయల బ్యాంకు గ్యారంటీ ఇప్పిస్తామని చెప్పడంతో శ్రీనాథ్‌రెడ్డి రూ. 92 లక్షలు ముగ్గురి ఖాతాకు బదిలీ చేశాడు. ఆ తర్వాత నిందితులు ఫోన్ స్విచ్చాఫ్ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పరారీలో ఉన్న దీపక్‌ను మంగళవారం అరెస్టు చేశారు.

బిర్యానీలో బొద్దింక

బిర్యానీలో ఉన్న బొద్దింక

బంజారాహిల్స్: బిర్యానీలో బొద్దింక రావడం కలకలం సృష్టించింది. సరూర్‌నగర్ మండలం ఎంపీటీసీ కిరణ్ స్నేహితుడితో కలిసి జూబ్లీహిల్స్‌లోగల ఉలవచారు రెస్టారెంట్‌కు బిర్యానీ తినేందుకు మంగళవారం వచ్చారు. మొదట స్పెషల్ బిర్యానీ ఆర్డర్ చేశారు. అది చల్లగా ఉందని మరొకటి ఆర్డర్ చేశారు. నాన్‌వెజ్ బిర్యానీ తెచ్చి వడ్డిస్తుండగా రెండు బొద్దింకలు పరుగెడుతూ కనిపించాయి. ఈ విషయాన్ని కిరణ్ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోగా నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. వెంటనే జీహెచ్‌ఎంసీ సర్కిల్ 10బి అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ రవికాంత్‌కు ఫోన్ ద్వారా కిరణ్ ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విచారణ చేపట్టామని రవికాంత్ మీడియాకు తెలిపారు.

థాయిలాండ్‌కు మసాజ్ బాధితులు

- ఎంబసీని సంప్రదించిన సైబరాబాద్ పోలీసులు
- సిద్ధార్థ కస్టడీకి కోర్టులో పిటిషన్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): వ్యభిచార కూపంలో చిక్కుకున్న 34 మంది థాయిలాండ్ యువతులను స్వదేశానికి పంపడానికి సైబరాబాద్ పోలీసులు చర్యలు చేపట్టారు. దాసరి సిద్ధార్థ యువతులను రప్పించి ఈ దందా చేస్తున్నాడు. వారందరిని ముంబైలో ఉండే థాయిలాండ్ యువతి కాకే.. ప్రధాన నిందితుడు దాసరి సిద్ధార్థకు వద్దకు పంపింది. అతడు స్పాలలో మసాజ్ ముసుగులో వ్యభిచారం నిర్వహించాడు. అనుచరులతో 12 స్పాలను తెరిచాడు. పక్కా సమాచారంతో ఈ నెల 20న దాడి చేసిన సైబరాబాద్ పోలీసులు.. 34 మంది థాయిలాండ్, మరో 31 మంది ఇండియా యువతులకు పునరావాసం కల్పించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు సిద్ధార్థసహా 19 మంది ఆర్గనైజర్లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. బాధితులు టూరిస్ట్, విజిటింగ్ వీసాలతో హైదరాబాద్ వచ్చారు. వారిని జగద్గిరిగుట్టలోని రెస్క్యూ హోంకు తరలించారు. సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆందోళన చేశారు. థాయిలాండ్‌కు త్వరగా పంపాలని కోరారు. స్పందించిన పోలీసులు వారందరిని స్వదేశానికి పంపడానికి చర్యలు తీసుకుంటున్నారు. థాయిలాండ్ ఎంబసీకి సమాచారం ఇచ్చారు. 'రెండు, మూడు రోజుల్లో థాయిలాండ్ యువతులను స్వదేశానికి పంపుతాం. ఎఫ్ఆర్ఆర్వో, థాయిలాండ్ ఎంబసీకి సమాచారం ఇచ్చాం.డిప్యూటీ కాన్సులేట్ జనరల్‌తో మాట్లాడాం. ఆయన స్పందించారు. థాయిలాండ్ యువతుల విషయంలో కోర్టు ఆదేశాల ప్రకారం నడుచుకుంటున్నాం' అని పోలీస్ అధికారి ఒకరు అన్నారు. ఈ కేసులో కీలక నిందితుడు దాసరి సిద్ధార్థను కస్టడీకి తీసుకోవాలనుకుంటున్నారు. ప్రధాన నిందితుడు కావడంతో అతడికి బడా వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులతో సంబంధాలున్నట్లు భావిస్తున్నారు. కీలక విషయాలు రాబట్టే యోచనలో పోలీసులు ఉన్నారు.ఈ మేరకు మియాపూర్ కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేశారు.

మేజర్ అనే పెళ్లి చేసుకున్నా

- ధ్రువపత్రాలు చూపాకే ఐదులక్షలు బహుమతిగా ఇచ్చా
- పోలీసుల కేసు నమోదుతో అరబ్‌షేక్ తిరకాసు
- ఒమన్ ఎంబసీకి లేఖరాసిన భారతీయ అధికారులు
- వీలైనంత త్వరగా స్వదేశానికి బాధిత బాలిక

పెళ్లి సమయంలో వృద్ధుడు అహ్మద్, బాలిక

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): అరబ్‌షేక్ వలలో చిక్కిన బాలికను వీలైనంత త్వరగా హైదరాబాద్ తీసుకువచ్చేందుకు పోలీసు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అక్కడున్న బాధితురాలికి ఎటువంటి ప్రాణహాని జరగకుండా విదేశాంగశాఖ ఆ దేశ ఎంబసీతో మాట్లాడినట్లు సమాచారం. ఒమన్ దేశస్థుడు అహ్మద్(65) పాతబస్తీ నవాబ్‌కుంట ప్రాంతానికి చెందిన బాలిక(16)ను వివాహం చేసుకున్నాడు. బాలిక మేనత్త, మామయ్యకు రూ.5లక్షలు బహుమతిగా ఇచ్చి బాలికను సొంతం చేసుకున్నాడు. కొద్దిరోజులు హోటల్‌లో బాలికతో గడిపిన అరబ్‌షేక్ తిరిగి ఒమన్ చేరాడు. బాలికను తీసుకెళ్లేందుకు వీలుగా పత్రాలు పంపాడు. పాస్‌పోర్ట్, వీసా రావటంతో విదేశానికి వెళ్లింది. అక్కడకు వెళ్లాక కాని వాస్తవం బోధపడలేదు. షేక్ వేధింపులు భరించలేక ఫోన్ ద్వారా తల్లిదండ్రులకు సమాచారం చేరవేసింది. వారు ఈ నెల 17న చాంద్రాయణగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో మేనత్త, మామయ్యతోపాటు క్వాజీని పోలీసులు అరెస్టు చేశారు. అహ్మద్‌ను ఇండియాకు రప్పించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. కేసు నమోదుచేసినట్లు తెలియగానే అహ్మద్ తాను అమాయకుడినంటూ ప్లేటు ఫిరాయించాడు. చట్టబద్ధంగానే పెళ్లి చేసుకున్నట్లు బుకాయిస్తున్నాడు. నిబంధనలకు అనుగుణంగానే బాలిక మేజర్ అయినట్లుగా ధ్రువీకరణ పత్రాలు చూపారని చెబుతున్నాడు. క్వాజీ కూడా దాన్ని ధ్రువీకరించాక నిఖా చేసుకున్నట్లు తేల్చేశాడు. ఆమె తల్లిదండ్రులు అంగీకారం తెలిపాకే రూ.5లక్షలు బహుమతిగా ఇచ్చి నిఖా చేసుకున్నట్లు వీడియోకాల్ ద్వారా పోలీసులకు వివరించినట్లు సమాచారం. తన వద్ద ఆమె చాలా సంతోషంగా ఉందని వాదిస్తున్నాడని తెలిసింది. రికార్డుల ప్రకారం బాలిక వయసు 16 సంవత్సరాలుగా తేలటంతో ఆమెను హైదరాబాద్ తీసుకువచ్చేందుకు సౌత్‌జోన్ డీసీపీ వి.సత్యనారాయణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ఆయనే కేసు దర్యాప్తును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఒమన్ దేశ ఎంబసీకి భారతీయ అధికారులు లేఖ రాసినట్లు సమాచారం. పోలీసు కేసు నమోదుచేసిన దృష్ట్యా బాలికను స్వదేశానికి పంపాలని కోరినట్లు తెలిసింది.

డెయిలీ డైరీ
daily dairy

ఆప్కో చేనేత వస్త్ర ప్రదర్శన

హుడా కమ్యూనిటీ హాల్ వనస్థలి పురం... చేనేత వస్త్ర ప్రదర్శన (రేపటి వరకు)

త్యాగోపనిషత్ - సప్తాహ యజ్ఞం

త్యాగరాజస్వామి 250వ జయంతి సందర్భంగా... కళాజ్యోతి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో మంగళగిరి ఆదిత్యప్రసాద్‌తో పంచరత్న కీర్తనల వివరణము(రెండో భాగం)పై సప్తాహ యజ్ఞం - గుండు హనుమంతరావు కళావేదిక, త్యాగరాయ గానసభ (చిక్కడపల్లి) సా. 6 నుంచి రాత్రి 8. అతిథి: సంగీత విద్వాంసుడు ఎస్.కె.వెంకటాచారి (2వ తేదీ వరకు)

ఉద్యాన మహోత్సవం

నగరవాసులు ఇంటి పైకప్పులో కూరగాయలు, పండ్లు, పూలు పండించే పద్ధతులపై అవగాహన, ఇళ్ల ముందు ఉద్యానవనాలను ఏర్పాటుచేసే విధానంపై ప్రదర్శన - నెక్లెస్ రోడ్(పీపుల్స్‌ప్లాజా)లో ఉ. 11 నుంచి.. (రేపటి వరకు)

కన్యకాపరమేశ్వరి జీవిత చరిత్రపై ప్రవచనం

ఆర్యవైశ్యుల కులదైవమైన వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్రపై రవీంద్రభారతిలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆధ్యాత్మిక ప్రవచనం మధ్యాహ్నం 12.30 గంటల నుంచి

కీర్తి పురస్కారాల ప్రదానం

ఎన్టీఆర్ కళామందిరం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం(పబ్లిక్‌గార్డెన్స్) మ. 3.30. అతిథులు: కె.స్వామిగౌడ్, ఎస్వీ సత్యనారాయణ, మంగారి రాజేందర్(జింబో) (పురస్కారాల ప్రదానం... రేపటి వరకు)

సినారె సాహిత్యంపై జాతీయ సదస్సు

శతాబ్ది ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల రూమ్ నెం.57లో సి.నారాయణరెడ్డి సాహిత్యంపై జాతీయ సదస్సు ఉ.10గం.ల నుంచి ప్రారంభమవుతుంది. ప్రారంభ సమావేశంలో అతిథులుగా రామచంద్రం, ఎన్.గోపి, టి.పాపిరెడ్డి, ఎస్వీ సత్యనారాయణ, ముగింపు సభలో నందిని సిధారెడ్డి పాల్గొంటారు. ఎండ్లూరి సుధాకర్, రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, బన్న అయిలయ్య, జి.బాల శ్రీనివాసమూర్తి, సి.కాసీం, ఎస్.రఘు తదితరులు పత్ర సమర్పణ చేస్తారు. (సదస్సు రేపటి వరకు)

పెయింటింగ్స్

గణేషా పెయింట్స్: స్టేట్ గ్యాలరీ ఆఫ్ ఆర్ట్, రోడ్ నెం.1 (మాదాపూర్) ఉ. 11 నుంచి సా. 7 వరకు

సినీ గీతాలు



'కళావేంకట దీక్షితులు కళావేదిక' ఆడిటోరియం ప్రారంభోత్సవం సందర్భంగా త్యాగరాయ గానసభ(చిక్కడ పల్లి) సా. 6 'సినీగీతాలు'...

మీ సభలు, సమావేశాలకు సంబంధించిన సమాచారం, ఆహ్వాన పత్రికలు పంపవలసిన చిరునామా:
వాట్సప్ నెం. 9985411079, citybureau@andhrajyothy.com

'డాక్టర్ ఏబీఎన్‌రావు మృతి వైద్యరంగానికి తీరనిలోటు'

అఫ్జల్‌గంజ్: ఈఎన్‌టీ వైద్య నిపుణుడు కోఠి ఈఎన్‌టీ వ్యవస్థాపక సూపరింటెండెంట్ ప్రొఫెసర్ అక్కినేపల్లి బద్రినారాయణరావు మృతి వైద్య రంగానికి తీరనిలోటని ఈఎన్‌టీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ పేర్కొన్నారు. మంగళవారం ఆస్పత్రి ప్రాంగణంలో ఏబీఎన్ రావు చిత్రపటానికి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, ఆర్ఎంవోలు డాక్టర్ మనీష్, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ ఎల్.సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. డాక్టర్ శంకర్ మాట్లాడుతూ ఏబీఎన్‌రావు నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్‌కు అత్యంత సన్నిహితులని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆనాడు కన్ను, ముక్కు, చెవి, గొంతు ఆస్పత్రిగా సేవలు అందిస్తుండగా డాక్టర్ ఏబీఎన్ రావు దానిని చెవి, ముక్కు, గొంతు ఆస్పత్రిగా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కోటి ఈఎన్‌టీ వ్యవస్థాపకుడిగా, ప్రథమ సూపరింటెండెంట్‌గా పనిచేసి రోగులకు మెరుగైన వైద్య సేవలందించి వైద్య వృత్తికే వన్నె తెచ్చిన గొప్ప వైద్యుడని కొనియాడారు. కార్యక్రమంలో టీఎన్జీవో ఈఎన్‌టీ అధ్యక్షుడు రాజు, సెక్రెటరీ జె.విజయ్ కుమార్, దిలీప్, రాజేందర్, కోశాధికారి రవి, నాజర్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్, గోదావరిఖనిలకు వజ్ర బస్సులు

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్: హైదరాబాద్ నుంచి త్వరలో కరీంనగర్, గోదావరిఖనిలకు కూడా వజ్ర(మినీ ఏసీ) బస్సులను నడపనున్నామని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండీ రమణారావు తెలిపారు. ఇప్పటికే మొదటి దశలో హైదరాబాద్ నుంచి వరంగల్, నిజామాబాద్‌లకు వజ్ర బస్సులను ప్రారంభించామని, రెండో దశలో కరీంనగర్, గోదావరిఖనిలకు నడపనున్నామని వివరించారు. నగరంలోని కేపీహెచ్‌బీ కాలనీ, దిల్‌సుఖ్‌నగర్ నుంచి కరీంనగర్‌కు, మియాపూర్, దిల్‌సుఖ్‌నగర్ నుంచి గోదావరిఖనికి ఈ బస్సులు నడుస్తాయని తెలిపారు.

హైటెన్షన్ స్తంభం ఎక్కిన వ్యక్తి అరెస్టు

కూకట్‌పల్లి : కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులతో హైటెన్షన్ స్తంభం ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్‌చల్ చేసిన ఓ వ్యక్తిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఎల్లమ్మబండకు చెందిన సత్తయ్య(44) కూలిపని చేస్తుంటాడు. అతను మద్యానికి బానిస కావడంతో భార్యఇంటి నుంచి వెళ్లిపోయింది. అప్పటి నుంచి తీవ్ర మనస్తాపానికి గురై తరచూ విద్యుత్ స్తంభాలు, సెల్‌టవర్లు ఎక్కుతున్నాడు. ఈ క్రమంలోనే సోమవారం రాత్రి కూడా మద్యం తాగి కూకట్‌పల్లి ఉషాముళ్లపూడి రోడ్డులోని హైటెన్షన్ స్తంభం ఎక్కి హల్‌చల్ చేశాడు. రెండు గంటలపాటు స్తంభంపై ఉండి.. కిందకు దూకుతానంటూ బెదిరించాడు. దీంతో పోలీసులు సత్తయ్యను చాకచక్యంగా కిందకు దింపి అతడిపై కేసు నమోదు చేసి మంగళవారం కోర్టుకు తరలించారు. సత్తయ్య కుటుంబ వివాదాల కారణంగా ఇప్పటికే 5స్లారు టవర్ ఎక్కి చనిపోతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని ఎస్సై నారాయణసింగ్ తెలిపారు.

'విద్యా ప్రమాణాలను మెరుగుపర్చేందుకు చర్యలు '

బర్కత్‌పుర : నాణ్యమైన విద్యను అందించడం వల్లనే మంచి ఫలితాలు వస్తున్నాయని ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ శేషుకుమారి అన్నారు. రాష్ట్రంలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆమె చెప్పారు. ప్రథమ్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో డిజిటల్ అప్లికేషన్‌ను(పీఆర్ఎడీఐజీఐ) ఆవిష్కరించారు. విద్యాప్రమాణాలు మెరుగుపర్చడానికి మూడేళ్ల నుంచి 14 ఏళ్ల వయస్సు గల విద్యార్థులకు ఉపయోగపడేలా ఈ డిజిటల్ అప్లికేషన్‌ను రూపొందించారు. ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ 2001 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్లను అందజేస్తున్నామని ఆధునిక టెక్నాలజీ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. ప్రథమ్ సంస్థ రూపొందించిన డిజిటల్ అప్లికేషన్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె అన్నారు. సునీతాబూర, రాంబాబులు మాట్లాడారు.

ప్రతి పీఎస్‌లో జాబ్ మేళాలు నిర్వహించాలి

పశ్చిమ మండలం డీసీపీ వెంకటేశ్వర్ రావు

జాబ్ మేళాలో పాల్గొన్న డీసీపీ వెంకటేశ్వర్ రావు తదితరులు

నాంపల్లి: నగరంలోని ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను పెంచేందుకు జాబ్ మేళాలను నిర్వహించాలని పశ్చిమ మండలం డీసీపీ వెంకటేశ్వర్ రావు కోరారు. సమాజంలో నిరుద్యోగ సమస్య నివారణకు, శాంతిభద్రతల పరిస్థితులను చక్కదిద్దే క్రమంలో ఈ మేళాలు నిర్వహించాల్సి అవసరం ఉందన్నారు. మంగళవారం మల్లేపల్లిలో అన్వరూల్ ఉలూం కళాశాలలో ఉపాధి, శిక్షణ శాఖ, హబీబ్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగాల కల్పనకు సంబంధించి ఉచిత మెగా జాబ్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉత్తర మండలంలో జాబ్‌మేళా ప్రక్రియ ప్రారంభించారని. అదే స్ఫూర్తితో పశ్చిమ మండలంలో కూడా... తొలిసారిగా ప్రభుత్వ ఉపాధి, ప్రతి పీఎస్ పరిధిలో విస్తరించాలని పేర్కొన్నారు. అనంతరం ఉపాధి, శిక్షణ శాఖ రీజినల్ ఉపాధి అధికారిణి భవాని మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధి, శిక్షణ అధికారులు లింగానాయక్, పరమేశ్వర్ రెడ్డి, వందన, గోషామహల్ ఏసీపీ రాంభూపాల్ రావు, హబీబ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.మధుకర్ స్వామి, ఎస్ఐలు విజయ కృష్ణ, ముత్యంరాజు, శేఖర్ వర్మ, శివానంద్ పాల్గొన్నారు.

రేపు రవీంద్రభారతిలో బ్యాలె ప్రదర్శన : టేలర్ గార్డాన్

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ : బ్యాలె.. నగరంలో చాలా తక్కువ మందికి తెలిసిన పాశ్చాత్య నృత్యం. అందునా క్లాసికల్ బ్యాలె గురించి తెలిసింది చాలా తక్కువ మందికి మాత్రమే ! విదేశాల్లో ఉండి వచ్చిన వారికి తప్ప దీని గురించి పెద్దగా అవగాహన ఉన్నవారు కూడా ఉండరు. నగరవాసులకు ఈ క్లాసికల్ బ్యాలె వైవిధ్యాన్ని చూపేందుకు తెలంగాణా సాంస్కృతిక శాఖ, స్టెప్స్ అకాడమీతో కలిసి ఓ బ్యాలె ప్రదర్శనను ఈ నెల 30న రవీంద్రభారతిలో నిర్వహించబోతోంది. దీని కోసం న్యూయార్క్ నుంచి ఫ్రీలాన్స్ క్లాసి క్ బ్యాలె డ్యాన్సర్ టేలర్ గార్డాన్‌ను నగరానికి ఆహ్వానించారు. బంజారాహిల్స్‌లోని స్టెప్స్ అకాడమీలో విద్యార్థులకు క్లాసికల్ బ్యాలె శిక్షణ సైతం ఇస్తున్న టేలర్‌ను 'ఆంధ్రజ్యోతి' పలుకరించింది. ఆ విశేషాలు..

హైదరాబాద్‌కు తొలిసారి..

హైదరాబాద్ వాసులకు క్లాసికల్ బ్యాలె పరిచయం చేయడం సంతోషంగా ఉంది. నిజానికి ఇక్కడకు రావడం తొలిసారి. ఈ నగరం నుంచి తెలిసింది చాలా తక్కువ. కానీ ఇక్కడ విద్యార్థులు బ్యాలెపై చూపుతున్న మక్కువ మాత్రం ఆకట్టుకుంది. ఐదు రోజుల పాటు వీరికి డ్యాన్స్‌లో శిక్షణ ఇవ్వనున్నాను.

ఐదు రోజుల్లో ఏమీ రాదు..

క్లాసికల్ బ్యాలె.. ఐదు రోజుల్లో నేర్వడం కష్టం. కాకపోతే ఈ విద్యార్థులంతా గత సంవత్సరంన్నరగా నేర్చుకుంటున్నారు కాబట్టి త్వరగా కొన్ని మూవ్‌మెంట్స్ పట్టుకోగలరు. హైదరాబాద్ విద్యార్థులతో ఈ నెల 30న ప్రదర్శన కూడా చేయనున్నాం.

ఇన్ఫర్మేషన్ పాయింట్

డ్రగ్స్ భూతాన్ని తరిమికొట్టాలి

విద్యార్థులకు అకున్ సబర్వాల్ సూచన

సమావేశంలో మాట్లాడుతున్న అకున్ సబర్వాల్

దుండిగల్: సమాజం నుంచి డ్రగ్స్ భూతాన్ని పెకిలించి వేయాలని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో యాంటీ డ్రగ్స్‌పై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు డ్రగ్స్ అనే పదానికే దూరంగా ఉండాలని సూచించారు. దానివల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. డ్రగ్స్ వాడుతున్నట్టు తెలిస్తే వెంటనే డ్రగ్స్ నిర్మూలన అధికారులకు, తల్లిదండ్రులకు, కళాశాల ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలన్నారు. దేశంలోనే పెద్ద మొత్తంలో డ్రగ్స్ నగరంలో పట్టుబడిందని, బాధ్యులపై కేసులు నమోదు చేశామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి, బ్రిస్టో సంస్థ నుంచి మానస, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ లక్ష్మీపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

'అర్జున్‌రెడ్డి సినిమాను నిలిపేయాలి'

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్: అర్జున్ రెడ్డి సినిమాను తక్షణం నిలిపేయాలని, ఆ సినిమాలో అనేక అభ్యంతరకర దృశ్యాలు ఉన్నాయని మాజీ ఎంపీ వి.హనుమంతరావు అన్నారు. ఆ సినిమాలో మద్యం తాగి సర్జరీలు చేసినట్టు దృశ్యాలున్నాయని, డ్రగ్స్ తీసుకుంటున్న సంఘటనలు ఉన్నాయనీ, వీటిని సెన్సార్ బోర్డు ఎలా అనుమతించిందని ఆయన ప్రశ్నించారు. గాంధీభవన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ర్యా గింగ్ చేసి ప్రేమించి, గర్భవతిని చేసే సీన్లు కూడా నేటి సామాజిక విలువలకు అద్దం పట్టేవా అని ఆయన ప్రశ్నించారు. సెన్సార్ బో ర్డుకు, సీపీ మహేందర్ రెడ్డికి సినిమాలోని అభ్యంతరకర సన్నివేశాలపై ఫిర్యాదులు చేశానన్నారు.

సమాచార హక్కు చట్టాన్ని రక్షించుకోవాలి

కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్: సమాచార హక్కు చట్టాన్ని రక్షించుకునేందుకు ప్రజల్లో మరింత అవగాహన పెంచడంతోపాటు దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. దుర్వినియోగం పేరుతో ప్రభుత్వాలు సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అవినీతి-అక్రమాలకు తావులేని పారదర్శక పాలన కోరుకునే పౌరసమాజం ఈ చట్టం అమలు కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఆయన సూచించారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్‌టీఐ కాంపెయిన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో పబ్లిక్ రికార్డ్స్ యాక్ట్ అమల్లో ఉందని తెలుగు రాష్ట్రాల్లోనూ ఆ యాక్ట్ అమలు కోసం పోరాడాలని సూచించారు. నిబంధనల మేరకు సమాచార హక్కు చట్టంలో కమిషనర్లుగా జ్యుడీషియరీ, మీడియా, మాస్‌కమ్యూనికేషన్, పరిపాలనా, సమాజిక సేవా తదితర రంగాలకు చెందిన వారిని నియమించాలని అన్నారు. కార్యక్రమానికి సమాచార హక్కు ఉద్యమ నేత వివి.రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రాసిన 'ఈజ్ బ్రైబింగ్ ఎ ఫ్యామిలీ ఎఫేర్' పుస్తకాన్ని రాష్ట్ర సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్, ప్రముఖ జర్నలిస్టు దిలీప్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై విస్తృత స్థాయిలో ప్రచారం జరిగిన తెలుగురాష్ట్రాల్లో నేడు సమాచార హక్కు చట్టం అమలు దుస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ల నియామకాలపై న్యాయస్థానాలు జోక్యం చేసుకోవలిసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలోసమాచార హక్కు చట్టం లీగల్ అడ్వైజర్ శ్రీనివాసమాధవ్, ఉద్యమ నేత రామకృష్ణ రాజు, ఉప్పల గోపాలరావు, యునైటెడ్ ఫోరం ఫర్ టీ ఆర్ఐ కాంపెయిన్ రాష్ట్ర కన్వీనర్ మహేశ్, కార్యనిర్వాహక కన్వీనర్ వెంకటేశ్వర్లు వివిధ జిల్లాలకు చెందిన ఉద్యమ ప్రతినిధులు చలపతి, వెంకటరమణ, వెంకటేశం, ఖమ్రుద్దీన్, నిజాముద్దీన్ ప్రసంగించారు.

జర్దా తయారీ కేంద్రంపై పోలీసుల దాడి

సైదాబాద్ : అక్రమంగా పొగాకు జర్దా తయారు చేస్తున్న ఓ ఇంటిపై సైదాబాద్ పోలీసులు దాడిచేసి 160 కిలోల జర్దాను స్వాధీనం చేసుకున్నారు. సైదాబాద్‌లోని ఓ ఇంటిలో శ్రీనివాస్ కొంత కాలంగా పొగాకుతో చెత్తవాణి పేరుతో జర్దా తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. సమాచారమందుకున్న పోలీసులు 160 కిలోల జర్దాను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడు.

మహిళా ఇన్‌స్పెక్టర్‌కు సెల్‌ఫోన్ వేధింపులు

అర్ధరాత్రి దాటాక అసభ్యపదజాలంతో రెచ్చిపోతున్న పోకిరీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పోకిరీ వేధింపుల పర్వం పరాకాష్ఠకు చేరింది. ఓ మహిళా ఇన్‌స్పెక్టర్‌ను అసభ్యపదజాలంతో దూషిస్తూ నరకాన్ని చవిచూపాడు. అర్ధరాత్రి... అపరాత్రి వచ్చే ఫోన్‌కాల్స్‌కు స్పందించాలనే విధినిర్వహణలో భాగంగా ఆమె ఫోన్ తీయడమే పాపమైంది. రెండు రోజుల పాటు నరకాన్ని చవిచూడాల్సి వచ్చింది. హైదరాబాద్ సౌత్‌జోన్ మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా లక్ష్మీమాధవి విధులు నిర్వర్తిస్తున్నారు. ఆమెకు రెండు,మూడురోజులుగా గుర్తుతెలియని వ్యక్తి నుంచి అర్ధరాత్రి దాటాక ఫోన్‌కాల్స్ వచ్చేవి. ఫోన్ చేసిన వ్యక్తి అసభ్యపదజాలం, అశ్లీల మాటలతో హిందీలో మాట్లాడుతూ ఇబ్బందికి గురి చేశాడు. అదే పనిగా కాల్స్ రావటంతో భరించలే కపో యింది. ఉన్నతాధికారులకు విషయాన్ని వివరిం చింది. డీసీపీ సత్యనారాయణ సూచనతో మంగళవారం సీసీఎస్ పరిధిలోని సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. నిర్భయ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు సీసీఎస్ డీసీపీ అవినాష్ మహంతి తెలిపారు. షీటీమ్స్ ఏసీపీ కవితను దర్యాప్తు అధికారిగా నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. మహిళా ఇన్‌స్పెక్టర్‌కు ఎదురైన వేధింపులపై సౌత్‌జోన్ డీసీపీ సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. కొద్దిరోజులుగా ఇన్‌స్పెక్టర్‌ను వేధిస్తున్న వ్యక్తి మధ్యప్రదేశ్ నుంచి వాట్సప్, ఇంటర్నెట్, ప్రీపెయిడ్ నెంబర్లతో మాట్లాడుతున్నట్లుగా గుర్తించామన్నారు. వేర్వేరు ఫోన్ నెంబర్ల ద్వారా కాల్స్ చేస్తున్న అతడు సైకోగా నిర్ధారణకు వచ్చినట్లు వివరించారు. విధి నిర్వహణలో భాగంగా 24 గంటల్లో ఏ ఫోన్‌కాల్ వచ్చినా పోలీసులు స్పందించాల్సి ఉందన్నారు. దీన్ని అవకాశం చేసుకుని ఆగంతుకుడు ఫోన్ చేస్తూ ఇబ్బంది గురిచేస్తుండటంపై డీసీపీ ఆవేదన వెలిబుచ్చారు. ప్రస్తుతం అందుబాటులో వున్న సాంకేతిక పరి జ్ఞానం సహాయంతో నిందితుడ్ని తేలిగ్గా గుర్తించ వచ్చన్నారు. కొద్దిరోజుల్లోనే అరెస్టు చేస్తామని చెప్పారు.

మహాకూటమి ఏర్పాటుకు జనతాదళ్ (యూ) సన్నాహాలు

బర్కత్‌పుర: బీజేపీకి ప్రత్యామ్నాయంగా జాతీయ స్థాయిలో లౌకిక ప్రజాస్వామిక శక్తులతో మహాకూటమిని ఏర్పాటు చేయడానికి జనతాదళ్ (యూ) సన్నాహాలు చేస్తుందని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ శ్రీవాత్సవ్ పేర్కొన్నారు. జనతాదళ్ (యూ) అధినేత శరద్ యాదవ్‌కు మద్దతు కూడగట్టేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పర్యటిస్తున్నామని ఆయన చెప్పారు. మంగళవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్రంలోని పలు సంఘాల నేతలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17, 18 తేదీల్లో ఢిల్లీలో పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలు ఏర్పాటు చేశామని, మహాకూటమి ఏర్పాటుతో పాటు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌తో పాటు పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై చర్య తీసుకునేందుకు తీర్మానాలు చేస్తామని చెప్పారు. జనతాదళ్ (యూ)కు శరద్‌యాదవ్ సారథ్యం వహించాలని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లోని నేతలు కోరుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల్లో కూడా పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు. విలేకరుల సమావేశంలో పలు సంఘాల నేతలు టి.శంకర్, బి.వెంకటేశం, జి.శ్రీహరి, రామరాజు, మేకపోతుల నరేందర్‌గౌడ్, మోహన్, హరి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యతో దేశాభివృద్ధి : మాడభూషి శ్రీధర్

ఉప్పల్ : ప్రతి ఒక్కరికి నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే దేశం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని కేంద్ర సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్ పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరికీ విద్యను అందుబాటులోకి తెస్తూ ఉన్నత విద్యావిధానంలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ (ఓయూసీఐపీ), ఇండియన్ కౌన్సిల్ ఫర్ సోషల్ సైన్సెస్ రిసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్‌పీ)లు సంయుక్తంగా 'మీడియా, రాజకీయాలు, ఉన్నతవిద్య' అంశంపై నిర్వహించిన రెండు రోజుల సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశాలతో పోల్చితే మన దేశంలో విద్యకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. దేశంలో అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం, సమాచార సాంకేతిక విప్లవం అనేక మార్పులకు దారి తీసిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఉన్నత విద్యారంగంలో, బోధన రంగంలో ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతకుముందు భారతీయ ప్రజ్ఞ సంపాదకుడు హనుమాన్ చౌదరి మాట్లాడుతూ విద్యారంగంలో మార్పులతోనే దేశాభివృద్ధి కొత్తపుంతలు తొక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ రామచంద్రం, ఐసీఎస్ఎస్ఆర్ డైరెక్టర్ ప్రొ. చెన్నభసవయ్య, ఓయూ సీఐపీ డైరెక్టర్ ప్రొ.కరుణాకర్ పాల్గొన్నారు.

వికలాంగుల గురుకుల విద్యాసంస్థల సాధన కోసం ఉద్యమం

చిక్కడపల్లి: వికలాంగుల గురుకుల విద్యాసంస్థల సాధన కోసం రాష్ట్రవ్యాప్త ఉద్యమం నిర్వహిస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర ప్రధానకార్యదర్శి అడివయ్య, అధ్యక్షుడు నర్సింహులు తెలిపారు. మంగళవారం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. విద్యా, ఉద్యోగాల్లో ఐదు శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో వికలాంగుల వాటా ప్రకటించాలన్నారు. వికలాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని, బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, రాజకీయ రంగంలో ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛను రూ. 5 వేలకు పెంచాలని, బడ్జెట్‌లో ఐదు శాతం నిధులు కేటాయించి ప్రత్యేక సబ్‌ప్లాన్ చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. ఎన్‌పీఆర్‌డీ గౌవరాధ్యక్షుడిగా ఎం.జనార్దన్‌రెడ్డి, అధ్యక్షుడిగా నర్సింహ, ప్రధానకార్యదర్శిగా అడివయ్య, కోశాధికారిగా వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా నర్సిరెడ్డి, వరమ్మ, యశోద, బస్వరాజ్, లక్ష్మి, సురేష్, జానీ, నాగలక్ష్మి, యూసుఫ్, వెంకన్న, రాజు, సహాయ కార్యదర్శులుగా వెంకట్, గణేశ్, సయ్యద్ ఖాజా, సాయమ్మ, కవితారెడ్డి, పోచమ్మ, ఉపేందర్, మల్లయ్య, అఫ్సాన్ అలీ, పొట్టి గంగాధర్‌తో పాటు 91 మందితో రాష్ట్ర కమిటీ ఎన్నుకున్నారు. విలేకరుల సమావేశంలో వెంకటేశ్, నాగలక్ష్మి పాల్గొన్నారు.

జిమ్మిక్కుల సర్కారిది

● **కలెక్టరేట్ ఎదుట టీడీపీ ధర్నా**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మూడున్నరేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ఉద్యోగాల భర్తీలో విఫలమయ్యామని తెలిసే.. ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రభుత్వం జిమ్మిక్కులు చేస్తుందని టీటీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆరోపించారు. సంక్షేమ పథకాల అమలులో సర్కారు వైఫల్యాన్ని నిరసిస్తూ టీడీపీ నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. షాదీముబారక్, కల్యాణ లక్ష్మి, రెండు పడకల ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. పార్టీ నగర అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ బతుకమ్మకు కోటి చీరలంటూ కొత్త నాటకం ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. సర్కారు వైఫల్యాన్ని ఎండగట్టి ప్రజలకు వాస్తవాలు వివరిస్తామన్నారు. కార్యక్రమంలో టీటీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు కూన వెంకటేష్‌గౌడ్, నాయకులు పీ.సాయిబాబు, మేకల సారంగపాణి, భజరంగ్‌శర్మ, బీఎన్.రెడ్డి, వనం రమేష్, షకిలారెడ్డి, ప్రదీప్‌చౌదరి, బాలరాజుగౌడ్, బిల్డర్ ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆందోళన చేస్తోన్న వారిని పోలీసులు అరెస్టు చేశారు.

సెప్టెంబర్ 17న టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ కోర్సు పరీక్ష

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఇటీవల జరిగిన టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ కోర్సు థియరీ పరీక్షలో ఫెయిలైన విద్యార్థులకు సెప్టెంబర్ 17న పరీక్షలు నిర్వహిస్తామని డీఈఓ రమేష్ తెలిపారు. పేపర్-1 ఎడ్యుకేషనల్ సైకాలజీ అండ్ స్కూల్ అడ్మినిస్ట్రేషన్ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, పేపర్-2 మెథడ్స్ ఆఫ్ టీచింగ్ (జనరల్) మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల వరకు, పేపర్-3 యుథడ్స్ ఆఫ్ టీచింగ్ (స్పెషల్) మధ్నాహ్నం 3.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తామని ఆయన చెప్పారు. సంబంధిత వెబ్‌సైట్‌లో సెప్టెంబర్ 8న ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

ASTROLOGY

★ "బాబాబషీర్‌ఖాన్": వ్యాపారంలో నష్టం, ప్రేమ వివాహం, విద్య విదేశీయానం, సంతానం, ఆర్థిక సమస్యలు మొ. సమస్యలకై సంప్ర:9989689194 AJH-11935

గోల్డ్ ఫైనాన్స్

★ మీ బంగారం బ్యాంకుల్లోగాని, మార్వాడీ షాప్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి: 9100329739 AJH-11519

★ మీ బంగారం బ్యాంకుల్లో గాని మార్వాడి షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బుతో విడిపించి ఆరోజు మార్కెట్ ధరకు కొనబడును. 100% గ్యారంటీ స్పాట్ క్యాష్. ఫోన్:8106775655 AJH-376298

★ మీ గోల్డ్ & సిల్వర్ పెరిగిన ధరకు కొనబడును. బ్యాంక్‌ల నుండి తాకట్టు షాపుల నుండి మా డబ్బుతో విడిపించి కొనబడును. సంప్ర.ఫోన్:8688972609 AJH-11856

LOANS

★ హోమ్, మార్టిగేజ్, బీటీ+టాపప్, స్థలం కొని+కన్‌స్ట్రక్షన్ లోన్ (9L-1.5Cr.) బ్యాంకుల నుండి HYD-Around60km లలోని-MC/GP ప్రాపర్టీలపై కావాలనుకొనే ఉద్యోగ, వ్యాపారస్తులకు సిబిల్ & మరేదైనా ఇబ్బంది వున్నా ఇప్పిస్తాను. 9948942000 AJH-11936

SPOKEN ENGLISH

★ 30 DAYS FREE SPOKEN ENGLISH COURSE BY FACULTY FACTORY: BALARAM CONSULTANCY SERVICES mail: facultypoint@gmail.com Contact: 9885526890 AJH-11517

EDUCATION

★ LECTURERS TRAINING for NEET JEE-MAINS & IIT FOUNDATION TEACHERS. BALARAM-9885526890. facultypoint@gmail.com AJH-385208

మ్యారేజ్ సర్వీసెస్

★ కళ్యాణ వైభోగమే.. అమరావతి మ్యారేజి బ్యూరో అనుభవజ్ఞులచే నడుపబడుచున్నది. కమ్మ, కాపు, రెడ్డి కులములకు దేశ, విదేశీ సంబంధములు కలవు. గుజ్జనగుండ్ల సెంటర్, గుంటూరు. సంప్రు 8185999190 AJG-400499

చెదలు బొద్దింకలు నివారణ

★ OM KSR PEST CONTROL చెదలు, బొద్దింకలు కబోర్డ్, విండోస్ డోర్ల నుండి పౌడర్ రాలుట, కిచెన్ బొద్దింకలు (స్ప్రేజెల్ క్విక్ రిజల్ట్. పూర్తి గ్యారంటీతో 9550446581 / 9666566081 AJH-11873

మా చిత్రంలో మీకు నటించే అవకాశం

★ శ్రీకాంత్, అలీ చిత్రాలకు దర్శకత్వం వహించిన పార్థసారథి పర్యవేక్షణలో శ్రీ ఉషోదయ క్రియేషన్స్‌పై భారీ వ్యయంతో నిర్మిస్తున్న క్రైమ్, హర్రర్, యూత్‌ఫుల్ మూవీ Sep 19 నుండి రెగ్యులర్ షూటింగ్ కొత్తవారికి నటించే అవకాశం HYD ఫోన్:9951653503, వాట్సాప్: 8143198619 AJH-11939

PLOT FOR SALE

★ ఆదిబట్ల @ బొంగ్లూరు HMDA గేటెడ్ కమ్యూనిటీ (LP.NO)తో "Richmeadows" ప్లాట్లు & ఇండ్లు అన్ని Devpతో విశ్వేశ్వరయ్య కాలేజ్ ఎదురుగా Ph:7306432555 / 8885937555 AJH-11821

★ 99,000/-లకే 100 చ.గ.ల ఇంటి స్థలం. శంషాబాద్‌కు అతి దగ్గరలో రంగారెడ్డి జిల్లా నందు డైరెక్ట్ కంపెనీ ఆఫర్. స్పాట్ రిజి॥ సైట్ విజిట్ ఫ్రీ. సంప్ర: 9949695027 AJH-6854

★ "ముద్ర రిసార్ట్స్" రామోజీ ఫిల్మ్ సిటీ చౌటుప్పల్ టోల్ ప్లాజా దగ్గర 100 ఎ॥లో శ్రీగంధం ప్లాంటేషన్స్‌తో ఫాంల్యాండ్ ప్లాట్స్ & రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ లైఫ్ టైమ్ ఫ్రీ. సెల్ : 8885675511 AJG-223

★ గండి మైసమ్మ X రోడ్ వద్ద : ORR లోపల న్యూ HMDA అప్రూవ్డ్ వెంచర్‌లో ప్లాట్స్ LP NO: 46/HMDA/2017, చ.గ.రూ.13,700/-లకే, బ్యాంక్ లోన్స్ & స్పాట్ ర.9951381533. AJH-936

★ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : 96031 45395 AJB-371

SEX POWERFUL

★ ఆదివాసి ఆయుర్వేద వనమూలికలు, నవయవ్వన అద్భుత దివ్య ఔషధం. రతి సంభోగంలో అతిశక్తి కల్గించును. అంగం దృఢంగా ఉండును. వీర్యం గట్టిపడి స్తంభించును. వయస్సు పైబడిన వారు సైతం వాడవచ్చును. సెల్: 989274075 / 9030102200 AJH-11700

అర్జెంట్‌గా కావలెను

★ Bank Jobs స్పాట్ జాయినింగ్. జీ.18000/-, HDFC, ICICI, SBI బ్యాంక్స్, ఏజెన్సీలలో M/F స్టాఫ్ కావలెను. Q:10th to PG. All Areas, Age: 18 to 35. ☎ 8897051375 / 8374091793 AJH-11818

WANTED

★ ఆల్ ఓవర్ ఇండియాలో అంబులెన్స్ నడుపుటకు అనుభవం కల్గి, బ్యాడ్జి నెం. కల్గిన డ్రైవర్స్ అర్జెంట్‌గా కావలెను. సికింద్రాబాద్. 9346982272, 9000180108 AJH-385030

CHANGE OF NAME

★ I GOSIKE SARASWATHI R/O TYPE-2, Q.No.4, DAIRY FORM, RAJENDRA NAGAR, RANGAREDDY, T.S. Changed my name as GUDA SARASWATHI W/O G. NAGARAJU AJH-385402

పోయినది

★ పాస్‌పోర్ట్ నెం.A2721385 వేణుగోపాల్ అక్కెనపల్లి, S/o A. రఘుపతి #50-5-245/2, సాయినగర్, తుకారాంగేట్, సికింద్రాబాద్-17. T.S.కు సంబంధించిన పాస్‌పోర్టు పోయినది. దొరికినచో సంప్ర॥ 9347208823 AJH-385029

DRIVERS WANTED

★ ఇంటికార్లు BMW, AUDI, BENZ పై డ్యూటీ కొరకు జీ.16000/- నుండి 17000/-. 5 సం. అనుభవం, లైసెన్స్, 35 సం.లోపు వయస్సు ఉండాలి. ఖైరతాబాద్. ఫోన్: 9133970222 AJH-211

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

పొదుపైన మరియు ఫలితాన్నిచ్చే మార్గం...
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం.
ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతిరోజూ 4 లైన్లకు రూ. 690/-* | ప్రతి అదనపు లైన్ రూ. 140/-* మాత్రమే
*01.07.2017 నుండి ప్రతి ప్రకటనపై GST (Goods and Service Tax) అదనం
పూర్తి వివరాలకు: ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయం, ప్లాట్ నం. 76, హుడా హైట్స్, అశ్విని ఎన్‌క్లేవ్, జూబ్లీహిల్స్, హైదరాబాద్.
Cell: 9985921380

అమీర్‌పేట్ : 9703618806, సికింద్రాబాద్: 9985921363, కూకట్‌పల్లి: 9703618806
చిక్కడపల్లి: 9985423492, 9985921356, తార్నాక: 9985921363
మెహిదీపట్నం: 9985921386, చార్మినార్: 9985909122, దిల్‌సుఖ్‌నగర్: 9985921352, 9985401470

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

వీసా కోసం వస్తే బలాత్కరించబోయాడు

- మహిళపై అత్యాచారయత్నం చేసిన వ్యక్తిపై నిర్భయ యాక్ట్
- నిందితుడి అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు

చార్మినార్: భర్త మరణించటంతో పిల్లలను పోషించేందుకు దుబాయ్ వెళ్లేందుకు ఆమె సిద్ధమైంది. కొద్దిరోజులు అక్కడ పనిచేసి వస్తే పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వవచ్చని భావించింది. దీన్ని అవకాశం చేసుకున్న ఓ ప్రబుద్ధుడు ఆమెపై అత్యాచారానికి ప్రయత్నించాడు. చాకచక్యంగా తప్పించుకున్న ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కామాంధుడి గుట్టు రట్టయింది. నిందితుడిపై నిర్భయ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అడిషనల్ డీసీపీ బాబూరావు, చార్మినార్ ఏసీపీ అశోక్‌చక్రవర్తి, ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి డీసీపీ వి.సత్యనారాయణ వివరాలు వెల్లడించారు. అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన మహిళ (30)కు 12 సంవత్సరాల క్రితం అదే ప్రాంతానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. ఇద్దరు పిల్లలతో సజావుగా సాగుతున్న కాపురంలో ఊహించని పరిణామం. మూడేళ్ల క్రితం ఆమె భర్త అనారోగ్యంతో మరణించాడు. దీంతో ఆ మహిళ సౌదీ అరేబియాకు వెళ్ళి అరబ్ షేకుల ఇళ్లల్లో పనిచేస్తే ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చని భావించింది. తన ఆలోచనను భువనగిరిలో నివాసముండే బంధువుకు చెప్పింది. తనను ఎలాగైనా సౌదీ అరేబియాకు పంపేలా చూడాలని కోరింది. దీంతో అతడు మోయిన్‌బాగ్, ఫతేషానగర్‌కు చెందిన మహ్మద్ కరీముద్దీన్ (42)కి పరిచయం చేశాడు. కరీముద్దీన్ ఆ మహిళను ఫతేదర్వాజకు చెందిన షఫీయుద్దీన్ వద్దకు తీసుకెళ్ళి జాబ్ వీసాపై విదేశాలకు పంపించాలని కోరాడు. మహిళ ఫోన్‌నెంబరు, పాస్‌పోర్ట్ వివరాలు తీసుకున్నాడు. వీసా సిద్ధం చేశాక తానే ఫోన్ చేస్తానంటూ చెప్పాడు. ఈనెల 18న కరీముద్దీన్ ఆ మహిళకు ఫోన్ చేసి వీసా వచ్చిందని చెప్పాడు. ఈనెల 20న ఆ మహిళ గుల్జార్‌హౌజ్‌కు చేరుకుని కరీముద్దీన్‌ను కలిసింది. పాస్‌పోర్టు, వీసా ఇస్తానని ఫతేదర్వాజ, మోయిన్‌పురాలోని ఓ ఇంటికి తీసుకెళ్లాడు. పాస్‌పోర్టు కావాలంటే తన కోరిక తీర్చాలని బలవంతం చేశాడు. ఆ మహిళ నిరాకరించి బయటకు పరుగు తీసి చార్మినార్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కరీముద్దీన్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నేరం చేసినట్టు అంగీకరించాడని, అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్టు డీసీపీ తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ సత్యనారాయణ. చిత్రంలో నిందితుడు

విద్యుత్ ఉద్యోగుల సహకారంతో 24 గంటల కరెంటు

- డిమాండ్ల పరిష్కారానికి కృషి
- ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ వస్తే రాష్ట్రం అంధకారమవుతుందని చెప్పిన నాయకులకు గుణపాఠం చెప్పేలా రాష్ట్రంలో 24 గంటల కరెంటు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో రిలీవైన ఏపీ ఉద్యోగులకు వ్యతిరేకంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్ ఎస్‌పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో నల్లచొక్కాలతో ఉద్యోగులు నిర్వహించిన మహా నిరాహారదీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విద్యుత్‌శాఖ బలోపేతానికి కొత్త పోస్టులు మంజూరు చేసి, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని ఆదేశించినా కొంతమంది వాటి అమలులో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. టీఎన్‌జీవోల సంఘం గౌరవ అధ్యక్షుడు జి.దేవిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత విద్యుత్ కాంతులను వెదజల్లిన చరిత్ర తెలంగాణ ఉద్యోగులదన్నారు. రాష్ట్రం విడిపోయి మూడు సంవత్సరాలవుతున్నా ఇంకా విభజన సమస్య కొలిక్కిరాకపోవడం బాధకరమన్నారు. టీఎన్జీవోల సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న దీక్షలకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు. నిరాహార దీక్షలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీ, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి అంజయ్య, అసిస్టెంట్ ఇంజనీర్స్ అధ్యక్షుడు వినోద్‌కుమార్, 31 జిల్లాలకు చెందిన ఇంజనీర్లు పాల్గొన్నారు. సోమాజిగూడ విద్యుత్‌సౌధలో పవర్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో ఉద్యోగులు దీక్ష నిర్వహించారు. రిలీవైన ఏపీ ఉద్యోగులను ఏపీ ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీక్ష చేస్తున్న వారికి శ్రీనివాస్ గౌడ్, దేవిప్రసాద్ నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు.

నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, దేవిప్రసాద్

ఫిలింనగర్‌లో కూలిన కటౌట్.... ట్రాఫిక్ జాం

- ప్రమాదం పొంచి ఉందని కేటీఆర్‌కు ముందే ట్వీట్ చేసిన మంచు లక్ష్మి

బంజారాహిల్స్: ఫిలింనగర్‌లో 25 ఫీట్ల ఎత్తు ఉన్న కటౌట్ మంగళవారం సాయంత్రం కుప్పకూలింది. రోడ్డు మీద కర్రలు పడటంతో దాదాపు రెండు గంటల పాటు ట్రాఫిక్ జామైంది. వాహన చోదకులు అవస్థలు పడ్డారు. ఫిలింనగర్ రోడ్డు నెంబరు 1లో సినీనటుడు మోహన్‌బాబు నివాసం సమీపంలో వినాయక నవరాత్రి వేడుకల స్వాగత తోరణాలు కట్టేందుకు కర్రలతో 25 అడుగుల కటౌట్ ఏర్పాటుచేశారు. మంగళవారం సాయంత్రం వర్షంతో పాటు గాలులు వీయడంతో కటౌట్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ సమయంలో దారిలో వెళుతున్న వారు భయపడి వాహనాలు వదిలి పారిపోయారు. అదృష్టవశాత్తు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఫిలింనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిని పూర్తిగా కటౌట్ ఆక్రమించడంతో ట్రాఫిక్‌కు ఆటంకం ఏర్పడింది. ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. ట్రాఫిక్ పోలీసులు రంగంలోకి దిగి వాహనాలను క్రమబద్ధీకరించారు. కటౌట్ ఏర్పాటుతో ప్రమాదం పొంచి ఉందని మంచు లక్ష్మి ఈ నెల 26న మంత్రి కేటీఆర్‌కు ట్వీట్ చేసింది. ఉత్సవాల పేరుతో వాహనాలకు ఆటంకం కలిగిస్తున్నారని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి కేటీఆర్ స్పందించకముందే ట్వీట్ గురించి తెలుసుకున్న జీహెచ్ఎంసీ అధికారులు కటౌట్‌ను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కానీ కటౌట్‌ను తొలగించవద్దంటూ కొందరు రాజకీయ నేతలు ఒత్తిడి తీసుకొచ్చినట్టు సమాచారం. కటౌట్ కూలినప్పుడు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది....ఏదైనా జరిగి ఉంటే రాజకీయ నేతలు ఎలాంటి సమాధానమిచ్చేవారో...!

ఫిలింనగర్‌లో కూలిన కటౌట్

చిన్నారులపై లైంగిక వేధింపులు బాధాకరం

నోబెల్ బహుమతి విజేత కైలాష్ సత్యార్థి

ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ : దేశంలో చిన్నారులపై లైంగిక వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయని, అభివృద్ధి పథంలో ముందు కెళ్తున్నామని చెప్పుకుంటున్న దేశంలో ఈ తరహా సంఘటనలు వేటిని సూచిస్తాయని నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి ప్రశ్నించారు. చిన్నారులపై లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా తలపెట్టిన భారత్‌యాత్ర విశేషాలను తెలియజేయడానికి సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 11న కన్యాకుమారి వద్ద ప్రారంభమయ్యే యాత్ర 22 రాష్ట్రాల్లో తిరిగి అక్టోబర్ 16న ఢిల్లీలో ముగుస్తుందని చెప్పారు. నవభారతం ఖచ్చితంగా చిన్నారులకు సురక్షిత భారతావని కావాలన్న ధ్యేయంతోనే యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. తమ ప్రయత్నానికి ప్రధాని మోదీ, రాష్ట్రపతి కోవింద్ మద్దతు తెలిపారని చెప్పారు. తెలంగాణ, ఆంధ్రాల్లో లైంగింక వేధింపుల కేసులు అధికమవుతుండటం పట్ల ఆందోళన వెలిబుచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

అంబేద్కర్ యూనివర్సిటీలో ప్రవేశాల గడువు పొడిగింపు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించినట్టు మంగళవారం వీసీ ఓ ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్థులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా సెప్టెంబర్ 7వ తేదీ వకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. రూ.200 అపరాధ రుసుముతో అక్టోబర్ 5 వరకు దరఖాస్తు గడువు ఉంటుందని వివరించారు.

సింధుకు ఘన స్వాగతం

పీవీ సింధుతో కోచ్ గోపీచంద్, చాముండి

శంషాబాద్: ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో రజతం నెగ్గి నగరానికి వచ్చిన పీవీ సింధుకు మంగళవారం శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. కోచ్ గోపీచంద్, తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం ఉపాధ్యక్షుడు చాముండేశ్వర్‌నాథ్, సహచర ప్లేయర్ సైనా నెహ్వాల్‌తో ఎయిర్‌పోర్టు ఎరైవల్స్ నుంచి బయటకు వస్తున్న సింధుకు క్రీడాకారులు, క్రీడాభిమానులు స్వాగతం పలికారు. తన ఫొటోలతో కూడిన ఫ్లెక్సీలను ప్రదర్శించిన చిన్నారులతో కలసి సింధు ఫొటోలు దిగింది. అనంతరం తల్లిదండ్రులతో కలిసి ఆమె గచ్చిబౌలిలోని గోపీచంద్ అకాడమీకి వెళ్లిపోయింది.

విజేత నవభారత్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన హాకీ టోర్నీలో నవభారత్ జట్టు విజేతగా నిలిచింది. రెడ్ హిల్స్ ప్లేగ్రౌండ్‌లో మంగళవారం జరిగిన ఫైనల్లో నవభారత్ 5-3 గోల్స్‌తో ఏసీ గార్డ్ లెవెన్ జట్టుపై విజయం సాధించి.. టైటిల్ కైవసం చేసుకుంది.

హర్షితకు రెండు స్వర్ణాలు

ఏపీ, తెలంగాణ ప్రాంతీయ పాఠశాలల క్రీడలు

హర్షిత

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏపీ, తెలంగాణ ఐసీఎస్ఈ, ఐఎస్‌సీ ప్రాంతీయ పాఠశాలల అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు జరిగిన సీనియర్ బాలికల లాంగ్ జంప్‌లో హర్షిత (సెయింట్ జోసెఫ్ పబ్లిక్ స్కూల్) స్వర్ణ పతకం సాధించింది. సీనియర్ బాలికల 100 మీటర్ల పరుగులోనూ హర్షిత పసిడి నెగ్గింది. సీనియర్ బాలుర 100 మీటర్ల పరుగులో హర్షి అగస్త్యన్ స్వర్ణం, రుత్విక్ రజతం, జాన్సన్ కాంస్యం నెగ్గారు. జూనియర్ బాలికల 800 మీటర్ల పరుగులో నిఖిత (శ్రీసాయి పబ్లిక్ స్కూల్) స్వర్ణం నెగ్గగా, కీర్తన (శ్రీసాయి పబ్లిక్ స్కూల్), నిత్య (సెయింట్ జోసెఫ్ స్కూల్) రజత, కాంస్యాలు దక్కించుకున్నారు. సీనియర్ బాలుర షాట్‌పుట్‌లో జాన్సన్ (జాన్సన్ గ్రామర్ స్కూల్), కార్తీక్ సింగ్ (సుజాత పబ్లిక్ స్కూల్), శ్రీనివాస్‌రెడ్డి (అభ్యాస రెసిడెన్షియల్) తొలి మూడు స్థానాలు సాధించారు. అలాగే సీనియర్ బాలుర లాంగ్‌జంప్‌లో సత్యవర్ధన్, కార్తీక్ సింగ్, వినయ్‌రావు టాప్-3లో నిలిచారు.

ఫైనల్లో సెయింట్ పాల్స్ హైస్కూల్

యాష్ చంద్ర

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): తెలంగాణ స్టేట్ అంతర్ పాఠశాలల టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ సీనియర్ బాలుర విభాగంలో సెయింట్ పాల్స్ హైస్కూల్ ఫైనల్లోకి ప్రవేశించింది. మంగళవారం జరిగిన సెమీస్‌లో సెయింట్ పాల్స్ హైస్కూల్ 3-0తో భారతీయ విద్యాభవన్ (జూబ్లీహిల్స్)పై విజయం సాధించింది. సింగిల్స్‌లో యాష్ చంద్ర, అనూప్ ఆమ్రా, డబుల్స్‌లో చంద్ర-అనూప్ జోడీ గెలిచింది. మరో సెమీస్‌లో ప్రకాశం విద్యా నికేతన్ 3-0తో ఆల్ సెయింట్స్ హైస్కూల్‌పై నెగ్గింది. జూనియర్ బాలుర సెమీస్‌లో సెయింట్ పాల్స్ హైస్కూల్ 3-0తో లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌ను ఓడించింది.

గచ్చిబౌలిలోని గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ప్రపంచ చాంపియన్‌షిప్ రజత పతక విజేత పీవీ సింధు, కోచ్ గోపీచంద్‌ను అభినందిస్తున్న శాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, సాయ్ అథ్లెటిక్స్ కోచ్ నాగపురి రమేష్

ఫైనల్లో హెచ్‌సీఏ లెవెన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): మొయినుద్దౌలా గోల్డ్ కప్ టోర్నీలో హెచ్‌సీఏ లెవెన్, ఎయిర్ ఇండియా జట్లు ఫైనల్లో ప్రవేశించారు. హెచ్‌సీఏ లెవెన్-బరోడా సీఏ, ఎయిర్ ఇండియా-ఆంధ్రా కోల్ట్స్ జట్ల మధ్య మంగళవారం జరగాల్సిన సెమీస్ మ్యాచ్‌లు భారీ వర్షం కారణంగా రద్దయ్యాయి. దీంతో మెరుగైన రన్‌రేట్ ఉన్న హెచ్‌సీఏ లెవెన్, ఎయిర్ ఇండియా జట్లు టైటిల్ పోరుకు అర్హత సాధించాయి. ఈ నెల 31న ఆర్‌జీఐసీఎస్ మైదానంలో ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు.

క్వార్టర్స్‌లో సింధు

సింధు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఏఐటీఏ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో తెలంగాణ వర్ధమాన క్రీడాకారిణి సింధు క్వార్టర్స్‌లో ప్రవేశించింది. బెంగళూరులో మంగళవారం జరిగిన ప్రీ క్వార్టర్స్‌లో సింధు 7-6 (4), 6-1తో మోనాలిసా (మహారాష్ట్ర)పై విజయం సాధించింది. మౌలిక రామ్ (ఏపీ) 7-6 (3), 6-3తో నిఖిత (కర్ణాటక)పై నెగ్గింది.

భార్యను వేధించిన భర్తకు రిమాండ్

ఘట్‌కేసర్: అనుమానంతో భార్యకు వైద్య పరీక్షలు చేయించడంతో పాటు సున్నితమైన భాగాల్లో గాయపరిచిన భర్తపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. వరంగల్ జిల్లాకు చెందిన వ్యక్తికి తొర్రూర్‌కు చెందిన మహిళతో 2008లో వివాహం జరిగింది. సంవత్సరం పాటు సంసారం సాఫీగానే సాగింది. అనంతరం అతడు భార్యను అనుమానిస్తూ వేధింపులకు గురిచేసేవాడు. అతడికి గెయిల్ ఇండియాలో ఉద్యోగం రావడంతో ఘట్‌కేసర్ మండలంలోని అన్నోజిగూడ గ్రామానికి మకాం మార్చాడు. పలుమార్లు పెద్దలు చెప్పినా అతడిలో మార్పు రాలేదు. భార్యపై వేధింపులు తీవ్రతరం చేశాడు. దీంతో విసిగివేసారిన బాధితురాలు పిల్లలను తీసుకుని ఇంటి నుంచి వెళ్లిపోయింది. ఆమె తండ్రి పోలీసులను ఆశ్రయించాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు బాధితురాలు బంధువుల ఇంటి వద్ద ఉన్నట్టు తెలుసుకుని పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. ఆమె ఫిర్యాదుతో భర్తపై కేసు నమోదు చేశారు.

ఖాళీ స్థలంలో పార్కు నిర్మిస్తే తప్పేంటి

ఎన్ని పార్కులు నిర్మించినా తప్పులేదు : హైకోర్టు

హైదరాబాద్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): భరత్‌నగర్ కాలనీలోని ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేస్తున్న పార్కును ఆపాలంటూ దాఖలైన పిటిషన్‌లో జోక్యం చేసుకునేందుకు హైకోర్టు నిరాకరించింది. ప్రభుత్వ ఖాళీ స్థలంలో పార్కు నిర్మిస్తే తప్పేంటని పిటిషనర్‌ను ప్రశ్నించింది. ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో ఇటువంటి పార్కులు ఎన్ని ఏర్పాటు చేసినా తప్పులేదని స్పష్టం చేసింది. ఖాళీగా ఉంటే ఆక్రమణకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ఏసీజే జస్టిస్ రమేశ్ రంగనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం ఈ పిటిషన్‌పై విచారణను తోసిపుచ్చింది. ఆటస్థలాన్ని అధికారులు పార్కుగా మారుస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది నివేదించారు. ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఆడుకునేందుకు ఈ మైదానాన్ని వాడుకుంటున్నారని, దీన్ని పార్కుగా మారుస్తున్నామని ప్రభుత్వం తరఫున న్యాయవాది నివేదించారు.

15 రోజుల్లో నివేదిక ఇవ్వండి

● లోధాకు కమిషనర్ ఆదేశం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): సకల సౌకర్యాలు కల్పిస్తామంటూ ప్రకటనలు గుప్పించే నిర్మాణ సంస్థలు క్షేత్రస్థాయిలో ఆ స్థాయిలో వసతులు కల్పించడం లేదు. చివరి నిమిషంలో చేతులెత్తేస్తుండడంతో కొనుగోలుదారులు లబోదిబోమంటున్నారు. నిర్మాణ సమయంలోనే ప్లాట్ల విక్రయాన్ని ప్రారంభించి ముందస్తు బుకింగ్‌లు చేస్తోన్న రియల్ కంపెనీలు.. ఇచ్చిన హామీల ప్రకారం సౌకర్యాలు కల్పించడం లేదు. ఈ మోసాలకు చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రెరా) అందుబాటులోకి తీసుకువచ్చినా... పురోగతిలో ఉన్న, పూర్తయిన ప్రాజెక్టుల్లో మోసాలు జరుగుతూనే ఉన్నాయి. కేపీహెచ్‌బీ సమీపంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లోధా చేపట్టిన బెలేజ, మెరిడీయన్స్ ప్రాజెక్టుల్లో ఓపెన్ స్పేస్, పార్కింగ్ తదితర వసతుల లేమిపై అక్కడి నివాసితులు ఇటీవల జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు చేశారు. నిర్మాణ సంస్థ ప్రతినిధులు, ఆ అపార్ట్‌మెంట్ల వాసులతో సమావేశమైన కమిషనర్ గతంలో ఓసారి చర్చలు జరిపారు. తాజాగా మంగళవారం మరోసారి వారితో సమావేశం నిర్వహించి ఒప్పందం ప్రకారం ఎలాంటి సౌకర్యాలు కల్పించాలి..? ఏ వసతులు కల్పించారు..? అన్నది చర్చించారు. 15 రోజుల్లో వసతుల కల్పనకు సంబంధించిన నివేదిక సమర్పించాలని లోధా యజమాన్యాన్ని ఆదేశించారు. నివేదిక ఆధారంగా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది నిర్ణయిస్తామని జనార్దన్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో సీసీపీ దేవేందర్‌రెడ్డి, జోనల్ కమిషనర్ హరిచందన పాల్గొన్నారు.

ఏఎంసీని దుర్భాషలాడిన అదనపు కమిషనర్

● జనార్దన్‌రెడ్డి జోక్యంతో సద్దుమణిగిన వివాదం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ అసిస్టెంట్ మునిసిపల్ కమిషనర్ (ఏఎంసీ)ను ఓ అదనపు కమిషనర్ దుర్భాషలాడడం వివాదాస్పదమైంది. కింది స్థాయి అధికారి పట్ల పరుష పదజాలం ఉపయోగించడాన్ని నిరసిస్తూ కార్మిక సంఘాలు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశాయి. జీహెచ్‌ఎంసీ అదనపు కమిషనర్ (ఐటీ) కెనడి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఏఎంసీ పాండురంగారావును కెనడి బయటకు గెంటేయండి.. అంటూ రాయలేని భాషలో దుర్భాషలాడారు. దీనిపై పాండురంగారావు తీవ్ర మనస్తాపానికి గురైనట్టు సమాచారం. ఆయనకు మద్దతుగా గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ (జీహెచ్‌ఎంఈయూ) అదనపు కమిషనర్ దిష్టిబొమ్మను ప్రధాన కార్యాలయంలో దహనం చేసింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ.. స్థాయిని మరిచి కిందిస్థాయి ఉద్యోగులను కించపర్చేలా ఉన్నతాధికారులు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

వెంటనే కెనడిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వివాదం పెద్దదవుతుందని భావించిన కమిషనర్ జనార్దన్‌రెడ్డి జోక్యం చేసుకున్నారు. కమిషనర్ వద్ద జరిగిన సమావేశంలో ఒత్తిడిలో భాగంగా పొరపాటున నోరు జారానే తప్ప.. వేరే ఉద్దేశం తనకు లేదని, క్షమాపణ కోరుతున్నానని కెనడి పేర్కొన్నారు. దీంతో వివాదం సద్దుమణిగింది.

3న 'సైట్-ఎ -థాన్ వాక్'

బంజారాహిల్స్: అంధత్వ నివారణ, కంటి జబ్బులపై అవగాహన కలిగించేందుకు సాక్షం అనే స్వచ్ఛంద సంస్థ సెప్టెంబర్ 3న 'సైట్-ఎ-వాక్' పేరిట నెక్లెస్ రోడ్డులో నడక నిర్వహించనున్నది. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను మంగళవారం బంజారాహిల్స్‌లో సంస్థ నిర్వాహకుడు డాక్టర్ వేదప్రకాశ్, శర్మ, భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి జబ్బులపై అవగాహన లేకపోవడంతో చాలా మంది శాశ్వత అంధత్వం బారిన పడుతున్నారన్నారు. వాక్ ద్వారా కంటి సమస్యలను ప్రతి ఒక్కరికీ తెలియచేయనున్నట్టు తెలిపారు. వాక్‌లో సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

అప్రమత్తంగా ఉండండి : జనార్దన్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : వర్షాకాలం నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ జనార్దన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పురాతన భవనాల్లో ఉన్న వారిని ఖాళీ చేయించాలని సూచించారు. శిథిల భవనాలను తనిఖీ చేయాలని, వాటిలో ఎవరూ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సెల్లార్ తవ్వకాలపై నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని, ఇప్పటికే తవ్విన సెల్లార్ల వద్ద జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడే అవకాశమున్నందున దిగువన ఉండే వారిని ఖాళీ చేయించాలన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అవసరమైన సామాగ్రి, సిబ్బందిని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

కమిషనర్‌తో ఎమ్మెల్యేల సమావేశం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ జీహెచ్‌ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డితో అంబర్‌పేట ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీలు మంగళవారం వేర్వేరుగా సమావేశమయ్యారు. రామంతాపూర్ నుంచి ముసారాంబాగ్ వరకు రోడ్డు, గోల్నాక వద్ద అదనపు బ్రిడ్జి నిర్మించాలని కిషన్‌రెడ్డి కోరారు. రోడ్ల మరమ్మతు, పారిశుధ్య నిర్వహణ మెరుగుపర్చాలని, ఫుట్‌పాత్‌లు, రెండు పడకల ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. కందికల్ గేట్ నుంచి బార్కస్ వరకు ప్రస్తుతం ఉన్న బ్రిడ్జిని మరో 200 మీటర్ల మేర పొడిగించాలని, మిధాని వద్ద అండర్‌పాస్ నిర్మించాలని అక్బరుద్దీన్ కోరారు.

బేగంపేట ఎయిర్‌పోర్ట్ ఫ్లై ఓవర్
ప్రారంభ తేదీ : 30-12-1998
పొడవు : 512 మీటర్లు
లేన్‌లు : 4
నిర్మాణ వ్యయం : రూ.5.09కోట్లు
ఎన్ని సంవత్సరాలైంది..? : 19

సీటీఓ జంక్షన్ (సికింద్రాబాద్)
ప్రారంభ తేదీ : 28-05-1999
పొడవు : 625 మీటర్లు
లేన్‌లు : 4
నిర్మాణ వ్యయం : రూ.5.18 కోట్లు
ఎన్ని సంవత్సరాలైంది..? : 18

హరిహర కళాభవన్ ఫ్లై ఓవర్
ప్రారంభ తేదీ : 26-11-1999
పొడవు : 987 మీటర్లు
లేన్‌లు : 4
నిర్మాణ వ్యయం : రూ.9.88 కోట్లు
ఎన్ని సంవత్సరాలైంది..? : 18

తార్నాక ఫ్లై ఓవర్...
ప్రారంభ తేదీ : 15-08-1999
పొడవు : 526 మీటర్లు
లేన్‌లు : 4
నిర్మాణ వ్యయం : రూ.4.52 కోట్లు
ఎన్ని సంవత్సరాలైంది..? : 18

బషీర్‌బాగ్ ఫ్లై ఓవర్
ప్రారంభ తేదీ : 15-08-1999
పొడవు : 448 మీటర్లు
లేన్‌లు : 4
నిర్మాణ వ్యయం : రూ.3.77 కోట్లు
ఎన్ని సంవత్సరాలైంది..? : 18

మాసబ్‌ట్యాంక్ ఫ్లై ఓవర్
ప్రారంభ తేదీ :22-04-2001
పొడవు : 835 మీటర్లు
లేన్‌లు : 4
నిర్మాణ వ్యయం : రూ.8.07 కోట్లు
ఎన్ని సంవత్సరాలైంది : 16

తెలుగు తల్లి ఫ్లై ఓవర్
ప్రారంభ తేదీ : 22-01-2005
పొడవు : 1070 మీటర్లు
లేన్‌లు : 4
నిర్మాణ వ్యయం : రూ.22.97 కోట్లు
ఎన్ని సంవత్సరాలైంది..? : 12

నారాయణగూడ ఫ్లై ఓవర్
ప్రారంభ తేదీ : జులై 2001
పొడవు : 524 మీటర్లు
లేన్‌లు : 4
నిర్మాణ వ్యయం : రూ.6.60 కోట్లు
ఎన్ని సంవత్సరాలైంది..? : 16

వంతెనలపై వైబ్రేషన్స్..!

తెలుగు తల్లి ఫ్లైఓవర్‌పై పగుళ్లు

- రెండు దశాబ్దాలుగా మరమ్మతులు శూన్యం
- పట్టించుకోని ప్రభుత్వ విభాగాలు
- నిర్మాణంతోనే సరి.. నిర్వహణ గాలికి
- ఆలస్యంగా మేల్కొంటున్న జీహెచ్‌ఎంసీ
- మరమ్మతులకు కసరత్తు
- వర్షాకాలం అనంతరం చర్యలు

నారాయణగూడ ఫ్లైఓవర్

లాలాపేట ఫ్లైఓవర్ కింది భాగంలో బీటలు

ఇవి మహానగరంలో జామ్‌జాటానికి చెక్ పెట్టేందుకు నిర్మించిన ఫ్లై ఓవర్లు. నిర్మాణంతోనే తమ పని ముగిసిందని భావించిన ప్రభుత్వ విభాగాలు వాటి నిర్వహణను విస్మరించాయి. దీంతో దాదాపు రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన మెజార్టీ వంతెనలపై వైబ్రేషన్స్ వస్తున్నాయి.

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి)

1998, 99లో నగరంలో వంతెనలు అందుబాటులోకి వచ్చాయి. ట్రాఫిక్ జామ్ ఎక్కువగా ఉండే ప్రధాన జంక్షన్లలో సిగ్నల్ చిక్కులు లేని ప్రయాణం కోసం ఫ్లై ఓవర్ల నిర్మాణం ప్రారంభించారు. బేగంపేట, సికింద్రాబాద్, నారాయణగూడ, మసాబ్‌ట్యాంక్, తెలుగుతల్లి, బషీర్‌బాగ్.. ఇలా రెండు, మూడేళ్ల వ్యవధిలో దాదాపు 10 వంతెనలు నిర్మించారు. ఇందులో జీహెచ్‌ఎంసీ రెండు, మూడు వంతెనలు, ఆరేడు ఫ్లై ఓవర్లు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్‌ఎండీఏ) నిర్మించింది. 1998లో బేగంపేట ఫ్లై ఓవర్‌పై రాకపోకలు ప్రారంభం కాగా.. 99లో నగరంలో నాలుగు ఫ్లై ఓవర్లు అందుబాటులోకి వచ్చాయి. 2001లో నారాయణగూడ, మసాబ్‌ట్యాంక్, 2005లో తెలుగు తల్లి ఫ్లై ఓవర్‌పై రాకపోకలు షురూ అయ్యాయి. దశాబ్దంన్నర క్రితం నిర్మించిన ఫ్లై ఓవర్ల జీవిత కాలం నిర్వహణ లోపంతో క్రమేణా తగ్గుతోంది. 12 ఏళ్ల క్రితం నిర్మించిన తెలుగు తల్లి ఫ్లై ఓవర్‌పై ప్రస్తుతం వైబ్రేషన్స్ వస్తుండడం దీనికి నిదర్శనం. దీనిపై పది సెకన్లు వాహనం నిలిపితే వైబ్రేషన్స్ స్పష్టంగా తెల్సిపోతాయి. ఖైరతాబాద్, తార్నాక, బేగంపేట తదితర ఫ్లై ఓవర్లదీ అదే దుస్థితి.

బేరింగులు మార్చాలి..

ఫ్లై ఓవర్ల నిర్మాణ సమయంలో కాలమ్స్‌పై భారం పడకుండా ఇనుప బేరింగులు ఏర్పాటు చేస్తారు. వాటి ద్వారా నేరుగా భారం భూమిపై పడుతుంది. క్రమం తప్పకుండా పరిశీలించి బేరింగులకు ఆయిలింగ్ వంటివి చేస్తే.. 15 యేళ్ల వరకు ఉపయోగించవచ్చు. నగరంలో నిర్వహణ, మరమ్మతును గాలికొదిలేశారు. రెండు దశాబ్దాలు కావస్తోన్న ఫ్లై ఓవర్ల స్థితిని పరిశీలించిన దాఖలాలు లేవు. డబీర్‌పురా ఫ్లై ఓవర్ మరమ్మతు పనులను మూడేళ్ల క్రితం జీహెచ్‌ఎంసీ చేపట్టింది. బేరింగులు సరిగా పని చేయకపోవడం వల్లే వంతెనలపై వైబ్రేషన్స్ వస్తుంటాయని, అలాంటి చోట బేరింగులు మార్చడమే మేలని ఓ నిపుణుడు తెలిపారు.

మరమ్మతుకు జీహెచ్‌ఎంసీ యోచన...

ఒక్కో వంతెనలో పొడవును బట్టి ఒక్కో వైపు 15-20 స్పాన్‌లు ఉంటాయి. స్పాన్‌లలో ఉన్న బేరింగులను జాకీలు ఏర్పాటు చేసి మార్చాల్సి ఉంటుంది. ఈ పనులు ప్రత్యేక నైపుణ్యం ఉన్న సంస్థలు, సీనియర్ ఇంజనీర్లు మాత్రమే చేస్తారు. డబీర్పురా ఫ్లై ఓవర్ మరమ్మతు పనులకు రూ.1.8 కోట్లు ఖర్చు చేశారు. అత్యవసరంగా బేగంపేట, ఖైరతాబాద్, తెలుగుతల్లి, లాలాపేట ఫ్లై ఓవర్ మరమ్మతు పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని జీహెచ్‌ఎంసీ సీనియర్ ఇంజనీర్ ఒకరు తెలిపారు. ఫ్లై ఓవర్లు మరమ్మతు చేయాలంటే ఆ మార్గాల్లో ట్రాఫిక్ మళ్లించాల్సి ఉంటుంది. ఒక్కో స్పాన్‌లో బేరింగు మార్చాలంటే కనీసం నాలుగు రోజులు పడుతుందని అధికారులు చెబుతున్నారు. పనులు జరుగుతున్న వైపు మాత్రమే వాహనాల రాకపోకలు నిలిపివేస్తారు. మరోవైపు యథాతథంగా కొనసాగుతాయి. వంతెనల మరమ్మతు, నిర్వహణ పనులపై దృష్టి సారించాలని జీహెచ్‌ఎంసీ భావిస్తోంది. వర్షాకాలం అనంతరం ఆ దిశగా చర్యలు ప్రారంభిస్తామని చీఫ్ ఇంజనీర్ జియావుద్దీన్ తెలిపారు.

స్కానింగ్ చేయాలి : ప్రొఫెసర్ లక్ష్మణ్‌రావు, రవాణా విభాగం జేఎన్‌టీయూ

రహదారుల వ్యవస్థలో ఫ్లై ఓవర్లు చాలా కీలకం. క్రమం తప్పకుండా వాటి పరిస్థితి ఏంటన్నది పరిశీలించాలి. ఎప్పటికప్పుడు మరమ్మతు పనులు చేయాలి. బేరింగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ అవసరం. వాటి జీవిత కాలం ముగిస్తే మార్చేయాల్సి ఉంటుంది. ఫ్లై ఓవర్లలో పగుళ్లు, ఇతర డ్యామేజ్‌లు ఏర్పడ్డాయా..?, నిర్మాణ స్థిరత్వం ఎలా ఉందన్నది గుర్తించేందుకు నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ స్కానర్, టెరెస్ట్రియల్ స్కానర్‌తో పరిశీలించాలి. నగరంలో ఈ తరహా పరిశీలన ఇప్పటి వరకు జరగలేదు. నిర్వహణ మెరుగ్గా ఉంటేనే.. ఫ్లై ఓవర్లు ఎక్కువ కాలం ఉంటాయి.

ఖైరతాబాద్ ఫ్లైఓవర్

చారిత్రక విద్యాలయానికి చెదలు

ఇది ఆది హిందూ భవన్. ఒకప్పుడు ఇక్కడ విద్యాకుసుమాలు వికసించేవి. ఎందరినో విద్యావంతులుగా తీర్చిదిద్ది ఉన్నత శిఖరాలకు చేరేలా తోడ్పడింది. దేశంలోనే మొదటిసారి దళిత జాతి అభ్యున్నతి కోసం భాగ్యరెడ్డి వర్మ ఎంతో దూరదృష్టితో చాదర్‌ఘాట్‌లో దీన్ని స్థాపించారు. అక్కడ బాలికల ఉన్నత పాఠశాలను ఏర్పరిచారు. నేడది సమస్యల కోరల్లో కొట్టుమిట్టాడుతోంది.

- శిథిలావస్థకు ఆది హింధు భవన్
- అభివృద్ధికి చర్యలు చేపట్టాలని విద్యావంతుల వినతి

భాగ్యరెడ్డి వర్మ

(అఫ్జల్‌గంజ్)

విద్యతోనే దళితుల జీవితాలు బాగుపడతాయని భావించిన భాగ్యరెడ్డి వర్మ ఆదిహిందూ భవన్ స్థాపించారు. అనారోగ్యం కారణంగా 1933లో నిజాం ప్రభుత్వానికి పాఠశాలను అప్పగించారు. కాలక్రమంలో 1993 జూన్ మాసంలో రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు లభించింది. ఎంతో ఘన చరిత్ర కలిగిన ఈ భవనం నేడు నిర్లక్ష్యానికి గురవుతోంది. సరిపడా ఉపాధ్యాయులు లేక, మౌలిక వసతులు కరువై, పురాతన భవనం మరమ్మతులు నోచుకోకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతోంది. దశాబ్దం క్రితం కొంత మంది ఉపాధ్యాయులను నాటి ప్రభుత్వం కేటాయించినప్పటికీ చాలా మంది పదవీ విరమణ పొందారు. సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ నూతన నియామకాలు చేపట్టలేదు.

పెచ్చులూడుతున్న భవనం..

ఆది హిందూ భవన్‌లో చదువుకున్న విద్యార్థులు ఎంతో మంది దేశ విదేశాల్లో ఉన్నత హోదాల్లో కొనసాగుతున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. ముఖద్వారం మినహా భవనంలోని గోడలు, తరగతి గదులు, పైకప్పులు పెచ్చులూడిపోతున్నాయి. వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి తరగతి గదుల్లోకి నీరు చేరడంతో విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం సౌకర్యాలు లేక విద్యార్థినులు తీవ్రమైన ఇబ్బందులకు గురతున్నారు. భవనాన్ని చారిత్రక కట్టడంగా గుర్తించి మరమ్మతులు చేపట్టాలని పూర్వవిద్యార్థులు కోరుతున్నారు.

చదువుతో పాటు..

భాగ్యరెడ్డి వర్మ ఉన్న రోజుల్లో ఇక్కడ విద్యతో పాటు సాంస్కృతిక, చేతి వృత్తుల్లో శిక్షణ ఇప్పించేవారు. విద్యార్థినులకు కుట్టు శిక్షణ తరగతులు, ఫినాయిల్, సబ్బులు, వ్యాజ్‌లెన్ తయారీ నేర్పేవారు. మనో వికాసం కోసం ఇతర పాఠశాలల్లో జరిగే పోటీలకు పంపేవారు. ప్రతి సంవత్సరం నగరంలోని చారిత్రాత్మక ప్రాంతాల సందర్శన, రెండేళ్లకొకసారి విహార, విజ్ఞానయాత్రలు నిర్వహించడంతో పాటు పాఠశాల వార్షిక వేడుకలు నిర్వహించేవారు. ఆనాడు బోర్డ్ ఆఫ్ ఎగ్జామ్‌లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు అవార్డులను అందజేసి ప్రోత్సహించేవారు. ప్రస్తుతం ఈ పాఠశాల 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో కొనసాగుతుండగా ఎల్‌కేజీ, యూకేజీ ఆంగ్లంలో గత సంవత్సరం ప్రారంభించారు. మొత్తం 100 మంది విద్యను అభ్యసిస్తున్నారు.

ఉన్నతమైన వారసత్వ సంపద..

ఆది - హిందూ సోషల్ సర్వీస్‌లీగ్‌కు ఉన్నతమైన వారసత్వ సంపద ఉంది. అగ్ర వర్ణాలకు చెందిన ఎందరో ప్రముఖులు సంస్థ కార్యాలయాల్లో భాగస్తులయ్యారు. వారిలో ధన్‌రాజ్ గిరీజ్, ప్రతాప్ గిరీజ్ వంటి రాజులు, శ్రీ వామన్ నాయక్, జస్టిస్ ఆర్.ఎస్.నాయక్‌లు ముఖ్యులు. రాయ్ సి. బాలముకుంద్ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉండేవారు. ఆ తరువాత బారెట్లా రాయ్ సి. శ్రీకృష్ణన్, శ్రీ ఎం.డి గాడ్గిల్, న్యాయమూర్తి రాయ్ శంకర్ ప్రసాద్, జస్టిస్ గోపాల రావ్ ఎక్బోటె, దిలెసుఖ్‌రాం, ట్రేడ్ యూనియన్ నాయకుడు ఆమోలక్ రాం సంస్థకు అధ్యక్షులుగా పనిచేశారు. ద్రౌపత్ బర్కత్‌రాయ్, హైదరాబాద్ శాసనసభ స్పీకర్ శ్రీ కాశీనాథ్‌రావ్ వైద్య వంటివారు సంస్థ పోషకులుగా ఉండేవారు. డి.వి. శ్రీ ఖాండే ఉపాధ్యక్షులుగా ఉన్నారు.

వర్మ జయంతి వేడుకల్లో...

ఈ ఏడాది మే 22న పాఠశాల ప్రాంగణంలో భాగ్యరెడ్డి వర్మ 129వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మంత్రి జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భవన్ అభివృద్ధికి తప్పకుండా సహాయం అందిస్తామని వాగ్దానాలు చేశారు. వీలైనంత వేగంగా వీటిని అమలు చేస్తే పరిస్థితిలో చాలా మార్పు వస్తుంది.

ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలి..

ఆది హిందూ భవన్‌లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉంది. ఆనాడు 750 మంది విద్యార్థినులకు 33 మంది ఉపాధ్యాయులు ఉండేవారు. ప్రస్తుతం సుమారు 100 మంది విద్యార్థినులు ఉండగా ముగ్గురు ప్రభుత్వ ఉపాధ్యాయులు, 5గురు కాంట్రాక్టు ఉపాధ్యాయులు విద్యను బోధిస్తున్నారు. ఇక్కడ విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలంటే మరో ఏడుగురి ఉపాధ్యాయులను భర్తీ చేయాల్సిన ఉంది. ఆనాటి గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయులకు సరిపోవడంలేదని, దీన్ని పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అమ్మ నాన్న ఓ ఫిర్యాదు..!

తల్లిదండ్రులపై పిల్లల్లో పెరుగుతున్న అసహనం



"మా అమ్మ నన్ను సరిగ్గా చూడటం లేదు.. కొత్తగా పుట్టిన తమ్ముడంటేనే ఆమెకు ప్రేమ... నన్ను అసలు పట్టించుకోవడం లేదు" అని ఏకంగా ఓ చిన్నారి బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

"స్కూలుకెళ్తుంటే.. ఎవరో నన్ను కిడ్నాప్ చేశారు. దూరంగా వదిలేసి వెళ్లిపోయారు" అని అమాయకంగా బాలుడు చెప్పిన మాటలు నిజమే అనుకున్నారు. పోలీసుల దర్యాప్తులో అదంతా కట్టుకథ తేలింది. తల్లిదండ్రులు తన కోసం ఎదురుచూడాలనే ఈ డ్రామా ఆడినట్లుగా గుర్తించారు.

"కూకట్‌పల్లికి చెందిన పూర్ణిమ సాయి పదో తరగతి విద్యార్థిని. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయింది. 20 రోజుల పాటు ఆమె అదృశ్యం మిస్టరీగా మారింది. చివరకు ఆమె ముంబాయిలో దొరికింది. తల్లిదండ్రులతో ఉండటం ఇష్టం లేక ఇంట్లో నుంచి పారిపోయినట్లు చెప్పింది. పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చి ఆమెను తల్లిదండ్రులకు అప్పగించారు".

(బంజారాహిల్స్)

ఇప్పటి వరకు తల్లిదండ్రులు మాత్రమే.. 'పిల్లలు మా మాట వినట్లేదంటూ' ఫిర్యాదు చేయటం మాత్రమే విన్నాం. కానీ.. కొత్తగా పిల్లలు కూడా తాము తల్లిదండ్రుల నుంచి ఏం కోరుకుంటున్నామనేది తమ చేష్టల ద్వారా తెలియజేస్తున్నారు. మార్కులు.. ర్యాంకులు.. ఆరా తీసే తల్లిదండ్రులు.. తమకేం కావాలో తెలుసుకోవట్లేదంటూ పిల్లలే ధైర్యంగా చెబుతున్నారు. సెలవు దొరికితే చాలు.. కంప్యూటర్లకు అతక్కుపోయి.. రిమోట్‌తో చానళ్లను మార్చే ఆధునిక అమ్మానాన్నలను నిలదీస్తున్నారు. తమకోసం కాస్త సమయాన్ని కేటాయించాలని కోరుతున్నారు.

సారీ.. అంత టైమ్‌లేదు...

శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	రంగా 70 ఎ/సి - వనపర్తి	మహేశ్వరి - నారాయణ్‌పేట్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ	భవాని 70 ఎ/సి - పరిగి	కళాంజలి ఎ/సి - ఇల్లందు

SUPER HIT... నేడే చూడండి

సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

- ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
- మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
- ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
- ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
- 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
- బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
- కాచిగూడ - 12.35,5.10,10.00PM
- ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
- ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
- 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
- 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
- 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
- ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
- సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
- దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
- ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
- ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
- లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
- కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
- ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
- రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
- గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
- సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
- షెహన్ షా - చింతల్ 11.30,2.45
- హన్మకొండ 10.30,4.40,7.05
- నిజామాబాద్ 10.40, 4.40PM
- ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- ఎస్2 సినీమాస్ - వరంగల్ 12.45,3.30,9.30

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
మహాలక్ష్మి - కొత్తపేట 11.15,2.15
సప్న - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	సాయికృష్ణ ఎ/సి - పరిగి	అశోకా - నిజామాబాద్	అపర్ణ 70 ఎ/సి - మాన్వి
కిన్నెరసాని - ఖమ్మం	వెంకటేశ్వర - తిరుమలగిరి	రామకృష్ణ - నాగర్‌కర్నూల్	శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల	రాజశ్రీ ఎ/సి - రాయకల్	సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శాంతి ఎ/సి - కామారెడ్డి	వెంకటేశ్వర - తొర్రూర్	పద్మనాభ - రాయచూర్	లక్ష్మి - మహబూబాబాద్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	సినీమ్యాక్స్ - జహీరాబాద్	శివే 70 ఎ/సి - గంగావతి	కృష్ణ టాకీస్ - సత్తుపల్లి
శాంతి ఎ/సి - మరిపెడ	శ్రీనివాస ఎ/సి - తాండూర్	కూడలిసంఘమేశ్వర - సింధనూర్	

విజయవంతమైన 6వ వారం

అంజలి - సికింద్రాబాద్

- కూకట్‌పల్లి
- అమీర్‌పేట్
- కూకట్‌పల్లి
- కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట
లక్ష్మి 70 ఎ/సి - శంకరంపేట్
తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమన్‌గల్
విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం
శ్రీదేవి మల్టీప్లెక్స్ - హన్మకొండ
గీతా మల్టీప్లెక్స్ - నిజామాబాద్
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మరిపెడ
వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పాట: సిధారెడ్డి

నందిని సిధారెడ్డిని సన్మానిస్తున్న ఎల్లూరి శివారెడ్డి,తదితరులు

చిక్కడపల్లి: తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా డా. నందిని సిధారెడ్డిని 'తంగేడు పూలు' సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం త్యాగరాయగానసభలో ఘనంగా సత్కరించారు. భాషా సాంస్కృతిక శాఖ, పర్యాటక శాఖ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నందిని సిధారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పాటఅన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొని నందిని సిధారెడ్డిని సన్మానించి తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు డా.ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ సిధారెడ్డి సాహిత్యం జీవనది వంటిదన్నారు. ఈ కార్యక్రమంలో కవి నాళేశ్వరం శంకరం, ప్రజానాట్యమండలి నేత ఆర్ సైదులు, సంస్థ అధ్యక్షుడు రాఘవేంద్రరావు పాల్గొన్నారు.

గిరిజనాభివృద్ధికి రూ.4253కోట్లు: ఏపీ మంత్రి

రామ్మూర్తి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి ఆనందబాబు,తదితరులు

సెంట్రల్‌యూనివర్సిటీ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని గిరిజనాభివృద్ధి పథకాలకు రూ.4253 కోట్లు నిధులు కేటాయించిందని ఆ రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ, సాధికారిత శాఖమంత్రి నక్కా ఆనందబాబు చెప్పారు. గిరిజన సంక్షేమ విధానం, పరిశోధన, ఉత్తమ పరిపాలనా పద్ధతులు అనే అంశంపై సెంటర్ ఫర్ ఇన్ఫర్మేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్టమ్స్(సీఐపీఎస్)(హైదరాబాద్), హెచ్‌సీయూ, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ సంయుక్త ఆధ్వర్యంలో రెండురోజుల పాటు జరిగే జాతీయ సదస్సు మంగళవారం సెంట్రల్‌యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ లైఫ్‌సైన్సెస్‌లో ప్రారంభమైంది. ఈసదస్సును మంత్రి నక్కా ఆనందబాబు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి హెచ్‌సీయు ప్రో. వీసీ బీపీ సంజయ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ గిరిజన పరిశోధనా సంస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. సదస్సులో ఒడిశా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి గిరిధర్ గమాంగ్ , ఏపీ ట్రైబుల్ వెల్ఫేర్ విభాగం స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎం. పద్మ, సీఐపీఎస్ డైరెక్టర్ డాక్టర్ నివేదిత పీహరాన్, ప్రొఫెసర్ బీవీ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

వ్యవహారిక భాషా పితామహుడు 'గిడుగు'

ప్రేమాంజలి కవితాగానం సీడీని ఆవిష్కరిస్తున్న అతిథులు

చిక్కడపల్లి: వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు అని ప్రముఖ కవి, సీనియర్ పాత్రికేయుడు బిక్కి కృష్ణ అన్నారు. గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో తెలుగు వ్యావహారిక భాషోద్యమ పితామహులు, రావు బహద్దూర్ గిడుగురామమూర్తి పంతులు జయంతి , పురస్కారాల ప్రదానం కార్యక్రమం జరిగింది. ముఖ్య, గౌరవ అతిథులుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరాం, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ప్రముఖ కవి జస్టిస్ బి చంద్రకుమార్ ఈసందర్భంగా గిడుగు రామమూర్తి సాహితీ, సేవా పురస్కారాలను ప్రదానంచేసి, ప్రేమాంజలి కవితాగానం సీడీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కవి నాళేశ్వరం శంకరం, సీనియర్ పాత్రికేయుడు బైస దేవదాస్, పత్తిపాక మోహన్, గంగిరెడ్డి, ప్రముఖ గాయని గిడుగు సీతామహాలక్ష్మి, గిడుగు రామమూర్తి ఫౌండేషన్ చైర్మన్ కాంతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా నిమజ్జనాలు

ఖైరతాబాద్: వినాయక ఉత్సవాల ఐదో రోజున నిమజ్జనాలు జోరందుకున్నాయి. ఎన్టీఆర్ మార్గం, ట్యాంక్‌బండ్‌లపై పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలు నిమజ్జనం అయ్యాయి. మంగళవారం ఉదయం నుంచే హుస్సేన్‌సాగర్‌లో విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు భారీ ఊరేగింపులు వచ్చాయి. ఎన్టీఆర్ మార్గంలో నిమజ్జనాల కోసం ప్రత్యేకంగా నాలుగు క్రేన్‌లను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో పోలీసు, విద్యుత్, ఇరిగేషన్, హెచ్‌ఎండీఏ శాఖలు తమ తాత్కాలిక షెడ్ల ద్వారా ఏర్పాట్లను సమీక్షిస్తున్నాయి. ఇప్పటి వరకు అధికారికంగా పెద్ద వినాయక విగ్రహాలు 3వ రోజున రెండు క్రేన్ల సహాయంతో 160 నిమజ్జనం కాగా, 4వ రోజున 40 విగ్రహాలు, 5వ రోజున రాత్రి 8 గంటల వరకు 20 పెద్ద విగ్రహాలు నిమజ్జనమైనట్లు పోలీసులు తెలిపారు. నిమజ్జనాల సందర్భంగా ఎన్టీఆర్ మార్గంలో సెంట్రల్‌జోన్ డీసీపీ జోయల్ డేవిస్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. సైఫాబాద్ డివిజన్ ఏసీపీ సురేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ పూర్ణచందర్‌లు భద్రతను సమీక్షించారు.

బంజారాల సంప్రదాయాలను కాపాడుకోవాలి: ఎంపీ

మెగాసెసే అవార్డు గ్రహీత రాజేందర్ సింగ్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాయక్, తదితరులు

సోమాజిగూడ: బంజారాల సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుని భవిష్యత్తు తరాలకు అందించేందుకు కృషిచేయాలని మహబూబాబాద్ ఎంపీ సీతారాంనాయక్ అన్నారు.రవీంద్రభారతిలో మంగళవారం బంజారా తీజ్‌మేళా-17 కార్యక్రమం జరిగింది. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల్లో పనిచేస్తూ ఉత్తమ సేవలందించిన వారికి బంజారా కీర్తి పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీతోపాటు ఎమ్మెల్యే రవీంద్రనాయక్, మెగాసెసే అవార్డు గ్రహీత రాజేందర్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తీజ్ పండుగను కూడా ప్రభుత్వం గుర్తించాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి జగన్నాథం, వంశీ నాయక్, జయ్‌రాం గురుస్వామి, ములు గు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రహ్లాద్, సెంట్రల్‌జోన్ ఎస్పీ మోహన్ సింగ్, అమీర్‌పేట కార్పొరేటర్ శేషుకుమారి పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అకట్టుకున్నాయి.

ఆకాశవాణి సదస్సుకు విశేష స్పందన

సోమాజిగూడ : రెండు రోజుల పాటు నగరంలోని రవీంద్రభారతిలో నిర్వహించిన తెలుగు భాషా సాహిత్య సేవలో ఆకాశవాణి సదస్సుకు విశేష స్పందన లభించింది. ఇందులో ఆకాశవాణి విశ్రాంత డైరెక్టర్లు వేదవతి, కే.బి గోపాలం, యం. కృష్ణకుమారి, మల్లాది సూరిబాబు,కృష్ణ మోహన్, ప్రభుత్వ సలహాదారు కేవీ రమణచారి, అసిస్టెంట్ డైరెక్టర్ ఉదయ్ శంకర్‌లతో పాటు ప్రముఖ కవులు, కళాకారులు, రచయితలు పాల్గొని వారి అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ ఆకాశవాణిలో ప్రసారాలు వస్తున్నాయంటే చాలు ఎంత బిజీగా ఉన్న రేడియే ముదు వాలిపోయే వాళ్లమని, ఒక్కసారైన ఆకాశవాణిలో ఉద్యోగం చేయాలన్నది తన చిరకాల కోరిక అన్నారు. అనంతరం సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ మొదటిసారిగా తమ ఇంట్లో రేడియేనే ఉందన్నారు. ఆకాశవాణి ప్రజలను చైతన్య వంతులుగా చేయడంలో కీలకపాత్ర పోషించిందన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి

సినిమా గైడ్

హిందీ

ఎ జంటిల్‌మన్
రామకృష్ణ 70 - 6.00, 9.15. సెన్సేషన్ 70 (ఖైరతాబాద్) 12.00, 7.00, 10.00. శ్రీసాయిరాజ (ముషీరాబాద్) 11.30, 2.30, 6.00, 9.00. టివోలి 11.00, 7.40, 10.30. వెంకటరమణ 70 - 11.30, 2.30, 6.00, 9.15. యాదగిరి(సంతోష్‌నగర్) 11.30, 2.30, 6.00, 9.00. పీవీఆర్(సుజనామాల్) 10.45, 12.50, 5.00, 7.55, 10.50. పీవీఆర్(పంజాగుట్ట) 10.10, 1.05, 7.25, 10.50. ప్రసాడ్స్ 10.00, 3.15, 5.45, 11.00. మిరాజ్(శాలిని శివాని) 4.55, 7.45, 10.15. ఐనాక్స్(ఎంపీ మాల్) 10.00, 3.20, 7.45, 10.30. ఐనాక్స్(జీవీకే) 10.00, 12.50, 7.35, 10.35. పీవీఆర్(ఆర్కే) 10.25, 4.25, 11.05. పీవీఆర్(ఇనార్బిట్‌మాల్) 10.40, 1.35, 7.15, 10.10. సినీప్లానెట్(కొంపల్లి) 1.40, 10.30. సినీటౌన్ (మియాపూర్) 11.15, 9.30. బీవీకే విజయలక్ష్మి 4.30. రాధిక(కాప్రా) 10.45 పి.ఎం. ఎం.క్యూబ్(అత్తాపూర్) 10.30, 7.45. సినీస్క్వేర్ 1.50, 7.40. కార్నివాల్(అమీర్‌పేట్) 2.00, 7.30, 10.20. లక్ష్మీకళ సినీప్రైడ్ 5.45.

బందూక్ బాజ్
పద్మావతి(కాచిగూడ) 11.30, 2.30, 6.00, 9.15. ప్రసాడ్స్ 10.45 పి.ఎం. పీవీఆర్ 2.00. టివోలి 5.00. పీవీఆర్ (ఫోరంమాల్) 5.15. మిరాజ్ (శాలిని శివాని) 2.00. ఐనాక్స్(ఎంపీ మాల్) 7.35. ఐనాక్స్(జీవీకే) 4.35. పీవీఆర్(ఇనార్బిట్ మాల్) 4.30. సినీస్క్వేర్(ఉప్పల్) 4.40. కార్నివాల్(అమీర్‌పేట్) 1.40.

స్నిఫ్
కార్నివాల్(అమీర్‌పేట్) 12.00. ఎం.క్యూబ్ 4.55. పీవీఆర్(ఇనార్బిట్‌మాల్) 4.35. ఐనాక్స్(జీవీకే) 1.55. ఐనాక్స్(ఎంపీ మాల్) 3.00. ప్రసాడ్స్ 3.45. పీవీఆర్(సుజనామాల్) 8.15. టివోలి 3.00.

బార్లీ కి బర్ఫీ
పీవీఆర్ (ఇనార్బిట్‌మాల్) 4.30. ఐనాక్స్(జీవీకే) 11.10 ఎ.ఎం. ఐనాక్స్(ఎంపీ మాల్) 12.20. ప్రసాడ్స్ 5.45. పీవీఆర్(సుజనామాల్) 5.30. టివోలి 10.00.

టాయిలెట్ ఏక్ ప్రేమ్ కథ
ఐనాక్స్(జీవీకే) 10.20 పి.ఎం. ఐనాక్స్(ఎంపీమాల్) 10.10 పి.ఎం. పీవీఆర్(ఫోరంమాల్) 1.40.

ఖైదీ బ్యాండ్
కార్నివాల్(అమీర్‌పేట్) 5.00. పీవీఆర్(ఇనార్బిట్ మాల్) 1.55, 10.55. పీవీఆర్(ఆర్కే) 1.45. ఐనాక్స్(జీవీకే) 2.05. ఐనాక్స్(ఎంపీమాల్) 5.00. మిరాజ్(శాలిని శివాని) 1.30. రామకృష్ణ 35 (ఆబిడ్స్) 11.30, 2.30. ప్రసాడ్స్ 8.15. పీవీఆర్(పంజాగుట్ట) 5.05. పీవీఆర్(సుజనా మాల్) 11.40, 8.00. టివోలి 12.30, 7.30.

ఇంగ్లీష్

ది డార్క్ టవర్
ప్రసాడ్స్ ఐమ్యాక్స్ 2.45. పీవీఆర్(ఇనార్బిట్‌మాల్) 4.20. పీవీఆర్(పంజాగుట్ట) 2.35. పీవీఆర్(ఫోరం మాల్) 2.30, 8.10.

ట్రూత్ టు పవర్
పీవీఆర్(సుజనామాల్) 10.50 పి.ఎం.

అన్నా బెల్లె
ప్రసాడ్స్ ఐమ్యాక్స్ 12.30, 5.15, 11.00. పీవీఆర్ (పంజాగుట్ట) 11.30, 4.55, 8.20. పీవీఆర్(ఫోరం మాల్) 10.15, 1.45, 5.05, 10.40. టివోలి ఎక్స్‌ట్రీం 4.55. మిరాజ్(శాలిని శివాని) 11.30, 10.45. ఐనాక్స్(ఎంపీ మాల్) 10.15, 5.25, 10.20. ఐనాక్స్ (జీవీకే) 10.20, 3.40, 11.00. పీవీఆర్(ఆర్కే) 4.15. పీవీఆర్(ఇనార్బిట్‌మాల్) 11.00, 2.15, 8.30. సినీపోలీస్(సీసీపీఎల్) 11.10, 2.25, 8.25. కార్నివాల్(అమీర్‌పేట్) 5.30, 8.20.



ఖైరతాబాద్ గణపతిని దర్శించుకున్న కార్పొరేటర్లు

భారీ గణపతి వద్ద

భక్తుల సందడి

ఖైరతాబాద్: ఖైరతాబాద్ శ్రీ చండీ కుమార అనంత మహాగణపతిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. మంగళవారం వర్షం కురిసినా చాలా మంది తడుస్తూనే గణపతిని దర్శించుకున్నారు. స్థానిక కార్పొరేటర్ విజయారెడ్డి ఆహ్వానం మేరకు పలువురు కార్పొరేటర్లు గణపతిని దర్శించుకున్నారు. ఇందులో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ సంజయ్‌గౌడ్, రహ్మత్‌నగర్ కార్పొరేటర్ షఫీ, వెంగళరావునగర్ కార్పొరేటర్ కిలారి మనోహర్ ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పట్నం- పటం

కారు కావాలా !

మనకు అక్కర్లేని వస్తువులను అక్కడపెట్టి, కావాల్సిన వాటిని అక్కడి నుంచి తీసుకునే కార్యక్రమమే వాల్ ఆఫ్ కైండ్‌నెస్..హైదర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన వాల్ వద్ద ఎవరో ఇలా కార్‌ను పార్క్ చేశారు.

ఫొటో: చౌడారపు రామృకృష్ణ, నిజాంపేట రోడ్

బొమ్మ అంబరీపై సవారీ

ఖైరతరాబాద్ ఫ్లైఓవర్‌పై మంగళవారం బొమ్మ ఏనుగుపై ఎక్కి వెళుతున్న యువకులు

ఫొటో: అనిల్‌కుమార్

మీరూ ఫొటోలు పంపొచ్చు

మీకు రిపోర్టింగ్ చేయాలని ఉందా? అందుకు ఇదో అవకాశం.. మీ చుట్టూ కనిపించే సమస్యలను ఆంధ్రజ్యోతి ద్వారా వెలుగులోకి తేవొచ్చు. ఆ సమస్యపై మీరు తీసిన ఫొటోలను patnampatam@gmail.com, citybureau@andhrajyothy.comకు పంపండి. సమస్య ఉన్న ప్రాంతం, మీ పేరు, చిరునామా, మొబైల్ నంబరు తెలియచేయగలరు.

నాలా.. అంతా మా ఇష్టం

- జీహెచ్ఎంసీ వైఖరిపై విమర్శలు
- ఇరిగేషన్ ఎన్ఓసీ పేరిట దందా
- చెరువులు, నాలాల నిర్ధారణలో ఇష్టారాజ్యం
- బఫర్ జోన్ గుర్తింపూ అంతే
- దీప్తిశ్రీనగర్ ముంపునకు అదే కారణం
- పలుమార్లు మారిన నాలా అలైన్‌మెంట్

వర్షానికి నీట మునిగిన దీప్తిశ్రీనగర్(ఫైల్)

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మహానగరం ముంపునకు కారణమేంటి..? ఎవ్వరినడిగినా చెప్పే సమాధానం వరద ప్రవాహ వ్యవస్థ లేకపోవడమే. మరి వర్షపు నీరు వెళ్లేందుకు ప్రత్యేకంగా నిర్మించిన నాలాలు ఏమయ్యాయి..? ఇప్పటికీ ఆక్రమణ ఎలా జరుగుతోంది..? దీనికి సహకరిస్తున్నదెవరు..? అసలు నాలాల నిర్ధారణ ఎలా జరుగుతోంది..? అంటే అధికార యంత్రాంగమే కారణం. కథ, స్క్రీన్ ప్లే, డైరెక్షన్.. అంతా తామే అయి ఆక్రమణదారులకు సహకరిస్తున్నారు. ఇప్పటికే కనుమరుగైనవి పోను అక్కడక్కడా మిగిలిన నాలాలు, చెరువుల ఆక్రమణకు అధికారికంగా సహకరిస్తున్నారు. నాలాల నిర్ధారణ పేరిట అధికారులు ఆడుతోన్న డ్రామా.. ముంపునకు కారణమవుతోంది. తాజా వరద ముంపుతో నాలాల నిర్ధారణ మరోసారి చర్చనీయాంశమైంది. మియాపూర్‌లోని దీప్తిశ్రీనగర్ చుట్టూ చెరువులు ఉన్నాయి. ఆ చెరువులు నిండితే సాసర్‌లా ఉండే ఈ ప్రాంతానికి వర్షపు నీరు ఎక్కువగా వస్తోంది. వరద నీరు దిగువకు సాఫీగా వెళ్లేలా పటేల్ చెరువు సర్‌ప్లస్ నాలాకు అనుసంధానం చేయాలి. ఇందుకోసం ఒక చానల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ఓపెన్ ఏరియా ఉన్నప్పుడు దిగువకు ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు ఉండేవి కాదు. కాలగమనంలో నిర్మాణాలు రావడంతో ప్రవాహ వ్యవస్థ ఇరుకుగా మారింది. నిర్మాణ అనుమతుల జారీ సమయంలోనే దిగువకు వెళ్లేలా నాలా అలైన్‌మెంట్‌ను ఖచ్చితంగా గుర్తించాలి. ప్రైవేట్ స్థలాలుంటే పరిహారం చెల్లించాలి. అలా కాకుండా ముందు దరఖాస్తు చేసుకున్న వారికల్లా అనుమతులిచ్చిన అధికారులు.. చివరకు వచ్చే సరికి కొందరు నిర్మాణదారులను నాలా కోసం స్థలం వదలాలని సూచించారు. నాలాలు, చెరవులు ఉంటే ఆక్రమించే అలవాటున్న రియల్టర్లు తమ సైట్‌లో నాలా కోసం స్థలం ఎందుకు వదులుతారు. వారిని గుడ్డిగా నమ్మిన జీహెచ్ఎంసీ యంత్రాంగం పనులు జరుగుతోన్న సమయంలో అటువైపు కూడా కన్నెత్తి చూడలేదు. తిరుమల ఇన్ ఫ్రాకు అనుమతి ఇచ్చే సమయంలో కూడా పట్టణ ప్రణాళికా అధికారులు ఇరిగేషన్ ఎన్ఓసీ అడిగింది. ఇరిగేషన్ అధికారులు నాలాకు కొంత స్థల వదలాలనే నిబంధనతో అనుమతి ఇవ్వాలని, ఆ సైట్ నుంచి దిగువకు నాలా నిర్మాణానికి అనువుగా ఉంటుందని సూచించారు. ఇలా ఈ ప్రాంతంలో నాలా అలైన్‌మెంట్‌ను పలుమార్లు మార్చినట్టు స్థానికులు చెబుతున్నారు. మీ సైట్ నుంచి నాలాకు స్థలం వదలాలని చెప్పే అధికారులు.. వారితో ఒప్పందం కుదిరాక దానిని రద్దు చేసి మరో చోటికి మారుస్తున్నారు. అంతకుముందు ఓ ప్రజాప్రతినిధి కోసం నాలాను మార్చారని చెబుతున్నారు. తిరుమల ఇన్ ఫ్రా విషయంలోనూ అదే జరిగినట్టు తెలుస్తోంది. ఆ సంస్థ నాలా కోసం కాదు.. నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్‌లు కూడా వదలకున్నా ఎవరూ పట్టించుకోలేదు. పక్కన ఉన్న భవనం ప్రహరీ అంచుల వరకు సెల్లార్ తవ్వారు. దీంతో నీళ్లు దిగువకు వెళ్లకుండా ఆ ప్రాంతం నీట మునిగింది. పక్కన ఉన్న ప్రహరీ కూడా కూలింది. ఇది ముమ్మాటికీ జీహెచ్ఎంసీ నిర్లక్ష్యమే అని స్థానికులు మండిపడుతున్నారు.

గతంలోనూ...

నాలాల నిర్ధారణలో అవకతవకలు ఇవ్వాళ కొత్త కాదు. జీహెచ్ఎంసీలోని అధికారుల సహకారంతోనే ఆక్రమణల పర్వం కొనసాగుతోంది. గతంలో వెస్ట్‌జోన్‌లో ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ నాలాపైనే బహుళ అంతస్తుల భవనం నిర్మించింది. నాలా వెడల్పు 10 మీటర్ల కంటే ఎక్కువగా ఉంటే ఒక్కోవైపు తొమ్మిది మీటర్ల బఫర్ జోన్ వదలాలి. వెడల్పు 10 మీటర్ల కంటే తక్కువుంటే ఇరువైపులా రెండు మీటర్ల చొప్పున బఫర్ జోన్ గుర్తించాలి. కొన్ని నాలాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు సక్రమంగా లేకపోవడం.. మరి కొన్నింటి మ్యాపులు ఉన్నా.. అధికారులు మాయ చేస్తున్నారు. నాలా వాస్తవ వెడల్పును పరిగణనలోకి తీసుకోకుండా ప్రస్తుతం ఉన్న దానిని బట్టి బఫర్ గుర్తిస్తున్నారు. అది కూడా పూర్తిస్థాయిలో వదలకుండా రియల్ వ్యాపారులు నాలాలు ఆక్రమించి భవనాలు నిర్మిస్తున్నారు. నిర్మాణ సమయంలో క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిన అధికారులు వారి ప్రలోభాలకు తృప్తి చెంది తనిఖీలను మరుస్తున్నారు. దీంతో నాలాలు, చెరువులు ఆక్రమణలకు గురవుతుండగా... వర్షం వచ్చిందంటే ప్రజలకు వరద బాధలు తప్పడం లేదు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ ఎస్ సింగ్

దెనా బ్యాంకు ఆధ్వర్యంలో మెగా క్రెడిట్ క్యాంప్

బంజారాహిల్స్: దెనా బ్యాంకు హైదరాబాద్ జోనల్ కార్యాలయంలో మెగా క్రెడిట్ క్యాంప్ పేరిట మంగళవారం ప్రత్యేకంగా రుణాల ఇచ్చేందుకు డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌ను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ ఎస్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన 67 కోట్ల రూపాయల రుణాలను వినియోగదారులకు అందచేశారు. అనంతరం మాట్లాడుతూ 60 కోట్ల రూపాయలు వ్యవసాయ, ముద్రా, ప్రభుత్వ పథకాలు, విద్యా రుణాలకే కేటాయించినట్టు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంకు జోనల్ మేనేజర్ అశ్విన్ దలాల్, డిప్యూటీ జోనల్ మేనేజర్ పీవీఆర్ఎస్ ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి..
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
మీ ఆత్మీయులలో.. మీ సహోద్యోగులలో..
మీ కుటుంబ సభ్యులలో.. ఎవరైనా రిటైర్ అవుతున్నారా ?
అలాంటి వారు తమ విధి నిర్వహణలోని అనుభవాలు, సలహాలు, సూచనలు ఇచ్చి మీ అభివృద్ధికి మార్గదర్శకులై ఉంటారు. అయితే వారికి తీపి గుర్తుగా, మీ అమూల్యమైన కానుకగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి.. ఉద్యోగ విరమణ శుభాకాంక్షల అక్షర సుమాంజలులు...
25% రాయితీ కల్పిస్తుంది
ఆంధ్రజ్యోతి
అందిస్తుంది సులువైన మార్గం.. ఉద్యోగ విరమణ ప్రకటనలకు

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నం.76, రోడ్ నం. 70, అశ్వని ఎన్‌క్లేవ్, హుడా హైట్స్, జర్నలిస్ట్ కాలనీ, జూబ్లి హిల్స్, హైదరాబాద్- 500 034.
ఫోన్ : 23558466, సెల్: 9985411199
వివరాలకు మీ జోన్ పరిధిలోని మా ఎగ్జిక్యూటివ్‌ని సంప్రదించండి:
అమీర్‌పేట్: 9985408944, 9985401223 - కూకట్‌పల్లి: 9985411086, 9985921366, 9985400015 - శేరిలింగంపల్లి: 9985921392, 9985410659 - సికింద్రాబాద్: 9985921364, 9985921365 తార్నాక: 9985908909, 9985402127 - దిల్‌సుఖ్‌నగర్ : 9985402786 ఎల్.బి.నగర్: 9985435777 - చిక్కడపల్లి: 9985921362, 9985400064, అబిడ్స్: 9985403628 - మెహిదీపట్నం: 9703618721, 9985921368 - చార్మినార్: 9985921389

● ఉద్యోగులకు అమలుచేస్తున్న సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలంటూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితారాణకు వినతి పత్రం ఇస్తున్న టీఎన్జీవో కేంద్రసంఘం అధ్యక్షుడు కె.రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.రాజేందర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ముజీబ్ హుస్సేనీ తదితరులు

-నాంపల్లి

జై గణేశ మహారాజ్‌కీ జై

కోఠి బ్యాంక్ స్ట్రీట్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలో పాల్గొన్న స్పీకర్ మధుసూదనాచారి, టీఆర్ఎస్ నేతలు ఆర్వీ మహేందర్‌కుమార్, శాంతిదేవి

(ఆబిడ్స్ జోన్ బృందం)

గోషామహల్, నాంపల్లి నియోజకవర్గాల్లో గణేశ్ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. వివిధ చోట్ల ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద భక్తుల సందడి నెలకొన్నది. భారీసెట్లతో శోభయమానంగా అలంకరించిన మండపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. భక్తులు కుటుంబాలతో కలిసి వినాయకుడికి భక్తి ప్రవత్తులతో పూజాదికాలు నిర్వహించారు. మండపాల వద్ద రోజూ సామూహిక హారతి, తీర్థ ప్రసాదాల పంపిణీ చేస్తున్నారు. నాంపల్లి, గోకుల్‌నగర్, బజార్‌ఘట్, మల్లేపల్లి పరిసరాల్లో రాత్రి వేళలో భక్తులు వినాయకుడిని స్తుతిస్తూ భక్తి కీర్తనలు, భజనలు చేస్తున్నారు. వివిధ రాజకీయ పార్టీల నేతలు మండపాలను దర్శించుకుంటున్నారు. మంగళవారం కొన్నిచోట్ల విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

నాంపల్లి పరిసరాల్లో వినాయక మండపాలకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు ● నిమజ్జనానికి తరలివెళుతున్న దృశ్యం

మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

సెంట్రల్‌జోన్ డీసీపీ జోయల్ డేవిస్

హిమాయత్‌నగర్‌లో గణపతి సన్నిధిలో డీసీపీ జోయల్ డేవిస్

హిమాయత్‌నగర్: గణేష్ ఉత్సవాలు ముగిసే వరకు మండపాల నిర్వాహకులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సెంట్రల్‌జోన్ డీసీపీ జోయల్‌డేవిస్ సూచించారు. నారాయణగూడ పీఎస్ పరిధిలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలోని ప్రధానమైన మండపాలను మంగళవారం ఆయన సందర్శించారు. మండపాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా పరంగా సూచనలను పాటిస్తున్నారా, లేదా అనే విషయాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఇప్పటివరకు ఉత్సవాలు ప్రశాంతంగా, ఉత్సాహంగా కొనసాగుతున్నాయనే, ఇదే స్ఫూర్తిని నిమజ్జనం వరకు కొనసాగించాలని ఆయన నిర్వాహకులకు సూచించారు. ఆబిడ్స్ డివిజన్ ఏసీపీ రాఘవేంద్రరెడ్డి, నారాయణగూడ సీఐ బండారి రవీందర్‌యాదవ్, ఎస్సైలు, సిబ్బందితో కలిసి ఆయన పూజలు చేశారు.

'క్విజ్ పోటీలు ప్రతిభకు సోపానం'

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

అఫ్జల్‌గంజ్: క్విజ్ పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగిన ప్రతిభ వెలికితీయడంతో పాటు పోటీ పరీక్షల్లో రాణించేందుకు ఉపకరిస్తుందని ఆల్ సెంయింట్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ సెబాస్టియన్, వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ హృదయ్ కుమార్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం అబిడ్స్ గన్‌ఫౌండ్రీలోని ఆల్‌సెయింట్స్ స్కూల్‌లో క్విజ్-2017 పేరిట పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు జంటనగరాలకు చెందిన 16 పాఠశాలల విద్యార్థులు సుమారు 160 మంది హాజరయ్యారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ బ్రదర్ సెబాస్టియన్, హృదయ్ కుమార్ చేతుల మీదుగా నగదు, మెమోంటోలతో సత్కరించారు. పాఠశాల పీఆర్ఓ మైఖేల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాన.. హైరానా

నగరంలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్ర వరకూ ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. 5గంటల తర్వాత ఉధృతం అయ్యింది. కోఠీ ఉమెన్స్ కాలేజీ వద్ద భారీ వర్షానికి వివిధ పనుల మీద బయటకెళ్లిన ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. వాహనదారులదీ అదేతీరు. మహిళలు ఇలా పరుగులు తీశారు

వర్షంలో మహిళల అవస్థలు

గొడుగు సాయంతో..

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

గోవిందరావు : 9703618721

అనీల్ : 9985403628

డివిజన్‌లో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి పర్యటన నేడు

అంబర్‌పేట: ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి బుధవారం అంబర్‌పేట డివిజన్‌లో పర్యటిస్తారని బీజేపీ డివిజన్ అధ్యక్షుడు డి.నాగభూషణం, ప్రధాన కార్యదర్శి ఆర్.కృష్ణ ముదిరాజ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ఆలీకేఫ్ చౌరస్తా నుంచి ఎమ్మెల్యే పాదయాత్ర ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. పాదయాత్రలో దుర్గానగర్, అంబేద్కర్‌నగర్ బస్తీల్లో స్థానికుల సమస్యలను ఎమ్మెల్యే తెలుసుకుంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

కాచిగూడ నుంచి రాయలసీమకెళ్లే ఆర్టీసీ బస్సుల వేళలు

కాచిగూడ, బర్కత్‌పుర ఆర్టీసీ డిపోల నుంచి రాయలసీమకు సూపర్‌లగ్జరీ బస్సులను నడుపుతున్నారు. ప్రతి రోజూ ఈ రెండు డిపోల నుంచి బస్సులు బయలుదేరి మొదట కాచిగూడ రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్‌కు వస్తాయి. అక్కడి నుంచి నేరుగా మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ గుండా సీమాంధ్రకు వెళుతున్నాయి. ప్రయాణికులు ఈ ఆర్టీసీ బస్సులను సద్వినియోగం చేసుకోవచ్చు. ముందుగా అడ్వాన్స్ రిజర్వేషన్ చేయించుకోవచ్చు.

1. **హైదరాబాద్ - నంద్యాల:** (సర్వీసనెం.1227) వయా జడ్చర్ల, కొత్తకోట, పెబ్బేర్,కర్నూల్.
   బయలుదేరు సమయం: 16:45గంటలకు
2. **హైదరాబాద్ - కుప్పం:** సర్వీస్‌నెం.1753, వయా జడ్చర్ల, కర్నూల్, అనంతపురం, మదనపల్లి, పలమనేరు, వి.కోట) బయలుదేరు సమయం : 18:45 గంటలకు
3. **హైదరాబాద్-కడప:**(సర్వీస్‌నెం.1742, వయా జడ్చర్ల, కర్నూల్, నంద్యాల, ఆళ్లగడ్డ, మైదుకూరు) బయలుదేరు సమయం : 11:40 గంటలకు
4. **హైదరాబాద్ - మైదుకూరు:** (సర్వీస్ నెం 1748, వయా జడ్చర్ల, కర్నూల్, కోవెలకుంట్ల, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు) బయలుదేరు సమయం : 07:40 గంటలకు
5. **హైదరాబాద్ - ధర్మవరం:** (సర్వీస్ నెం1746, వయా జడ్చర్ల, కర్నూల్, డోన్, గుత్తి) బయలుదేరు సమయం: 06:15 గంటలకు
6. **హైదరాబాద్ - తాడిపత్రి:** వయా జడ్చర్ల, కర్నూల్.
   బయలుదేరు సమయం : 07:00గంటలకు

సంతలు

అంబర్‌పేట నియోజకవర్గంలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో ప్రజలకు తాజా కూరగాయలు అందించేందుకు వారంతపు సంతలు నిర్వహిస్తున్నారు. ఒక్కోరోజు ఒక్కోప్రాంతంలో సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతున్నాయి.

ఆదివారం: బాగ్‌అంబర్‌పేట, పాములబస్తీ, తిలక్‌నగర్, **సోమవారం:** రహత్‌నగర్, చప్పల్‌బజార్, మోతిమార్కెట్, మేదరబస్తీ, న్యూనల్లకుంట, **మంగళవారం :** సోమసుందర్‌నగర్, ఓవైసీనగర్, బర్కత్‌పుర ఫీఫ్ కార్యాలయం ప్రధానగేట్ పక్కన, వ్యవసాయ శాఖ డీసీఎం మొబైల్ వ్యాన్, **బుధవారం:** బర్కత్‌పుర అర్చక భవన్, **గురువారం:**పటేల్‌నగర్‌చౌరస్తా, శ్రీనివాసనగర్, బర్కత్‌పుర లింగంపల్లి చౌరస్తా, బతుకమ్మకుంట. **శనివారం:** అంబర్‌పేట ప్రేమ్‌నగర్ రిషి విద్యానికేతన్ స్కూల్ సమీపంలో.. సంతలు జరుగుతాయి.

రూ.5 భోజన కేంద్రాల సమాచారం

అంబర్‌పేట నియోజకవర్గం పరిధిలోని ఐదు మున్సిపల్ డివిజన్లలో జీహెచ్‌ఎంసీ అన్నపూర్ణ పథకం ద్వారా రూ.5 భోజన కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ భోజన కేంద్రాలు ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు తెరచుకుని ఉంటాయి. గోల్నాక డివిజన్‌లో డీమార్ట్ ఎదురుగా, అంబర్‌పేట డివిజన్‌లో ఆలీకేఫ్ చౌరస్తా వద్ద సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రధాన గేట్ పక్కన, కాచిగూడ డివిజన్ చప్పల్‌బజార్ పాత మంజీర హోటల్ పక్కన, బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని సిండికేట్ బ్యాంకు సమీపంలోని బతుకమ్మకుంట వద్ద, నల్లకుంట డివిజన్ ఫీవర్ ఆస్పత్రి సమీపంలోని శివానందనగర్‌లో రూ.5 భోజన కేంద్రాలు ఏర్పాటు చేశారు. సామాన్య ప్రజలు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవచ్చు.

జీహెచ్‌ఎంసీ ఆటోట్రాలీ ఢీకొని వృద్ధుడికి గాయాలు

అంబర్‌పేట : తన ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఓ వృద్ధుడిని పక్క నుంచి వచ్చిన జీహెచ్‌ఎంసీ ఆటో ట్రాలీ ఢీకొంది. దీంతో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. రామంతాపూర్ కామాక్షిపురంలో నివాసం ఉంటున్న చెన్నారెడ్డి మంగళవారం సాయంత్రం 4గంటల సమయంలో తన ద్విచక్రవాహనంపై కోఠి వైపు వెళ్తున్నాడు. ఛేనెంబర్ చౌరస్తా సమీపంలోకి రాగానే అదే సమయంలో పక్క నుంచి వచ్చిన ఆటోట్రాలీ చెన్నారెడ్డిని వేగంగా ఢీకొట్టింది. దీంతో ఆయన తలకు తీవ్రగాయాలు కావడంతో ఆయనను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అతనివద్ద ఉన్న 4వేల నగదును 108 సిబ్బంది చెన్నారెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. చెన్నారెడ్డి కుటుంబ సభ్యులు ప్రమాదంపై అంబర్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

జై..జై.. గణేశా..!

- అంబర్‌పేట నియోజకవర్గంలో అయిదో రోజూ గణనాథుడికి ఘనంగా పూజలు
- వివిధ కళాశాలలు, బస్తీలు, కాలనీ సంఘాల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి తరలింపు

అంబర్‌పేట నియోజకవర్గంలోని అయిదు మున్సిపల్ డివిజన్లలో ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద అయిదు రోజూ ఘనంగా పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను నిర్వాహకులు నిమజ్జనానికి ఊరేగింపుగా హుస్సేన్‌సాగర్‌కు తరలివెళ్లారు. మంగళవారం నగరంలో భారీ వర్షం కురిసినప్పటికీ వివిధ ప్రాంతాల్లో గణనాథులను వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు దర్శించుకుని పూజలు నిర్వహించారు.

-బర్కత్‌పుర/నల్లకుంట

బర్కత్‌పురలోని హౌసింగ్ బోర్డు పార్కులో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, కార్పొరేటర్లు ఎక్కాల చైతన్య కన్నా, గరిగంటి శ్రీదేవీ రమేష్, టీఆర్‌ఎస్ నాయకులు గరిగంటి రమేష్, ఎక్కాల కన్నా తదితరులు

స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న వార్డు కమిటీ సభ్యులు డోర్నాల భరత్‌రాజ్, జనార్దన్ తదితరులు

కాచిగూడ చప్పల్‌బజార్‌లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన వార్డు కమిటీ సభ్యురాలు ధాత్రి సునీత, టీఆర్‌ఎస్ నేతలు నాగేందర్ బాబ్జి తదితరులు

లింగంపల్లి వద్ద వినాయక మండపం సమీపంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ఎక్కాల చైతన్య కన్నా తదితరులు

కాచిగూడ చప్పల్‌బజార్‌లో యంగ్‌మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్

నింబోలిఅడ్డ మహంకాళి ఆలయంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న బీజేపీ నగర ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్

బర్కత్‌పుర జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న కరాటే బాల, బాలికలు

బర్కత్‌పురలో వినాయక విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న హైందవి విద్యా సంస్థల చైర్మన్ గడ్డం శ్రీనివాస్‌యాదవ్, డైరెక్టర్ ప్రేమ్‌రాజ్ తదితరులు

రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా చర్యలు : కార్పొరేటర్

బర్కత్‌పుర: నల్లకుంట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై వర్షపు నీరు నిల్వకుండా అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు స్థానిక కార్పొరేటర్ గరిగంటి శ్రీదేవీ రమేష్ తెలిపారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె చెప్పారు. మంగళవారం జీహెచెంసీ ఈఈ నిత్యానందం, ఏఈ ఉపేంద్రతో కలిసి వర్షపునీరు నిలిచే ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా గరిగంటి శ్రీదేవీ రమేష్ మాట్లాడుతూ ఏ మాత్రం వర్షం కురిసినా నీరు నిలిచిపోయి స్థానిక బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె చెప్పారు. వర్షపునీరు నిల్వకుండా సిల్ట్ చాంబర్‌లను నిర్మించాలని ఆమె జీహెచ్‌ఎంసీ అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు సాఫీగా వెళ్లే విధంగా స్టోమ్‌వాటర్ డ్రైన్‌లను పూర్తిగా ఆధునికీకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నగర నాయకులు గరిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం నీరు నిలిచే ప్రాంతాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీదేవీ రమేష్

రైళ్లలో సెల్‌ఫోన్ల దొంగ అరెస్టు

బర్కత్‌పుర: రైళ్లలో సెల్‌ఫోన్లను దొంగిలిస్తున్న ఓ యువకుడిని పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. రామంతాపూర్ గాంధీనగర్‌కు చెందిన నిఖిల్ కూలీ. రైల్వే బుకింగ్ కౌంటర్లు, రద్దీగా ఉండే రైళ్లలో సెల్‌ఫోన్లను దొంగిలించేవాడు. కాచిగూడరైల్వే బుకింగ్‌సెంటర్ వద్ద రూ.19 వేల 2 సెల్‌ఫోన్లను చోరీ చేయగా ప్రయాణికులు గుర్తించి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అతని నుంచి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు రైల్వే సీఐ విజయ్‌లాల్ తెలిపారు.

ప్రయాణం..నరకం

అంబర్‌పేటలో గోతులమయమైన రోడ్డులో నిలిచిపోయిన వర్షం నీరు

ఛేనెంబర్ చౌరస్తాలో గోతులమయంగా మారిన రోడ్డు

- **వర్షాల వల్ల గోతులమయంగా మారిన రోడ్లు, పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు**
- **తీవ్ర ఇబ్బందుల్లో వాహనదారులు, పాదచారులు**
- **పట్టించుకోని అధికారులు**

కురుస్తున్న వర్షాల వల్ల అంబర్‌పేట నియోజకవర్గంలోని రోడ్లు, అంతర్గత దారులన్నీ గుంతలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. గుంతల్లో వర్షపునీరు, మురుగునీరు నిలిచి అధ్వానంగా మారాయి. దారుణంగా తయారైన రోడ్లపై వెళుతున్న వాహనదారులు, పాదచారులు, ప్రయాణికులకు ప్రత్యక్ష నరకం కనబడుతోంది. వాహనాలు దెబ్బతింటున్నాయి. అయినా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

నల్లకుంట/బర్కత్‌పుర : కురుస్తున్న భారీ వర్షాల వల్ల అంబర్‌పేట నియోజకవర్గంలో దారులన్నీ దారుణంగా తయారయ్యాయి. అయినా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించడం లేదు. నియోజకవర్గంలోని అంబర్‌పేట, బాగ్‌అంబర్‌పేట, నల్లకుంట, గోల్నాక, కాచిగూడ డివిజన్ల పరిధిలోని పలుకాలనీలు, బస్తీల ప్రాంతాల్లోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారాయి. పైగా ఆయా ప్రాంతాల్లో పారిశుధ్య లోపం, వెలగని వీధి దీపాలు, వీధుల్లో పొంగిపొర్లుగున్న డ్రైనేజీతో తీవ్ర దుర్వాసన వంటి సమస్యలు ప్రజలు, వాహనదారులు, ప్రయాణి కులను పీడిస్తున్నాయి. ప్రధాన రోడ్లకు ఇరువైపుల ఉన్న గుంతలు, ప్యాచ్ వర్క్‌లు, ఫుట్‌పాత్‌ల ఆక్రమణ, డ్రైనేజీ లీకేజీలు, వరదనీరు నిలవడం, కరెంట్ స్తంభాలు, వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్లు, వాటి కొమ్మలు, వీధి దీపాలు వంటి సమస్యలను అధికారులు పరిశీలించి వెనువెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే ఆ దిశగా తగు చర్యలు తీసుకోకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయంలో అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రోడ్లపైనే చెట్ల కొమ్మలు

వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ ప్రాంతాల్లో అడ్డంకిగా మారిన చెట్ల కొమ్మలను జీహెచ్‌ఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు. ప్రధాన రహదారులలో నిమజ్జనం ఊరేగింపు సజావుగా సాగే విధంగా ఈ చెట్ల కొమ్మలను తొలగిస్తున్నప్పటికీ కొన్నిప్రాంతాల్లో రోడ్లపైనే వదిలేస్తున్నారు. దీంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. నియోజకవర్గంలోని అయిదు మున్సిపల్ డివిజన్లలోని ప్రధానరహదారుల్లో నాలుగు రోజులనుంచి చెట్లకొమ్మలను తొలగి స్తున్నారు. అధికారుల పర్యవేక్షణలేకపోవడం వల్ల సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.

వాహనదారుల సర్కస్ ఫీట్లు

అంబర్‌పేట, కాచిగూడ, గోల్నాక, బాగ్‌అంబర్‌పేట, నల్లకుంట డివిజన్లలోని ప్రధానరహదారులతోపాటు అంతర్గత రోడ్లు కూడా గుంతలమయం అయ్యాయి. దీంతో వాహనదారులు సర్కస్ ఫీట్లు చేస్తున్నారు.

వెంటనే మరమ్మతులు చేయాలి

5వ తేదీన వినాయక నిమజ్జనం ఉంది. గుంతలతో నిండిన రోడ్లతో మండపాల నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ గుంతలవల్ల భారీవినాయకవిగ్రహాలు ఒరిగిపోయే ప్రమాదమూ ఉంది. చెట్ల కొమ్మలపై చూపిస్తున్న శ్రద్ధ రోడ్ల మరమ్మతులపై చూపడం లేదనే విమర్శలు వస్తున్నాయి. వినాయక విగ్రహాలను ప్రతిష్టించిన నాటి నుంచి నగరంలో ప్రతి రోజు ఏదో ఒక సమయంలో వర్షం కురుస్తోంది. దీంతో జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం వెంటనే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని నియోజకవర్గం భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు కోరుతున్నారు.

గోల్నాకలో కంకరతేలిన రోడ్డు

స్ట్రీట్ లైట్ల ఏర్పాటును పరిశీలిస్తున్న కార్పొరేటర్ జగన్

త్వరలో స్ట్రీట్ లైట్లను పూర్తిచేస్తాం : జగన్

అంబర్‌పేట : అంబర్‌పేట డివిజన్‌లోని బస్తీల్లో స్ట్రీట్ లైట్ల ఏర్పాటును త్వరలో పూర్తిచేస్తామని కార్పొరేటర్ పులి జగన్ అన్నారు. మంగళవారం ఆయన అంబర్‌పేట డివిజన్‌లోని పటేల్‌నగర్, ప్రేమ్‌నగర్, బాపూనగర్ తదితర ప్రాంతాల్లో స్ట్రీట్ లైట్ల ఏర్పాటును పరిశీలించారు. ఈ సందర్భంగా పులి జగన్ మాట్లాడుతూ అంబర్‌పేట డివిజన్‌లో 2,500 ఎల్ ఈడీ బల్బులను పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ హరిబాబు, టీఆర్ఎస్ నాయకులు మహ్మద్ యాసిన్; రవికుమార్, సయ్యద్ సాధిక్, విష్ణువర్ధన్, శ్రీనివాస్‌గుప్త, వెంకటేష్, బాబుమియా, రాజేందర్, సాయి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కీర్తి పురస్కార్ అందుకున్న హనుమాన్ నాయక్

హనుమాన్ నాయక్‌కు కీర్తి పురస్కార్ ప్రదానం

అంబర్‌పేట: బీజేపీ గిరిజనమోర్చా నాయకుడు హనుమాన్ నాయక్‌కు కీర్తి పురస్కారం లభించింది. బంజారా సమాచార్ పత్రిక నిర్వాహకుడు వంశీ రాథోడ్ ఆధ్వర్యంలో మంగళవారం రవీంద్రబారతిలో జరిగిన కార్యక్రమంలో హనుమాన్ నాయక్‌కు కీర్తి పురస్కారాన్ని ప్రదానం చేశారు. క్యాటరింగ్ రంగంలో సేవలందించినందుకు తనకు కీర్తి పురస్కారాన్ని ప్రదా నం చేశారని హనుమాన్ తెలిపారు. తన సేవలను గుర్తించిఅవార్డిచ్చిన బంజారా సమాచార్ పత్రిక యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS, CHITTOOR DISTRICT AT CHITTOOR
A.R.C.P.No. 239 of 2016

Deal Well Chit Fund Pvt. Ltd.,
Tirupati Rep. by its Branch Manager
M.Sidda Reddy .. Disputant
Vs
M.Raju & others ...Opponents

NOTICE TO OPPONENT NO.1 AND 3

R1) Sri.M.Raju, S/o M.Laxma Reddy, R/o H.No.2-3-603/49/1/21, Patel Nagar, Amberpet, Hyderabad

R3) Sri.V.Durgaiah, S/o V.Esthari, R/o Plot No.27, Rangannaguda 'X' Road, Nadargul, Shanthinagar colony, Saroor Nagar, Hyderabad.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.76,910/- against you, you are hereby summoned/notice to appear in this Tribunal in person on the 16th day of September 2017 at the office of District Registrar, Chittoor at 10.30 A.M. in the fore noon, to answer the claim, and you are directed to produce on that day all the documents upon which you intend to reply in support of your defense.

Take notice that in default your appearance on the before mentioned date, the claim will be heard and determined in your absence.

Date of hearing 16-09-2017

B.UDAYA KUMAR
ADVOCATE , Flat No.102 & 103,
V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం : కార్పొరేటర్

నింబోలి అడ్డాలో పాదయాత్ర నిర్వహిస్తున్న కార్పొరేటర్ చైతన్యకన్నా

బర్కత్‌పుర: కాచిగూడ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి మోడల్ డివిజన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఎక్కాల చైతన్యకన్నా తెలిపారు. మంగళవారం డివిజన్ పరిధిలోని నింబోలి అడ్డాలో పాదయాత్ర నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలు డ్రైనేజీ, వీధిలైట్లు, మంచినీరు రోడ్లు, పారిశుధ్య సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని బస్తీల్లో డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల ఆధునికీకరణ పనులు చేపట్టిన తరువాత శాశ్వత ప్రాతిపదికన సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. అన్ని ప్రాంతాల్లో ఎల్‌ఈడీ వీధిలైట్లను ఏర్పాటు చేస్తున్నామని, పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కాచిగూడ డివిజన్ ఇన్‌చార్జి ఎక్కాల కన్నా, నాయకులు మున్నాసింగ్, కిట్టూ, లావణ్య, అంజమ్మ, అశోక్ రెడ్డి, మంజుల, లక్ష్మి, భీష్మ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
చంద్రమోహన్ : 9985400064

త్యాగరాయగానసభలో ఆకాంక్ష ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, కాచం ఫౌండేషన్ ఛైర్మన్ డా.కాచం సత్యనారాయణగుప్తాకు జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, కళా జనార్ధనమూర్తి, జర్నలిస్ట్ సంధ్యారాణి **(చిక్కడపల్లి)**

గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న విద్యార్థులు

'నవరాత్రి ఉత్సవాలకు విశిష్ట స్థానం'

బర్కత్‌పుర: భారతీయ ఆధ్యాత్మికతలో వినాయక నవరాత్రి ఉత్సవాలకు విశిష్ట స్థానం ఉందని హైందవి విద్యాసంస్థల ఛైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆధ్యాత్మికతను పెంపొందించడంలో గణపతి ఉత్సవాలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. బర్కత్‌పురలోని హైందవి డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని మంగళవారం నిమజ్జనానికి హుస్సేన్‌సాగర్‌కు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటాపాటలు, నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. మతసామరస్యానికి ప్రతీకగా భాగ్యనగరం నిలిచిందని, దాన్ని కాపాడుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిమజ్జనం ప్రశాంతంగా ముగియడానికి విస్తృతమైన ఏర్పాట్లుచేసిందన్నారు. విద్యార్థులు గణనాథుడిని ప్రత్యేక వాహనంపై ఊరేగింపుగా హుస్సేన్‌సాగర్‌కు తీసుకెళ్లారు. కార్యక్రమంలో హైందవి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రేమ్‌రాజ్, కొండల్‌రావు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

'విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి'

బర్కత్‌పుర: నారాయణ కళాశాలలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని ఏబీవీపీ విద్యానగర్ జోన్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ డిమాండ్‌చేశారు. నారాయణ విద్యాసంస్థల్లో నాగసాయి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం బర్కత్‌పుర చౌరస్తా వద్ద దిష్టిబొమ్మను దహనం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నారాయణ కళాశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఏబీవీపీ నాయకులు శ్రీను, గౌతమ్, రాహుల్, సూర్య పాల్గొన్నారు.

రేపు యువజన సంఘాలకు అవగాహన

ముషీరాబాద్: నెహ్రూ యువ కేంద్రం, యువ సేవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 31న ఉదయం 10 గంటలకు ముషీరాబాద్‌లోని సెట్విన్ కార్యాలయంలో యువజన సంఘాలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించే సదస్సు నిర్వహిస్తున్నామని యువసేవ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేష్‌కుమార్ మంగళవారం తెలిపారు. సదస్సులో నియోజకవర్గంలోని యువజన సంఘాలు, మహిళా సంఘాలను నెహ్రూ యువ కేంద్రంలో అనుసంధానం చేసేందుకు, యువజన సంఘాలను గుర్తించి వారిని ప్రోత్సాహించడంతోపాటు ప్రభుత్వ పథకాలు వారికి అందేలా సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. అవకాశాన్ని ముషీరాబాద్ నియోజకవర్గంలోని యువజన సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ నెం.7036703451ను సంప్రదించాలన్నారు.

వీణకు టీఆర్‌ఎస్ నేతల అభినందనలు

ముషీరాబాద్: ముషీరాబాద్‌లో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన వీణ మెడిసిన్‌లో సీటు సంపాదించడంతో ముషీరాబాద్ టీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం సత్కరించారు. టీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్, జీహెచ్‌ఎంసీ వార్డు కమిటీ సభ్యులు టి.సోమన్, ఆకుల పద్మ, ఉమామహేశ్వరి, డివిజన్ టీఆర్‌ఎస్ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భక్తియార్ వీణను సత్కరించారు.

రైల్వే పట్టాల వెంట వివిధ శాఖల అధికారులతో పాదయాత్ర నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి

బాగ్‌అంబర్‌పేటలో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, డీఎంసీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

రైల్వే పట్టాల వెంట రిటైనింగ్ వాల్ నిర్మించాలి

బర్కత్‌పుర: రైల్వే పట్టాల వెంట రిటైనింగ్‌వాల్ నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రిటైనింగ్‌వాల్ లేకపోవడంవల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, దుమ్ముధూళి పరిసర ప్రాంతాల ఇళ్లలోకి వస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మంగళవారం నింబోలి అడ్డా ఎస్సీ హాస్టల్ వద్ద నుంచి నల్లకుంట వరకు రైలు పట్టాల వెంట పాదయాత్ర నిర్వహించి సమస్యలను గుర్తించారు. వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పట్టాలవెంట రిటైనింగ్ వాల్ నిర్మిస్తే పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. రైలుపట్టాల వెంట వర్షపు నీరు వెళ్లేందుకు స్ట్రోం వాటర్ డ్రైన్‌లను నిర్మించారని, అవి ప్రస్తుతం ఉపయోగంలో లేవని, రైల్వే అధికారులతో మాట్లాడి వాటిని శుభ్రపరిచి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. రైల్వే భూముల గుండా పైపులైన్ల నిర్మాణానికి రైల్వే అధికారులు అనుమతించడంలేదని దీంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. పైపులైన్ల నిర్మాణానికి అనుమతులు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. రైలు పట్టాల వెంట చెత్తాచెదారం ఉండడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వీటిని శుభ్రం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏడీఆర్ఐ శ్రీనివాసరాజు, డీఈ ఉమామహేశ్వర్, డీఎంసీ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ నిత్యానందం, బీజేపీ నగర ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్, కాచిగూడ, గోల్నాక డివిజన్ అధ్యక్షులు బండారు సంతోష్, నర్సింగరావు పాల్గొన్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

రాంనగర్: బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పాదయాత్ర సందర్భంగా గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించడంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని బతుకమ్మకుంట, మల్లన్నస్వామి ఆలయం వీధి, గంగాబౌలి, శాంతినగర్, వీకర్‌సెక్షన్ కాలనీ, శ్రీరమణ కేంద్రం, బతుకమ్మకుంట శ్రీనివాసలైన్, చెంచుబస్తీ, వాంబే కాలనీ తదితర ప్రాంతాలలో వివిధ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే జి.కిషన్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ప్రజలెదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.

• ఎమ్మెల్యే జి.కిషన్‌రెడ్డి

జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక సమస్యలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తిచేయడంలో అధికారులు కృషిచేయాలని సూచించారు. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. స్థానిక సమస్యల పరిష్కారంతో ఆయా ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన డీఎంసీకి సూచించారు. ముఖ్యంగా మంచినీటి పైప్‌లైన్, వెలగని వీధీ దీపాలు, పారిశుధ్యం, ప్యాచ్ వర్క్ పనులపై అధికారులు పూర్తిస్థాయిలో ఎప్పటికప్పుడు గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సర్కిల్ -16 డీఎంసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎఈ నిత్యానంద్, ఎఎంహెచ్‌వో హేమలత, బాగ్‌అంబర్‌పేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చుక్కా జగన్, బీజేపీ నాయకులు సి.కృష్ణాగౌడ్, పి.గోవర్ధన్‌రెడ్డి, ఇ.అజయ్ కుమార్, ఎ.రమేష్, ఎన్.గిరి, జె.బాలరాజ్, ఇ.రఘునందన్, టి.వెంకటేష్, హేమంత్, డి.లక్ష్మణ్, టి.సుభాష్, డి.సాయన్న, శాతంసూరి, పి.కృష్ణగౌడ్, డి.వెంకటేష్, మున్సిపల్ అధికారులు రాజు, వెంకటేష్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాగసాయి పవిత్ర నృత్య ప్రదర్శన

నృత్యప్రదర్శన చేస్తున్న నాగసాయి ప్రవిత్ర

రాంనగర్: నల్లకుంటలోని శృంగేరీ శంకర మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి జాన్‌సన్ గ్రామర్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని పెమ్మరాజు వెంకట నాగసాయి పవిత్ర కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా బ్రహ్మాంజలి, తరంగం, హిమగిరి, తనయే హేమలతే, జయంజయం తననా వంటి కూచిపూడి అంశాలపై నాగసాయి పవిత్ర నృత్యప్రదర్శన అందరికీ ఆకట్టుకుంది. చిరుప్రాయంలోనే తనదైన నృత్యప్రదర్శనలో రాణిస్తుందని, భవిష్యత్‌లో ఎంతో నృత్యకళాకారిణిగా రాణిస్తుందని శంకరమఠం నిర్వాహకులు అభినందించారు.

'విద్యార్థులు పరిశోధన వైపు మక్కువ చూపాలి'

రాంనగర్: విద్యార్థులు పరిశోధన వైపు మక్కువ చూపాలని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాఘవేందర్‌రావు సూచించారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని అరోరా డిగ్రీ కళాశాలలో ఇంటర్ డీసీప్లీనరీ నీడ్స్ ఫర్ రియల్ వరల్డ్ ప్రాబ్లమ్స్ అనే అంశంపై సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన రాఘవేందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు దేశభవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పరిశోధన చేయాలని సూచించారు. విద్యార్థులు తమ రంగంలో ప్రత్యేక దృష్టిసారించి మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ మాట్లాడుతూ విద్యార్థులు దురాలవాట్లకు బానిసలు కాకుండా భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. క్వాంటం కంప్యూటర్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సులో అరోరా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోట సత్యనారాయణ, కో-ఆర్డినేటర్ సుధీర్ పాల్గొన్నారు.

-బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీలలో వీధి దీపాల మరమ్మతు పనులు నిర్వహిస్తున్న జీహెచ్‌ఎంసీ ఎలక్ట్రిసిటీ అధికారులు, సిబ్బంది, పనులను పరిశీలిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు కెంచె మహేష్ **(రాంనగర్)**

పటేల్‌నగర్‌లో మరికంటి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి మంగళవారం పూజలు నిర్వహిస్తున్న అంబర్‌పేట కార్పొరేటర్ పులి జగన్

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhra Jyothi
చార్మినార్ జోన్ పరిధిలోని సమస్యలను పై నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపవచ్చు

రాజేంద్రనగర్	9985411065
చార్మినార్/పహాడిషరీఫ్	98484 15181
చాంద్రాయణగుట్ట	80084 95517
మదీన	99486 61189
హసన్‌నగర్	9393363212

లోకల్ గైడ్

ఫలక్‌నుమా రైతుబజార్‌లో కూరగాయల ధరలు

చాంద్రాయణగుట్ట: ఫలక్‌నుమా రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలోకు) ఈ విధంగా ఉన్నాయి. ఈ రోజు ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటాయని రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ ముజీబుద్దీన్ ఖాన్ తెలిపారు.

ఉసిరికాయ 34, బీట్‌రూట్ 22, కాకరకాయ 24, సొరకాయ 15, వంకాయ 31, క్యాబేజీ 13, క్యాప్సికమ్ 29, క్యారెట్ (లోకల్) 24, క్యారెట్ (బెంగుళూరు) 44, గోబిపువ్వు 15, గోరుచిక్కుడ 22, చామ గడ్డ 30, దోసకాయ 13, దొండకాయ 17, మునగకాయలు 33, ఉల్లి గడ్డ 25, చిక్కుడుకాయ 44, బిన్నీస్(లోకల్) 34, పచ్చిమిర్చి 25, మామిడికాయ 23, అరటికాయ 9, కీర 14, బెండకాయ 25, ఆలు గడ్డ 15, బూడిద గుమ్మడికాయ 11, ముల్లంగి 9, బీరకాయ 23, పొట్లకాయ 19, నిమ్మకాయలు 22-24 (డజన్), టమాట 43, కంద గడ్డ 19

ఆధ్యాత్మిక సమాచారం

చాంద్రాయణగుట: లాల్‌దర్వాజ శ్రీ సింహవాహిని మహంకాళి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు అభిషేకం, 7 గంటలకు కుంకుమార్చన, 7-30 గంటలకు మహా హారతి, మధ్యాహ్నం 1 గంటకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని, ఆలయ నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం 6-30 గంటలకు కుంకుమార్చన, 7-30 గంటలకు హారతి, 8-30 గంటల వరకు ప్రత్యేక పూజలు ఉంటాయి.

- అక్కన్నమాదన్న శ్రీ మహంకాళి దేవాలయంలో ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు అభిషేకం, ప్రత్యేక అలంకరణ, 9 గంటలకు మహా హారతి, 11 గంటలకు అర్చనలు, తీర్థ ప్రసాదాలు తిరిగి సాయంత్రం 6 గంటలకు అర్చన, 7 గంటలకు హారతి, 7-30 గంటలకు పవలింపు సేవ ఉంటాయి.

రాజేంద్రనగర్: బుద్వేల్ శివాంజనేయస్వామి దేవాలయంలో ప్రతి శనివారం రాత్రి 9 గంటల నుంచి 10-30 గంటల వరకు భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంతేకాకుండా ప్రతి ఏకాదశి, అమావాస్య, పౌర్ణమి రోజులలో భజనలు ఉంటాయి. ప్రతి శనివారం దేవాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

- ఇబ్బందులు పడుతున్న భక్తులు
- గణేష్ మండపాల నిర్వాహకులు

చాంద్రాయణగుట్ట: గౌలిపురా డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో గణేష్ మండపాల నిర్వాహకులు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. గౌలిపురా గాంధీబొమ్మ వద్ద గల శివపార్వతి ఫంక్షన్‌హాల్ లైన్‌లో నిత్యం డ్రైనేజీ పొంగి మురుగునీరు గణేష్ మండపాల కింది నుంచి పారుతోంది. పూజలు చేయడానికి వచ్చే భక్తులు గత్యంతరం లేక మురుగునీటిలోనే నిలబడి పూజలు చేయాల్సి వస్తోంది. బల్దియా అధికారులు నిర్లక్ష్యం వల్లనే మురుగునీటిలోనిలబడి పూజలు చేయాల్సిన దుస్థితి నెలకొందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగునీరు

చవితి రోజే మురుగునీటి దర్శనం

ప్రథమ పూజిత వినాయక చవితి పర్వదినం రోజున భక్తులు తమ ఇళ్లను శుద్ధి చేసుకొని గణేషున్ని దర్శించుకుందామని మండపాల వద్దకు రాగానే మురుగునీరు దర్శనమిచ్చింది. పాతబస్తీలో హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో 11 రోజులపాటు నిర్వహించే గణేశ్ నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ గణేష్ ఉత్సవ సమితి నాయకులు నెలరోజుల నుంచి వివిధ శాఖల అధికారులకు విన్నవించుకున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని భక్తులు, గణేష్ ఉత్సవ సమితి నాయకులు, మండపాల నిర్వాహకులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా గౌలిపురా డివిజన్ కార్పొరేటర్ ఆలే లలితా నరేంద్ర చొరవ తీసుకొని నూతన పైపులైన్ ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని ప్రజలు గుర్తుచేస్తున్నారు.

నిత్యం డ్రైనేజీ పొంగుతూనే ఉంది

కచ్చామోరీ లైన్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో మురుగునీరు పొంగిపొర్లుతోంది. పండుగ వచ్చినా నిత్యం తమ ఇళ్ల ముందు నుంచి డ్రైనేజీ మురుగునీరు పారడంతో తాము ఇళ్లలో ఉండలేకపోతున్నాం. గత్యంతరం లేక మురుగునీటిలోనే వెళ్లి గణనాథులను దర్శించి పూజలు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

-కె.మహేశ్‌రావు, స్థానికుడు

నిమజ్జనం అనంతరం పనులు ప్రారంభం

నూతన పైపులైన్ నిర్మాణ పనుల కోసం దక్షిణ మండలం జోనల్ కమిషనర్ నిధులు మంజూరు చేశారు. ఉత్సవాల్లో తవ్వకాలు జరిపితే నిమజ్జనం సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయి. కాబట్టి గణేష్ నిమజ్జనం అనంతరం పనులు ప్రారంభిస్తం.

-ఆలే లలితా నరేంద్ర, కార్పొరేటర్

గణేష్ ఉత్సవాలు, బక్రీదుకు పాతబస్తీలో పటిష్ఠ బందోబస్తు

సత్యనారాయణ డీసీపీ

చార్మినార్: పాతబస్తీలో గణేష్ ఉత్సవాలు, బక్రీదు పండుగ సందర్భంగా పటిష్టమైనబందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని దక్షిణ మండలం డీసీపీ వి.సత్యనారాయణ అన్నారు. ఇప్పటికే భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి, ముస్లిం మత పెద్దలతో సమావేశాలు నిర్వహించామన్నారు. రెండు పండుగల సందర్భంగా అన్ని ప్రాంతాలను జియోట్యాగ్ చేస్తున్నామని, అన్ని రహదారులపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 6 వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజూ ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులు మండపాల వారీగా బందోబస్తు వివరాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. పాతబస్తీలో మూడు వేల మండపాలున్నాయన్నారు. సీఏఆర్ ఐజీ శివప్రసాద్ ఆధ్వర్యంలో పాతబస్తీలో బందోబస్తు ఉంటుందని, 6వేల మంది పోలీసులతో పాటు మూడు ర్యాపిడ్ యాక్షన్ టీమ్‌లు, 30 తెలంగాణ స్పెషల్ ప్లాటూన్‌లు ఈనెల 5వ తేదీ వరకు పహారా కాస్తాయన్నారు. బక్రీదు పండుగను పురస్కరించుకొని దక్షిణ మండలం పరిధిలో ఆరు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే ఆవులను, దూడలను కొనుగోలు చేయవద్దని సూచించామన్నారు. గోరక్ష పేరుతో జంతువుల రవాణాను అడ్డుకొని శాంతిభద్రతలకు భంగం కలిగించవద్దన్నారు. పోలీస్ చెక్ పోస్టుల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు జరుగుతున్నాయని, ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించిన వారికి కఠినంగా శిక్షిస్తామన్నారు. బక్రీదు సందర్భంగా జంతు వ్యర్థాలను తరలించేందుకు బల్దియా సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ కవర్లను పంపిణీ చేస్తామని, వ్యర్థాలను తొలగించడంలో బల్దియా సిబ్బందితో పోలీస్‌శాఖ సమన్వయంతో పనిచేస్తుందన్నారు. గణేష్ నిమజ్జనం రోజు ప్రధాన రహదారులపై సీసీ కెమెరాలతోపాటు మరో 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేస్తున్నామని, ఈ సంవత్సరం గణేష్ నిమజ్జనం రాత్రి 8 గంటలలోపు నయాపూల్ దాటేలా కృషి చేస్తున్నామన్నారు.

రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఆగిన అభివృద్ధి పనులు

రాజేంద్రనగర్: గూడ్స్ అండ్ సర్వీస్‌టాక్స్ (జీఎస్టీ) ప్రభావంతో రాజేంద్రనగర్ సర్కిల్‌లో సుమారు రూ.20 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు ఆగిపోయాయి. దీంతో సర్కిల్ పరిధిలో జరగాల్సిన సుమారు 80 వరకు పనులు జరగకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. కాంట్రాక్టర్లు 18శాతం జీఎస్టీ చెల్లించాలని ఆదేశాలుండడంతో ఆయోమయంలో పడ్డారు. దీంతో పనులు చేయకుండా ఖాళీగా ఉంటున్నారు. మార్చి నుంచి కాంట్రాక్టర్లకు ఇచ్చే బిల్లులు కూడా ఆగిపోయాయి. గతంలో అభివృద్ధి పనులకు అంచనాలు వేసేటప్పుడు 5 శాతం వ్యాట్ కాంట్రాక్టర్లు చెల్లించేదిగా ఉండేది. అయితే జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత 18 శాతం పన్ను చెల్లించాలనే నిబంధన పెట్టడంతో తమకు గిట్టుబాటు కాదని కాంట్రాక్టర్లు పనులు చేయడంలేదు. అయితే దీనిపై ఇంకా గ్రేటర్‌లో ఎలాంటి స్పష్టత రాకపోవడంతో అటు కాంట్రాక్టర్లు, ఇటు ఇంజనీరింగ్ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

జీఎస్టీ ఎఫెక్ట్‌తో సర్కిల్‌లో గడిచిన ఆరు నెలలుగా సుమారు రూ.20 కోట్లతో చేపట్టాల్సిన పనులు ఆగిపోయాయి.

రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయం

స్పష్టత లేనందున ఇబ్బందులు

గతంలో అభివృద్ధి పనులు అంచనాల సమయంలో ఐదు శాతం వ్యాట్‌ను తీసుకునేవారమని, ప్రస్తుతం 18 శాతం జీఎస్టీ చెల్లించాలని నిబంధన ఉండడంతో కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రావడం లేదు. కాంట్రాక్టర్లు 18 శాతం జీఎస్టీ చెల్లించాలంటే ఇబ్బందులు పడుతున్నారు.

- డి.లచ్చీరామ్, ఈఈ

రాజేంద్రనగర్ మసీదు వద్ద డ్రైనేజీ పైపులైన్ పనులు చేపట్టాలి

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్‌క్లబ్, మసీదు మధ్యలో డ్రైనేజీ పైపులైన్ ఏర్పాటు కోసమని సర్కిల్ అధికారులు కాలువ తీసి పైపులు వేయకుండా వదిలేశారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అదేమని ప్రశ్నిస్తే పైపులు లేవని సమాధానమిస్తున్నారని నవజ్యోతి యూత్‌క్లబ్ అధ్యక్షుడు వై.గోపాల్ వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు చేపట్టాలన్నారు.

కార్మికులకు జీతాలు చెల్లించాలి

మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కార్మికులు

పహాడిషరీఫ్: జల్‌పల్లి మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, ట్రాక్టర్, ఆటోట్రాలీ డ్రైవర్లకు వెంటనే జీతాలు చెల్లించాలంటూ మంగళవారం బాలాపూర్ మండల సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాల్వ శంకర్, ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డిలు పాల్గొని కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. జల్‌పల్లి మున్సిపాలిటీలో 180 మంది సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. మున్సిపాలిటీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు సిబ్బందికి ఈఎస్ఐ, పీఎఫ్ అమలు కావడంలేదన్నారు. ఈ విషయం మున్సిపల్ కమిషనర్ సాబెర్ అలీ దృష్టికి తీసుకెళ్లినా పెడచెవిన పెడుతున్నారన్నారు. ట్రాక్టర్, ఆటోట్రాలీ డ్రైవర్లకు ఐదు నెలలుగా జీతాలు చెల్లించడంలేదన్నారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి జీహెచ్ఎంసీ కార్మికులతో సమానంగా వేతనాలు అందించాలని, కాంట్రాక్ట్ పద్ధతిని రద్దుచేసి పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డి.శ్రీనివాస్, అరుణ, వసంత, రాము, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫొటో మీది... ప్రచురణ మాది..

మీ ప్రాంతంలోని ఎలాంటి సమస్యలనైనా ఆంధ్రజ్యోతి ద్వారా అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలంటే 9010953101 వాట్సప్ నెంబర్‌కు ఫొటోలతో పాటు మీ పేరు రాసి పంపండి. వాటి పరిష్కారానికి మేము కూడా అధికారులతో మాట్లాడుతాం.

- చార్మినార్ జోన్

కనులపండువగా గణపతికి పూజలు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్‌లో వినాయక నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. వాడవాడలా అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రతినిదులు వినాయక మండపాల్లో విఘ్నేశ్వరులను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రాజేంద్రనగర్ హరిహర క్షేత్రంలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులను అందజేశారు.

కార్యక్రమంలో కార్పొరేటర్ కోరని శ్రీలత, రాజేంద్రనగర్ వర్తక సంఘం అధ్యక్షుడు పెండ్యాల రామకృష్ణ, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బండి ప్రతాప్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ గౌడ్, పి.వెంకటస్వామి, వేముల రమేశ్, హరిహర క్షేత్రం దేవాలయ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎస్. అమరేందర్, సభ్యులు రాపోలు సత్తయ్య, శేషా జ్యోతి, వార్డు కమిటీ సభ్యుడు కె.రఘు ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జై హనుమాన్ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో

కాటేదాన్‌లోని జై హనుమాన్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ పూజా కార్యక్రమం, అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పాల్గొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు.

బుద్వేల్ రైల్వేస్టేషన్ బస్తీలో...

బుద్వేల్ రైల్వేస్టేషన్ బస్తీలో వినాయక పూజలలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, స్థానిక నాయకులు ఎస్. అంజయ్య, ఎ.మాధవరెడ్డి, పి.సుధాకర్‌గౌడ్, రాజు, శశికుమార్, కుమార్ యాదవ్, వి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీలత, దూద్‌బౌలి కస్తూర్బా పాఠశాలలో గణనాథునికి పూజలు చేస్తున్న పురానపూల్ కార్పొరేటర్ రాజ్‌మోహన్

చాంద్రాయణగుట్టలో...

చాంద్రాయణగుట్ట: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు 5వ రోజు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. వాడవాడలా గణేష్ మండపాలను ఏర్పాటు చేసి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళిధర్‌రావు సుధా టాకీస్, గౌలిపురా మార్కెట్, బాలాపూర్ గణనాథులకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు మండప నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీహెచ్‌రూప్‌రాజ్, పొటేల్ సదానంద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జంగమ్మెట్ అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకునికి టీపీసీసీ సంయుక్త కార్యదర్శి పర్వతాల రాజేందర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మదీన: వినాయక నవరాత్రిఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని పురానపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్ అన్నారు. మంగళవారం ఆయన దూద్‌బౌలిలోని కస్తూరిబాయి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకున్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మండప నిర్వాహకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావును సన్మానిస్తున్న ఉత్సవ సమితి నాయకులు

డ్రైనేజీ మరమ్మతులు చేపట్టిన అధికారులు

డ్రైనేజీ పనులు చేస్తున్న సిబ్బంది

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

హసన్‌నగర్: పొంగుతున్న డ్రైనేజీ అనే శీర్షికతో సోమవారం 'ఆంధ్ర జ్యోతి'లో ప్రచురితమైన వార్తకు స్పందించిన రాజేంద్రనగర్ సర్కిల్ అధికారులు డ్రైనేజీ పనులు చేపట్టారు. శాస్త్రిపురం డివిజన్‌లోని హస న్‌నగర్‌లోని తారా మెడికల్ హాల్ నుంచి ఖాదర్ జిమ్ రహదారిలో గత సంవత్సరం నుంచి పొంగిపొర్లుతున్న డ్రైనేజీ వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వార్త ఆంధ్రజ్యోతిలో ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి మరమ్మతులు పనులు చేపట్టడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గణేశ్ నిమజ్జనానికి ఏర్పాట్లు

హనుమాన్‌నగర్ సమీపంలోని పత్తికుంట చెరువు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్‌లో గణేష్ నిమజ్జనోత్సవాల ఏర్పాట్ల కోసం వివిధ శాఖల ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నా ఇంకా చాలా బస్తీల్లో రోడ్లు గుంతలమయంగానే ఉన్నాయి. చెరువుల వద్ద కావాల్సిన ఏర్పాట్లు చేయలేదు. రాజేంద్రనగర్ సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు రూ.30.05 లక్షలు వివిధ పనుల కోసం కేటాయించినప్పటికీ అక్కడక్కడ కంకర చిప్స్ మాత్రం పోసినట్లు కనిపిస్తోంది.పల్లెచెరువులో గుర్రపు డెక్కను తీసే పనులు జరుగుతున్నాయి. నీటి పారుదల శాఖ, రోడ్లుభవనాల శాఖ, గ్రేటర్ ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో జరగాల్సిన పనులు ఇంకా ప్రారంభం కాలేదని చెప్పవచ్చు. రాజేంద్రనగర్ సర్కిల్‌లో 9వ రోజు అనగా సెప్టెంబర్ 2వ తేదీన పెద్ద ఎత్తున పల్లెచెరువు, పత్తికుంట, మీరాలం చెరువులలో వినాయకులను నిమజ్జనం చేస్తారు. ఆ చెరువుల వద్ద కంకర చిప్స్ పోసిన అదికారులు బారీకేడ్ల నిర్మాణం కానీ, క్రేన్ల సౌకర్యం కానీ ఇంకా చేయలేదు. ఎక్కువ సంఖ్యలో నిమజ్జనాలు జరిగే 9వ రోజు క్రేన్‌లను ఏర్పాటు చేస్తామని ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు చెప్పినట్లు తెలుస్తుంది.

త్వరగా పనులు చేపట్టాలి

పల్లెచెరువు, పత్తికుంట, మీరాలం చెరువుల వద్ద ఏడో రోజు నుంచే వినాయక నిమజ్జనాలు పెద్దఎత్తున జరిగే అవకాశముందని రాజేంద్రనగర్ సర్కిల్ గణేష్‌ఉత్సవ సమితి ప్రతినిధులు అంటున్నారు. ఈ నేపథ్యంలో క్రేన్‌లు, బారీకేడ్ల ఏర్పాటు, విద్యుద్దీపాలు అమర్చడం, చెరువుల వద్ద భక్తులు నిలబడడానికకి షెడ్ల ఏర్పాటు వంటి పనులను త్వరగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఏర్పాట్లను పరిశీలించనున్న ఎమ్మెల్యే

పల్లెచెరువు, పత్తికుంట, మీరాలం చెరువులలో వినాయక నిమజ్జన ఏర్పాట్లను బుధవారం ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పరిశీలించనున్నారు. అన్ని శాఖల అధికారులను ఈ పర్యటనలో భాగస్వాములు కావాలని కోరారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిసేవరకు

వాహనాల తనిఖీలు నిలిపివేయాలి

చాంద్రాయణగుట్ట: గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిసేవరకు ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిలిపివేయాలని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు కౌడి మహేందర్, సీహెచ్ రూప్‌రాజ్‌లు డిమాండ్ చేశారు. లాల్‌దర్వాజ మోడ్ వద్ద మంగళవారం ట్రాఫిక్ పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా వారు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ట్రాఫిక్ నిబంధనలను వ్యతిరేకించడంలేదని, ఇరుకుగా ఉన్న రహదారులపై బారికేడ్లు ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం వల్ల ట్రాఫిక్ స్తంభించిపోతుందని గుర్తుచేశారు. గణేష్ మండపాల నిర్వాహకులు వివిధ పనుల మీద బయటికి వస్తుంటారని, అలాంటి సమయంలో హెల్మెట్ ధరించడం మరిచిపోతుంటారని, అలాంటి సమయంలో వారికి ఛలాన్లు విధించడం సరికాదన్నారు. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్న తోపుడుబండ్లను వదిలిపెట్టి అమాయక ప్రజలపై చలాన్ల కొరడా విధించడం సరికాదన్నారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేయాలని వినతి

రాజేంద్రనగర్: కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను రద్దు చేయాలని, 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు ఉన్నటువంటి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులందరు సామూహిక సెలవు తీసుకొని తన నిరసనను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉద్యోగులు తెలిపారు. మంగళవారం వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.సుధీర్‌కుమార్‌ను కలిసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న చేపట్టబోయే నిరసన గురించి వివరించి తమకు సామూహిక సెలవులు ఇవ్వాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు శ్రీధర్, జమీర్, ఆయెషా, డాక్టర్ అంజయ్య, డాక్టర్ రజనీకాంత్, డాక్టర్ అనిల్‌కుమార్, వి.సుధాకర్, ఎన్.పీ రవికుమార్ తదితరులు మాట్లాడుతూ, 2004 సెప్టెంబర్ 1 తర్వాత అమలవుతున్న కొత్త పెన్షన్ విధానంతో ఉద్యోగులు, వారి కుటుంబాలకు సాంఘిక భద్రత కరవైందన్నారు. భవిష్యత్తులో పదవీ విరమణపొందిన ఉద్యోగులకు అనేక విధాలుగా నష్టం జరిగే అవకాశముందన్నారు.

ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది మంది ఉద్యోగులు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ వల్ల నష్టపోయే అవకాశముందన్నారు. ప్రభుత్వం స్పందించి పాతపద్ధతిన పెన్షన్‌ను అమలు చేయాలన్నారు.

మేనేజ్‌లో ఒలంపస్-2017 పేరుతో క్రీడా పోటీలు

రాజేంద్రనగర్: ఒలంపస్-2017 పేరుతో రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మేనేజ్) సోమ, మంగళవారాల్లో 200 మంది క్రీడాకారులతో క్రీడా పోటీలను నిర్వహించింది. ఈ క్రీడా పోటీల్లో మేనేజ్ డైరెక్టర్‌జనరల్ వి.ఉషారాణి ప్రారంభించారు. బాస్కెట్‌బాల్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, చెస్, స్నూకర్ పోటీల్లో 10 విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడుతూ, క్రీడలు యువతలో పోటీతత్వాన్ని, మేధాశక్తిని పెంపొందిస్తాయని గుర్తుచేశారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

రూ.35 లక్షలతో విద్యుత్ స్తంభాలు, ఎల్‌ఈడీ లైట్ల ఏర్పాటు

రాజేంద్రనగర్: పాత కర్నూలు రోడ్డు నుంచి కాటేదాన్ మీదుగా దుర్గానగర్ చౌరస్తా వరకు విద్యుత్ స్తంభాలు వేసి ఎల్‌ఈడీ లైట్లను అమర్చడానికి రూ.35 లక్షలు మంజూ రయ్యాయని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. నిత్యం వందలాది వాహనాలు ప్రయాణించే పాతకర్నూలు రోడ్డులో విద్యుద్దీపాలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరిగేవని, రైల్ అండర్ బ్రిడ్జి క్రింది భాగంలో చీకటి ఎక్కువగా ఉండేదని గుర్తుచేశారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని దక్షిణ మండలం జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి సూచించగా ఆయన అధికారులతో మాట్లాడి నిధుల మంజూరీకి కృషి చేశారన్నారు. త్వరలోనే ఓల్డ్ కర్నూలు రోడ్డులో స్తంభాలను ఏర్పాటు చేసి ఎల్‌ఈడీ లైట్లను అమరుస్తామన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 9703618721
రాజ్‌కుమార్ : 99859 21389

తలసానికి వినతిపత్రం అందజేస్తున్న సంక్షేమ సంఘం ప్రతినిధులు

విజయా డెయిరీ వెండర్స్‌ను కొనసాగించాలి

పంజాగుట్ట: జంట నగరాల్లో విజయా డెయిరీ మిల్క్ వెండర్స్‌ను కొనసాగించాలని ట్విన్ సిటీస్ మిల్క్‌వెండర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అసోసియేషన్ అధ్యక్షుడు వి.హనుమంతరెడ్డి మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు డెయిరీ యాజమాన్యాలతో పోలిస్తే విజయా డెయిరీ మిల్క్ తక్కువ కమిషన్ ఇస్తున్నా కూడా ప్రజలకు తెల్లవారు జామునే పాలను సరఫరా చేస్తున్నామన్నారు. విజయా డెయిరీ యాజమాన్యం వెండర్స్ లేకుండానే డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా పాలను సరఫరా చేయడానికి నిర్ణయం తీసుకున్నారని, దీని వలన వెండర్స్‌తో పాటు డెయిరీ కూడా ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి మిల్క్ వెండర్స్‌ను ఆదుకోవాలని ఆయన మంత్రి తలసానిని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో అసోసియేషన్ సలహాదారులు శ్రీనివాస్ రావు, ఉపాధ్యక్షులు సుధాకర్, శామ్యూల్ తదితరులున్నారు.

'విమోచనదినాన్ని అధికారికంగా నిర్వహించాలి'

అఫ్జల్‌గంజ్: తెలంగాణ విమోచన దినాన్ని సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకుల బృందం ర్యాలీగా తరలివెళ్లి హైదరాబాద్ కలెక్టర్ యోగితారానాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని అధికారంలోకి రాకముందు సీఎం కేసీఆర్ ప్రకటించారని, అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. నేడు మైనార్టీ ఓట్ల కోసమే ఆ విషయాన్ని విస్మరిస్తున్నారని వారు ఆరోపించారు. సెప్టెంబర్ 17న అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో బేగంబజార్ కార్పొరేటర్ జి. శంకర్ యాదవ్, గ్రేటర్ హైదరాబాద్ నగర కార్యదర్శి పాండు యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం, నగర ఉపాధ్యక్షుడు గోవింద్‌రాఠి, నియోజకవర్గం మాజీ కన్వీనర్ శ్రీరామ్‌వ్యాస్, రమేష్‌లాల్ యాదవ్, దానం హరి, నారాయణ్ సార్థా, రాజన్ తదితరులు పాల్గొన్నారు.

హామీలకే పరిమితమైన ప్రభుత్వం: శ్రీనివాస్

అఫ్జల్‌గంజ్: తెలంగాణ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్‌లో అర్హులైన నిరుపేదలకు లక్ష ఇళ్లు కట్టిస్తామని ఎన్నికలకు ముందు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తరువాత వాగ్దానాలను విస్మరిస్తోందని టీడీపీ గ్రేటర్ అధ్యక్షుడు ఎంఎన్ శ్రీనివాస్ ఆరోపించారు. ఈ మేరకు టీడీపీ ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం సోమవారం అబిడ్స్‌లోని హైదరాబాద్ కలెక్టరేట్‌లో కలెక్టర్ యోగితారానాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కేవలం మాటలతో పబ్బం గడుపుతూ ప్రజలను మోసగిస్తుందన్నారు. ప్రభుత్వం స్పందించి గ్రేటర్ హైదరాబాద్‌లో నియోజకవర్గాల వారీగా నిరుపేదలకు లక్ష డబుల్ బెడ్ రూంలను కట్టించి ఇవ్వాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు ఓంప్రకాష్ బిశ్వాల్, అలీబిన్ సయ్యద్, దయానంద్ చారి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రిపురం డివిజన్ బీకేపురంలో నూతనంగా నిర్మించిన ఏకే రాయల్ ప్యాలెస్‌ను ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మౌజంఖాన్, కార్పొరేటర్లు మహ్మద్ మిస్బావుద్దీన్, మహ్మద్ గఫార్, సలీం, ముబీన్‌తోపాటు నాయకులు గఫార్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

- హసన్‌నగర్

ఘనంగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు

గణేశ్ ఉత్సవాల్లో భాగంగా పలు గణేశ్ మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు మండపాల వద్ద ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గణేశ్ నిమజ్జనం దగ్గర పడుతుండడంతో మండపాల వద్ద సందడి నెలకొంది.

-మెహిదీపట్నం

బాలాపూర్‌లోని గణేశ్ మండపంలో పూజలు చేస్తున్న బీజేపీ జాతీయ కార్యదర్శి మురళీధర్‌రావు, తదితరులు

శ్రీ శివసాయి కాలనీ వినాయక ఉత్సవ కమిటీ తరపున శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

మార్కండేయ భవన్‌లో పూజల్లో పాల్గొన్న యువజన సంఘం సభ్యులు

టెలికామ్ నగర్‌లోని శ్రీ గజానన యూత్ అసోసియేషన్ గణేశ్ మండపంలో పూజలు నిర్వహిస్తున్న దేవర కరుణాకర్

బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీలో గణపయ్యను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

మల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన గణేషుని వద్ద పూజలు చేస్తున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

కార్వాన్ బాంజావాడీలో వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న బీజేవైఎం నగర అధ్యక్షుడు వినయ్‌కుమార్ తదితరులు

జాబ్‌మేళాకు అనూహ్య స్పందన

90 కంపెనీల ప్రతినిధులు హాజరు

నాంపల్లి: నైపుణ్యత కల్గిన యువతకు వంట ఇతర పనుల్లో మహిళలకు ఉద్యోగాలను కల్పించేందుకు హబీబ్‌నగర్ పోలీసులు, ఉపాధి, శిక్షణశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా అనూహ్య స్పందన వచ్చింది. మంగళవారం మల్లేపల్లిలోని అన్వరూల్ ఉలూం కళాశాలలో కార్మిక పనుల నుంచి సాఫ్ట్‌వేర్ ఐటీ వరకు అర్హులైన వారికి ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు పెంచేందుకు నిర్వహించిన కార్యక్రమం విజయవంతమైంది. మాంగార్‌బస్తీ, ధూల్‌పేట్, అఫ్జల్‌సాగర్‌కి చెందిన చదువుకొని మహిళలకు వంట చేయడం, వివిధ వస్తువుల తయారీచేసే సంస్థల్లో తీసుకునేందుకు పలు సంస్థలు ముందుకొచ్చాయి. జాబ్‌మేళాకి వచ్చిన మహిళలకు తొలుత ఆరు నెలల పాటు శిక్షణ ఇస్తామని, తర్వాత పనుల్లోకి తీసుకుంటామని నిర్వాహకులు తెలిపారు. జాబ్‌మేళాలో 90 కంపెనీలు పాల్గొన్నాయి. మహిళలకు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని డీసీపీ వెంకటేశ్వర్ రావు పరిశీలించారు. రాష్ట్ర ఉపాధి, కల్పన రీజినల్ ఆఫీసర్ భవాణి, అధికారులు లింగానాయక్, ఎద్దుల పరమేశ్వర్ రెడ్డి, వందన, గోషామహల్ ఎసీపీ రాంభూపాల్ రావు, హబీబ్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ పి.మధుకర్ స్వామి, అన్వరూల్ ఉలూం కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి మహమూబ్ అలంఖాన్, కళాశాల ఆధ్యాపకులు, ఎస్‌ఐలు విజయకృష్ణ, శేఖర్ వర్మ, ముత్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు హాజరైన యువత

హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

సరూర్‌నగర్, ఆర్‌కేపురం, లింగోజిగూడ	99854 11064	చంపాపేట, కర్మన్ ఘాట్	9666809700
గడ్డిఅన్నారం, చైతన్యపురి	99854 11565	సంతోష్‌నగర్, రక్షాపురం	8712127489
సైదాబాద్, అక్బర్‌బాగ్, మాదన్నపేట, ఐఎస్‌సదన్	99854 04043	కొత్తపేట	9848632021
బడంగ్‌పేట, మీర్‌పేట, జిల్లెల్లగూడ	94407 83545	మన్సూరాబాద్, నాగోల్	9490747807
ఆజంపుర, చాదర్‌ఘాట్, మలక్‌పేట, ముసారాంబాగ్	99850 04556	వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	9985410133/9391912999

మూసీని పరిశీలిస్తున్న కార్పొరేటర్ విఠల్‌రెడ్డి

వర్షపునీటి ఇబ్బందులకు సత్వర చర్యలు

దిల్‌సుఖ్‌నగర్: ఇందిరానగర్ కాలనీ వాసులకు వర్షపు నీటి ఇబ్బందులను తొలగించేందుకు సత్వరమే చర్యలు చేపట్టాలని చైతన్యపురి కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి అధికారులకు సూచించారు. డివిజన్ పరిధిలోని న్యూ ఇందిరానగర్ కాలనీలో వర్షపు నీరు మూసీలో కలవకుండా కాలనీవాసులు పడుతున్న ఇబ్బందులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే వర్షపు నీటి కాలువ పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్‌లీడర్ పులిపాటి త్రివేది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఆటో డ్రైవర్ అరెస్ట్

సైదాబాద్: విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ రెండోసారి పట్టుబడిన ఓ ఆటో డ్రైవర్‌ను విజిలెన్స్ అధికారులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. మాదన్నపేటలో నివాసముంటున్న ఆటోడ్రైవర్ కదమంచి శ్రీనివాస్ నిబంధనలకు విరుద్ధంగా ఎల్‌టీ లైన్‌కు తీగలు తగిలించి ఇంటికి వాడుకున్నాడు. విశ్వసనీయ సమాచరం మేరకు విజిలెన్స్ స్క్వాడ్ దాడి చేసి అతడిని పట్టుకున్నారు. ఫ్రిబవరిలో సైతం శ్రీనివాస్ చాదర్‌ఘాట్‌లో అక్రమవిద్యుత్ వాడుతూపట్టుబడి మాదన్నపేటకు మకాం మార్చినట్లు విజిలెన్స్ డీఎస్పీ ఎన్.మహేందర్ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్: ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం 11కేవీ జీఏబ్యాంకు కాలనీ, వినయ్‌నగర్ ఫీడర్ల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టీఎస్ఎస్‌పీడీసీఎల్ డీఈ విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. జీఏ బ్యాంకు కాలనీ ఫీడర్ పరిధిలోని కరన్‌బాగ్, జీఏపార్క్, జీఏకాలనీ, నియో రాయల్‌స్కూల్, శ్రీనివాసా కమ్యూనిటీ హాల్, రామాలయం, పద్మావతి కల్యాణ మండపం, కెనరాబ్యాంకు, సరూర్‌నగర్ ట్యాంకు రోడ్డుపరిసర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటలవరకు, వినయ్‌నగర్ ఫీడర్‌లోని భారత్ గార్డెన్, వినయ్‌నగర్, గణేష్ టెంపుల్, వెంకటరమణ అపార్ట్‌మెంట్స్, గుప్త డిగ్రీ కళాశాల, స్వీకార్ హోటల్, వినయ్‌నగర్‌నగర్ కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతాల్లో 3 నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ కోతలు ఉంటాయని డీఈ పేర్కొన్నారు.

ఆర్‌సీఐ రోడ్డును బాగు చేయండి : బీజేపీ

సరూర్‌నగర్: బాలాపూర్ చౌరస్తా నుంచి బాలాపూర్‌లోని సాయినగర్ వరకు గల ఆర్‌సీఐ రోడ్డును వెంటనే బాగు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్‌చేశారు. రోడ్డు చెరువులా మారినా అధికారులు తగిన చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తూ ఆ పార్టీ నేతలు మంగళవారం మీర్‌పేట మునిసిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకుడు ఎ.శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్‌సీఐ రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రోడ్డును బాగుచేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, సంజీవ, పరమేశ్, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్‌రావు, అనిత, జంగమ్మ, శంకర్‌రెడ్డి, రాజ్‌కుమార్,మహేందర్‌రెడ్డి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తున్న బీజేపీ నేతలు

వీధుల్లో ఎల్‌ఈడీ వెలుగు జిలుగులు

- నిర్వహణ బాధ్యతలు ఈఈఎస్‌ఎల్‌కు
- ఎల్‌ఈడీ దీపాల మరమ్మతులు, మార్పిడి పూర్తిగా సీసీఎంఎస్ ద్వారా...

ఎల్‌ఈడీ వీధిదీపాల ద్వారా విద్యుత్ వినియోగాన్ని దాదాపుగా 40శాతం తగ్గించుకోవడంతో అందుకయ్యే వ్యయభారాన్ని తగ్గించుకోవాలన్న ఆలోచనతో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ సౌత్‌జోన్ మొత్తం పూర్తిగా ఎల్‌ఈడీ వీధిదీపాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే రాజేందర్‌నగర్ సర్కిల్‌లోని ఓ డివిజన్‌లో ఏర్పాటు చేయడంతో సత్ఫలితాలు వస్తున్నాయి. దీంతో మిగతా డివిజన్లలో ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఎల్‌ఈడీల లైట్ల నిర్వహణ బాధ్యతను ఈఈఎస్ఎల్ తీసుకోనుంది.

ఎల్‌ఈడీ వీధిదీపాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సౌత్‌జోన్ జెడ్సీ శ్రీనివాస్‌రెడ్డి

ఎల్‌ఈడీ వీధిదీపాల వెలుగులు

చాదర్‌ఘాట్: సౌత్‌జోన్‌లోని ఆరు సర్కిళ్లలో రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలార్‌దేవులపల్లి డివిజన్‌లో ఇప్పటికే ఉన్న వీధి దీపాలను పూర్తిగా ఎల్‌ఈడీలుగా మార్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ సర్కిల్‌లోని వీధిదీపాలన్నీ ఎల్‌ఈడీ వెలుగులతో ఇటు అధికంగా వెలుగునివ్వడంతోపాటు విద్యుత్ వినియోగాన్ని దాదాపు సగానికితగ్గించేస్తోంది. ఇక నిర్వహణ వ్యయం కూడా పూర్తిగా తగ్గిపోయే అవకాశం ఉంది. ఎందుకంటే నాణ్యతతో కూడిన ఎల్‌ఈడీ దీపాలు ఎక్కువ కాలం పనిచేస్తాయని ఎనర్జీ ఎఫిసియేన్సీ సర్వీస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) స్పష్టం చేస్తోంది.

మిగతా డివిజన్లలోనూ ఏర్పాటు

జీహెచ్ఎంసీ సౌత్‌జోన్‌లోని ఆరు సర్కిళ్లలో ఉన్న డివిజన్లలోని వీధిదీపాలను పూర్తిగా ఎల్‌ఈడీలుగా మార్చేందుకు జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేపట్టింది. సౌత్‌జోన్‌లో 1.18లక్షల వీధి దీపాలుండగా వీటిలో ఇంతవరకు 50 శాతానికి పైగా ఎల్‌ఈడీలుగా మార్చారు. రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఉన్న 30 వేల వీధి దీపాల్లో 18 వేలు ఇప్పటికే ఎల్‌ఈడీలను ఏర్పాటు చేశారు. మలక్‌పేట, సంతోష్‌నగర్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, ఫలక్‌నామా సర్కిళ్లలో దాదాపు 30 శాతానికి పైగా వీధిదీపాలను ఎల్‌ఈడీలుగా మార్చారు. ఇందుకోసం 12బృందాలను ప్రత్యేకంగా రంగంలోకిదింపారు. ఒక్కోబృందంలో ముగ్గురు నుంచి నలుగురు కార్మికులు పనిచేస్తున్నారు.

- మెహదీపట్నం ఆరాంఘర్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వరకు 9 కిలో మీటర్ల వరకు ఉన్న వీధి దీపాలను ఎల్‌ఈడీ వీధిదీపాలుగా తీర్చిదిద్దారు.
- ఆరాంఘర్ నుంచి జూ పార్కు వరకు 4.5కిలో మీటర్లు
- ఆరాంఘర్ నుంచి దుర్గానగర్ మీదుగా చాంద్రాయణగుట్ట వరకు 4 కిలో మీటర్లు...
- రాజేంద్రనగర్ నుంచి హిమాయత్‌సాగర్ వరకు 6 కిలో మీటర్లు...
- సంతోష్‌నగర్ చౌరస్తా నుంచి చంపాపేట వరకు 3.5 కిలోమీటర్లు...
- డబీర్‌పుర ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి చంచల్‌గూడ జైలు వరకు 2కిలో మీటర్లు...
- చంచల్‌గూడ జైలు నుంచి మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు 4 కిలోమీటర్లు...
- సైదాబాద్‌లోని మలక్‌పేట ఏసీపీ కార్యాలయం నుంచి సరూర్‌నగర్ చెరువు వరకు 3.5 కిలో మీటర్లు...
- సరూర్‌నగర్ చెరువు నుంచి గడ్డిఅన్నారం చౌరస్తాలోని కోణార్క్ డయాగ్నస్టిక్ చౌరస్తా వరకు 3కిలో మీటర్లు...
- ముసారాంబాగ్ చౌరస్తా నుంచి అంబర్‌పేట బ్రిడ్జి వరకు 3 కిలో మీటర్లు...
- ఇలా ప్రధాన రహదార్లతోపాటు ఐఎస్‌సదన్ డివిజన్‌లో 25 కాలనీలు, ముసారాంబాగ్ డివిజన్‌లో 12 కాలనీలు, ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లో 12 కాలనీలు, ఆజంపుర డివిజన్‌లో 15 కాలనీలు, అక్బర్‌బాగ్ డివిజన్‌లో 20 కాలనీలు, సైదాబాద్ డివిజన్‌లో 15 కాలనీల్లోని వీధి దీపాలను ఎల్‌ఈడీగా మార్చేందుకు చర్యలు చేపట్టారు.

మేయర్, కమిషనర్‌కు నివేదిక

జీహెచ్ఎంసీ సౌత్‌జోన్‌లోని రాజేంద్రనగర్ సర్కిల్‌లో మైలార్‌దేవులపల్లి డివిజన్‌లోని వీధిదీపాలను వందశాతం ఎల్‌ఈడీలైట్లుగా మార్చుతున్నారు. వారం రోజుల్లో మేయర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసి చేపట్టిన ఏర్పాట్లపై నివేదిక సమర్పించనున్నాం. అనంతరం మిగిలిన సర్కిళ్లలోని వార్డులవారీగా ఉన్న వీధి దీపాలన్నింటినీ ఎల్‌ఈడీలుగా మార్చుతాం. ఇందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- కోటేశ్వర్‌రావు, డీఈ స్ట్రీట్ లైట్స్ విభాగం, జీహెచ్ఎంసీ సౌత్‌జోన్

నిర్వహణ బాధ్యత కూడా ఈఈఎస్‌ఎల్‌కే..

వీధిదీపాలన్నింటినీ ఎల్‌ఈడీలుగా మార్పిడి చేసే పనులు పూర్తికాగానే వాటి నిర్వహణ బాధ్యతలను ఈఈఎస్ఎస్‌కు అప్పగించనున్నారు. ఇప్పటికే ఈసంస్థ సెంట్రల్ కంట్రోలింగ్ మానిటరింగ్ సిస్టమ్ (సీసీఎంఎస్)ను నగరంలోని ట్యాంక్ బండ్ వద్దనున్న బుద్ధ భవన్‌లో ఏర్పాటు చేసి, ప్రత్యేక కార్యాలయంలో పొందుపరచనున్నారు. ఏరియా వారీగా ఎల్‌ఈడీ లైట్లు వెలుగుతున్నాయా లేదా వెలగకపోతే మరమ్మతులు చేయించడం, మరీ అవసరమైతే మార్పిడి చేసే పనులను గుర్తించడానికి ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసే బోర్డుల వద్దే ఆన్ అండ్ ఆఫ్ స్విచ్‌లను అమర్చుతారు. వీటికే ఓ సిమ్‌ను బిగిస్తారు. ఇందులో ఆయా ఏరియాలో వివరాలను ఇంటి నంబర్లు, పోల్‌నంబర్లు ఏ సమాయం నుంచి వెలగాలి. ఏ సమయానికి వెలగడం ఆగిపోవాలి ఇలాంటి అన్ని అంశాలను అందులోనే పొందుపర్చుతారు. ఇక్కడి నుంచి సీసీఎంఎస్‌కు అనుసంధానం చేస్తారు. ఈ సీసీఎంఎస్ నుంచే వార్డుల వారీగా ఏయే ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడంలేదో గుర్తించే వీలుంది. వాటి ఆధారంగానే మరమ్మతులు చేయడం లేదా మార్పిడి చేయడం వంటి చర్యలు చేపడతారు.

గణేశా... రోడ్లపై సాగేదెలా"

- రోడ్ల మరమ్మతులకు దిక్కేలేదు
- ఊరేగింపునకు తీవ్ర ఇబ్బందులు

సైదాబాద్: గణేశ్ ఉత్సవాలు ప్రారంభమైనా జీహెచ్ఎంసీ అధికారులు రోడ్డు మరమ్మతు పనులు ఇంకా మొదలు పెట్టకపోవడం పట్ల ప్రజలు విరుచుపడుతున్నారు. మూడోరోజు నుంచే ప్రారంభమైన నిమజ్జన ఊరేగింపులో గుంతలమయంగా మారిన రోడ్లతో ఏమైనా ప్రమాదాలు జరిగితే బాధ్యత ఏవరు వహిస్తారని మండప నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. గుంతలమయంగా మారిన రోడ్లతో మాదన్నపేట, రెయిన్‌బజార్, సంతోష్‌నగర్, భవానీనగర్, కాంచన్‌బాగ్, ఈదిబజారు, మీర్‌పేట, జిల్లెలగూడ, చంపాపేట, కర్మన్‌ఘాట్, తదితర ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో గణేష్ నిమజ్జనం ఊరేగింపు సైదాబాద్, మలక్‌పేట ప్రధాన రహదారుల మీదుగా సరూర్‌నగర్ చెరువు, ట్యాంక్‌బండ్‌కు తరలివెళ్తుంటాయి. నిత్యం వేలాది వాహనాలు తిరిగే సైదాబాద్ ప్రధానరహదారిలో ఎక్కడ చూసినా గోతులతో...గతుకులమైన రోడ్లు ప్రజలకు గుదిబండగా మారాయి. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ కమిషనర్ స్పందించి యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతు పనులు చేపట్టాలని ప్రజలు, మండప నిర్వాహకులు కోరుతున్నారు.

ఛిద్రమైన సైదాబాద్ ప్రధాన రహదార్లిపై వాహనాదారుల ఇక్కట్లు

రైళ్లలో సెల్‌ఫోన్ల దొంగ అరెస్టు

బర్కత్‌పుర: రైళ్లలో సెల్‌ఫోన్లను దొంగిలిస్తున్న ఓ యువకుడిని పోలీసులు పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. రామంతాపూర్ గాంధీనగర్‌కు చెందిన నిఖిల్ కూలీ. రైల్వే బుకింగ్ కౌంటర్లు, రద్దీగా ఉండే రైళ్లలో సెల్‌ఫోన్లను దొంగిలించేవాడు. కాచిగూడరైల్వే బుకింగ్‌సెంటర్ వద్ద రూ.19 వేల 2 సెల్‌ఫోన్లను చోరీ చేయగా ప్రయాణికులు గుర్తించి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అతని నుంచి రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు రైల్వే సీఐ విజయ్‌లాల్ తెలిపారు.

విఘ్నేశుడికి ప్రత్యేక పూజలు

వినాయక నవరాత్రి ఉత్సవాలను దిల్‌సుఖ్‌నగర్, సైదాబాద్, చాదర్‌ఘాట్, సంతోష్‌నగర్, సరూర్‌నగర్ తదితర ప్రాంతాల్లో నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆయా వినాయకుల వద్ద ప్రత్యేక పూజల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్పొరేటర్లు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితరులు వినాకుడికి పూజలు చేశారు. ఆయా మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానాలు చేస్తున్నారు.
-జోన్‌బృందం

ప్రెస్ కాలనీ వినాయకుడిని దర్శించుకున్న కార్పొరేటర్ స్వప్నాసుందర్‌రెడ్డి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు శంకరాచారి, రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి

సుల్తాన్‌పూర్‌లో శ్రీహనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలందుకుంటున్న లంబోధరుడిని మాజీమంత్రి సబితారెడ్డి దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

న్యూవెంకటేశ్వరకాలనీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. సంఘం ప్రతినిధులు ఒకొక్కరు నిత్యపూజల్లో పాల్గొంటున్నారు.

గణేశ ఉత్సవాలను పురస్కరించుకుని గడ్డిఅన్నారం ట్రేడర్స్ లేన్‌లో షాక్షి ఎక్స్‌క్లూజివ్ గ్రూప్ ప్రతినిధులు చంద్రకాంత్, విన్‌బ్యా దూబే, ఠాకూర్ అమిత్‌సింగ్ ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి, పక్కన గడ్డిఅన్నారం ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సామ మల్లారెడ్డి తదితరులు

దిల్‌సుఖ్‌నగర్ శ్రీనగర్‌లో జెట్‌కింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎకో రీసైకిల్ గణపతి విగ్రహం విశేషంగా ఆకట్టుకుంటోంది.

ఎల్‌ఐసీ కాలనీలోని వినాయక మండపంలో ఎంఎస్.సుబ్బారావు హరికథా కాలక్షేపం

లోకల్ గైడ్
localguide

సరూర్‌నగర్ రైతు బజార్‌లో ధరలు

టమాట(లోకల్)50-00, టమాట(618) 50-00, వంకాయ 315-00, బెండకాయ 25-00, పచ్చిమిర్చి23-00, కాకరకాయ 25-00, బీరకాయ25-00, క్యాలీఫ్లవర్ 15-00,క్యాబేజీ 16-00, క్యారెట్ 44-00, దొండకాయ 28-00, ఆలుగడ్డ 15-00, ఉల్లిగడ్డ 28-00, గోకరకాయ 23-00, దోసకాయ 13-00, సొరకాయ(1)15-00, పొట్లకాయ(1)19-00, అరటికాయ(1) 9-00, చిక్కుడుకాయ 50-00, చామగడ్డ 33-00, ములగకాడ 38(కేజీ), కందగడ్డ 19-00, బీట్‌రూట్ 23-00, కీర 19-00, ఫ్రెంచ్‌బీన్స్ 38-00, క్యాప్సికమ్ 31-00.

గమనిక: ఈ రోజు ఉదయం 9 గంటల వరకే ఈ ధరలు అమలులో ఉంటాయి. **- ఎల్‌బీనగర్**

ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, కార్పొరేటర్

ఎల్ఈడీ బల్బులతో విద్యుత్ ఆదా

ఎల్‌బీనగర్: వీధిదీపాలకు ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుతో విద్యుత్ ఆదా అవడమే కాకుండా జీహెచ్‌ఎంసీకి బిల్లుల భారం తగ్గుతోందని ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. సరూర్‌నగర్ డివిజన్‌లోని భగత్‌సింగ్‌నగర్‌లో రూ.12లక్షలతో వీధి దీపాలకు ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని మంగళవారం కార్పొరేటర్ అనితాదయాకర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఈడీ బల్బులను ప్రజలు ఇళ్లలో కూడా ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ హరికృష్ణ, డీఈ దామోదర్‌రెడ్డి, టీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం కోఆర్డినేటర్ బేర బాలకిషన్, సరూర్‌నగర్ టీఆర్ఎస్ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, ప్రధానకార్యదర్శి సురోత్తం ముదిరాజ్, వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
చాదర్‌ఘాట్ : ముసారాంబాగ్ డివిజన్‌లోని ఈస్ట్‌ప్రశాంత్‌నగర్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీల్లో కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మైసయ్యకు ఎల్ఈడీ లైట్లను అందజేశారు. కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు చల్లూరి రఘునందన్‌రెడ్డి, మారుతిమందిర్ ట్రస్టీ ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

నాగరాజు కుటుంబానికి ఆర్థిక సాయం

లింగోజిగూడ డివిజన్‌లోని గ్రీన్‌పార్క్‌కాలనీకి చెందిన నిరుపేదయువకుడు నాగరాజు ఆకస్మికంగా మరణించడంతో కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాస్‌రావు అతని కుటుంబ సభ్యులకు అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. నాగరాజు తల్లి శశికళకు రూ.20 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ సభ్యులు ఆకుల అమర్‌జీ, వన్నపోల పార్వతి, రాజ్యలక్ష్మి, నాయకులు పబ్బు సత్యనారాయణగౌడ్, శ్రీధర్, అరున్, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు. **-ఎల్‌బీనగర్**

కాంట్రాక్టు కార్మికులను విలీనం చేయించిన ఘనత టీఆర్‌వీకేఎస్‌దే..

మాట్లాడుతున్న కమలాకర్‌రావు

ఎల్‌బీనగర్: విద్యుత్ సంస్థలో కాంట్రాక్టు కార్మికులను విలీనం చేయించిన ఘనత టీఆర్‌వీకేఎస్‌దే అని తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమలాకర్‌రావు చెప్పారు. సరూర్‌నగర్ డివిజన్ కార్యాలయం వద్ద టీఆర్‌వీకేఎస్ పతాకాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈపీఎఫ్, జీపీఎఫ్, పీఆర్‌సీలో సింగిల్ మాస్టర్ స్కేల్, ఎరియర్స్, హెల్త్‌కార్డులు తదితర సమస్యలను పరిష్కరించే సత్తా కేవలం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘానికే ఉందన్నారు. వచ్చే నెల 8న జరుగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో బల్బు గుర్తుకు ఓటు వేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు, టీఎస్ఎస్‌పీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి కరెంట్‌రావు, రీజినల్ అధ్యక్షుడు శేఖర్, కార్యాధ్యక్షుడు సురేందర్, కార్యదర్శి ఆర్‌కే విజయ్‌కుమార్, సరూర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు జీ. హరీశ్వర్, కార్యాధ్యక్షుడు వెంకన్న, కార్యదర్శి నరాల శ్రీనివాస్, జంగయ్య, బాలచందర్, యాదయ్య, సత్యనారాయణచారి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS, CHITTOOR DISTRICT AT CHITTOOR
A.R.C.P.No. 19 of 2017
Deal Well Chit Fund Pvt. Ltd.,
Tirupati Rep. by its Branch Manager
M.Sidda Reddy ...Disputant
Vs
S.Venkatesh & others ...Opponents
NOTICE TO OPPONENT NO.4
R4) Sri.C.Vishal Babu, S/o C.Kumar, Flat No.101, Sri Lorven Nilaya, Kalyana Nagar,Dilsukh Nagar,Hyderabad-500060.
Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.3,24,256/- against you, you are hereby summoned/notice to appear in this Tribunal in person on the 16th day of September 2017 at the office of District Registrar, Chittoor at 10.30 A.M. in the fore noon, to answer the claim, and you are directed to produce on that day all the documents upon which you intend to reply in support of your defense.
Take notice that in default your appearance on the before mentioned date, the claim will be heard and determined in your absence.
Date of hearing 16-09-2017
B.UDAYA KUMAR
ADVOCATE , Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
రాజు :9985402786

చీరకు నిప్పంటుకుని మహిళకు గాయాలు

కొత్తపేట: ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని మహిళ కాళ్లకు గాయాలయ్యాయి. ఎల్‌బీనగర్ పరిధిలోపి మైత్రీనగర్‌లో ఉండే కృష్ణంరాజు ప్రింటింగ్ పని చేస్తుంటాడు. అతడి భార్య సాగరి కుమారి(38) మంగళవారం ఉదయం వంటగదిలో కొవ్వొత్తితో స్టౌ అంటించి, కొవ్వొత్తిని కింద పెట్టింది. దీంతో ఆమె చీరకు నిప్పంటుకుంది. గట్టిగా కేకలు వేయడంతో భర్త బయటి నుంచి వచ్చి చీరకు అంటుకున్న మంటలను ఆర్పేశాడు. అప్పటికే ఆమె కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కృష్ణంరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో రవీందర్‌రెడ్డి

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- సమావేశంలో ఆర్డీవో రవీందర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్ : సరూర్‌నగర్ మినీట్యాంక్ బండ్‌పై నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్ నిమజ్జన స్పెషల్ అధికారి, ఆర్డీవో రవీందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మినీట్యాంక్‌బండ్‌పై ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం లేక్‌పోలీస్ ఔట్‌పోస్ట్‌లో డీసీపీ ఎంవీరావుతో కలిసి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. నిమజ్జన తొమ్మిదో రోజు బక్రీద్ పండుగ ఉన్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక జాగ్రత్తలు చర్యలు చేపట్టే విషయమై చర్చించారు. కట్టకు దగ్గర్లోనే మసీదు ఉన్న నేపథ్యంలో కట్టపై భారీ ఎత్తున భద్రత చర్యలు చేపట్టేందుకు బలగాలను సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రవీందర్‌రెడ్డి, డీసీపీ ఎంవీరావులు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల మధ్య సమన్వయం చాలా ముఖ్యమన్నారు. సమావేశంలో తహసీల్దార్ షర్మిళ, ఉపకమిషనర్ సరోజ, ఎల్‌బీనగర్ ఏసీపీ వేణుగోపాలరావు, ఇన్‌స్పెక్టర్లు లింగయ్య, నర్సింహారెడ్డి, ఎస్‌ఐ జయరాం పాల్గొన్నారు.

జిల్లెలగూడ నుంచి ఎంపీటీసీగా గెలవాలి

- మనోహర్‌రెడ్డికి కాంగ్రెస్ నేతల సవాల్

సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సరూర్‌నగర్: టీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కొత్త మనోహర్‌రెడ్డికి సత్తా ఉంటే ముందు సొంత గ్రామమైన జిల్లెలగూడలో ఎంపీటీసీ స్థానానికి పోటీ చేసి గెలవాలని కాంగ్రెస్ బడంగ్‌పేట నగర పంచాయతీ నాయకులు సవాల్ చేశారు. గతంలో కాంగ్రెస్‌లో ఉండి తన 'రియల్' వెంచర్లకు సబితమ్మ దయతో రోడ్లు వేయించుకున్న ఆయన.. నేడు సబితారెడ్డిని విమర్శించడమంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లేనని వారు వ్యాఖ్యానించారు. సబితారెడ్డిపై తాను పోటీ చేస్తానంటున్న మనోహర్‌రెడ్డికి చేతనైతే ముందు పార్టీలో టిక్కెట్ తెచ్చుకుని బరిలో నిలవాలని హితవుపలికారు. మంగళవారం బడంగ్‌పేటలో కాంగ్రెస్ నగర పంచాయతీ కమిటీ అధ్యక్షుడు అర్జున్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వైస్‌చైర్మన్ నర్సింహారెడ్డి, డీపీసీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, ఓబీసీ సెల్ జిల్లా అధ్య క్షుడు నరేందర్‌గౌడ్, కౌన్సిలర్లు సాయికిరణ్‌రెడ్డి,గణేశ్‌ముదిరాజ్, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు సంజీవ, నాయకులు శ్రీరాములుముదిరాజ్,బాల్‌రాజ్,శేఖర్‌రెడ్డి,రాజేందర్‌రెడ్డి,జంగారెడ్డి, బల్వంత్, వెంకట్‌రెడ్డి, జంగయ్య, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

- అభినందన...

కర్మన్‌ఘాట్‌లోని కేకే ఫంక్షన్ హాల్‌లో ఇండియన్ షోటోకాన్ స్పోర్ట్ కరాటే-డో సంస్థ విద్యార్థులకు ఈనెల 27న రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. పోటీల్లో 14 మంది ఓక్‌వుడ్ విద్యార్థులు బంగారు, వెండి పతకాలు సాధించారు. విజేతలను మంగళవారం ఏక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఛైర్మన్ లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు గోపాల్ రెడ్డి, శారద అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్కూల్ ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణప్రియ, కృష్ణసత్య పాల్గొన్నారు. - కొత్తపేట

నిమజ్జనానికి సెంటిమెంట్ ఎఫెక్ట్..!

- ఐదోరోజు మినీ ట్యాంక్‌బండ్‌కు తగ్గిన గణనాథులు
- మంగళవారం సెంటిమెంట్‌తో నిమజ్జనానికి దూరం

దిల్‌సుఖ్‌నగర్: గణనాథుని మండపాలలో కొలుదీరిన విఘ్నయ్యకు ఐదురోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించిన భక్తులు కోలాహలం నడుమ ఐదోరోజు సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేశారు. ఐదోరోజు నిమజ్జనానికి పెద్ద ఎత్తున గణనాథుని విగ్రహాలు తరలివస్తాయని భావించినప్పటికీ వాటి సంఖ్య తగ్గింది. మూడేళ్లుగా ఎన్నడూ కూడా ఇంత స్వల్ప సంఖ్యలో ఐదోరోజు నిమజ్జనానికి విగ్రహాలు రాలేదు. రెండేళ్లుగా ఐదు వందల నుంచి ఆరు వందల విగ్రహాలు ఐదోరోజు నిమజ్జనం కాగా ఈ సంవత్సరం వాటి సంఖ్య 35కి పరిమితమైంది. మంగళవారం సెంటిమెంట్‌తో నిమజ్జనానికి ఐదోరోజు చాలా మంది మండప నిర్వాహకులు నిమజ్జనానికి ఆసక్తి చూపలేదు. మంగళవారం కావడం మూలంగానే గత సంవత్సరాల కంటే ఈ ఏడాది మినీట్యాంక్ బండ్‌లో నిమజ్జన విగ్రహాల సంఖ్య తగ్గి ఉండవచ్చని పోలీసులు పేర్కొన్నారు. అయితే ప్రతి ఏడాది ఐదోరోజు సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు భక్తులతో కిటికిటలాడే మినీట్యాంక్ బండ్‌కు ఈసారి భక్తులు కూడా తక్కువగానే వచ్చారు. గతంలో ఐదోరోజు భక్తుల తాకిడి తట్టుకోలేక సరూర్‌నగర్ చెరువుకట్టపై వన్‌వే పెట్టిన సందర్భాలు ఉన్నాయి. కాగా ఈ సారి పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నంగా మారింది. రాత్రి వరకు మినీట్యాంక్ బండ్‌లో కేవలం 35 పెద్ద విగ్రహాలు మాత్రమే నిమజ్జనం చేశారు. తెల్లవారు ఝాము వరకు వాటి సంఖ్య మరో ఐదు, పది వరకు పెరగవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

మినీట్యాంక్‌బండ్‌లో ఏకదంతుని నిమజ్జనం

విగ్రహాలు లేక బోసిపోయిన మినీట్యాంక్‌బండ్

310 విగ్రహాల నిమజ్జనం..

మినీట్యాంక్ బండ్‌లో ఐదవరోజుకు కేవలం 310 విగ్రహాలు మాత్రమే నిమజ్జనమయ్యాయి. మూడో రోజు నాటికి 183 విగ్రహాలు, 4వ రోజు 99 విగ్రహాలు నిమ్జనం కాగా ఐదోరోజు 35 విగ్రహాలు నిమజ్జనానికి తరలివచ్చినట్లు పోలీసులు తెలిపారు.

పటిష్ఠ భద్రత...

5వ రోజు ఎక్కువ విగ్రహాలు నిమజ్జనానికి తరలివస్తాయని భావించిన అధికారులు అందుకు తగ్గట్లుగా కట్టపై ఏర్పాట్లు చేశారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు 3 క్రేన్‌లు ఉపయోగించిన అధికారులు, మరో క్రేన్‌ను అదనంగా అందుబాటులో ఉంచారు. ఎల్‌బీనగర్ డీసీపీ ఎంవీరావు పర్యవేక్షణలో ఏసీపీ వేణుగోపాల్‌రావు, ఇన్‌స్పెక్టర్ లింగయ్య, ఎస్‌ఐ జయరాంతో పాటు 160 మంది సిబ్బంది మినీట్యాంక్ బండ్‌పై బందోబస్తు చేపట్టారు. దీంతో పాటు సరూర్‌నగర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో పికెట్లు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం సాగేలా చర్యలు చేపట్టడం జరిగిందని పోలీసులు వివరించారు.

బాలాపూర్ గణపయ్య సేవలో ప్రముఖులు

బాలాపూర్ గణనాథుడిని దర్శించుకున్న సబితారెడ్డి

మురళీధర్‌రావుకు ప్రసాదం అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

సరూర్‌నగర్: బాలాపూర్ గణనాథుడిని ప్రతిరోజూ పలువురు ప్రముఖులు దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. రోజు రోజుకూ భక్తుల తాకిడి సైతం పెరుగుతోంది. సోమవారం రాత్రి మాజీ మంత్రి పి.సబితారెడ్డి గణపయ్యను దర్శించుకున్నారు. బాలాపూర్ గణేశ్ ఉత్సవ సమితి అధ్యక్షుడు కళ్లెం నిరజంన్‌రెడ్డి ఆమెను శాలువాతో సత్కరించి, లడ్డూ ప్రసాదం అందజేశారు. నగర పంచాయతీ వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు మహేశ్వరీజైహింద్‌కుమార్, గణేశ్‌ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, ఉత్సవ సమితి ప్రతినిధులు లక్ష్మారెడ్డి, ఎలారెడ్డి, అరవింద్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షుడు అర్జున్, మాజీ ఎంపీపీ లావణ్యబీరప్ప, నాయకులు బాల్‌రాజ్, సంజీవ, కృష్ణంరాజు, శ్రీశైలం పాల్గొన్నారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు, వనస్థలిపురం ఏసీపీ రవీందర్‌రెడ్డి, బడంగ్‌పేట నగర పంచాయతీ టీపీవో విజయశ్రీ తదితరులు బాలాపూర్ గణపయ్యను దర్శించుకున్నారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి శాలువాతో సత్కరించి, ప్రసాదాన్ని అందజేశారు. బీజేపీ నాయకులు శంకర్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, మహేందర్‌రావు, సంజీవ, యాదగిరియాదవ్, మహేందర్ రెడ్డి, ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ పెయింటర్ అదృశ్యం

నర్సింహ(ఫైల్)

కొత్తపేట: పెయింటింగ్ పనికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన సిద్దపురం నర్సింహ (50) తిరిగి రాలేదు. దీంతో అతడి భార్య సిద్దపురం జయమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం, ఎన్‌టీఆర్‌నగర్‌లో ఉంటూ సిద్దపురం నర్సింహ జీహెచ్‌ఎంసీ ఎల్‌బీనగర్‌లో పెయింటర్‌గా పనిచేస్తున్నాడు.

ఈ నెల 26వ తేదీన ఉదయం 8.30 గంటలకు పెయింటింగ్ పనికి వెళుతున్నాని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు. భార్య సిద్దపురం జయమ్మ అతడి ఆచూకీ కోసం అంతటా వెతికినా ఫలితం లేక మంగళవారం పోలీసులకు పిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉంది.

విద్యుత్ స్తంభాల ఏర్పాటులో ట్రాన్స్‌కో అధికారుల ఇష్టారాజ్యం

- నడిరోడ్డుపై క్రేన్ నిలిపి పనులు
- వాహనదారులకు అవస్థలు
- మీర్‌పేటలో ఇదీ పరిస్థితి

సరూర్‌నగర్: మీర్‌పేట మునిసిపాలిటీ పరిధిలో ట్రాన్స్‌కో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటులో తగిన జాగ్రతలు తీసుకోవడం లేదని, వాహనదారులకు ఇబ్బంది కలిగించే విధంగా నడిరోడ్డుపై భారీ క్రేన్‌ను నిలిపి పనులు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇటీవల ట్రాన్స్‌కో అధికారులు మీర్‌పేట పరిధిలో స్తంభాల మార్పిడి కార్యక్రమం చేపట్టారు. పాత స్తంభాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నారు. అయితే దీనిపై మునిసిపల్ అధికారులకు కూడ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వడంలేదు. పైగా పనులు నిర్వహించే ప్రాంతంలో ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రోడ్డును మూసేస్తున్నారు. దాంతో ఆ రోడ్డగుండా వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

మంత్రాలచెరువు కట్టపై ...

మంగళవారం మంత్రాలచెరువు కట్టపై స్తంభాల ఏర్పాటులో భాగంగా భారీ క్రేన్‌ను రోడ్డుకు అడ్డంగా నిలిపి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లేవీ చేయకుండానే నడిరోడ్డు మీద క్రేన్‌ను నిలుపడంతో వాహనదారులు అరగంట పాటు అక్కడకే ఆగిపోవాల్సి వచ్చింది. అక్కడ పనులు జరుగుతున్నట్లుగా ఎలాంటి సూచిక బోర్డులుగానీ, జెండాలు గానీ ఏర్పాటు చేయడంలేదు. కనీసం వాహనదారులను కాస్త దూరంలో ఆపి, విషయం చెప్పి సహకరించాల్సిందిగా కోరాల్సి ఉన్నా అలా కూడ చేయడం లేదు. దాంతో ఆ రోడ్డు మీదుగా వచ్చే వాహనదారులు ట్రాన్స్‌కో తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రోడ్డుకు అడ్డంగా క్రేన్ నిలిపి పనులు చేయిస్తున్న ట్రాన్స్‌కో అధికారులు

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

ఎర్రగడ్డ: టమాట 50, నల్లవంకాయ 31, పొడుగు వంకాయ 28, బెండకాయ 25, పచ్చి మిర్చి 23, బజ్జి మిర్చి 25, క్యాప్సికం 31, పచ్చ కాకరకాయ 25, తెల్ల కాకర 18, పందిరి బీర 25, బీర 18, క్యాబేజి 16, క్యారెట్ 44, దొండకాయ 18...28, బీన్స్ 38, గింజ చిక్కుడు 50, చిక్కుడు 25, గోకరకాయ 23, కీర 13, దోసకాయ 13, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 15, చామగడ్డ 33, కందగడ్డ 19, కాలీఫ్లవర్ 15, సొరకాయ 15, పొట్లకాయ 19, అల్లం కోహిర్ (పావు కిలో)15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
శ్రీనగర్‌కాలనీ 9848320091, వెంగళరావునగర్ 9490618222
ఎర్రగడ్డ 9395523749, యూసుఫ్‌గూడ 9885419998,
బోరబండ 9393010164, షేక్‌పేట 9985411067
రహ్మత్‌నగర్ 7396241100

● చెక్కు అందజేత..

యూసూఫ్‌గూడలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో షాదీ ముబారక్ చెక్కును అందజేస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ తదితరులు. - యూసూఫ్‌గూడ

టీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి

● డిప్యూటీ మేయర్

టీఆర్‌ఎస్‌లో చేరుతున్నవారికి కండువా కప్పుతున్న డిప్యూటీ మేయర్ ఫసీయుద్దీన్

బోరబండ: టీఆర్‌ఎస్ పాలన, సీఎం కేసీఆర్ ధృడ సంకల్పంతోనే రాష్ట్రం సర్వోతోముఖాభివృద్ధి సాధిస్తుందని నగర డిప్యూటీ మేయర్ మహ్మద్ బాబాఫసీయుద్దీన్ అన్నారు. సోమవారం రాత్రి డివిజన్ పరిధిలోని వినాయకరావునగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆనంద్‌తో పాటు కొంతమంది యువకులు టీఆర్‌ఎస్ పార్టీలో డిప్యూటీ మేయర్ సమక్షంలో చేరారు. వారికి టీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదర ంగా ఆయన ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీల పరిష్కారంతోపాటు కొత్త కొత్త సంక్షేమ పథకాలను అమల్లోకి తెచ్చి రాష్ట్ర ప్రజలకు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు కృష్ణమోహన్, ఏడీ మధు, షర్మిలా జాదవ్, ఎన్. విజయ్‌కుమార్, తులసీరాంనాయక్, చికోటి కవిత, సుకన్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రుబెల్లా టీకా వ్యాధి నిరోధకాన్ని పెంచుతుంది

విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

బోరబండ: రుబెల్లా ఎంఆర్ టీకా చిన్నపిల్లల్లో వ్యాధి నిరోధకాన్ని పెంచుతుందని బోరబండ సైట్-2 ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి జి. సృజన అన్నారు. మంగళవారం ఎస్‌పిఆర్ హిల్స్‌లోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఆర్ టీకా క్యాంపెయిన్ సెప్టెంబర్ 25వరకు ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్‌తో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎం విద్యులత, ఆశ కార్యకర్తలు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

భరోసా లేని బతుకులు

● పని ఉంటే తిండి.. లేకుంటే పస్తులు.. ● కార్మికుల సంక్షేమానికి నిధులున్నా అందించడంలో విఫలం...

బోరబండ: రెక్కాడితే కాని డొక్కాడని బతుకులు.. పని ఉంటే తిండి లేకుంటే పస్తులే.. ఇది అసంఘటిత కార్మికుల దీనస్థితి. ఆ బతుకులకు భరోసా లేదు. రాజకీయ పార్టీ నాయకులు అడపా దడపా ఇస్తున్న ఊక దంపుడు ఉపన్యాసాల ఫలితంగా కార్మికుల శ్రేయస్సు కోసం కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కార్మికుల సంక్షేమానికి కేటాయించిన నిధులను లేబర్ కమిషన్ ద్వారా కార్మికుల సంక్షేమనికి ఖర్చు చేయాలని ప్రభుత్వం బోర్డు అధికారులను ఆదేశిస్తుంది. కానీ ఆచరణలో సంబంధిత అధికారుల నిర్లక్ష్యం, కార్మికుల సమస్యలపై అవగాహనరాహిత్యంతో అసంఘటిత కార్మికులకు అందాల్సిన ఫలాలు అందక, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని కార్మిక సంఘాలు బహిరంగంగానే విమర్శిస్తూ ఉద్యమిస్తున్నాయి.

ఒక్క రూపాయితో ప్రయోజనాలు ఎన్నో

కార్మిక సంక్షేమబోర్డు గుర్తింపు కార్డులు ఇవ్వడానికి అసంఘటిత కార్మికుడు ఒక్క రూపాయి చెల్లించి వివరాలను బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపర్చుకుంటే వెంటనే ఆ కార్మికుడికి గుర్తింపుకార్డును జారీచేస్తారు. దీంతో సంక్షేమ బోర్డు ద్వారా అందించే ఫలాలకు ఆ కార్మికుడు అర్హత సాధిస్తాడు. ఒక్కసారి బోర్డు నుంచి అందించిన కార్మికుడి గుర్తింపుకార్డు జీవిత కాలం పాటు పనిచేస్తుంది.

ప్రయోజనాలు

కార్మిక కుటుంబసభ్యుల్లోని ఆడపిల్లల వివాహానికి 20,000, మహిళ కార్మికురాలి ప్రసవం కోసం 20,000, ప్రమాదవశాత్తు మరణిస్తే 6,00,000, సహజ మరణానికి 60,000లతో పాటు అంత్యక్రియలకు 20 వేలు, పార్థీవదేహాన్ని తరలించడానికి కిలోమీటర్‌కు 20 రూపాయల చొప్పున వాహనం ఖర్చును చెల్లిస్తారు. వీటితో పాటు ప్రమాదంలో అంగవైకల్యం సంభవిస్తే 5,00,000, స్వల్ప ప్రమాదం 4,00,000లు, కార్మికుడికి కావల్సిన కృత్రిమ అవయవాలు అందించటం జరుగుతుంది. పనిచేస్తున్న క్రమంలో కార్మికుడు 5 రోజులకు పైగా అనారోగ్యంతో బాధపడుతుంటే చికిత్స కోసం రోజుకు 200 రూపాయల చొప్పున నెలకు 3,000 లకు మించకుండా బోర్డు చెల్లిస్తుంది. చేస్తున్న పనిలో నైపుణ్యాన్ని పెంచుకోవాడానికి 15 రోజులు ఉచిత శిక్షణ ఇచ్చి రోజుకు 300 రూపాయల కూలిని (స్టైఫండ్) ఇస్తుంది.

భద్రత లేకుండా పనిచేస్తున్న తాపీ కార్మికులు

కార్మిక శాఖ అందించే గుర్తింపు కార్డు పొందడానికి ఎటువంటి విద్యార్హతలు లేకుండా వారు చేసే పనిలో నైపుణ్యం పొంది ఉండాలి. దీనికి కార్మికులుగా పని చేస్తున్న స్త్రీ, పురుషులు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

అడ్డాలపై మీటింగ్‌లు పెట్టాలి..

కార్మిక సంక్షేమ శాఖ అసంఘటిత కార్మికుల కోసం ఎన్నో పథకాలను తెచ్చింది. కానీ ఈ పథకాలన్నీ కార్మికులకు తెలవదు. కార్మికులు ఎక్కువగా ఉండే అడ్డాలమీద మీటింగ్‌లు పెట్టాలి. ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించాలి. అప్పుడే ఉన్న పథాకాలు ఉపయోగపడతాయి. అధికారులు ముందుకు వస్తే సీఐటీయూ సహకరిస్తుంది.

- యాదయ్య, సీఐటీయూ రహ్మత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు

పింఛన్ పెంచాలి

పనిచేసి.. చేసి త్వరగా వృద్ధాప్యం రావడంతో పాటు అనారోగ్యం పాలవుతున్నాం. కాబట్టి మాలాంటి వాళ్లను ప్రత్యేక కేటగిరిగా ప్రకటించాలి. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఫింఛన్ అసంఘటిత రంగంలో కార్మికుడిగా పనిచేసిన వారికి నెలకు 2,500 ఫించన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలి.

- ఎం ప్రభాకర్, రాడ్ బెండర్

తండ్రి లేని బాధ మిగిలింది..

మా నాన్న కృష్ణయ్య సెంట్రింగ్ మేస్త్రి గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. 20 సంవత్సరాలుగా సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేశాడు. అకారణంగా రోడ్డు ప్రమాదానికి గురై చనిపోయాడు. గుర్తుంపు కార్డు ఉన్నది కాబట్టి అధికారులు, సంఘపోళ్లు కలసి మా నాన్నకు బోర్డు ద్వారా 6 లక్షలు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో అప్పులు తీర్చుకున్నం. తండ్రి లేని బాధ మిగిలింది.

- ఎ.శారద, ఎన్ఎస్‌బీనగర్ (మృతుడి కుమార్తె)

పనికి భద్రత లేదు

పొద్దునలేచి పనికోసం అడ్డా మీదికిపోతే పని దొరుకుతుందన్న నమ్మకం లేదు. ఒకవేళ పని దొరికిన ఎన్ని రోజులు ఉంటుందో తెలియని పరిస్థితి. అందుకే మేము చేస్తున్న పనికి ప్రభుత్వం భద్రత కల్పించాలి. అప్పుడే మా బతుకుల్లో కొంత మార్పు వస్తుంది.

- వెంకటేష్, తాపిమేస్త్రి

రక్షణ కల్పించరు..



కోట్ల రూపాయలు వెచ్చించి భవంతులు నిర్మిస్తారు కానీ.. కార్మికుడికి పనిలో కావాల్సిన రక్షణ కల్పించమంటే నిర్లక్ష్యం చేస్తారు. దీంతో ప్రమాదానికి గురై నిండు ప్రాణాలు పోగొట్టుకుంటున్నాము. కార్మికుడికి పనిలో కావాల్సిన రక్షణపై టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలి. దీంతో కొంత మా ప్రాణాలకు రక్షణ దొరుకుతుంది.

- దావీద్, సెంట్రింగ్ మేస్త్రి

కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో క్రీడా దినోత్సవాలు

జాతీయ క్రీడాదినోత్సవంలో భాగంగా కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో క్రీడాకారులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందించిన అడ్మినిస్ట్రేటర్ రవీందర్

యూసుఫ్‌గూడ: జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో వేడుకలు నిర్వహించారు. స్టేడియం అడ్మినిస్ట్రేటర్ రవీందర్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, కరాటే, స్కేటింగ్ క్రీడాకారులకు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కోచ్‌లు గోకుల్, క్రాంతి, తారకరామారావు, సొహైల్, ఖదీర్, ఉత్తమ్‌కుమార్, శ్రీకాంత్, లోకేష్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

'చిన్నారులు క్రీడలలో రాణించాలి'

యూసుఫ్‌గూడ: చిన్నతనం నుంచే పిల్లలకు క్రీడల పట్ల ఆసక్తి పెంచే విధంగా వారిని ప్రోత్సహిస్తే వారిలో ఎంతో మంది క్రీడాకారులను చూడవచ్చని శ్రీసాయి సరస్వతి విద్యానికేతన్ చైర్మన్ భవానీ శంకర్ అన్నారు. మంగళవారం కృష్ణనగర్‌లోని సాయి సరస్వతి విద్యానికేతన్ స్కూల్‌లో నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు స్కూల్‌లో క్రీడా పోటీలు నిర్వహించి వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా చిన్నారులకు క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు కొంత సమయం కేటాయించాలని, తల్లిదండ్రులు కూడా ఈ విషయంపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శిరీష, ప్రిన్సిపాల్ పి.అఖిల, వైస్ ప్రిన్సిపాల్ బబిత తదితరులు పాల్గొన్నారు.

'పేద విద్యార్థులకు చేయూతనందించాలి'

ఎర్రగడ్డ : స్వచ్ఛంధ సంస్థలు, సంక్షేమ సంఘాలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, పేద విద్యార్థులకు చేయూతనందించాలని అవర్ హెల్పింగ్ హార్ట్ సొసైటీ నిర్వాహకులు రొంపి ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఎర్రగడ్డలోని ఆదర్శ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుకయ్యే ఖర్చులను భరించలేక వారు చదువులను మానేస్తున్నారన్నారు. అలాంటి వారికి చదువును అందించడానికి సేవా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమలత, గీత, రాజేష్, సంస్థ సభ్యులు రూప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొజ్జ గణపయ్యకు ఘన పూజలు

వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాగంటి

రాజీవ్‌నగర్ వినాయక మండపంలో శివపార్వతి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ కిలారి మనోహర్, తదితరులు

ఎర్రగడ్డ : వినాయక మండపాల్లో నిర్వాహకులు, భక్తులు బొజ్జగణపయ్యకు ఘనపూజలు నిర్వహిస్తున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని పలు మండపాలలోని వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. పలు మండపాల్లో ప్రముఖులు విశేషపూజలు నిర్వహించారు. బి. శంకర్‌లాల్‌నగర్ ఆలయ కమిటీ ఛైర్మన్, వార్డు మెంబర్ జి. రాము ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షుడు డి.సంజీవ, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు బంధులాల్, రమణ, సెబాష్టియన్, రామకృష్ణ, సాయి, గణేష్, లక్ష్మణ్, నరేష్, విల్సన్, శివయాది, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు. రాజీవ్‌నగర్ కాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో మంగళవారం శివ, పార్వతి కల్యాణమహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ కిలారి మనోహర్, కాలనీ అధ్యక్షులు కృష్ణశర్మ, నిర్వాహకులు అమర్, మోహన్‌రావు, జగన్, నరసింహ, రాజు, భుజంగరావు, పాల్గొన్నారు.

బోరబండలో..

సకలజనులకు సిద్ధివినాయకుడు ప్రీతిపాత్రమైన ఇష్టదైవమని మాజీ కార్పొరేటర్ వనజా లక్ష్మణ్‌గౌడ్ అన్నారు. వినాయకరావుకు చెందిన గోవర్ధన్‌గౌడ్ 10 సంవత్సరాలుగా గణనాథుడిని ప్రతిష్టించి పూజలుచేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అన్నదాన ప్రసాదాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బస్తీపెద్దలు జి.లక్ష్మణ్‌గౌడ్, బి.అశోక్, రమేష్, పటేల్, సజత్, మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సైట్-3లో సాయిరాంనగర్ సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో సతీష్ రెడ్డి, ప్రతినిధులు పాల్గొని పూజలు చేశారు.

ఖైరతాబాద్ గణేష్‌వద్ద పూజలు నిర్వహించిన కార్పొరేటర్లు

యూసుఫ్‌గూడ: ఖైరతాబాద్ పెద్ద గణేష్ మండపం వద్ద కార్పొరేటర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూసుఫ్‌గూడ కార్పొరేటర్ సంజయ్ గౌడ్, రహ్మత్‌నగర్ కార్పొరేటర్ ఎం.ఏ.షఫి, వెంగళరావునగర్ కార్పొరేటర్ కిలారి మనోహర్, ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డిలు కలిసి గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కృష్ణనగర్‌లో ...

కృష్ణనగర్‌లోని ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ సంజయ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కునాల్, లక్ష్మణ్, చరణ్, వెంకటేష్, జ్యోతిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం ప్రారంభిస్తున్న మాజీ కార్పొరేటర్ వనజాలక్ష్మణ్‌గౌడ్

గణపతికి పూజలు చేస్తున్న భక్తులు

భక్తి సమాజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు శివరామ్ ఆధ్వర్యంలో వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మాగంటి, ఉమారాణి, ధనుంజయ నాయక్, సోమ్‌నాథ్ నాయక్ తదితరులు. - ఎర్రగడ్డ

కృష్ణనగర్‌లో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సంజయ్‌గౌడ్

గణేష్ నిమజ్జనం కోసం..

రోడ్డు డివైడర్లను తొలగించండి

కృష్ణనగర్ ప్రధాన రహదారిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సంజయ్‌గౌడ్, హెచ్ఎంఆర్ అధికారులు

యూసుఫ్‌గూడ: గణపతి నిమజ్జనం రోజున భారీ వాహనాలు వెళ్లే విధంగా కృష్ణనగర్, యూసుఫ్‌గూడ ప్రధాన రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్లను తాత్కాలికంగా తొలగించాలని యూసుఫ్‌గూడ కార్పొరేటర్ జి. సంజయ్‌గౌడ్ అన్నారు.

మంగళవారం హెచ్ఎంఆర్ ఈఈ మధు, డీఈ రమే ష్‌లతో కలిసి ప్రధాన రహదారిలో పర్యటించి సమస్యలు వివరించారు. నిమజ్జనానికి వెళ్లే భారీ వాహనాలకు ఇబ్బంది లేకుండా డివైడర్ బ్లాక్‌లను తొలగించాలని, అదేవిధంగా ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు గుంతలమయంగా మారాయని వాటిని మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇందుకు హెచ్ఎంఆర్ అధికారులు నిమజ్జనానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కనకయ్య, హరిమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

'విజయా డెయిరీ మిల్క్ వెండర్స్‌ను కొనసాగించాలి'

మంత్రి తలసానికి వినతిపత్రం అందజేస్తున్న మిల్క్ వెండర్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

పంజాగుట్ట: జంట నగరాల్లో విజయా డెయిరీ మిల్క్ వెండర్స్‌ను కొనసాగించాలని ట్విన్ సిటీస్ మిల్క్‌వెండర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షుడు వి.హనుమంతరెడ్డి మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు డెయిరీ యాజమాన్యాలతో పోలిస్తే విజయా డెయిరీ మిల్క్ తక్కువ కమిషన్ ఇస్తున్నా కూడా ప్రజలకు తెల్లవారు జామునే పాలను సరఫరా చేస్తున్నామన్నారు. జంట నగరాల్లో సుమారు 4వేల మంది మిల్క్ వెండర్స్ కొన్ని సంవత్సరాలుగా పాలను సరఫరా చేస్తున్నారన్నారు. ప్రస్తుతం విజయా డెయిరీ యాజమాన్యం వెండర్స్ లేకుండానే డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా పాలను సరఫరా చేయడానికి నిర్ణయం తీసుకున్నారని, దీని వల్ల వెండర్స్‌తో పాటు డెయిరీ కూడా ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి మిల్క్ వెండర్స్‌ను ఆదుకోవాలని ఆయన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ సలహాదారులు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు సుధాకర్, శామ్యూల్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
రాజా : 9985408944

పోలీసుల అదుపులో భర్త

అడ్డగుట్ట: చిన్నపాటి గొడవ కారణంగా భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించిన భర్త కనకరాజు పోలీసులు అదుపులో ఉన్నాడు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భార్య అంజలి పరిస్థితి విషమంగానే ఉందని పోలీసులు తెలిపారు. బాధితురాలి నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన న్యాయమూర్తి వివరణ ప్రకారం భర్త కనకరాజు రెండు రోజుల్లో అరెస్టు చేసి రిమాండుకు తరలిస్తామని, ముందు గా అంజలి ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తుకారాంగేట్ పోలీస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సామ్యా నాయక్ తెలిపారు.

మంచినీటి సరఫరా వేళలను మార్చాలని వినతి

జలమండలి జీఎం ప్రభుకు వినతిపత్రం అందజేస్తున్న వెంగళరావునగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

వెంగళరావునగర్: వెంగళరావునగర్‌కాలనీలో మంచినీరు తక్కువ ప్రెషర్‌తో వస్తోందని, కొద్ది రోజులుగా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్‌గుప్తా, తీగల వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఎస్సార్‌నగర్‌కు, వెంగళరావునగర్ కాలనీకి మంచినీటి సరఫరా చేసే సమయాన్ని మార్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జలమండలి జీఎం ప్రభును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. స్థానికంగా కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. గడిచిన కొద్ది రోజులుగా కాలనీలో మంచినీరు తక్కువ ప్రెషర్‌తో రావడమే కాకుండా కనీస అవసరాలకూ సరిపోవడం లేదని వారు జలమండలి జీఎంకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. కాలనీ వాసుల నుంచి తమకు ప్రతిరోజు ఫిర్యాదులు వస్తున్నాయని, వారికి సమాధానం చెప్పలేక పోతున్నామని సభ్యులు ఆన్నారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి మంచినీటిని విడుదల చేయడమే కాకుండా నీటి సరఫరా వేళలను మార్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట స్థానిక నాయకులు ముత్తయ్య, ఆనంద్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఉన్నారు.

విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

కార్పొరేటర్ కిలారి మనోహర్

విద్యార్థికి జ్ఞాపికను అందజేస్తున్న కార్పొరేటర్ మనోహర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్

వెంగళరావునగర్: విద్యార్థులు చదువుతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని వెంగళరావునగర్ డివిజన్ కార్పొరేటర్ కిలారి మనోహర్ అన్నారు. మూడో విడత హరితహారంలో భాగంగా జవహర్‌నగర్‌లోని అమీర్‌పేట నెం.1 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన వారికి మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీనాథ్‌తో కలిసి జ్ఞాపికలను అందజేశారు. గ్రీన్ బ్రిగేడ్ విద్యార్థిగా మోహన్ చౌదరి ప్రత్యేక మెమెంటోను అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి తప్పని సరిగా ఇంటి ఆవరణలో ఒక మొక్కను నాటుకుని దానిని పరిరక్షించాలని, అప్పుడే వాతావరణంలో కాలుష్యం తగ్గుతుందని విద్యార్థులకు సూచించారు. ఈవిధంగా చేయడం ద్వారా భావితరాలకు మేలు చేసినవారమవుతామని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠశాలలో మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రత్నకుమారి, హేమ, స్థానిక నాయకులు రూప, శంకర్ ముదిరాజ్, సాయియాదవ్, కుటుంబరావు, కుమార్, సమద్, ఛోటు పాల్గొన్నారు.

భౌరంపేట్‌లో పదో తరగతి విద్యార్థి అదృశ్యం

దుండిగల్: భౌరంపేట్ గ్రామంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఇందిరమ్మ కాలనీ 28/23 బ్లాకులో నివాసం ఉంటున్న షేక్ బాబావలీ అలియాస్ చిన్నా(17) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఈనెల 5వతేదీ ఉదయం 8.30గంటలకు స్కూల్‌కు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన బాబావలీ ఆరోజు నుంచి తిరిగి ఇంటికి రాలేదు. ఆ తర్వాత తల్లిదండ్రులు ఎక్కడ వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో మంగళవారం తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

'సంచార' కూర గాయాలు

● తూకంలో వ్యాపారుల మోసం ● రైతు బజారు ధర కంటే రెట్టింపు ● కొనుగోలుదార్ల జేబులకు చిల్లు

సనత్‌నగర్: ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని రైతు బజార్‌లో ఉన్న ధర కంటే రెట్టింపు ధరలు అమ్ముతూ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు. రైతు బజార్ ముసుగులో కొందరు వ్యాపారుల అక్రమార్జనకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. కొనుగోలుదారుల జేబులకు చిల్లులు పడే విధంగా అధిక ధరలకు అమ్ముతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంచార రైతు బజార్‌లే కాకుండా వారం వారం కూరగాయల వ్యాపారులు తమ వ్యాపార సామ్రాజ్యాలను పెంచుకుంటూ పోతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలు చేయలేని ఆర్థిక స్థోమత లేని, మధ్యతరగతి ప్రజలకు రైతు బజార్లో ధరలు ఊరటనిస్తుంటాయి. ఈ నేపథ్యంలో రైతు బజార్‌లో అందుబాటులో లేని ప్రాంతాలకు సంచార వాహనాల ద్వారా రైతులు కూరగాయలను తరలించి విక్రయిస్తుంటారు. ఎర్రగడ్డ రైతుబజార్ ద్వారా వివిధ వాహనాల్లో సంచార రైతు బజార్‌లను నిర్వహిస్తుంటారు. సాధారణంగా రైతు బజార్‌లలోని ధరలకంటే కేజీకి రూపాయి నుంచి మూడు రూపాయల వరకు అధిక ధరలకు విక్రయించాలనే ప్రభుత్వ నిబంధన. ప్రధానంగా ఉల్లిగడ్డలు, టమాటాలు మాత్రమే కేవలం రెండు రూపాయలు మాత్రమే పెంచాల్సి ఉంటుంది. అయితే సంచార బజార్లలో వ్యాపారులు కొనుగోలుదారుల అవసరాలను ఆసరాగా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు.

కొన్ని ప్రాంతాలలో.......

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కిలో టమాటా రూ.40 ధర ఉంది. దీనిని సంచార రైతు బజార్‌లో రూ.43 రూపాయల ధరలోపు అమ్ముకోవాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా రూ.50 నుంచి రూ.60 వరకు ధరలు పెంచుకుంటూ వ్యాపారం సాగిస్తున్నారు. ఇక ఉల్లిగడ్డల ధరలకైతే అడ్డూ అదుపు లేకుండా పోతోంది.

అన్ని కూరగాయల పరిస్థితి అంతే......

ఉల్లిగడ్డలు, టమాటాలే కాకుండా అన్ని కూరగాయల ధరలను విపరీతంగా పెంచేస్తూ వారికి ఇష్టం వచ్చిన ధరకు విక్రయిస్తున్నారు. ప్రధాన నిబంధన ఏమిటంటే రైతు బజార్‌లు అందుబాటులో లేని ప్రాంతాలలో మాత్రమే సంచార వాహనాల ద్వారా కూరగాయలను విక్రయించాలి. అంటే ఎర్రగడ్డ రైతుబజార్‌కు కనీసం 5 కిలో మీటర్ల దూరంలో కూరగాయలను అమ్ముకోవచ్చు. అయితే రైతు బజార్‌కు సమీపంలోఉన్న జెక్‌కాలనీ, సుందర్‌నగర్, మోడల్ కాలనీ, ఎస్ఆర్‌టీ, జయప్రకాష్‌నగర్, సంజీవరెడ్డినగర్ ప్రాంతాలలోని సంచార రైతు బజార్ వాహనాలను ఆ ప్రాంతాలలో నిలిపి వేసి కూరగాయల విక్రయాలను కొనసాగిస్తున్నారు. దీంతో ఇంటి ముందే తాజా కూరగాయలు దొరుకుతున్నాయనే కొనుగోలు దార్ల ఆశ వ్యాపారులకు వరమైంది. రైతు బజార్‌కు వెళ్లే అవసరం లేదనుకుని సంచార రైతు బజార్‌లో కొనుగోలు చేస్తున్నారు. తీరా ఇంటికి వెళ్లిన తరువాత ఆ మార్కెట్‌లో ఉన్న ధరలను పోల్చుకుంటే పెద్ద ఎత్తున తేడా ఉండడంతో కొనుగోలుదార్లు లబోదిబోమంటున్నారు. అంతేకాకుండా పక్కపక్కనే కూర్చుని కూరగాయలు అమ్ముకునేవారు ఎవరికీ ఇష్టం వచ్చిన రీతిలో వారు అమ్ముకుంటూ గత కొన్నాళ్లుగా కొనుగోలుదారుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు.

డీసీఎంలో కూరగాయలను విక్రయిస్తున్న వ్యాపారి

రోడ్డుపైనే పాడైన, వ్యర్థాల పారబోత

కూరగాయల వ్యాపారాలను డివిజన్‌లోని జెక్ కాలనీ, ఎస్ఆర్‌టీ, జయప్రకాష్‌నగర్, మోడల్ కాలనీ, సుందర్‌నగర్, టీఆర్‌టీ, కైలాష్‌నగర్ తదితర ప్రాంతాలలో వారానికి ఒకరోజు చొప్పున వ్యాపారం చేస్తూ మిగిలిన కూరగాయలతో పాటు పాడైన కూరగాయలను, చెత్తాచెదారాన్ని రోడ్డుపైనే పారబోసి వెళ్లిపోతున్నారు. దీంతో సమీప ప్రాంత ఇళ్ల వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కూరగాయలు, ఉల్లి కుళ్లిపోయి ఈగలు వ్యాప్తి చెందుతున్నాయని, ఇలా రోడ్డుపై పడేసి వెళ్తున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మరికొంత మంది ఏయే ప్రాంతాలలో కూరగాయల వ్యాపారం కొనసాగిస్తున్నారో వారి వద్ద నుంచి పైసలను కూడా వసూలు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

అడ్డూఅదుపు లేని ధరలు

వారం వారం నెహ్రూ పార్క్ సమీపంలోని ఎస్ఆర్‌టీ, జెక్ కాలనీ, జయప్రకాష్‌నగర్‌లలో కూరగాయల అమ్మకానికి వివిధ ప్రాంతాలకు చెందిన సంచార రైతు బజార్‌ల పేరిట కూరగాయల అమ్మకానికి రోడ్డుకు ఇరు వైపులా దుకాణాలను ఏర్పాటు చేసుకుని వ్యాపారం కొనసాగించి వ్యాపారులు సమీపంలోని ఎర్రగడ్డ రైతుబజార్‌లో కిలో ధర రూ.50 ఉంటే, ఇక్కడ వీరు రూ.70పైన అమ్ముతూ సాధారణ ప్రజలను మోసం చేస్తున్నారు. అంతేకాకుండా తూకాలలోకూడా మోసాలు జరుగుతున్నాయి. వీరిని అరికట్టాలి.

- శ్రీనివాస్, ఎస్ఆర్‌టీ

పదో తరగతి విద్యార్థిని అదృశ్యం

కిడ్నాప్ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు

మౌనిక (ఫైల్‌ఫొటో)

మియాపూర్: పాఠశాలకు వెళ్లిన విద్యార్థిని తిరిగి ఇంటికి రాలేదు. విద్యార్థిని రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు తమ కూతురుని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ కాలనీలోని శ్రీనిల యం అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న సురేష్‌బాబు కూతురు మౌనిక(14) మదీనాగూడలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఈనెల 28వ తేదీన పాఠశాలకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల అన్ని ప్రాం తాలు వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తల్లిదండ్రులు మంగళవారం తమ కూతురిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశా రు. ఎస్సై లింగ్యా కిడ్నాప్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

నిజాంపేట్: బాచుపల్లిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం లభించింది. బాచుపల్లి మైటాస్ ఎదురుగా ఉన్న గాయత్రి కాలేజీ పక్కన కుంట నీటిలో పడి ఉన్న 25 నుంచి 30 సంవత్సరాల వయస్సుగల గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు బాచుపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని కుళ్లిపోయి ఉన్న మహిళ మృత దేహాన్ని పరిశీలించి రెండు మూడు రోజుల కిత్రమే చనిపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలి వివరాలు ఇప్పటి వరకు తెలియవన్నారు. మృతురాలి ఒంటిపై ఆకుపచ్చ పైజామా, నలుపురంగు ప్యాంటు ధరించి ఉందని, మృతదేహం పూర్తిగా గుర్తుపట్టరాని విధంగా ముఖం, కళ్లు ఉబ్బి ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే ప్లాట్‌ఫాం వద్ద కిందపడి..

మహిళకు గాయాలు

నాంపల్లి: రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం వద్ద నడుచుకుంటూ వెళుతున్న ఓ మహిళా ప్రమాదవశాత్తు కింద పడిపోయి గాయాలకు గురైంది. వెంటనే ప్రయాణికులు గమనించి 108ను రప్పించి అందులో ఉస్మానియా ఆస్పత్రికి పంపించారు. ఈ సంఘటన నాంపల్లి రైల్వేస్టేషన్ పరిధిలోని ఖైరతాబాద్ రైల్వేస్టేషన్‌లో ఫ్లాట్‌ఫారం వద్ద సోమవారం జరిగింది. గుర్తుతెలియని (40) మహిళ ఫ్లాట్‌ఫారం నుంచి కిందికి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడింది. ఈ ప్రమాదంలో గాయాలకు గురైన ఆమెను అక్కడున్న ప్రయాణికులు వెంటనే 108 అంబులెన్స్‌లో వైద్యచికిత్స కోసం ఉస్మానియా మార్చురికి తరలించారు. అక్కడే సదరు మహిళా చికిత్స పొందుతుందని పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నామని తెలిపారు.

ఆటోను ఢీ కొన్న కారు.. డ్రైవర్‌కు గాయాలు

మారేడుపల్లి: రోడ్డుపక్కన నిలిపిన ఆటోను కారు ఢీకొంది. ఈ ఘటనలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. బన్సీలాల్‌పేటకు చెందిన సయ్యద్ హబీబ్(42) ఆటోడ్రైవర్. మంగళవారం ఉదయం మారేడుపల్లి నెహ్రూనగర్ ఎంసీహెచ్ పార్కు సమీప మలుపులో రోడ్డుపక్కన ఆటోను నిలిపాడు. అదే మార్గం నుంచి వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీ కొట్టింది. అనంతరం కారు ఫుట్‌పాత్‌కు ఢీకొట్టి ఆగిపోయింది. గాయాలపాలైన ఆటోడ్రైవర్‌ను 108లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. కారు నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు

టమాట 50, నల్లవంకాయ 31, పొడుగు వంకాయ 28, బెండకాయ 25, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 25, క్యాప్సికం 31, పచ్చ కాకరకాయ 25, తెల్ల కాకర 18, పందిరి బీర 25, బీర 18, క్యాబేజి 16, క్యారెట్ 44, దొండకాయ 18...28, బీన్స్ 38, గింజ చిక్కుడు 50, చిక్కుడు 25, గోకరకాయ 23, కీర 13, దోసకాయ 13, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 15, చామ గడ్డ 33, కందగడ్డ 19, కాలీఫ్లవర్ 15, సొరకాయ 15, పొట్లకాయ 19, అల్లం కోహిర్ (పావు కిలో) 15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

బీఎస్ మక్తా వాసుల అవస్థలు

పొంగుతున్న మ్యాన్‌హోల్

- అడుగు బయట పెట్టలేని పరిస్థితి
- గడప ముందే మురుగునీరు..
- దుర్వాసనతో తిండి తినలేకపోతున్నామని బస్తీవాసుల ఆగ్రహం
- సీఎం క్యాంప్ ఆఫీస్ ఎదురుగానే ఈ దుస్థితి...

బీఎస్ మక్తాలో ఇంటి ముందు నిలిచిపోయిన మురుగునీరు

అయ్యప్ప ఆలయం వద్ద ఓ సందులో...

సోమాజిగూడ: ఇంట్లో నుంచి కాలు బయట పెడితే చాలు.... మురుగునీరే. దుర్వాసనకు ఇళ్లలో ఉండలేకపోతున్నారు. తిండి కూడా తినలేని పరిస్థితి ఉంది. ఏళ్లు గడుస్తున్నా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు, పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఫలితంగా ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. వారి గోడును ఎవరితో చెప్పినా కనికరించడం లేదు. ముఖ్యమంత్రి నివాసం ఉండే ఎదురులైనులోనే ఉన్న బస్తీలో సమస్యలు రాజ్యమేలుతున్నా పట్టించుకోక పోవడం గమనార్హం. తమ గోడు ఎన్నిసార్లు వెళ్లబోసుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని సోమాజిగూడ డివిజన్ బీఎస్ మక్తా వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏళ్లు గడుస్తున్నా పరిష్కారం శూన్యం...

ముఖ్యమంత్రి కేసీఆర్ నివాసం ఉండే ఎదురులైన్‌లోనే బీఎస్ మక్తా, హరిగేట్ - హుస్సేన్‌నగర్ బస్తీలు ఉంటాయి. మరోవైపు వెనుక ప్రాంతంలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంత్రులు నివాసం ఉంటారు. చుట్టూ ఉన్న ప్రాంతాలు చెప్పుకోవడానికి ఎంతో గర్వంగా ఉంటుందని తమ బస్తీలో మాత్రం సమస్యలు రాజ్యమేలుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నిత్యం డ్రైనేజీలు పొంగుతూ రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తున్నా పూర్తి స్థాయిలో పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారనే చెప్పవచ్చు. తరచూ పొంగే మ్యాన్‌హోల్స్‌కు రోడ్లు ధ్వంసం అవడంతో పాటు ఇళ్లలోకి మురుగునీరు వస్తుందని బస్తీ మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని బస్తీలో రెండు సార్లు సివరేజీ కోసం పైపులైన్లు వేసినా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. దీంతో రెండు సార్లు రోడ్డు తవ్వి వదిలేశారు. 6 నెలలు గడుస్తున్నా రోడ్డుకు కూడా మరమ్మతులు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

సంవత్సరాలు గడుస్తున్నా ఇదే పరిస్థితి...

బస్తీలో ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదు. అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ, ధ్వంసమైన రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గడప దాటి కాలు బయటపెడితే చాలు.... మురుగునీరే. చిన్నపాటి వర్షం కురిసినా డ్రైనేజీలు పొంగిపొర్లుతూ రోడ్లపై ప్రవహిస్తుంది. దిగువ ప్రాంతంలో ఉన్న ఇళ్లలోకి నీరు చేరుతోంది. సంవత్సరాలు గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వచ్చే తీవ్ర దుర్వాసనకు తిండి కూడా తినలేకపోతున్నాం. మొన్న అర్ధరాత్రి కురిసిన వానకు ఇంట్లో మంచంపై కూర్చుని కుటుంబం మొత్తం జాగారం చేయాల్సి వచ్చింది. ప్రభుత్వమేమో నగరాన్ని విశ్వ నగరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్తుంది. విశ్వనగరం అంటే ఇదా?

\- జ్యోతి, స్థానికురాలు

మూడు సార్లు రోడ్డును తవ్వారు...

బస్తీలో డ్రైనేజీలు తరచూ పొంగుతున్నాయి. ఎప్పుడు వర్షం పడినా మురుగునీరు ఇళ్లలోకి వస్తుంటుంది. ఇటీవల మా ఇంటి ముందు సివరేజీ లైను కోసం రోడ్డును తవ్వారు పనులు పూర్తి అయినా సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. ఒకే చోట రోడ్డును మూడుసార్లు తవ్వేశారు. అయినా మ్యాన్‌హోల్ పొంగుతూ బాత్‌రూమ్‌లోకి మురుగునీరు వస్తోంది. మా గోడు అధికారులకు పట్టడం లేదు. ఎంతసేపూ అభివృద్ధి చేస్తున్నామని చెప్తూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు. సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అవసరం. కానీ ఇష్టానుసారంగా అధికారులు వ్యవహరిస్తున్నారు.

\- జయలక్ష్మి, స్థానికురాలు

విద్యార్థులకు సైకిళ్లు అందజేసిన నేమీ ఫౌండేషన్

విద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కుతున్న ఎమ్మెల్యే చింతల

బంజారాహిల్స్: ఫిలింనగర్‌లోని గౌతంనగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఖైరతాబాద్ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి సైకిళ్లు, పుస్తకాలు, బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పొరేట్ విద్యార్థులతో బస్తీ పిల్లలు అన్నింట్లో పోటీ పడుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని, ఇలాంటి విద్యార్థులకు చేయూతనందించడంతో పాటు అన్ని వసతులు కల్పించాలనే దిశగా పనిచేస్తున్నట్టు తెలిపారు. 9,10 తరగతి విద్యార్థులను ప్రోత్సహించేందుకు నేమీ ఫౌండేషన్ ద్వారా సైకిళ్లు అందజేస్తున్నట్టు చెప్పారు. చేయూతనందించేందుకు స్వచంద సంస్థలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

లోకల్ గైడ్
localguide

పంజాగుట్ట పీఎస్ పరిధిలో సెక్టార్లు, ప్రాంతాల వివరాలు

పంజాగుట్ట: పంజాగుట్ట పీఎస్ పరిధిలో దొంగతనాలు, కొట్లాటలు, ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మోసాలు తదితర వాటిపై వెంటనే పోలీసులకు సమాచారం అందించవచ్చు. పీఎస్ లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటారు. ఏసీపీ, సీఐ, ఎస్సైల ఫోన్ నెంబర్లు.

ఎ. వెంకటేశ్వరరావు - డీసీపీ, పశ్చిమ మండలం	9490616552
ఎం. వెంకటేశ్వర్లు - ఏసీపీ, పంజాగుట్ట	9490616609
ఎస్. రవీందర్ - ఇన్‌స్పెక్టర్, పంజాగుట్ట	9490616610
లక్ష్మినారాయణరెడ్డి - డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్, పంజాగుట్ట	9490616613
శ్రీనివాసులు -డిఎస్ఐ, పంజాగుట్ట	9490616730
వెంకట్‌రెడ్డి- డిఎస్ఐ, పంజాగుట్ట	8333900174
కె.బ్రహ్మం మురారి, ఎస్ఐ, పరిపాలనవిభాగంఎస్ఐ	73822 96629
పోలీస్ స్టేషన్ నెంబర్	040-27852494

సెక్టార్-1,నాగరాజ్‌గౌడ్, ఎస్ఐ(9490616615) ప్రాంతాలు: శ్రీనగర్ కాలనీ, ప్రతాప్ నగర్, ఎల్లారెడ్డి గూడ, శాలి వాహన నగర్, అమీర్‌పేటచౌరస్తా, శాలివాహన నగర్, నాగార్జునా హిల్స్, ముఫకంజా కళాశాల.

సెక్టార్-2, శ్రీనివాసులు , ఎస్ఐ(9492063429) ప్రాంతాలు: దుర్గానగర్, బొంగుల బస్తీ, ఆర్‌బిఐ క్వార్టర్స్, లాల్ బంగ్లా, అపరాజితా కాలనీ, పోచమ్మ బస్తీ, ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, ఐఎఎస్ క్వార్టర్స్, పంజాగుట్ట కాలనీ, అమీర్‌పేట

సెక్టార్-3, శివకుమార్, ఎస్ఐ(9490616103) ప్రాంతాలు: కుందన్ బాగ్, మెథడిస్ట్ కాలనీ, ఉమానగర్, బిఎస్ మక్తా, అయ్యప్ప టెంపుల్, పార్క్ హోటల్, కత్రియ హోటల్.

సెక్టార్-4, గురునాథ్, ఎస్ఐ(8333900180) ప్రాంతాలు: సోమాజిగూడ, జాఫర్ అలీబాగ్, దుర్గానగర్, కపాడియా లేన్, రాజ్‌భవన్, యశోద ఆసుపత్రి, సెంట్రల్, తదితర ప్రాంతాలు.

సెక్టార్-5,శ్రీకాంత్‌గౌడ్, ఎస్ఐ(9030075321) ప్రాంతాలు: పంజాగుట్ట పిఎస్, ద్వారకా పురి కాలనీ, హిందీ నగర్, ఎర్రమంజిల్ కాలనీ, బాలపుర బస్తీ, నిమ్స్ ఆసుపత్రి, తాజ్ దక్కన్, బంజారాహిల్స్ రోడ్ నెంబర్-1.

సెక్టార్-6,వై.లింగారెడ్డి, ఎస్ఐ (9490616052) ప్రాంతాలు: ఆనందనగర్ కాలనీ, ఖైరతాబాద్ చౌరస్తా, ప్రేమ్‌నగర్, వెంకట రమణ కాలనీ, తారా పుర రోడ్, తాజ్ క్రిష్ణ, కేర్ ఆసుపత్రి, అశోక మెట్రో పాలిటన్.

సెక్టార్-7, షఫీ, ఎస్ఐ(9000832732) ప్రాంతాలు: ఎంఎస్ మక్తా, రాజ్‌నగర్, రాజ్‌భవన్‌రోడ్, ఖైరతాబాద్ చౌరస్తా.

పంజాగుట్ట ట్రాఫిక్ పీఎస్ అధికారుల ఫోన్ నెంబర్లు.......

పంజాగుట్ట: ట్రాఫిక్ పోలీసు స్టేషన్ అధికారుల ఫోన్ నెంబర్లు.

సంతోష్ కిరణ్ (ఇన్స్‌పెక్టర్)	:	94906 16023
జె.నాగేశ్వర్‌రావు (ఎస్ఐ)	:	73822 96646
రవికిరణ్ (ఎస్ఐ)	:	73822 96601
రాంప్రసాద్ (ఎస్ఐ)	:	94906 16026
మొగులయ్య (ఎస్ఐ)	:	95501 24995
ఆర్.కృష్ణమూర్తి నాయుడు (ఎస్ఐ)	:	73822 96511

దోభీఘాట్‌లో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

బంజారాహిల్స్: పంజాగుట్ట దోభీఘాట్‌లో అక్రమ నిర్మాణాన్ని కూల్చేందుకు వచ్చిన రెవెన్యూ అధికారులను స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దోభీఘాట్ వ్యవహారంపై కోర్టులో వివాదం ఉంది. తదుపరి తీర్పు ఇచ్చేంత వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని కోర్టు స్టే విధించింది. ఈ క్రమంలో బస్తీలో ఉండే ఓ మహిళ తన యాభై గజాల పట్టా స్థలంలో ఉన్న నిర్మాణం వర్షానికి కూలడానికి సిద్ధంగా ఉండడంతో దాన్ని కూల్చివేసి కొత్త నిర్మాణం చేపట్టింది. స్టే ఉండగా నిర్మాణం జరుగుతున్నట్టు ఖైరతాబాద్ రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో ఆర్ఐ తన సిబ్బందితో కలిసి నిర్మాణం కూల్చేందుకు వచ్చారు. స్థానికులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న వెంకటేశ్వరనగర్‌కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, టీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి తహసీల్దార్‌తో మాట్లాడారు. భవిష్యత్తులో బస్తీలో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో అధికారులు కూల్చివేతలు చేయకుండా వెనుదిరిగారు. బంజారాహిల్స్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

స్థానికులతో మాట్లాడుతున్న కవితారెడ్డి, టీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి

మతిస్థిమితంలేని బాలిక అదృశ్యం

ఖైరతాబాద్: ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ బాలిక అదృశ్యమైంది. అంతటా వెతికినా సమాచారం దొరకక పోవడంతో కుటుంబీకులు సైఫాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.చింతలబస్తీ అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన గౌరి వైష్ణవి(13) మానసిక పరిస్థితి సరిగా లేక మధ్యలో చదువు ఆపి ప్రస్తుతం మజీదియా పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. ఈ నెల 25న ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. తండ్రి సైఫాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆచూకీ తెలిసిన వారు సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌లో గాని, 040-27852488, 9490616362 నంబర్లను సంప్రదించాలని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

హిమాయత్‌నగర్‌లో
మండపాలను సందర్శించిన డీసీపీ

ఓ మండపంలో స్వామిని దర్శించుకుంటున్న డీసీపీ జోయల్ డేవిస్

హిమాయత్‌నగర్: గణేష్ ఉత్సవాలు ముగిసే వరకు మండపాల నిర్వాహకులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సెంట్రల్‌జోన్ డీసీపీ జోయల్ డేవిస్ సూచించారు. నారాయణగూడ పీఎస్ పరిధిలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలోని ప్రధానమైన మండపాలను మంగళవారం ఆయన సందర్శించి, ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా పరంగా సూచనలను పాటిస్తున్నారా, లేదా అనే విషయాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఆబిడ్స్ డివిజన్ ఏసీపీ రాఘవేంద్రరెడ్డి, నారాయణగూడ సీఐ బండారి రవీందర్‌యాదవ్, ఎస్సైలు, సిబ్బంది డీసీపీ వెంట ఉన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శిగా శ్రీధర్

బీజేపీ ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శిగా నారాయణగూడకు చెందిన కేశబోయిన శ్రీధర్‌ను నియమించారు. రాష్ట్ర అధ్యక్షుడు కాటం నరసింహయాదవ్ మంగళవారం శ్రీధర్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. (హిమాయత్‌నగర్)

సందడిగా హామ్స్‌టెక్ ఫ్రెషర్స్ డే

సోమాజిగూడ: ఫ్రెషర్స్ డేలో విద్యార్థులు ఆటపాటలతో అదరగొట్టారు. ఒకరికొకరు పోటీపడుతూ డ్యాన్స్‌లు చేసి సందడిచేశారు.
పంజాగుట్టలోని హామ్స్‌టెక్ ఫ్యాషన్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో సోమాజిగూడలోని పార్క్ హోటల్‌లో మంగళవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే పార్టీలో విద్యార్థులు... ఫ్యాషన్ షోలో ర్యాంప్ వాక్, క్యాట్ వాక్ నృత్యాలతో అలరించారు.

ఆరోగ్యశాఖలో కీలకం..ఐపీఎం

- నారాయణగూడ కేంద్రంలో ఆహార, తాగునీటి కల్తీ నిర్ధారణ పరీక్షలు
- యాంటీ రేబిస్, విదేశాలకు వెళ్లే వారికీ వ్యాక్సినేషన్ ఇక్కడే
- అందుబాటులో బ్లడ్ బ్యాంక్, ఆరోగ్య పరీక్షలు
- నాచారంలో ప్రధాన కార్యాలయం

నారాయణగూడలోని ఐపీఎం ప్రధాన కార్యాలయం

హిమాయత్‌నగర్: ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రీవెంటీవ్ మెడిసిన్(ఐపీఎం) ఆరోగ్య శాఖలో కీలకమైన విభాగం. మంచినీరు, ఆహార దినుసులు, ద్రవ, ఘన పదార్థాలలో కల్తీని నిర్ధారించే పరీక్షలు ఇందులోనే నిర్వహిస్తారు. నారాయణగూడ వైఎంసీఏ సర్కిల్ నుంచి కాచిగూడకు వెళ్లే ప్రధాన రహదారిలో ఎడమవైపు ఐపీఎం ప్రధాన కార్యాలయం ఉంది. డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ సహా ప్రధాన పాలనాధికారులు, పరీక్ష కేంద్రాల నిర్వహణాధికారులు కూడా ఇక్కడే ఉంటారు.

ఐపీఎంలో మరో రెండు ప్రధాన విభాగాలు కూడా ఉన్నాయి. కుక్కలు కరిస్తే వాటికి యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేసే కేంద్రం కూడా ఇక్కడే ఉంది. బ్లడ్‌బ్యాంక్ కూడా మరో ప్రధాన విభాగం. ప్రభుత్వ దవాఖానాలు, అవసరాన్ని బట్టి ప్రైవేట్ ఆస్పత్రులకు చెందిన రోగులు కూడా ఇక్కడ బ్లడ్ కొనుగోలు చేయవచ్చు. ఇక విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ఇక్కడే వ్యాక్సిన్ వేస్తారు. ఐపీఎం ప్రధాన పరీక్షా కేంద్రం నాచారంలో ఉంది. పెద్దమొత్తంలో నిర్ధారణ పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నప్పుడు వాటిని నాచారం కేంద్రానికి పంపిస్తారు.

నారాయణగూడలో..

మంచినీటి పరీక్షల కేంద్రం: మనం తాగే మంచినీరు నిజంగా మంచిదేనా, అందులో ఏమైనా ప్రమాదకరమైన కారకాలు మిలితమై ఉన్నాయా అని సంశయం వస్తే ఇక్కడ నిర్ధారించుకోవచ్చు. శాంపిల్స్‌ను తీసుకువచ్చి ఇక్కడ పరీక్షా కేంద్రంలో అందచేస్తే పదిహేనురోజుల తర్వాత వారు నిర్ధారణ నివేదికను మనకు అందిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి నాణ్యత, స్వచ్ఛత నిర్ధారణ పరీక్షలు ఇక్కడే నిర్వహిస్తారు.

అంతర్జాతీయ వాక్సినేషన్: విదేశాలకు వెళ్లాలనుకునేవారి శరీర సామర్థ్యం, ఆరోగ్య పరమైన సమర్థత, ఇతర దేశాలలో వాతావరణాన్ని తట్టుకునే శక్తి(ఇమ్యూనిటీ పవర్) ఉందా? లేదా? అనే విషయాన్ని వ్యాక్సిని ద్వారా ఇక్కడ నిర్ధారిస్తారు. విదేశాలకు తొలిసారి వెళ్లాలనుకునేవారు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాల్సిందే. వ్యాక్సినేషన్ లేకుండా అనుమతి లభించదు. డిఫ్తీరియా, హైపటైటిస్-బి, ఓపీవీ, హెచ్‌ఏవీ, యెల్లో ఫీవర్, ఇతర వ్యాధులకు సంబంధించిన వ్యాక్సిన్‌ను కూడా వెళుతున్న దేశాన్ని బట్టి నిర్ధారించి వేస్తారు. ఈ వ్యాక్సినేషన్ కోసం ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.

కుక్కల దవాఖానా : కుక్క కరిస్తే 72గంటల్లోగా యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి. ఇక్కడ ప్రతీ రోజు ఉదయం తొమ్మిది గంటలనుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు యాంటీరేబీస్ వ్యాక్సిన్ వేస్తారు. ఐపీఎం కార్యాలయం అంటే తెలియనివారు కూడా కుక్కల దవాఖానా అంటే మాత్రం సులువుగా గుర్తుపట్టేలా ఈ ఆసుపత్రి ప్రసిద్ధి పొందింది.

రక్తనిధి కేంద్రం

ఐపీఎం ప్రాంగణంలోనే రక్తనిధి సేవల కేంద్రం ఉంది. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొందే రోగులకు రక్తం అవసరమైన పక్షంలో ఇక్కడ ఉన్న రక్తనిధి నుంచి డాక్టర్ల సూచనపై అందచేస్తారు. ప్రైవేట్ రక్త నిధులతో పోలిస్తే తక్కువ ధరలో ఇక్కడ రక్తం లభ్యమవుతుంది.

డయాగ్నోస్టిక్ సెంటర్

వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఇతరత్రా డాక్టర్లు సూచించే పరీక్షలను ఇక్కడ అతితక్కువ ధరలో నిర్వహిస్తారు. అత్యాధునిక పరికరాలతో కూడిన డయాగ్నాస్టిక్ సెంటర్ ఇక్కడ ఉంది.

- మంచినీరు, కల్తీ నిర్ధారణ కేంద్రాల వివరాల కోసం, ఇతర సేవల వివరాల కోసం ఫోన్ నెంబర్ -040-27557700
- బ్లడ్ బ్యాంక్ వివరాల కోసం 040-27557733 నెంబర్లలో సంప్రదించవచ్చు
- ఇంటర్నేషనల్ వ్యాక్సినేషన్ కోసం 040-27557728 నెంబర్లలో సంప్రదించవచ్చు?

'విజయా డెయిరీ మిల్క్ వెండర్స్‌ను కొనసాగించాలి'

పంజాగుట్ట: జంట నగరాల్లో విజయా డెయిరీ మిల్క్ వెండర్స్‌ను కొనసాగించాలని ట్విన్ సిటీస్ మిల్క్‌వెండర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షులు వి.హనుమంతరెడ్డి మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు డెయిరీ యాజమాన్యాలతో పోలిస్తే విజయా డెయిరీ మిల్క్ తక్కువ కమిషన్ ఇస్తున్నా కూడా ప్రజలకు తెల్లవారు జామునే పాలను సరఫరా చేస్తున్నామన్నారు. జంట నగరాల్లో సుమారు 4వేల మంది మిల్క్ వెండర్స్ కొన్ని సంవత్సరాలుగా పాలను సరఫరా చేస్తున్నారన్నారు. ప్రస్తుతం విజయా డెయిరీ యాజమాన్యం వెండర్స్ లేకుండానే డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా పాలను సరఫరా చేయడానికి నిర్ణయం తీసుకున్నారని, దీని వల్ల వెండర్స్‌తో పాటు డెయిరీ కూడా ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి మిల్క్ వెండర్స్‌ను ఆదుకోవాలని ఆయన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ సలహాదారులు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షులు సుధాకర్, శామ్యూల్ పాల్గొన్నారు.

మంత్రి తలసానికి వినతిపత్రం అందజేస్తున్న మిల్క్‌వెండర్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

PUBLIC NOTICE

The General public hereby informed that (1) **Sri GOWVAL VENKAT RAMULU S/o. Late G. NARASAPPA,** aged about 48 years, Occ : Business, (2) **Smt. GOWVAL VENKATAMMA, W/o Sri GOWVAL VENKAT RAMULU,** aged about 43 years, Occ : House wife, both are R/o. 10-1-496, Chintalbasthi, Khairatabad, Hyderabad., Telangana State, has approached the Himayathnagar Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to (1) **Sri GOWVAL VENKAT RAMULU (2) Smt. GOWVAL VENKATAMMA,** and no claim or no objection of any kind thereafter will be entertained. **Schedule of the property :** All that the property bearing M.C.H. H.No. 6-3-15, admeasuring 75 Sq. yds., or 62.7 Sq. Mts., consisting of Ground + First Floor, Situated at Prem Nagar, Khairatabad, Hyderabad, Telangana State and bounded by : NORTH : H.No. 6-3-14, SOUTH : House of K. Kanakaiah & K. Lokanadham, EAST : House of K. Pandurangam & 4ft., Common Lane & WEST : H.No. 6-3-13.

Sd/- **P. SRINIVASA RAO,** Advocate
D.No. 2-20-4/80, Ganesh Nagar, Uppal,
Hyderabad-39. (M) : 9346666438

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

డి.వి.అశోక్ : 99859 21365

పోలీసుల అదుపులో భర్త

అడ్డగుట్ట: చిన్నపాటి గొడవ కారణంగా భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించిన భర్త కనకరాజు పోలీసులు అదుపులో ఉన్నాడు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భార్య అంజలి పరిస్థితి విషమంగానే ఉందని పోలీసులు తెలిపారు. బాధితురాలి నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన న్యాయమూర్తి వివరణ ప్రకారం భర్త కనకరాజు రెండు రోజుల్లో అరెస్టు చేసి రిమాండుకు తరలిస్తామని, ముందు గా అంజలి ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సామ్య నాయక్ తెలిపారు.

గణనాథులను దర్శించుకుంటున్న నాయకులు

భారీ గణపతి వద్ద మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, మన్నె గోవర్ధన్‌రెడ్డి

వెంకటేశ్వర ఆలయంలో భారీ గణనాథుడి వద్ద పూజలు చేస్తున్న బంజారాహిల్స్ ఏసీపీ నోముల మురళి, సీఐ శ్రీనివాస్ (బంజారాహిల్స్)

వెంకటేశ్వరకాలనీ పరమేశ్వర యూత్ అసోసియేషన్ నెలకొల్పిన గణనాథుడి వద్ద యువకుల పూజలు (బంజారాహిల్స్)

మంగళవారం పీపుల్స్‌ప్లాజాలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యాన మహోత్సవాన్ని సందర్శించిన స్పీకర్ మధుసూదనాచారి

మంగళవారం హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడికి వచ్చిన టీడీపీ నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేస్తున్న పోలీసులు

జవహర్‌నగర్‌లో ఎల్ఈడీ ప్రాజెక్ట్ ప్రారంభం

ఎల్ఈడీ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ

బంజారాహిల్స్: డివిజన్‌లోని అన్ని ప్రాంతాల్లో ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేయనున్నట్టు జూబ్లీహిల్స్ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ అన్నారు. జవహర్‌నగర్‌లో ఎల్ఈడీ ప్రాజెక్ట్‌ను ఆయన మంగళవారం ప్రారంభించారు. డివిజన్‌కు 3,200 దీపాలు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌తో వీధి దీపాల సమస్య పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతుందన్నారు.

రోబోటిక్స్‌పై విద్యార్థులకు కార్యశాల

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న బషీర్ అహ్మద్

బంజారాహిల్స్: 'రోబోటిక్స్ విభాగంలో భవిష్యత్తు అవసరాలు' అంశంపై బంజారాహిల్స్‌లోని ముఫకంజా కళాశాలలో వర్క్‌షాపు నిర్వహించారు. రంగారెడ్డి, హైదరాబాద్‌కు చెందిన 126 మంది ఏడో తరగతి విద్యార్థులు పాల్గొని తాము రూపొందించిన నమూనాలను ప్రదర్శించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంగళవారం సుల్తాన్ ఉల్ ఉలూమ్ ఎడ్యుకేషనల్ సొసైటీ గౌరవ కార్యదర్శి బషీర్ అహ్మద్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోబోటిక్స్ విభాగంలో మంచి భవిష్యత్తు ఉందని, విద్యార్థులు రోబోటిక్ సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రతి యేటా ఇలాంటి కార్యశాలలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఫర్‌హతుల్లా ఖాన్, ఎజాజ్, లతీఫ్ పాల్గొన్నారు.

'వ్యవహార భాషోద్యమ స్థాపకుడు గిడుగు రామ్మూర్తి పంతులు'

కార్యక్రమంలో పాల్గొన్న వేదగిరి రాంబాబు, తదితరులు

ఖైరతాబాద్: పేద కుటుంబంలో పుట్టి.. ఆర్థిక బాధలు, బాధ్యతలను మోస్తూనే కడ వరకు తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి పంతులు కృషి చేశారని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వేదగిరి రాంబాబు అన్నారు. మంగళవారం రంజని తెలుగు సాహితీసమితి ఆధ్వర్యంలో ఏజీ ఆఫీసు ఆరుబయలు రంగ స్థల వేదిక వద్ద మాతృ భాషా దినోత్సవ కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య వక్తగా హాజరైన వేదగిరి రాంబాబు మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పలు పుస్తకాల పరిశోధనలు, శాసనాల పరిష్కారంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. కవయిత్రి డాక్టర్ చిల్లర భవాని దేవి, ప్రొఫెసర్ మసన చెన్నప్ప, రంజని అధ్యక్షులు నందిరాజు పద్మలత జయరాం తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏజీ ఆఫీసు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎల్.వి.సుధీర్‌కుమార్, రంజని ప్రధాన కార్యదర్శి మట్టెగుంట వెంకటరమణ, ప్రతినిధులు ఎ.రాధాకృష్ణ, ఎం.మురళీకృష్ణ, కుంపటి ఆదిశేషు, పీవీఎన్‌రావు, అనురాధ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి: విజయలక్ష్మి

సదస్సులో పాల్గొన్న కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్: మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని బంజారాహిల్స్ కార్పొరేటర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు వివిధ విషయాల్లో అవగాహన కార్యక్రమం మంగళవారం బంజారాహిల్స్ ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగింది. అతిథిగా హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ప్రభుత్వం కూడా మహిళలను వివిధ రంగాల్లో ప్రోత్సహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషనర్ మమత పాల్గొన్నారు.

విద్యార్థులకు 'భారత్ సపూత్' పోటీలు

బంజారాహిల్స్: జూబ్లీహిల్స్‌లోని ఆత్మకూరి భారతీయ విద్యాభవన్‌లో నాలుగో తరగతి విద్యార్థులకు మంగళవారం భారత్ సపూత్ పేరుతో జాతీయ నాయకుల జీవిత గాథలపై పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న అమరులైన నాయకుల చరిత్రను విద్యార్థులు నాటక ప్రదర్శన చేసి ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ఆర్‌కే రాణి మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని విషయాల్లో అవగాహన కలిగించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

జాతీయ నాయకుల వేషధారణలో చిన్నారులు

వృద్ధురాలి అదృశ్యం

శాంతమ్మ

పంజాగుట్ట: మతిస్థిమితం సరిగా లేని వృద్ధురాలు అదృశ్యమైంది. ప్రకాశం జిల్లాకు చెందిన పి.పద్మారావు, శాంతమ్మ దంపతులు కొంత కాలం క్రితం నగరానికి వలస వచ్చి, కార్మికనగర్‌లో నివాసం ఉంటున్నారు. పద్మారావు.. ఎల్లారెడ్డిగూడలోని ఓ ఏటీఎం సెంటర్ వద్ద సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. శాంతమ్మకు(65) మతిస్థిమితం సరిగా లేక పోవడంతో నిత్యం ఆమెను తనతోనే ఏటీఎం సెంటర్ వద్దకు తీసుకెళ్లేవాడు. గతంలో కూడా ఆమె తప్పిపోయి, దొరికింది. ఈ నెల 19న ఇద్దరూ కలిసి ఏటీఎం సెంటర్‌కు వచ్చారు. పద్మారావు విధుల్లో ఉండగా, కొద్దిసేపటి తర్వాత ఆమె ఇంటికి వెళతానని చెప్పి బయల్దేరింది. ఇంటికి చేరుకోకపోవడంతో ఆమె భర్త పలు ప్రాంతాల్లో వెతికి, ఫలితం లేక పోవడంతో మంగళవారం పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

కూకట్‌పల్లి రైతు బజార్ ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో లభించే కూరగాయలు కేజీలు.. టమోట-45, వంకాయ-35, బెండ-23, పచ్చిమిర్చి-25, బజ్జిమిర్చి-38, కాకర-25, బీర-19, క్యాబేజీ-13, ఫ్రెంచి బీన్స్-44, క్యారెట్-55, కాలీఫ్లవర్-13, దొండ-29, చిక్కుడు-50, గోరు చిక్కుడు-19, బీట్‌రూట్-23, క్యాప్సికమ్-29, ఆలుగడ్డ-15, కీర-10, దోస-13, సొర-15, కంద-19, ఉల్లి పొరక-38, ఉల్లిగడ్డ-22, చామగడ్డ-31, చిలగడ దుంపలు-30, గుమ్మడి కాయ-10, నిమ్మ కాయలు డజను రూ.16-20, పొట్ల కాయ ఒకటి రూ.19, పచ్చి అరటి కాయ ఒకటి రూ.08-09, ముల్లంగి ఒకటి రూ.03-04, మునగకాయ ఒకటి రూ.04-05.

నష్టం జరగకుండా చూస్తా

- బ్రిడ్జి పనులకు అడ్డుపడితే అసలుకే మోసం
- సహృదయంతో సహకరిస్తే భావితరాలకు లబ్ధి
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్: బాలానగర్‌లోని నర్సాపూర్ చౌరస్తా వద్ద నిర్మించబోయే ఫ్లైఓవర్ వల్ల స్థలాలు కోల్పోతున్న వారికి నష్టం జరగకుండా చూస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హామీ ఇచ్చారు. మంగళవారం బాలానగర్ ఓనర్స్, మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినర్వా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై స్థలాలు కోల్పోతున్న వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా వద్ద బ్రిడ్జి కోసం ఎన్నో సంవత్సరాల నుంచి ప్రయత్నాలు జరిగినప్పటికీ సీఎం కేసీఆర్‌ను ఒప్పించి నిర్మాణం కోసం రూ. 387 కోట్ల నిధులను మంజూరు చేయించుకోవడం జరిగిందని అన్నారు. ఇన్నేళ్ల శ్రమ అనంతరం మంజూరైన బ్రిడ్జి నిర్మాణానికి అడ్డుపడితే నిర్మాణం పనులు నిలిచి పోయి అసలుకే మోసం వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి అడ్డు పడకుండా అన్ని పార్టీల నాయకులు, స్థలాలు కోల్పోతున్న యజమానులు సహృదయంతో సహకరించాలని ఆయన కోరారు.

త్యాగం చేస్తేనే మరింత లాభం..

బ్రిడ్జి నిర్మాణం కారణంగా స్థలాలు కోల్పోతున్న వారు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జీహెచ్ఎంసీ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ దేవేందర్‌రెడ్డి సూచించారు. త్యాగం చేస్తేనే మరింత లాభం చేకూరుతుందని కొన్ని బ్రిడ్జిల నిర్మాణాలను ఇందుకు ఉదాహరణగా చెప్పారు. బ్రిడ్జి వచ్చాక వ్యాపారం మరింత పెరిగి మర్చంట్స్ మరింత లాభ పడతారని ఆయన అన్నారు. 2008లో ప్రభుత్వం మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసిందని ప్లాన్ మార్చాలంటే జీహెచ్ఎంసీ ల్యాండ్ అక్విటేషన్, రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ మరోమారు తయారు చేసుకుని కౌన్సిల్‌లో బిల్లును పాస్ చేయించుకోవాల్సిన అవసరం ఉంటుందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

బ్రిడ్జిని 200 ఫీట్లతో నిర్మిస్తే..

బాలానగర్‌లో నిర్మించబోయే బ్రిడ్జిని 200 ఫీట్లు నిర్మిస్తే సంజీవయ్య కాలనీ, దాసరబస్తీ నివాసితులతో పాటు సుమారు 500 కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బండారి ప్రకాష్‌గౌడ్, అసోసియేషన్ సభ్యులు ఆరోగ్యారెడ్డి, పులిశివగౌడ్ అన్నారు. బ్రిడ్జిని 120 ఫీట్ల వెడల్పుతో నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

సమావేశానికి హాజరైన బాలానగర్ ఓనర్స్ అండ్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

సమావేశంలో కార్పొరేటర్లు కాండూరి నరేంద్రాచార్య, పండాల సతీష్‌గౌడ్, హెచ్ఎండీఏ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ యూసుఫ్ హుస్సేన్, డిప్యూటీ ఈఈ అప్పారావు, సర్కిల్ ఉప కమిషనర్లు నరేందర్‌గౌడ్, దశరథ్, టౌన్ ప్లానింగ్ ఏసీపీలు గజానంద్, అనురాధ, సీనియర్ నాయకులు దారం వెంకటేశం గుప్తా, రాములు, బీజేపీ నాయకులు కంచి మహేందర్, కంచి భిక్షపతి, శోభనా కాలనీ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ అధ్యక్షుడు అంబటి సునీల్‌కుమార్, మెడికల్ అసోసియేషన్ నాయకులు రాజేందర్, ఇతర నాయకులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ మాట్లాడుతున్న రచయిత శివ రామకృష్ణ

క్షుణ్ణంగా చదివితే కవుల శ్రమ తెలుస్తుంది

● అనంత పద్మనాభశర్మ

మోతీనగర్: పుస్తకాలను క్షుణ్ణంగా చదివితే కవుల శ్రమ అడుగడుగున తెలుస్తుందని దూరదర్శన్ మాజీ డైరెక్టర్ అనంత పద్మనాభశర్మ అన్నారు. మోతీనగర్‌లోని శ్రీ శృంగేరి శారద మఠంలో శృతి సౌరభం అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పుస్తకాన్ని రాయడానికి రచయిత ఎంతో కష్టపడవలసి వస్తోందన్నారు. ప్రముఖ కవి, పుస్తక రచయిత శివ రామకృష్ణ మాట్లాడుతూ తాను ఈ పుస్తకాన్ని రచించడానికి గల ఆవశ్యకతలను గురించి వివరించారు. రచయితలు చేసే రచనలు పాఠకులకు ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఉండాలన్నారు. కార్యక్రమంలో రచయితలు సూర్యనారాయణ, డాక్టర్ ఆర్ అవధానులు, తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైపులైన్ల సామర్థ్యం పెంచేలా చర్యలు

కార్పొరేటర్ జూపల్లి

పొంగుతున్న డ్రైనేజీకి మరమ్మతులు చేయిస్తున్న కార్పొరేటర్

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి డివిజన్‌లోని కాలనీల్లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. శేషాద్రినగర్‌లో డ్రైనేజీ పొంగుతున్నట్టు సమాచారం అందుకొన్న ఆయన మంగళవారం కాలనీల్లో పర్యటించి జీహెచ్ఎంసీ సిబ్బందితో మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసేందుకు పైపులైన్ల సామర్థ్యం పెంచేలా చర్యలు తీసుకొంటామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

దమ్ముంటే ఎమ్మెల్యే రాజీనామా చేసి గెలవాలి

సమావేశంలో టీడీపీ నేతల డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు తదితరులు

కేపీహెచ్‌బీకాలనీ: సైకిల్ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే కృష్ణారావు దమ్ముంటే రాజీనామా చేసి కారు గుర్తుపై గెలవాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేయడం సిగ్గుమాలిన పని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్న పార్టీల దిమ్మెలు తొలగించే నీచమైన సంస్కృతికి, అధికార పార్టీ నేతల ఒత్తిళ్లకు పోలీసులు తలొగ్గడం సిగ్గుచేటన్నారు.

మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు మాట్లాడుతూ గ్రేటర్‌లో అధికార పార్టీ నుంచి 99 మంది కార్పొరేటర్లు గెలిచినా సొంతంగా రూపాయి ఖర్చుపెట్టి పనులు చేయించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. టీడీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు పద్మా చౌదరి మాట్లాడుతూ టీడీపీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన మాధవరం కృష్ణారావు తక్షణమే పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ నుంచి గెలవాలని సవాల్ విసిరారు. సమావేశంలో హరిచందర్, వేముల సత్యం, జాస్తి శ్రీధర్, నాని, భద్రం, కట్టా నర్సింగరావు, నారాయణరాజు, గఫూర్, ఎస్కే సత్తార్, మస్తాన్, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

'మంచి పనులను చేసే వారిని గుర్తించినందుకు ధన్యవాదాలు'

కేపీహెచ్‌బీకాలనీ: శ్రీలాపార్క్ ప్రైడ్ కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'మీ సేవలకు మా వందనం' పేరుతో వివిధ సంస్థల్లో పనిచేస్తున్న వారిని గుర్తించి సోమవారం రాత్రి కాలనీలో నిర్మించిన సమావేశంలో కాలనీవాసులకు పరిచయం చేశారు. కార్యక్రమానికి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లో ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందించారు. మంచి పనులను చేసిన వారిని గుర్తించి వేదికపై సన్మానం చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ, జలమండలి, టీఎస్ఎస్‌పీడీసీఎల్, పోలీస్, మీడియా రంగాల్లో పనిచేస్తున్న వారికి శాలువాకప్పి, జ్ఞాపిక ఇచ్చి సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అల్లూరి మురళీకృష్ణ, కె.జగన్నాథరాజు, గున్నం సాయిమురళీ, రసభక్తుల వేణుగోపాల్, వెలగ మోహన్‌రావు, శ్రీనివాసరెడ్డి, కొమ్మారెడ్డి, పసుమర్తి కృష్ణకిషోర్, వి.వంశీకృష్ణ, సోమిశెట్టి వెంకటరమేష్, జీడిగుంట లావణ్య, పి.ఎస్.భాస్కర్ రెడ్డి, పి.వెంకటస్వామి, డి.హర్షవర్ధన్, డాట్ల లక్ష్మీ, అద్వాల మహేష్ ఉన్నారు.

విద్యార్థులకు చేయూతనందించాలి: ప్రభాకర్

మోతీనగర్: స్వచ్ఛంద సంస్థలు, సంక్షేమ సంఘాలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పేద విద్యార్థులకు చేయూతను అందించాలని అవర్ హెల్పింగ్ హార్ట్ సొసైటీ నిర్వాహకుడు రొంపి ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఎర్రగడ్డలోని ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చదువుకునే ఖర్చులను భరించలేక కొందరు విద్యార్థులు చదువులను మానేస్తున్నారన్నారు. అలాంటి వారికి చదువును అందించడానికి సేవా సంస్థలు ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమలత, గీత, మొట్టుపల్లి రాజేష్, సంస్థ సభ్యులు రూప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న రాజేష్, ప్రభాకర్

'నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి'

కూకట్‌పల్లి: నాయీ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. శేషాద్రినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లి నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేసే రుణాల్లో అవకాశం కల్పిస్తామని, ప్రతి శ్మశానవాటికలో నాయీ బ్రాహ్మణులకు గది నిర్మిస్తామన్నారు. ప్రతి డివిజన్‌లో స్థలాలను గుర్తించి కమ్యూనిటీహాళ్ల నిర్మించేలా చర్యలు తీసుకొంటామని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రకటించినట్టుగా సెలూన్లకు విద్యుత్ చార్జీలు తగ్గించేలా చూస్తానని, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. నియోజకవర్గ నాయీ బ్రాహ్మణ సంఘం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమస్యను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సతీష్‌నాయి, ముత్యాలు నాయి, శ్రీనివాసు, నర్సింహ, విజయ్‌కుమార్, మధు, మలకయ్య, రమేష్, తిరుపతయ్య, నగేష్, దుర్గయ్య పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhra Jyothi
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని సమస్యలను ఈ వాట్సప్ నెంబర్లకు ఫోన్ చేసి తెలపవచ్చు
బాలానగర్ : 9391361712, ఫతేనగర్ : 9391361712

జేఎన్‌టీయూ	:	9700637537
కూకట్‌పల్లి	:	9390881116
కేపీహెచ్‌బీకాలనీ	:	9700637537
హైదర్‌నగర్	:	90309 14499
వివేకానందనగర్	:	8074804695
ఆల్విన్ కాలనీ	:	8074804695
మూసాపేట్	:	9642840016
మోతీనగర్	:	9959472949

వరండాలో చదువులు.. విద్యార్థులకు వెతలు

- ప్రభుత్వ పాఠశాలలో గదుల కొరత
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

స్లాబ్‌పై మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

మూసాపేట్ : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు పెడుతోందని చెబుతున్నా కేవలం ప్రచారానికే పరిమితమవుతోంది. మూసాపేట్ డివిజన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 495 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలల్లో మెరుగైన విద్యనందించాలని గత సంవత్సరంలో ప్రభుత్వం డిజిటల్ తరగతులను ప్రారంభించింది. ఈ పాఠశాలలో తరగతి గదులు సరిపోక విద్యార్థులు వరండాలో కూర్చోవలసి వస్తుంది. పాఠశాలల్లో మౌలిక వసతులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలల్లో మెరుగైన ఉత్తీర్ణత కోసం ప్రయత్నించాలని చెప్పే విద్యాశాఖ అధికారులు కనీస వసతులు కల్పించడం లేదు. దీంతో చాలామంది తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేందుకు ఆసక్తి చూపడం లేదు. పాఠశాలలో ఎనిమిది గదులుండగా ఓ గదిని ఉపాధ్యాయులు, మరో గదిని కంప్యూటర్ ల్యాబ్‌కు కేటాయించారు. మిగిలిన ఆరు గదుల్లో పది తరగతులకు విద్యాబోధన చేయాల్సి వస్తోంది. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నా మౌలిక వసతులు కల్పించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చూపి పాఠశాలలో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

వరండాలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

పాఠశాలలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. గదులు సరిపోవడం లేదు. మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి.

- గోపాల్, ప్రధానోపాధ్యాయుడు

తరగతి గదులు సరిపోవడం లేదు

పాఠశాలల్లో సరిపడునన్ని తరగతి గదులు లేవు. మధ్యాహ్న భోజనం కోసం మిద్దెక్కవలసి వస్తుంది. వర్షాకాలం కావడంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. దాతలు పాఠశాలలో రేకుల షెడ్ ఏర్పాటు చేసేందుకు ముందుకురావాలి.

సింహాద్రి, ఆరో తరగతి

మరుగుదొడ్లు లేవు

మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బ ందులు పడుతున్నాం. తప్పనిసరి పరిస్థితుల్లో రోడ్డు పైకి వెళ్లాల్సి వస్తుంది. వరండాలో తరగతులు నిర్వహిస్తుండడంతో పాఠాలు అర్థం కావడం లేదు. చదు వుపై ఆసక్తి ఉన్నా కొన్ని పరిస్థితుల్లో దూరం కావలసి వస్తుంది. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణలో చూపడం లేదు. పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి.

- బాలగోపాల్

వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు

జోన్‌బృందం: వినాయక మండపాల్లో నిర్వాహకులు, భక్తులు బొజ్జ గణపయ్యకు ఘన పూజలు నిర్వహిస్తున్నారు. కూకట్‌పల్లి నియోజకర్గంలోని పలు మండపాలలోని వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. పలు మండపాల్లో ప్రముఖులు విశేష పూజలు నిర్వహించారు.

బాలానగర్ నవజీవన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్లు నరేంద్రాచార్య, పండాల సతీష్‌గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రమేష్‌నాయుడు, బ్రహ్మయ్య, శ్రీను, సురేందర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, కృష్ణమూర్తి, వార్డు కమిటీ సభ్యులు సులోచనారెడ్డి తదితరులు

కేపీహెచ్‌బీ రమ్యాగ్రౌండ్‌లోని శివశక్తికల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జగణపయ్యకు పూజలు చేస్తున్న భక్తులు

కూకట్‌పల్లిలోని వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న తెలంగాణ బెవరేజస్ కార్పొరేషన్ చైర్మన్ దేవిప్రసాద్, టీఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

మూసాపేట్ డివిజన్‌లోని స్నేహపురికాలనీలో కొలువైన గణేశ్ మండపాన్ని కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు

కూకట్‌పల్లి నుంచి రేవంత్‌రెడ్డి గెలవాలి

● టీఆర్ఎస్ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు సాధూ

బాలాజీనగర్: టీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై టీడీపీ నాయకుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీఆర్ఎస్ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు సాధూ ప్రతాప్‌రెడ్డి ఖండించారు. తెలంగాణలో టీడీపీ ఉనికి చాటుకోవడానికి టీఆర్ఎస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆరోపించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో రూ.రెండు వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతుంటే టీడీపీ నాయకులకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. ఇటీవలే బాలానగర్‌లో రూ.368 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి న విషయం కూడా టీడీపీ నాయకులకు తెలియకపోవడం దురదృష్టకరమన్నారు. రేవంత్‌రెడ్డికి ధైర్యం ఉంటే వచ్చే ఎన్నికల్లో కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి గెలవాలని సవాలు విసిరారు.

'డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి'

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు కార్పొరేటర్ సబీహాబేగం తెలిపారు. మంగళవారం డివిజన్‌లోని సఫ్దార్‌నగర్‌లో డ్రైనేజీ పైపులైన్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు డివిజన్‌లోని చాలా బస్తీలో అండర్ డ్రైనేజీ పనులు నిర్వహించినట్టు తెలిపారు. మిగిలిన బస్తీల్లో త్వరలో పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎండీ. గౌసుద్దీన్, కె సంపత్‌రెడ్డి, షేక్ ఇస్మాయిల్, టీ. వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బాలానగర్/ఫతేనగర్/ఓల్డ్‌బోయిన్‌పల్లి: కూకట్‌పల్లి పరిధిలోని బాలానగర్, ఫతేనగర్, ఓల్డ్‌బోయిన్‌పల్లిలో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకం ద్వారా అర్హులైన వారికి ఎమ్మెల్యే కృష్ణారావు ఆయా కార్పొరేటర్లలతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. బాలానగర్‌లో గంగారాణీ, ఎస్.లక్ష్మి, పి.లక్ష్మి, దండుమాధవి, యం. శివలక్ష్మి, రాణీభాయికి చెక్కును అందజేశారు. ఫతేనగర్‌లో బాలరాజుగౌడ్ దంపతుల కుమార్తె మంజులకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు రాములు, భిక్షపతి, దత్తారావు, నసీర్, ఇమ్రాన్, శిల్ప, కృష్ణకుమారి, అంజలి, జయమ్మ పాల్గొన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆలీ కాలనీ, బడేగుడాలో అర్హులైన వారికి కల్యాణలక్ష్మి, షాదీ మూబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో నరేందర్ గౌడ్, ఇజాజ్, కూతాడి రవికుమార్, యండీ. ఖదీర్, నర్సింగ్‌రావు, కృష్ణారెడ్డి, లలిత, సరోజ, రత్నకుమారీ, హఫీజ్ ఉమా పాల్గొన్నారు.

మంజులకు కల్యాణలక్ష్మీ చెక్కును కార్పొరేటర్ సతీష్‌గౌడ్‌తో కలిసి అందజేస్తున్న ఎమ్మెల్యే

నేడు ఆరోగ్య ఉపకేంద్రంలో పిల్లలకు టీకాలు

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ పరిధి వివేకానగర్‌లోని ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రంలో బుధవారం పిల్లలకు టీకాలు వేయనున్నారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 16 ఏళ్ల లోపు పిల్లలకు పలు వ్యాధుల నివారణకు సంబంధించిన టీకాలు వేయనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, కూకట్‌పల్లి ప్రాంత వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఉపకేంద్రం ఇన్‌చార్జి శాంతి తెలిపారు.

సమావేశాలు ఉన్నట్టా, లేనట్టా?

● నెలకో సమన్వయ సమావేశంతో సరిపెడుతున్న వైనం ● వారానికోసారి నిర్వహించాలన్న కేటీఆర్ ఆదేశాలు బేఖాతర్

కూకట్‌పల్లి: ప్రజాసమస్యలను పరిష్కరించడంపై ప్రభుత్వ అధికారులకు చిత్తశుద్ధి ఉన్నట్టు కనిపించడం లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి వారం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులతో నిర్వహించాల్సిన సమావేశాలను సక్రమంగా కొనసాగడం లేదు. ఫలితంగా అధికారుల సమన్వయలోపంతో ప్రజాసమస్యల పరిష్కారంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మూసాపేట, కూకట్‌పల్లి జంట సర్కిళ్లలో పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి గురువారం సమావేశం నిర్వహించాలని ఆదేశాలు ఉన్నాయి. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానిక అధికారులను సమన్వయ పర్చడంలో జీహెచ్‌ఎంసీ అధికారులు విఫలమవుతున్నారు. నామ్‌కే వాస్తేగా నెలకో సమావేశం నిర్వహిస్తూ చేతులు దులుపుకొంటున్నారు. వారానికోసారి నిర్వహించాల్సిన సమావేశంలో జీహెచ్‌ఎంసీ, జలమండలి, విద్యుత్, పోలీసు, ట్రాఫిక్, రెవిన్యూ, హెచ్‌ఎంఆర్, ఆర్‌అండ్‌బీ, గృహనిర్మాణ, అగ్నిమాపక, బయోడైవర్సిటీ, నేషనల్ హైవే వంటి ముఖ్య శాఖల అధికారులు పాల్గొనాల్సి ఉంది. కానీ ఎంతో ప్రాముఖ్యత కలిగిన సమావేశాల నిర్వహణపై అధికారులు మీనవేషాలు లెక్కిస్తున్నారు.

ఒక్క సమావేశంతో సరి..

మున్సిపల్ మంత్రి ఆదేశాలతో హడావిడి చేసిన కూకట్‌పల్లి జంట సర్కిళ్ల అధికారులు నెలకు నాలుగు సమావేశాలు నిర్వహించలేకపోతున్నారు. కొద్దినెలలుగా నెలకు ఒక్క సమావేశం కూడా నిర్వహించని పరిస్థితులు ఉన్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి నెల 10, 16, 23వ తేదీలు, మార్చి 2వ తేదీన మాత్రమే సమావేశాలు నిర్వహించారు. తర్వాత గురువారం నుంచి నిర్వహించడం నిలిపివేశారు. అంతేకాకుండా ఏప్రిల్, మే, జూన్, జూలై నెల్లో తూతూమంత్రంగా సమావేశాలు నిర్వహించినా అన్ని విభాగాల అధికారులు పాల్గొనలేదు.

ఆగస్టు మొదటివారంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న అన్ని విభాగాల అధికారులు

చర్చిస్తారు కానీ..

అరకొరగా నిర్వహించే సమన్వయ సమావేశాల్లో సమస్యలను గుర్తించినప్పటికీ వాటి పరిష్కార మార్గంపై మాత్రం దృష్టి సారించడం లేదు. కేవలం నామ్‌కే వాస్తేగా సమావేశంలో చర్చించడం తర్వాత షరా మామూలే అన్న చందంగా మారింది. ఈ ఏడాది నిర్వహించిన ప్రతి సమావేశంలో గుర్తించిన సమస్యలపైనే పదే పదే చర్చించడం విశేషం. చిన్న సమస్యలు తప్ప ప్రధాన సమస్యల్లో ఒక్కటి కూడా పరిష్కారానికి నోచుకోలేదు. ఆయా సమస్యల్లో శాంతిభద్రతలు, రోడ్డు ప్రమాదాలు, డ్రైనేజీ, రోడ్డు, మంచినీరు వంటి ముఖ్యమైన సమస్యలపై చర్చించినప్పటికీ ఒక్కటిదానికి కూడా పూర్తిస్థాయిలో పరిష్కార మార్గం చూపలేకపోతున్నారు.

అనివార్య కారణాలతో నిర్వహించలేకపోతున్నాం..

అనివార్య కారణాలతో సమన్వయ సమావేశాలు తరచూ నిర్వహించలేకపోతున్నాం. ఇతర విభాగాలకు చెందిన అధికారులు సక్రమంగా సమావేశాలకు హాజరుకాకపోవడం నిరుత్సాహానికి గురిచేస్తోంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకొంటాం.

నరేందర్‌గౌడ్, ఉపకమిషనర్,
మూసాపేట సర్కిల్

జ్యోతి వారధి

రోడ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారా?

'ఆంధ్రజ్యోతి' దృష్టికి తీసుకురండి

కూకట్‌పల్లి: మూసాపేట, కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలోని కాలనీల్లో రోడ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారా? ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయా? ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లోని అంతర్గత రోడ్లను ఇష్టానుసారంగా తవ్వి వదిలేశారా? రోడ్ల తవ్వకాలతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయా? కాలనీల్లో రోడ్ల నిర్మాణానికి నోచుకోవడంలేదా? రహదారులు, అంతర్గతరోడ్లలో ఉన్న భారీ గుంతలతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారా? అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదా? అయితే ఆయా రోడ్లకు సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకురండి. ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా ప్రయత్నిస్తాం.

కాల్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు

మూసాపేట సర్కిల్‌లోని కేపీహెచ్‌బీకాలనీ, బాలాజీనగర్, అల్లాపూర్, మూసాపేట, ఫతేనగర్, కూకట్‌పల్లి సర్కిల్‌లోని ఓల్డ్‌బోయిన్‌పల్లి, బాలానగర్, కూకట్‌పల్లి, వివేకానందనగర్‌కాలనీ, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్లలోని కాలనీవాసులు ఫోన్‌చేసి సమస్యలను తెలియజేయవచ్చు.

తేదీ: ఈ నెల 30, 31, 1
(బుధ, గురు, శుక్రవారం)
సమయం: ఉదయం 9 నుంచి 11వరకు,
మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు
ఫోన్ నెంబరు (వాట్సప్ నెంబర్):
9390881116
మెయిల్ ఐడీ: kpzoneaj@gmail.com

పార్టీలో చేరిన యువకులతో విజిత్‌వర్మ

బీజేపీ చేరిన యువకులు

కూకట్‌పల్లి: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజారంజక పాలనకు యువత ఆకర్షితులై పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి విజిత్‌వర్మ అన్నారు. అల్లాపూర్ డివిజన్‌కు చెందిన సుమారు 50 మంది యువకులు మంగళవారం కూకట్‌పల్లిలోని బీజేపీ కార్యాలయంలో విజిత్‌వర్మ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విజిత్ వర్మ మాట్లాడుతూ అవినీతిరహిత, పారదర్శక పాలన అందిస్తున్న ప్రధాని మోదీకి దేశప్రజలు మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు.

కూలిన చెట్లను తొలగించాలి: కార్పొరేటర్ కావ్యారెడ్డి

బాలాజీనగర్: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కేపీహెచ్‌బీకాలనీలో కూలిన చెట్లను వెంటనే తొలగించాలని కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి అధికారులను ఆదేశించారు. కాలనీలో చెట్టు కూలి బతుకమ్మ కుంట ఫెన్సింగ్‌పై పడడంతో ఆమె మంగళవారం పరిశీలించారు. చెట్టు కొమ్మలు విద్యుత్ తీగలపై పడడంతో వెంటనే అధికారులకు సమాచారం అందించి సరఫరా నిలిపివేయించారు. వెంటనే చెట్లను తొలగించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో బాషా, రమాకుమారి, రూప పాల్గొన్నారు. అదేవిధంగా వరద ముంపునకు గురైన ఖైతలాపూర్‌లో కార్పొరేటర్ పర్యటించారు. ఇళ్లలోకి వర్షపునీరు రావడంతో జేసీబీని తెప్పించి నాలా ద్వారా కామునిచెరువులోకి వెళ్లేలా చేయించారు. కార్యక్రమంలో స్థానికులు సంతోష్, యాదయ్య, సత్యనారాయణ, ప్రభాకర్‌రావు, సూర్యప్రకాష్, నవీన్, శివకుమార్, సతీష్ పాల్గొన్నారు.

వరదనీరు మళ్లించే పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్

రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన కార్పొరేటర్..

తెలంగాణలో కనుమరుగైన టీడీపీకి చెందిన దిమ్మెలను తొలగించాల్సిన అవసరం టీఆర్‌ఎస్‌కు లేదని కార్పొరేటర్ పన్నాల కావ్యారెడ్డి అన్నారు. కేపీహెచ్‌బీకాలనీలో టీడీపీ దిమ్మెను కూల్చిన ఘటనలో టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి టీఆర్‌ఎస్ నాయకులపై చేసిన ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు తెలుసుకోకుండా టీఆర్‌ఎస్ నాయకులు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై ఆరోపణలు చేయడం సబబుకాదన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి గురించి తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ దిమ్మెను కూల్చివేసిన నిందితులను పట్టుకొని శిక్షించాలని పోలీసులను కోరినట్టు చెప్పారు.

నేడు కేపీహెచ్‌బీ రమ్యాగ్రౌండ్‌లో అన్నదానం

కేపీహెచ్‌బీకాలనీ: కేపీహెచ్‌బీ మూడోఫేజ్‌లోని రమ్యాగ్రౌండ్‌లో శివశక్తికల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్య విగ్రహం వద్ద బుధవారం ఉదయం 11 గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు కట్టా నర్సింగరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, పన్నాల కావ్యరెడ్డి, వెస్ట్‌జోన్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ముప్పా సుబ్బయ్య తదితరులు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. గణపయ్య స్వామిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పవన్‌కుమార్ : 9985400015

జీహెచ్ఎంసీ పెయింటర్ అదృశ్యం

నర్సింహ(ఫైల్)

కొత్త పేట: పెయింటింగ్ పనికి వెళుతున్నానని ఇంట్లో చెప్పి వెళ్లిన సిద్దపురం నర్సింహ(50) తిరిగి రాలేదు. దీంతో అతడి భార్య సిద్దపురం జయమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల కథనం ప్రకారం, ఎన్‌టీఆర్‌నగర్‌లో ఉంటూ సిద్దపురం నర్సింహ జీహెచ్ఎంసీ ఎల్‌బీనగర్‌లో పెయింటర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 26వ తేదీన ఉదయం 8.30 గంటలకు పెయింటింగ్ పనికి వెళుతున్నాని ఇంట్లో చెప్పి వెళ్లిపోయాడు. భార్య సిద్దపురం జయమ్మ అతడి ఆచూకీ కోసం అంతటా వెతికినా ఫలితం లేక మంగళవారం పోలీసులకు పిర్యాదు చేసింది. కేసు దర్యాప్తులో ఉంది.

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలతోపాటు మీరుఎదుర్కొంటున్న సమస్యలను ఇతరత్రా సమాచారం ఆంధ్రజ్యోతికి ఇవ్వాలనుకుంటే ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి

ఎల్బీనగర్, ఆర్కేపురం	: 9985411064
హయత్‌నగర్	: 9440058480
అబ్దుల్లాపూర్‌మెట్, పెద్దఅంబర్‌పేట	: 9030090760
కొత్తపేట	: 9848632021
మన్సూరాబాద్, నాగోల్	: 9490747807
వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, హస్తినాపురం	: 9985410133 9391912999

ఎల్ఈడీ బల్బులతో విద్యుత్ ఆదా

● కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్, ఈఈ హరికృష్ణ

ఎల్‌బీనగర్: వీధి దీపాలకు ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుతో విద్యుత్ ఆదా అవడమే కాకుండా జీహెచ్ఎంసీ ఖజానాపై భారం తగ్గుతుందని కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి అన్నారు. ఆర్‌కేపురం డివిజన్‌లోని సిరినగర్ కాలనీలో వీధి దీపాలకు ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇతర వీది దీపాలకంటే ఎల్ఈడీ వీది దీపాల వెలుతురు రెట్టింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ (ఎలక్ట్రికల్) హరికృష్ణ, డీఈ దామోదర్‌రెడ్డి, బీజేపీ అధ్యక్షుడు సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, శ్రీశైలం, కిశోర్, మల్లయ్య, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ బల్బుల పంపిణీ

కాలనీవాసులకు ఎల్ఈడీ బల్బులు అందజేస్తున్న కార్పొరేటర్

వనస్థలిపురం: ఎల్ఈడీ బల్బులతో విద్యుత్ అదా అవుతుందని కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వనస్థలిపురం డివిజన్‌లో వనస్థలిపురం ఫేజ్-2 కాలనీవాసులకు, ఎల్‌బీనగర్ ఉప కమిషనర్ విజయకృష్ణ, కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డిలు ఎల్ఈడీ బల్బుల్ని పంపిణీ చేశారు. ఇంట్లో ప్రతీ ఒక్కరూ ఎల్ఈడీ లైట్లను వినియోగించుకోవాలని సూచించారు. ఏఈ నర్సింహారావు, యుగేందర్‌రెడ్డి, పనుగోటి అంజన్‌రావు, కాలనీ అధ్యక్షుడు ఆర్.జగదీష్‌కుమార్, మిట్టా రామ్మోహన్, నర్సింహారెడ్డి, పాశం అనంతరెడ్డి పాల్గొన్నారు.

హస్తినాపురంలో...

హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీలో ఎల్ఈడీ లైట్లను కాలనీవాసులకు ఉప కమిషనర్ విజయకృష్ణ, కార్పొరేటర్ పద్మానాయక్ అందజేశారు. వీధుల్లోని స్తంభాలకు ఎల్ఈడీ బల్బుల్ని బిగించారు. ఇంట్లో ఎల్ఈడీ విద్యుత్ దీపాలను అందరూ వినియోగించాలని సూచించారు. ఏఈ నర్సింహరాజు, హనుమంత్, మహేష్, రెహ్మాన్, డివిజన్ అధ్యక్షుడు రఘుమారెడ్డి, రాజుగౌడ్, నగేష్‌గౌడ్, సయ్యద్ పాష, అరుణ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, రెడ్డి మాల పెద్ద కృష్ణ, విష్ణుగౌడ్, విష్ణు గౌడ్, మణెమ్మ, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ బల్బులు పంపిణీ చేస్తున్న ఉప కమిషనర్, కార్పొరేటర్

పూజలందుకుంటున్న గణనాథులు

వనస్థలిపురం నాయీబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో సంఘం అధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి రవీందర్, సభ్యులు ఈశ్వర్, మధు, సత్యనారాయణ, శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని మండప నిర్వాహకులు సన్మానించారు.

వనస్థలిపురంలోని సాహెబ్‌నగర్‌లో శ్రీరామ్‌గణేష్ యూత్ అసోసియేషన్ సభ్యులు సతీష్‌గౌడ్, జగన్‌గౌడ్ ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో పోలీస్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్‌ను సన్మానించారు.

హిల్ కాలనీలోని రామాలయ ప్రాంగణంలో ఛత్రపతి శివాజీ క్రాంతి సంఘ్ ఛైర్మన్ రవికుమార్ ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డిని రవికుమార్ సన్మానించారు. - వనస్థలిపురం

ఎరుకల నాంచారమ్మ బస్తీలో ఏకలవ్య యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణనాథుడికి డీసీపీ వెంకటేశ్వరరావు, ఎల్‌బీనగర్, వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్లు కాశిరెడ్డి, మురళీకృష్ణ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, గంగయ్య, గంగన్న, ఏసు, పోల గంగన్న, సురేశ్, పాల్గొన్నారు. - మన్సూరాబాద్

మన్సూరాబాద్ సరస్వతీనగర్‌లోని భీరప్ప ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గణనాథుడి వద్ద కార్పొరేటర్ విఠల్‌రెడ్డి పూజలు చేశారు.

58-జైపురి కాలనీలో రోడ్డు నం.3లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేసిన కాలనీవాసులు

కల్వంచ శాంతినగర్‌లో కామన్‌మ్యాన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పెద్దఅంబర్‌పేట్ నగర పంచాయతీ కౌన్సిలర్ ఉపేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన మండపంలో ఆకట్టుకుంటున్న గణనాథుడు - హయత్‌నగర్

పెద్ద అంబర్‌పేట్‌లో సిద్ధివినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేశ్ మండలం వద్ద చిన్నారుల సాంస్కృతిక, క్రీడా పోటీలను నిర్వహించారు. -అబ్దుల్లాపూర్‌మెట్

ట్రాన్స్‌పోర్టు తాళాలు పగులగొట్టి 50 వేలు అపహరణ

హయత్‌నగర్: ట్రాన్స్‌పోర్టు తాళాలు పగులగొట్టి 50వేల నగదు, ల్యాప్‌టాప్, కంప్యూటర్ మానిటర్‌ను అపహరించిన సంఘటన హయత్‌నగర్ పోలీస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. హయత్‌నగర్ వార్డ్ అండ్ డీడ్ సమీపంలో స్వామీతీర్ధయ్య, సరోజ్‌నాయక్‌లు ఒరిస్సా అండ్ ఆంధ్ర రోడ్ లైన్స్ పేరుతో గత 12 సంవత్సరాలుగా ట్రాన్స్‌పోర్టును నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి 11 గంటలకు ట్రాన్స్‌పోర్టుకు తాళం వేసి ఇంటికి వెళ్లారు. రాత్రి గుర్తు తెలియని దుండగులు షట్టర్ తాళాలు పగులగొట్టి అల్మారాలో ఉన్న రూ.50వేలు, ల్యాప్‌టాప్‌ను, కంప్యూటర్ మానిటర్‌ను అపహరించుకుపోయారు. ఉదయం 9 గంటలకు వచ్చి చూడగా షట్టర్ తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దొంగలు పడ్డారని గ్రహించిన ట్రాన్స్‌పోర్టు నిర్వాహకులు హయత్‌నగర్ క్రైం పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. ట్రాన్స్‌పోర్టు ప్రతినిధి స్వామితీర్థయ్య ఫిర్యాదు మేరకు హయత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జైపురి కాలనీలో రోడ్డు నం.3లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేసిన కాలనీవాసులు

చీరకు నిప్పంటుకుని మహిళకు గాయాలు

కొత్తపేట: ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకుని మహిళ కాళ్లకు గాయాలయ్యాయి. ఎల్‌బీనగర్ పరిధిలోని మైత్రీనగర్‌లో ఉండే కృష్ణంరాజు ప్రింటింగ్ పని చేస్తుంటాడు. అతడి భార్య సాగరి కుమారి(38) మంగళవారం ఉదయం వంటగదిలో కొవ్వొత్తితో స్టౌ అంటించి, కొవ్వొత్తిని కింద పెట్టింది. దీంతో ఆమె చీరకు నిప్పంటుకుంది. గట్టిగా కేకలు వేయడంతో భర్త బయటి నుంచి వచ్చి చీరకు అంటుకున్న మంటలను ఆర్పేశాడు. అప్పటికే ఆమె కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కృష్ణంరాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నాన్ నోటిఫైడ్ స్థలాల్లోని ఇళ్లకూ

రూపాయికే నల్లా కనెక్షన్

- 98 గజాల లోపు గృహ నిర్మాణం ఉండాలి
- హడ్కో పైపులైన్లు... జలమండలి పైపులైన్ల పరిధిలో ఎక్కడ ఉన్నా సరే?
- ఇప్పటికే 400 మంది లబ్ధిదారులకు నల్లా కనెక్షన్లు
- వర్షాలు తగ్గాక జూనియర్ ఎన్టీఆర్‌నగర్‌లో 300 మందికి కొత్త కనెక్షన్లు

వనస్థలిపురం: సాహెబ్‌నగర్ కృష్ణా రిజర్వాయర్ 10 డివిజన్ పరిధిలోని దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రతీ పేదవాడికి రూపాయికే నల్లా కనెక్షన్‌ను అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. 98 గజాల లోపు స్థలంలో మురికివాడలు, ఇతర (నాన్ నోటిఫైడ్ స్థలాలు) ప్రైవేటు లే అవుట్లలో ఇళ్లు నిర్మించుకున్న పేదవారిని గుర్తించేందుకు జలమండలి అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ క్రమంలో హడ్కో నిధులతో పాటు, జలమండలి నిర్మించిన పైపులైన్ల పరిధిలో 98 గజాల్లో జీ+1లో ఇళ్లను నిర్మించుకున్న లబ్ధిదారుల జాబితా కోసం ఉన్నతాధికారులు కింది స్థాయి అధికారులుకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా ఇటీవల జలమండలి అధికారులు జీహెచ్ఎంసీ సిబ్బంది సహకారంలో కలిసి డివిజన్-10లో 1717 దరఖాస్తు పత్రాన్ని కాలనీవాసులకు పంపిణీ చేసినట్లు సాహెబ్ నగర్ రిజర్వాయర్ జీఎం విజయరావు తెలిపారు. 1042 దరఖాస్తులకు అప్రోవల్ ఇచ్చినట్లు తెలిపారు. 519 మంది నల్లా కనెక్షన్‌దారులు జలమండలికి డబ్బులు చెల్లించినట్లు చెప్పారు. 400 నల్లా కనెక్షన్లకు రిలీజింగ్ ఆర్డర్‌ను ఇచ్చినట్లు తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టగానే సెప్టెంబర్ మాసంలో మరో 118 కొత్త నల్లా కనెక్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. వర్షాలు తగ్గాక అల్కాపురి సెక్షన్‌లోని జూనియర్ ఎన్టీఆర్ నగర్ కాలనీలో ఇటీవల 300 మందిని రూ. 1కొ నల్లా నెక్షన్లను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

సాహెబ్‌నగర్ కృష్ణా రిజర్వాయర్

సాహెబ్‌నగర్ కృష్ణా రిజర్వాయర్ పైలాన్

రూపాయి నల్లా కనెక్షన్ దరఖాస్తుకోసం...

మురికివాడలు, ఇతర ప్రైవేటు వెంచర్లలో 98 గజాల్లో జీ+1(80 చదరపు మీటర్లు)లో ఇళ్లు నిర్మించి ఉండాలి.

1) తెల్లరేషన్ కార్డు కలిగి ఉండాలి.
లబ్ధిదారుడికి వార్షిక అదాయం 2 లక్షలు ఉండాలి.

2) దారిద్ర్యరేఖకు దిగువన ఉండి నాన్ నోటిఫైడ్ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న వారూ అర్హులు.

3) స్థానిక తహసీల్దార్ నుంచి ధ్రువీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుంది.

అర్హులందరికీ నల్లా కనెక్షన్

మురికివాడలతో పాటు నాన్ నోటిఫైడ్(ప్రైవేటు లైఅవుట్లలోనూ) స్థలాల్లో ఇళ్లు నిర్మించుకున్న పేద వారికి కూడా రూపాయి నల్లా కనెక్షన్ ఇస్తాం. డివిజన్ 10లోని ఆటోనగర్, వనస్థలిపురం, సాహెబ్‌నగర్, ఎల్‌బీనగర్, వైశాలినగర్ సెక్షన్‌లో హడ్కో నిధులతో పైపులైన్లను వేస్తున్నాం. జూనియర్ ఎన్టీఆర్ నగర్ కాలనీలో వర్షాలు తగ్గాక 300 మంది లబ్ధిదారులకు నల్లా కనెక్షన్లు ఇస్తాం. తదుపరి ట్యాంక్ ఫ్రీ స్లమ్స్‌పై దృష్టిపెట్టి నల్లా కనెక్షన్లు అందజేస్తాం. రూపాయి నల్లా కనెక్షన్ పొందిన లబ్ధిదారులంతా నెలవారీ బిల్లుల్ని సకాలంలో చెల్లించకుంటే కఠినంగా వ్యవహరిస్తాం.

– విజయారావు, జీఎం,
సాహెబ్‌నగర్ రిజర్వాయర్

లోకల్ గైడ్ localguide

సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరలు

టమాట (లోకల్) 50-00, టమాట (618) 50-00, వంకాయ 31-00, బెండకాయ 25-00, పచ్చిమిర్చి 23-00, కాకరకాయ 25-00, బీరకాయ 25-00, క్యాలీఫ్లవర్ 15-00, క్యాబేజీ 16-00, క్యారెట్ 44-00, దొండకాయ 28-00, ఆలుగడ్డ 15-00, ఉల్లిగడ్డ 28-00, గోకరకాయ 23-00, దోసకాయ 13-00, సొరకాయ(1) 15-00, పొట్లకాయ(1) 19-00, అరటికాయ(1) 9-00, చిక్కుడుకాయ 50-00, చామగడ్డ 33-00, ములగకాడ 38(కేజీ), కందగడ్డ 19-00, బీట్‌రూట్ 23-00, కీర 19-00, ఫ్రెంచ్‌బీన్స్ 38-00, క్యాప్సికమ్ 31-00.

న్యాయస్థానాలపై అవగాహన అవసరం

సీనియర్ సివిల్ జడ్జి షేక్ మదార్ సాహెబ్

కార్యక్రమంలో మాట్లాడుతున్న రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ మదార్ సాహెబ్

వనస్థలిపురం: విద్యార్థులకు న్యాయస్థానాలపై అవగాహన అవసరమని రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ మదార్ సాహెబ్ అన్నారు. హస్తినాపురంలోని శ్రీమేధావి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సు (చట్టాలపై అవగాన)కు హాజరై ప్రసంగించారు. విద్యార్థులకు పలు సూచనలు సలహాలను అందజేశారు. తెలియకజేసిన తప్పులు విద్యార్థుల్ని అంధకారంలోని నెట్టుతామని గుర్తుచేశారు. విద్యార్థులు నేరాల్లో చిక్కుకొని భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని సూచించారు. న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పేదలు, ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా న్యాయ సలహాలు అందిస్తామన్నారు. సీనియర్ న్యావాది నలబోలు సత్యనారాయణ రెడ్డి, పీఎస్‌శర్మ, విజయలక్ష్మి, కాలేజీ డైరెక్టర్ శ్రీనివాస్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బైక్‌లను ఢీకొన్న కారు...ముగ్గురికి గాయాలు

దెబ్బతిన్న పోలీస్ పెట్రోల్ వాహనం, రెండు బైకులు

ప్రమాదంలో నుజ్జు నుజ్జైన వాహనం

కొత్తపేట: హస్తినాపురం సమీపంలో ఓంకార్‌నగర్ వద్ద వేంగా వచ్చిన కారు ఢీకొనడంతో బైకులపై నుంచి పడి ముగ్గురు తీవ్ర గాయాలపాలయ్యారు. ఘటనకు కారణమైన బీటెక్ విద్యార్థి కొటారి సూర్యప్రకాష్‌రెడ్డి(19)ని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. అల్కాపురిలో ఉండే బసువసెలయేటి సునీల్(34), స్నేహితుడు జీ.జి తేందర్‌రెడ్డి(32)తో కలిసి బైకుపై సోమవారం రాత్రి 11.45 గంటలకు బీఎన్‌రెడ్డినగర్ నుంచి అల్కాపురికి బయలుదేరారు. హస్తినాపురం పరిధి ఓంకార్‌నగర్ తిరుమల ఆస్పత్రి కమాన్ వద్ద వెనుక నుంచి వచ్చిన ఎర్టిగా కారు వారి బైకును ఢీకొట్టి పల్టీ కొట్టి, మరో ఎన్‌ఫీల్డ్ బైకునూ, పక్కనే నిలిపిన పోలీస్ పెట్రోల్ మొబైల్ -2 వాహనాన్నీ ఢీకొట్టింది. వారిద్దరితో పాటు ఎన్‌ఫీల్డ్ పై నుంచి కిందపడిన భాస్కర్‌రెడ్డి (32)కి తీవ్రగాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేర్పించారు. మంగళవారం ఉదయం సునీల్ తండ్రి బసువసెలయేటి పాండు ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎర్టిగా కారు నడిపి ప్రమాదానికి కారణమైన కర్మన్‌ఘాట్ గ్రీన్‌పార్క్ కాలనీలో ఉండే జోగులాంబ గద్వాల జిల్లా లతిపురంకు చెందిన బీటెక్ విద్యార్థి సూర్యప్రకాష్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి: ఏసీపీ

మాట్లాడుతున్న ఏసీపీ వేణుగోపాల్‌రావు

కొత్తపేట: బక్రీద్‌ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్తు చేస్తున్నాం, ముస్లిం సోదరులూ సహకరించాలని ఎల్‌బీనగర్ ఏసీపీ వేణుగోపాల్‌రావు కోరారు. బక్రీద్‌ను పురస్కరించుకుని కామినేని చౌరస్తా సమీపంలో గల కుశాల్ ఫంక్షన్ హాల్‌లో ఎల్‌బీనగర్ పోలీసులు మంగళవారం సాయంత్రం ముస్లిం పెద్దలు, యువకులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఏసీపీ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌బీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్‌బీనగర్, ఎన్‌టీఆర్‌నగర్, రాజీవ్ గాంధీనగర్, భరత్‌నగర్‌లలో బక్రీద్ సందర్భంగా వ్యర్థాలను చెత్తకుండీల్లో మాత్రమే వేసేలా అందరూ సహకరించాలన్నారు. సంబంధిత జీహెచ్ఎంసీ వారు కూడా ఆయా ప్రాంతాల్లో వ్యర్థాలను వేసేందుకు బ్యాగులు సరఫరా చేస్తారని తెలిపారు. బయటి వారు ఎవరైనా ఆయా ప్రాంతాలకు వచ్చి ఇబ్బందులు కలుగజేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బక్రీద్‌తో పాటు వినాయకు చవితి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో మతసామరస్యంతో పండుగలు జరుపుకోవాలని కోరారు. వినాయక ప్రతిమల నిమజ్జన సమయంలో ఊరేగింపులతో ముస్లిం సోదరుల ప్రార్థనలకు ఇబ్బందులు కలుగకుండా జాగ్రతలు తీసకుంటున్నామని చెప్పారు. ఎవరినీ ఇబ్బంది పెట్టకుండా బక్రీద్‌ను నిర్వహించుకునేలా తాము సహకరిస్తామని ముస్లిం పెద్దలు చెప్పారు. భరత్‌నగర్, ఎన్‌టీఆర్‌నగర్ ఫేజ్-3లలో రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ మెరుగుపర్చాలని కొందరు కోరారు. ముఖ్యంగా రాత్రి 11-12 గంటల సమయంలో యువకులు బయట ఉండకుండా, గొడవలు తలెత్తకుండా పోలీసులు సహకరించాలని, తామూ తగిన సమాచారం అందజేస్తామనీ ముస్లిం సోదరులు తెలిపారు. సమావేశంలో ఎల్‌బీనగర్, చైతన్యపురి, సరూర్‌నగర్ ఎస్‌హెచ్ఓలు కాశిరెడ్డి, గురురాఘవేంద్ర, లింగయ్య, ఎస్ఐలు రవి, మారయ్య, సైదులు, వెంకటేష్, ముస్లిం పెద్దలు అన్వర్‌పాషా, పాషా, జహంగీర్, అహ్మద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శనగర్‌లో తీరని వరదనీటి కష్టాలు

వర్షం కురిసిన ప్రతిసారీ రోడ్డు బంద్

సోమవారం అర్ధరాత్రి రోడ్డును బంద్ చేసిన డీసీ ముకుంద్‌రెడ్డి, సిబ్బంది

మన్సూరాబాద్: నాగోలు డివిజన్ ఆదర్శనగర్ వాసులకు వరదనీటి కష్టాలు ఇప్పట్లో తీరేటట్లు కన్పించటం లేదు. వర్షం కురిసిందంటే కాలనీలోని రోడ్డు నం.1లో వరద పోటెత్తుతోంది. అల్కాపురి పరిసర ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరంతా ఆదర్శనగర్‌లో ఉన్న నాలా మీదుగా వెళ్తోంది. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా నాలా పొంగి ప్రవహిస్తోంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోజూ నాలా పొంగుతుండటంతో రోడ్డు నం.1లో రాకపోకలు బంద్ అవుతున్నాయి. ఇక జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బందికి కష్టాలు తప్పటం లేదు. వర్షం కురిసిన వెంటనే ఆదర్శనగర్ వచ్చి రోడ్డు నం.1 రాకపోకలు బంద్ చేస్తున్నారు. సోమవారం రాత్రి కూడా రోడ్డు బంద్ చేశారు. వరద ప్రవాహం ఆగిపోయిన తరువాత పేరుకుపోయిన బురదను తొలగించేందుకు ప్రతిసారి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సమస్య నిత్యకృత్యంగా మారింది. అధికారులు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపటం లేదు. ఉన్నతాధికారులు స్పందించి నాలా విస్తరణతో పాటు డ్రైనేజీ ట్రంకు లైన్ నిర్మిస్తేనే సమస్య పరిష్కారం అవుతుంది.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
జగన్ : 9985435777

పోలీసుల అదుపులో భర్త

అడ్డగుట్ట: చిన్నపాటి గొడవ కారణంగా భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించిన భర్త కనకరాజు పోలీసులు అదుపులో ఉన్నాడు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భార్య అంజలి పరిస్థితి విషమంగానే ఉందని పోలీసులు తెలిపారు. బాధితురాలి నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన న్యాయమూర్తి వివరణ ప్రకారం భర్త కనకరాజు రెండు రోజుల్లో అరెస్టు చేసి రిమాండుకు తరలిస్తామని, ముందు గా అంజలి ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తుకారాంగేట్ పోలీస్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సామ్యానాయక్ తెలిపారు.

కోర్టు ముందు నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని
న్యాయవాదుల నిరసన

రంగారెడ్డి జిల్లా కోర్టులు: ఉమ్మడి హైకోర్టు 2012లో ఉన్న కేసులన్నింటినీ 2018 మార్చి నాటికి పూర్తి చేయాలని జారీ చేసిన సర్క్యులర్‌కు నిరసనగా మంగళవారం అడ్వకేట్ జేఏసీ ఆధ్వర్యంలో న్యాయవాదులు రంగారెడ్డి కోర్టులో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ముందు జడ్జీల నియామకాలు చేపట్టాలని జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు నలబోలు సత్యనారాయణరెడ్డి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

● కుట్టుమిషన్ల పంపిణీ ...

తుర్కయంజాల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో తొర్రూర్ గ్రామంలో 25 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ భీంరెడ్డి, ఎండీ విజయదుర్గ, టీఆర్ఎస్ నాయకుడు లక్ష్మారెడ్డి, డైరెక్టర్లు సంపతీశ్వర్ రెడ్డి, అశోక్, భిక్షపతి, సుధ, సంజీవరెడ్డి, మేనేజర్ నర్సింహ పాల్గొన్నారు. **- హయత్‌నగర్**

● హరితహారం ...

హస్తినాపురం డివిజన్ నందనవనం కాలనీ-జిల్లెలగూడ రోడ్డులో ఉప కమిషనర్ విజయకృష్ణ, కార్పొరేటర్ పద్మానాయక్ మంగళవారం మొక్కల్ని నాటారు. డివిజన్ అధ్యక్షుడు రఘుమారెడ్డి, రాజు గౌడ్, నగేష్‌గౌడ్, అరుణ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, రెడ్డిమాల పెద్ద కృష్ణ, విష్ణుగౌడ్, మణెమ్మ, భిక్షపతి పాల్గొన్నారు. **- వనస్థలిపురం**

● విద్యార్థుల వితరణ...

మన్నెగూడలోని స్లోకా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సేకరించిన 5 క్వింటాళ్ల బియ్యం, 70 కేజీల కందిపప్పును తుర్కయంజాల్‌లోని కేర్ వారియర్స్ ఫౌండేషన్ అనాథాశ్రమానికి వితరణ చేశారు. మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం ఈ విధంగా బియ్యం సేకరించి అనాథాశ్రమానికి అందిస్తున్నట్లు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ సంగమేశ్వర గుప్తా తెలిపారు. కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.
- హయత్‌నగర్

ఘనంగా అంతర్జాతీయ క్రీడా దినోత్సవం

● క్రీడాకారులకు సన్మానం

ఎల్‌బీనగర్: హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా మంగళవారం సరూర్‌నగర్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్, వాలీబాల్, టెన్నిస్, స్కేటింగ్, స్విమ్మింగ్, కబడ్డీ, క్రికెట్, ఖోఖో, హాకీ, అథ్లెటిక్స్, అర్చరీ క్రీడలకు సంబంధించిన 48 మంది జాతీయ క్రీడాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వాలీబాల్ క్రీడాకారిణి, కార్పొరేటర్ సామ స్వప్నసుందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా డీవైఎస్‌వో వెంకటేశ్వర్‌రావు, తెలంగాణ ఖోఖో సంఘం కార్యదర్శి శ్రీనివాస్‌నాయుడు, రంగారెడ్డి జిల్లా హాకీ సంఘం కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి,రవికుమార్, కోచ్‌లు, డీఎస్ఏ కోచ్‌లు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడాకారిణి, కార్పొరేటర్ స్వప్నసుందర్‌రెడ్డిని సన్మానిస్తున్న డీవైఎస్‌వో, క్రీడా సంఘాల ప్రతినిధులు

జ్ఞాపికను అందుకుంటున్న విజేతలు

హైకోర్టు కాలనీలో...

వనస్థలిపురం: వనస్థలిపురం, హైకోర్టు కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో మంగళవారం అంతర్జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్ పోటీలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి 10 వాలీ బాల్ టీమ్‌ను పాల్గొన్నాయి. కార్యక్రమ నిర్వాహకులు టి.నర్సింహం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని సైబరాబాద్ ఏసీపీ ఉదయ్ కిరణ్ ప్రారంభించారు. ప్రథమ, ద్వితీయ విజేతలకు వాలీబాల్ సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ కోచ్ శ్రీదేవి, అంతర్జాతీయ క్రీడకారిణి శ్వేత, సీబీసీఐడీ ఇన్‌స్పెక్టర్ రవీందర్, ఉదయ్ కిరణ్, కార్పొరేటర్ తిరుమల్‌రెడ్డిలు నగదు బహుమతితో పాటు, జ్ఞాపికను అందజేశారు. వాలీబాల్ సౌత్ సెంట్రల్ రైల్వే చీఫ్ కోచ్ శ్రీదేవి, అంతర్జాతీయ క్రీడకారిణి శ్వేత ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, సూర్యప్రకాష్, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘ షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభించాలని వినతి

సర్సయ్యగౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్, నేత కార్మికులు

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని చిన్నబండరావిరాల గ్రామంలో చేనేత సహకార సంఘం షెడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ సర్పంచ్ జాలిగామ వెంకటేష్ నేత ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఎంపీ నర్సయ్యగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. చిన్నబండరావిరాల చేనేత సహకార సంఘానికి 2016లో షెడ్డు నిర్మాణానికి ప్రభుత్వం 25 లక్షలు మంజూరు చేసిందని ఎంపీకి వివరించారు. ఇప్పటి వరకు షెడ్డు నిర్మాణ పనులు ప్రారంభించలేదని తెలిపారు. దీంతో నేత కార్మికులు మగ్గం పనులు చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. షెడ్డు నిర్మాణం పూర్తయితే నేత కార్మికులకు ఉపాధి లభిస్తుందని చెప్పారు. వెంటనే షెడ్డు నిర్మాణం పనులు ప్రారంభించేలా అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమలో నేత కార్మికులు వీరేశం, యాదయ్య, బాల్‌రాజ్, లింగయ్య, నర్సింగ్‌రావు, ప్రమీల పాల్గొన్నారు.

చెక్కు బౌన్స్ కేసులో జైలుశిక్ష

రంగారెడ్డి జిల్లా కోర్టులు: చెక్కు బౌన్స్ కేసులో ఓ వ్యక్తికి ఆరు నెలల జైలుశిక్షతో పాటు బాధితుడికి 5లక్షలు చెల్లించాలని సైబరాబాద్ నాలుగవ ప్రత్యేక న్యాయస్థానం మేజిస్ట్రేట్ వెంకటరమణ తీర్పునిచ్చారు, హస్తినాపురం ద్వారకానగర్‌కాలనీకి చెందిన బి.శశికాంత్‌రెడ్డి వద్ద 2014లో సరూర్‌నగర్ మండలం జల్‌పల్లికి చెందిన ఎస్.రాజు వ్యాపార నిమిత్తం రూ.5లక్షలు అప్పుగా తీసుకుని చెక్కును రాసిచ్చాడు. గడువు తీరడంతో చెక్కును బ్యాంకులో జమచేయగా బౌన్స్ అయింది. శశికాంత్‌రెడ్డి కోర్టును ఆశ్రయించగా రాజుకు ఆరు నెలల జైలుశిక్షతో పాటు బాధితుడికి 5లక్షలు చెల్లించాలని మేజిస్ట్రేట్ తీర్పునిచ్చారు.

మరో కేసులో...

మరో కేసులో బాధితుడికి మూడు లక్షలు చెల్లించాలని సైబరాబాద్ ఐదవ ప్రత్యేక న్యాయస్థానం మేజిస్ట్రేట్ ఎస్.పళనీ తీర్పునిచ్చారు, ఉప్పల్ నల్లచెరువు ప్రాంతానికి చెందిన కరుణాకర్ వద్ద హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీకి చెందిన శ్రీనివాస్‌రెడ్డి 2014లో రూ.2.14.444లు బాకీ పడ్డాడు. అందుకు చెక్కును రాసిచ్చాడు. గడువు తీరడంతో చెక్కును బ్యాంకులో జమచేయగా బౌన్స్ అయింది. దీంతో కరుణాకర్ కోర్టును ఆశ్రయించగా బాధితుడికి 3 లక్షలు చెల్లించాలని మేజిస్ట్రేట్ తీర్పునిచ్చారు.

వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి : శ్రీనివాస్‌గౌడ్

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

వనస్థలిపురం: గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు వైద్య సేవలను అందించే ఆర్ఎంపీ, పీఎంపీ, గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ హామీ ఇచ్చారు. మంగళవారం హస్తినాపురంలోని న్యూ అమ్మా ఆస్పత్రిలో ఆర్ఎంపీ, పీఎంపీ, గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు జరిగింది. జిల్లా వైద్యాధికారి బాలాజీ పవర్, అమ్మా ఆస్పత్రి చైర్మన్ ఫయాజ్ హాజరై ప్రసంగించారు. ముఖ్య మంత్రి దృష్టికి సమస్యల్ని తీసుకెళతానని ఎమ్మెల్యే అన్నారు. పేదకు మెరుగైన సేవల్ని అందించాలని సూచించారు. ఆర్ఎంపీ, పీఎంపీ, గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహించే వైద్యులకు జిల్లా వైద్య అధికారి పలు సూచనలు, సలహాలు అందించారు. అమ్మా ఆస్పత్రి మేనేజర్ మల్లారెడ్డి, అశోక్ ఉక్కుల, ప్రభాకర్, మెస్సీ, లక్ష్మి పాల్గొన్నారు.

వర్షపునీటి సమస్య పరిష్కారానికి కృషి
కార్పొరేటర్ లక్ష్మీప్రసన్నగౌడ్

లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లక్ష్మీప్రసన్నగౌడ్

వనస్థలిపురం: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు పోటెత్తకుండా తగిన చర్యలు చేపడతామని కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్నగౌడ్ అన్నారు. మంగళవారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని బీఎన్‌రెడ్డినగర్ ఫేజ్-1, పద్మావతినగర్, స్నేహమయినగర్ కాలనీల్లో పర్యటించారు. భూగర్భ డ్రైనేజీ సమస్యను సిబ్బందితో పరిష్కరించారు. బీఎన్‌రెడ్డినగర్ కాలనీ అధ్యక్షుడు రాజిరెడ్డి, సాయిబాబారెడ్డి, పద్మావతి కాలనీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ దళిత మోర్చా మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్

మహేష్‌కుమార్‌కు నియామకపత్రం అందజేస్తున్న రవీందర్‌రెడ్డి, యాదగిరి యాదవ్

హయత్‌నగర్: బీజేపీ దళిత మోర్చా మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడిగా పారంద మహేష్‌కుమార్‌ను నియమిస్తూ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు కడారి యాదగిరి ఉత్తర్వులు జారీ చేశారు. నియామకపత్రాన్ని హయత్‌నగర్ మాజీ కౌన్సిలర్ కల్లెం రవీందర్‌రెడ్డి మహేష్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మన్సూరాబాద్, హయత్‌నగర్ డివిజన్‌లలో దళిత మోర్చాను అభివృద్ధి చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు ఉగాది ఎల్లప్ప, నాయకులు వనం కోటయ్య, నక్క రాజేష్, మహేష్ ముదిరాజ్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.
రాజేంద్రనగర్, షేక్‌పేట్ డివిజన్- 9985411067,
మెహిదీపట్నం, లంగర్‌హౌజ్, టోలిచౌకి, నానల్‌నగర్, మురాద్‌నగర్- 9848310521, 9989889979,
కార్వాన్, గుడి మల్కాపూర్, విజయనగర్ కాలనీ, అహ్మద్‌నగర్, ఆసిఫ్‌నగర్ - 9985404743,
88011 41414

పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్ వంతెనపై

నిబంధనలు పాటించని వాహనదారులు

అక్రమంగా కార్ల పార్కింగ్ ● వంతెనపైనే మద్యం తాగుతున్న వైనం ● కార్లకు యాంత్రిక లోపం వస్తే తొలగించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

మెహిదీపట్నం: పీవీనర్సింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే వంతెన నగరంలోనే పొడవైన వంతెన. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లేందుకు వీలుగా ప్రభుత్వం ఈ వంతెనను నిర్మించింది. వంతెనపై కేవలం ఫోర్ వీలర్స్, ఆపై వాహనాలు వెళ్లేందుకు వీలుగా ప్రభుత్వం అనుమతించింది. అధికంగా కార్లు, బస్సులు ఈ వంతెనపై రాకపోకలు సాగిస్తున్నాయి. విమానాశ్రయానికి నగరం నుంచి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు నిర్మించిన ఈ వంతెనపై నేడు పలువురు వాహనదారులు నిబంధనలు పాటించకుండా తమ కార్లను వంతెనపై ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయడం, సరదాగా గంటల తరబడి వంతెనపైనే గడపడం చేస్తున్నారు. కొన్ని సార్లు మద్యం ప్రియులు కార్లలో వంతెనపైకి వెళ్లి కార్లను పార్కింగ్ చేసి ఓ థ్రిల్లింగ్ ఉంటుందనే విధంగా మద్యం తాగడం చేస్తున్నారు. వంతెనపై మితిమీరిన వేగంతో కార్లు, బస్సులు రాకపోకలు సాగిస్తుండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. పలు మార్లు కార్లు ఢీకొని ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. తాజాగా నాలుగు రోజులు క్రితం ఓ కారు యాంత్రిక లోపం రావడంతో పిల్లర్ నెంబర్ 85 వద్ద వంతెనపై కారును నిలిపివేశాడు. అయితే అటుగా దూసుకువచ్చిన బస్సు కారును ఢీకొంది. బస్సు డ్రైవర్ మితిమీరిన వేగంతో వస్తుండడంతో ఈ ప్రమాదానికి కారణంగా పోలీసులు చెబుతున్నారు. కారుకు యాంత్రిక లోపం రావడంతో కారులో ఉన్నవారు బయట నిలబడి వెళ్లే కార్లకు దారిచూపుతున్నా బస్సు

డ్రైవర్ నిర్లక్ష్యంతో ప్రమాదానికి కారణం అయ్యాడు. ఇలాంటి సంఘటనలు ప్రతీ ఏటా జరుగుతూనే ఉన్నాయి. లక్ష్మీనగర్ వంతెన ర్యాంప్‌పై జరిగిన కావ్య మృతి మిస్టరీ ఇంకా వీడకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది.

పోలీసుల పెట్రోలింగ్ లోపం...

సరోజిని ఆస్పత్రి నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు ఉన్న పీవీఎన్‌ఆర్ వంతెనపై ఆయా పరిధిల్లోకి వచ్చి పోలీస్‌స్టేషన్‌లకు చెందిన పోలీసులు వంతెనపై పెట్రోలింగ్ నిర్వహించాల్సివుంది.

హుమాయున్‌నగర్, ఆసిఫ్‌నగర్, లంగర్‌హౌజ్, రాజేంద్రనగర్, మైలార్‌దేవులపల్లి పోలీస్‌స్టేషన్లకు చెందిన పోలీసులు ఈ వం తెనపై ఎల్లప్పుడు పెట్రోలింగ్ నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే పెట్రోలింగ్ లోపం వల్ల వంతెనపై కొందరు వ్యక్తులు సరదాకోసం కార్లలో వెళ్లి వంతెనపై కారు ్లను పార్కుచేసి మద్యం తాగుతున్నారు. అంతేకాక వంతెనపై రాకపోకలు సాగిస్తున్న కార్లు, బస్సులకు యాంత్రిక లోపం సంభవిస్తే యుద్ధ ప్రాతిపదికన అక్కడ పెట్రోలింగ్ నిర్వహించే పోలీసులు అప్రమత్తమై ఆ వాహనాలను అక్కడి నుంచి తొలగించే విధంగా బాధ్యత తీసుకోవాలి.

అలాంటివి ఏవీ చేపట్టకపోవడంతో తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు.

నిబంధనలు పాటించాలి....

పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌హైవేపై వెళుతున్న కార్లు, బస్సులు నిబంధనలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వంతెనపై ఎక్కడ ఎంత వేగం వెళ్లాలో అక్కడ అంతే వేగంతో వాహనాలు నడపాలి. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. వంతెనపై ఎక్కడి పడితే అక్కడ కార్లను ఆపడం నిబంధనలకు విరుద్ధం. వాహనదారులు నిబంధనలు పాటించాలి.

- అంజయ్య, లంగర్‌హౌజ్ ఇన్‌స్పెక్టర్

వంతెన పనులు పూర్తిచేయాలి

మారుతీనగర్ వద్ద సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా వంతెన ర్యాంప్ నిర్మాణ పనులను నిలిపివేశారు. ర్యాంప్ నిర్మాణం పనులు త్వరగా చేపడితే మెహిదీపట్నం, గచ్చిబౌలి, టోలిచౌకి, కార్వాన్, లంగర్‌హౌజ్ తదితర ప్రాంతాలకు వెళ్లే వారికి ఎంతో ఆసరాగా ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అసంపూర్తిగా ఉన్న వంతెన నిర్మాణం పనులు వెంటనే పూర్తిచేయాలి.

- మహ్మద్ షబ్బీర్‌ఖాన్, ఖాదర్‌బాగ్

వంతెనపై నిరంతరం పెట్రోలింగ్ ఉండాలి

వంతెనపై నిరంతరం పోలీసుల పెట్రోలింగ్ ఉండాలి. పెట్రోలింగ్ ద్వారా వంతెనపై కార్లను ఎక్కడికక్కడ పార్కింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే ప్రమాదాల నివారణ జరుగుతుంది. వంతెనపై వాహనాలను నిలిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రమాదాల వల్ల జరిగే నష్టంపై వాహనదారులకు అవగాహన కల్పించాలి.

- వావిలాల మహేశ్వర్, లంగర్‌హౌజ్

గోల్కొండ డిప్యూటీ తహసీల్దార్ బదిలీ

గోల్కొండ డిప్యూటీ తహసీల్దార్ గిరిజను ఘనంగా సన్మానిస్తున్న కార్యాలయం సిబ్బంది, టీఆర్ఎస్ నాయకులు

లంగర్‌హౌజ్: గోల్కొండ మండల రెవెన్యూ కార్యాలయం డిప్యూటీ తహశీల్దార్‌గా పనిచేస్తున్న గిరిజ బదిలీ చేశారు. ఆమెను హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయానికి అటాచ్ చేశారు. మంగళవారం సాయంత్రం కార్యాలయంలో ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పరతో పాటు టీఆర్ఎస్ నాయకులు కృష్ణదాస్, ఎస్.నర్సింగ్‌రావు, లక్ష్మణ్ ఆమెను సన్మానించారు. కార్యాలయంలో ఆమె చేసిన సేవలను కొనియడారు.

టీడీపీ ర్యాలీకి తరలిన తమ్ముళ్లు

కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

మెహిదీపట్నం: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కేవలం ప్రజలను మభ్యపెట్టే విధంగా ఉందని కార్వాన్ నియోజకవర్గం టీడీపీ నాయకులు సత్యనారాయణ, అమ్జద్‌ఖాన్, అనిల్‌చారీలు అన్నారు. మంగళవారం నగర తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం కేవలం ప్రజలను మభ్యపెట్టు విధంగా ఉందంటూ చేపట్టిన నిరసన ర్యాలీ కార్యక్రమంలో కార్వాన్ నియోజకవర్గం నుంచి పలువురు టీడీపీ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలు కేవలం ప్రజలను మభ్యపెట్టేవిధముగా ఉన్నాయని వారు మండిపడ్డారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ కృష్ణారెడ్డి

నార్సింగ్: హైదర్షాకోట్‌లోని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. మంగళవారం సర్పంచ్ పూలపల్లి కృష్ణారెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు కావాలని ప్రజలు కోరుతున్నారని దీంతో ఆరు లక్షల నిధులు మంజూరు చేశామని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలమణి, స్థానిక నాయకులు మల్లారెడ్డి, ప్రసాద్, వెంకటమ్మ, సువర్ణ, రాధ, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మణికొండ పాలకవర్గం సమావేశం వాయిదా

నార్సింగ్: మణికొండ గ్రామ పంచాయతీ పాలకవర్గం సమావేశం వరుసగా ఆరోసారి వాయిద పడింది. పాలకవర్గ సమావేశంను మంగళవారం ఏర్పాటుకు ఆహ్వానించగా మెజార్టీ వార్డు సభ్యులు గైర్హాజరు కావడం, కోరం లేకపోవడంతో గ్రామ పంచాయతీ సమావేశం వాయిద పడింది. వరుసగా ఆరవసాయి వాయిద పడింది.

వినాయక మండపాల వద్ద పూజలు

నార్సింగ్: వాడవాడలో వినాయక చవితి నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలలో భాగంగా మంగళవారం పలు మండపాలలో అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణికొండ శివపూరి కాలనీలో అన్నదానం నిర్వహించారు. మణికొండ గ్రామ పంచాయతీ పరిధిలోని పలు కాలనీలలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మంగళవారం రాత్రి పలు వినాయక మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన కార్యక్రమాలను నిర్వహించారు.

ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ తలారి మల్లేష్, సర్పంచ్ కె.నరేందర్‌రెడ్డి, ఆర్.నర్సింహ ఎంపీటీసీ సభ్యులు కె.రామకృష్ణారెడ్డి, ఎం.రాఘవరెడ్డి, నార్సింగ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుద్దోలు శ్రీరాములు ఇతర నాయకులు పాల్గొన్నారు. మణికొండ శివపూరి కాలనీలో జరిగిన పూజలలో మణికొండ ఉప సర్పంచ్ ఎల్. నాగేష్ పాల్గొన్నారు.

మారుతీనగర్ కాలనీలో మహారాజ్ గణేష్

ప్రహరీ కూలి మృతిచెందిన

కుటుంబాలకు ఆర్థిక సాయం

మెహిదీపట్నం: ఈ నెల 16న మెహిదీపట్నంలో నిర్మాణంలో ఉన్న ఓ భవనంలో పనిచేస్తున్న ఇద్దరు మేస్త్రీలపై ప్రహరీ కూలి ఇద్దరు మృతి చెందిన సంఘటన తెలిసిందే. వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని మృతుల కుటుంబాలు నిరసన వ్యక్తం చేశారు. దీంతో భవన నిర్మాణ యజమానులు దిగొచ్చి ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. మంగళవారం భవన నిర్మాణ యజమానులు మృతుల కుటుంబాలకు 13 లక్షల ఆర్థిక సాయం అందించారు. మృతి చెందిన నవాపేట్ మండల్‌కు చెందిన కృష్ణ, సోలాపూర్‌కు చెందిన నాగేష్ కుటుంబ సభ్యులకు ఒక్కొరికి ఆరున్నర లక్షలు అందజేశారు. కార్వాన్ నియోజకవర్గం టీఆర్ఎస్ ఇన్‌చార్జ్ జీవన్‌సింగ్, కార్పొరేటర్ ప్రకాష్‌తో పాటు పలువురు సంఘటన రోజున భవన నిర్మాణ యజమానులతో సుధీర్ఘసమయం చర్చించి మృతులకు న్యాయం జరిగే విధంగా తమవంతు బాధ్యతను తీసుకున్నారు. వారి కృషితోనే నేడు మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. మంగళవారం జీవన్‌సింగ్ ఆధ్వర్యంలో వారి కుటుంబీకులకు ఆర్థిక సాయం అందజేశారు.

రోడ్లపై బురద తొలగింపు

నార్సింగ్: మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు ఖైదరాఖోట్ గ్రామ పంచాయతీలో రోడ్లు పూర్తిగా అధ్వానంగా, బురదమయంగా మారాయి. గ్రామపంచాయతీ వారు ఎక్స్‌కవేటర్‌తో రోడ్లపై మట్టిని, బురదను తొలగించారు. దీంతో వాహన దారులకు వెలుసుబాటు కలిగిందని సర్పంచ్ కృష్ణారెడ్డి తెలిపారు.

హైటెక్ అక్షయపాత్ర

• 35 వేల మందికి భోజనాలు ఇక్కడి నుంచే • రేపు ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రుల రాక

నార్సింగ్: తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని 35 వేల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు గాను హరేరామ హరేకృష్ణ వారు హైటెక్ కిచెన్‌ను కోకాపేటలో ఏర్పాటు చేశారు. గంట వ్యవధిలో 35 వేల మందికి వంట చేసే ఆధునిక అక్షయపాత్ర కిచెన్ సెంటర్‌ను గురువారం ప్రారంభించనున్నారు. ఈ హైటెక్ కిచెన్‌కు అక్షయపాత్ర అనే పేరును ఖరారు చేశారు. ఈ అక్షయ పాత్రను ప్రారంభించేందుకు గాను గురువారం నాడు కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పి.మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, హరేరామ హరేకృష్ణ ప్రతినిధులు మధు పండిత్ దాసా, సత్య గౌర చంద్రదాస, బ్యాంక్ ఆఫ్ టోక్యో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రోయిచో షింకో, డైరక్టర్ ఆఫ్ ఎడ్యూకేషన్ జి.కిషన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందర్‌రావు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరక్టర్ ఎం. జగదీశ్వర్, రంగారెడ్డి జిల్లా డీఈవో సత్యనారాయణరెడ్డి తదితరులు హాజరు కానున్నారు. ఈ హైటెక్ క్యాంటిన్ ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు పలు ప్రైవేట్ కంపెనీలు సహకారం అందిస్తున్నాయి. హరేరామహరేకృష్ణా వారు ఇక్కడ మధ్యాహ్నం భోజనం వండి తెలంగాణలోని పలు జిల్లాలోని 35 వేల మంది ఇద్యార్థులకు భోజనాలు పంపుతారు. హరేరామ హరే కృష్ణ అక్షయపాత్ర ఫౌండేషన్ వారు ఇక్కడ నెలకొల్పిన రెండవ కిచెన్ ఇది.

గురువారం ప్రారంభించే హైటెక్ అక్షయపాత్ర కిచెన్

ఆధునిక అక్షయపాత్రలను చూతము రారండి

పురాణాలలో మనం చదువుకున్నాం అక్షయపాత్ర అంటే. ఎనలేని ధనం, ధాన్యం ఇచ్చేది అని. సరిగ్గా అదే పేరును నేడు హరేరామ హరేకృష్ణ సంస్థ వారు నిజమే అని నిరూపిస్తున్నారు వారి కార్యాకలాపాలతో. నగరంలో, తెలంగాణ జిల్లాలో ఐదు రూపాయల భోజనం, స్కూల్స్‌లో మధ్యాహ్న భోజనం, ఆస్పత్రులలో ఉచిత భోజనం, వ్యవసాయ మార్కెట్‌లలో సద్దిమూట పేరుతో భోజనం అందిస్తున్న సంస్థ హరేరామ హరేకృష్ణ వారు ఇందుకు గాను అక్షయపాత్ర అని, భోజనామిత్ర అని పేర్లు పెట్టుకున్నారు. ఇందుకు గాను నగర శివార్లలోని కోకాపేట, పటాన్‌చెరువులోల ఆధునిక కిచెన్‌లను ఏర్పాటు చేసి తెలంగాణ వ్యాప్తంగా భోజనాన్ని సరఫరా చేస్తున్నారు. ఇప్పుడదు కొత్తగా అల్పాహారం కోసం గాను ఒక ఇడ్లి మేకర్‌ను ఏర్పాటు చేశారు. తద్వార వారు ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్యార్థులకు ఉదయం ఇడ్లిలను అల్పాహారంగా అందజేస్తారు.

శనివారం కోకాపేటలోని మాడ్రన్ కిచెన్‌లో అక్షయపాత్రలను హరేరామ హరేకృష్ణ ప్రతినిదులు కౌంతేయదాస, నానామృత దాసలు అతిథులకు, మీడియాకు పరిచయం చేశారు. నగరంలో అనాథలు, బాదితులు, పాఠశాలలో విద్యార్థులు మార్కెట్ యార్డులలో రైతుల ఆకలి తీరుస్తున్న అక్షయపాత్రల పరిచయం కౌంతేయాదాస చెప్పిన వివారాలు ఇలా ఉన్నాయి.

ఇడ్లీ ఆవిరి పట్టి వండె యంత్రం

కఢ్రిబౌల్

ఇది ఒకేసారి ఐదు వందల లీటర్ల ఎలాంటి కఢ్రినైనా వండుతుంది. ఇందుకు పట్టే సమయం పదిహేను నిమిషాలు మాత్రమే. ఐదు వందల లీటర్ల కఢ్రిని 2000 మందికి పైగా తింటారు. ఇలాంటి అరడజను ఉన్నాయి. ఇక మరోరకం కఢ్రిబౌల్‌లో అయినే వంద కిలోల గోదుమ పిండి కలిపివేయగలదు కూడా.

కఢ్రిబౌల్

ఇడ్లీమేకర్

కొత్తగా శనివారం నాడు ఈ ఆటోమెటిక్ ఇడ్లి మేకర్ ప్రారంభించారు. ఈ ఇడ్లి మేకర్ 11 నిమిషాల వ్యవదిలో ఆరువందల ఇడ్లిలు తయారు చేస్తుంది. ఒక యంత్రం ఇడ్లిలను పాత్రలో వేయగా, అలాంటి పాత్రలు ఇరవై ఒకేసారి మరో యంత్రంలో ఆవిరి పట్టి వండుతుంది. ఒక గంట వ్యవదిలో ఈ యంత్రం గంటకు మూడువేల ఇడ్లిలు అందిస్తుంది.

ఇడ్లీ వేస్తున్న యంత్రం

సాంబార్ బౌల్

ఇది ఒకే సారి 1200 లీటర్ల సాంబార్‌ను వండకలదు. ఇందకు తీసుకనే సమయం కేవలం 15 నిమిషాలు. ఈ 1200 లీటర్ల సాంబార్‌ను దాదాపు మూడువేల మంది తింటారు. ఇలాంటి సాంబార్‌బౌల్‌లు ఇక్కడ ఆరు వరకు ఉన్నాయి. సాంబార్ రెడి అయిన తర్వత డబ్బాలలో భారీ నల్లాను ఓపెన్ చేసి నింపి ఆయా కేంద్రాలకు పంపుతారు.

సాంబార్ బౌల్

రైస్‌బౌల్

ఇది ఒకేసారి వంద కిలోలు బియ్యం కేవలం 15 నిమిషాల వ్యవదిలో వండగలరు. ఈ అన్నంను ఏడువందలు నుంచి ఎనిమిది వందల మంది భుజిస్తారు. ఈ యంత్రం ద్వార వండిన అన్నంను పక్కకు తీసి పాత్రలలో ప్యాక్ చేసి పాఠశాలలకు, ఆస్పత్రులకు, నగరంలోని సెంటర్‌లకు సరఫరా చేస్తారు. అన్నం వండిన తర్వాత వచ్చే గంజిని గోశాలలకు ట్యాంకర్ల ద్వార తరలిస్తారు. అక్కడ వారు అందులో కొన్ని నీళ్ల కలిపి ఆవులకు వేస్తారు. ఇలాంటి రైస్‌బౌల్‌లు పది వరకు ఉన్నాయి.

రైస్ బౌల్‌ను చూపుతున్న హరేరామ హరేకృష్ణ ప్రతినిధులు కౌంతేయదాస, నానామృత దాస

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం: విద్యుత్ మరమ్మతుల కారణంగా 11 కేవీ విజయ నగర్ కాలనీ, 11 కేవీ అంబ థియేటర్ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు ఉండదని సీబీడీ అధికారులు తెలిపారు.

11 కేవీ విజయనగర్ కాలనీ ఫీడర్ పరిధిలో...

వి.ఎన్.స.బస్‌స్టాప్, వి.ఎన్.సి ఫుడ్ వరల్డ్, లక్కీ కిరాణా జనరల్ స్టోర్, మిల్క్ బోత్ వోల్ట్ అండ్ న్యూ.

11 కేవీ అంబ థియేటర్ కాలనీ ఫీడర్ పరిధిలో...

గోకుల్‌నగర్, కైలాస్‌నగర్, సాన్‌నగర్, ఫిరోజ్ గాంధీనగర్ నాలా, ఇందిరానగర్, మోజమ్‌పురా, గ్లోరీ థియేటర్, హాసమ్‌నగర్, విజయ బాగ్ అపార్ట్‌మెంట్, అంబ ఆస్పత్రి, ఎ.వి. కాలేజ్ వెనుక భాగం, మల్లేపల్లి తదితర ప్రాంతాల్లో కరెంటు ఉండదని సీబీడీ అధికారులు తెలిపారు.

విద్యుత్ సైబర్ సిటీ కార్యాలయంలో లడ్డూ వేలం

మెహిదీపట్నం: నానాల్‌నగర్ చౌరస్తాలోని సైబర్‌సిటీ రాజేంద్రనగర్ టీఎస్ఎస్‌పీడీసీఎల్ సర్కిల్ కార్యాలయంలో గణేష్ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గణేశుడి లడ్డూను వేలం పాటవేశారు. వేలంపాటలో ఏడీఈ ఎన్.పురుషోత్తమ్ రూ.14,500లకు లడ్డూను సొంతం చేసుకున్నాడు. గణేశుడికి పదిరూపాయిలతో తయారీచేసి వేసిన దండను వేలం వేయగా రూ.8,100లకు సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర సొంతం చేసుకున్నాడు. కార్యక్రమంలో సౌత్ సర్కిల్ ఎస్ఈ రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

వేలం పాటలో లడ్డూను సొంతం చేసుకున్న ఏడీఈ పురుషోత్తమ్

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

కార్వాన్: భోజగుట్ట శ్రీరామ్‌నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల్లో హోమ్ ఆఫ్ దా ఛాంపియన్ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు దుస్తులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి గుడిమల్కాపూర్ కార్పొరేటర్ బంగారి ప్రకాష్, విద్యా శాఖ డిప్యూటీ డీఈవో రవికుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. కార్పొరేటర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సహాయ సహకారాలు అందించడం ఎంతో సంతోషకరం అన్నారు. ప్రతి ఒక్కరు కూడా చదువుకోనేటువంటి పేద విద్యార్థులకు చేయూత నందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హోమ్ ఆఫ్‌దా ఛాంపియన్ సంస్థ డైరెక్టర్ సుధాకర్, రత్నం, ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్, టీఆర్ఎస్ నాయకులు, బస్తీ నాయకులు అరుణ్, శివరాత్రి రాములు, అంబటి శ్రీనివాస్, చింతలయ్య, వెంకటస్వామి, సంజు, తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General public is hereby informed that my client, Mr.AZMATHULLAH SHAREEF, S/o. Rahmathullah Shareef, R/o H.No.20-5-439, Shakkargunj, Hyderabad has entered into Agreement of Sale with its lawful owners, 1) JATLA SATYANARAYANA, S/o Late Jatla Kasi Viswanathan and 2) JATLA SIVARAMAKRISHNA, S/o Late Jatla Kasi Viswanathan, Both R/o. H.No.12-2-417/B-68 in Plot No.26, Jayanagar, Guddimalkapur, Hyderabad T.S., for the purchase of House Property bearing Municipal No.12-2-417/B-68 in Plot No.26, admeasuring 392 Sq.yards or 328 Sq.meters, situated at Jayanagar, Guddimalkapur, Hyderabad, T.S. bounded with: **NORTH:** Plot No.25, **SOUTH:** 40 ft.wide road, **EAST:** Municipal Committee Hall, **WEST:** Plot No.27, That my clients has paid substantial amount towards the advance sale consideration in respect of the above said property to the above said owners and intending to get the Registered Sale Deed in his favour by paying the balance sale consideration. My cleint hereby issues notice informing the public in General, person or persons, Banks and financial institutions, that if any person is having any objection for the sale of the above said property may contact the under signed with all relevant documents of title etc., within 7 days from the date of this publication failing which my client will proceed with the execution and registration of sale deed and thereafter no claim will be entertained.

Sd/- M.A. BASITH, M.A.,LL.M, Advocate
Flat No.201, Sakina Complex,
Mehdipatnam 'x' Road, Hyderabad
Ph: No.9393300445

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
శ్రీనివాస రావు : 9985921368

సాయినాథ్‌పురంలో గణపతి విగ్రహం వద్ద లడ్డూ దొంగతనం

నేరేడ్‌మెట్ : సాయినాథ్‌పురంలో నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పది అడుగుల వినాయకుని విగ్రహం వద్దగల లడ్డూను మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించాడు. విగ్రహం మండపంలో ఇద్దరు నిద్రిస్తున్న సమయంలో మండపంలోకి ప్రవేశించిన దొంగ స్వామిదగ్గర లడ్డూను తీసుకొనిపోయాడు. విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన సీసీ టీవీ పుటేజిలో ఒక వ్యక్తి నిక్కరుమీద వచ్చి లడ్డూను దొంగిలించినట్లు దృశ్యం రికార్డు అయ్యింది. నేరేడ్‌మెట్ పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలాన్ని సందర్శించి సీసీ పుటేజిని పరిశీలించారు. కేసు నమోదు చేయలేదని ఎస్‌ఐ నాగరాజు తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

మల్కాజిగిరి 7801004123 అల్వాల్ 9391147510
నేరేడ్‌మెట్ 9989548837 మౌలాలి 9177377393
గౌతంనగర్ 8885550588 యాప్రాల్ 9391175116

దివ్యాంగుల సంక్షేమానికి జీహెచ్‌ఎంసీ బాసట

● దివ్యాంగులు గ్రూపులుగా ఏర్పడితేనే ప్రయోజనం ● అల్వాల్ సర్కిల్‌లో 45 దివ్యాంగుల గ్రూపులు

అల్వాల్ : సమాజంలో చాలామంది జన్యు లోపమో లేక ఇతర లోపాల కారణంగా అంగ వికలాంగులు జన్మిస్తారు. అలాంటి వారు ఎంతో మానసిక క్షోభను అనుభవిస్తారు. వారిని చూసిన తల్లిదండ్రులు బాధను దిగమింగుకుంటూ తమ చిన్నారులను ప్రయోజకులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తుంటారు. దివ్యాంగులను దేవుడి బిడ్డలుగా భావిస్తారు. కొందరు అవిటితనంతో పనులు చేయలేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారికి ప్రభుత్వం ప్రతినెల రూ.1500 ఆసరా పింఛన్ ఇస్తున్నప్పటికీ అవి వారికి సరిపోవడం లేదు. ఇలాంటి వారిని జీహెచ్‌ఎంసీ ప్రోత్సహించేందుకు అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యూసీడీ) విభాగంలో వికలాంగుల కార్య సంకల్పం (వికాసం) పేరిట ఓ ప్రత్యేక సెల్ నిర్వహిస్తోంది. దివ్యాంగులు గ్రూపులుగా ఏర్పడి స్వయంశక్తితో ఎదిగేందుకు బ్యాంకర్ల సహాయంతో రుణాలను ఇప్పించడంతోపాటు వారికి దివ్యాంగ గుర్తింపుకార్డులను అందజేస్తోంది. వీటిద్వారా వారికి బహుళ ప్రయోజనాలు కలుగుతున్నాయి. ఇప్పటికీ చాలామంది అవగాహన లేక జీహెచ్‌ఎంసీ వికాసంలో సభ్యులుగా చేరలేకపోయారు. అలాంటి దివ్యాంగులందరూ జీహెచ్‌ఎంసీ వికాసంలో దరఖాస్తు చేసుకుని లబ్ధిపొందాలని యూసీడీ విభాగం అధికారులు సూచిస్తున్నారు.

● గ్రూపులుగా ఎలా ఏర్పడొచ్చు..

దివ్యాంగులు వారి వారి బస్తీలు, కాలనీల్లో ఐదు గురితో ఒక గ్రూపుగా ఏర్పడాలి. ఇందులోని సభ్యులు ప్రతిఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల నుంచి సదరన్ సర్టిఫికేట్‌ను పొందాల్సి ఉంటుంది. దివ్యాంగులు మొత్తం 7 రకాలుగా ఉన్నారు. అందులో శారీరక వికలాంగులు, మాట, వినికిడి లోపంగలవారు, చూపు లోపం ఉన్నవారు, మానసిక వికలాంగులు, మానసిక రుగ్మతతో బాధపడుతున్న వారు, కుష్టువ్యాధి నయమైనవారు, మల్టిపుల్ డిజేబుల్డ్ వికలాంగులుగా వీరిని విభజించారు. ఇందులో శారీరక వికలాంగులతో పాటు మల్టిపుల్ డిజేబుల్డ్‌తో బాధపడుతున్న వారు ప్రభుత్వ ఆస్పత్రులైన గాంధీ, ఉస్మానియా, కింగ్ కోఠి ఆసుపత్రుల్లో సదరన్ సర్టిఫికేట్లు తీసుకోవాల్సి ఉంటుంది. మూగ, చెవుడుతో బాధపడుతున్న దివ్యాంగులు కోఠి ఈఎన్‌టీ ఆసుపత్రి నుంచి కంటి చూపుతో బాధపడుతున్న దివ్యాంగులు సరోజినిదేవి కంటి ఆసుపత్రి నుంచి, మానసిక వికలాంగులు, మానసిక ఆసుపత్రి నుంచి సదరన్ సర్టిఫికేట్లు పొందాలి. వీరందరూ స్త్రీ, పురుష తారతమ్యాలు లేకుండా ఐదుగురు కలిసి గ్రూపుగా ఏర్పడి వికాసం రిసోర్స్ పర్సన్‌లను జీహెచ్‌ఎంసీ యూసీడీ విభాగంలో కలపాలి. వారి సహాయంతో నిర్ణీత బ్యాంకుల్లో గ్రూపు ఖాతాలను తెరిచిన అనంతరం 6 నెలల పాటు ప్రతిఒక్కరూ 100 రూపాయల చొప్పున బ్యాంకులో జమ చేయాలి. 7వ నెల నుంచి వీరు రుణాలు పొందేందుకు అర్హులవుతారు. మొదటగా 50 వేల రూపాయల రుణాన్ని ఇచ్చిన అనంతరం దానిని సక్రమంగా చెల్లిస్తే రెండో సారి లక్ష రూపాయల వరకు, అనంతరం గ్రూపు సభ్యుల ప్రవర్తన, రుణం తాలూకు వాయిదాలు చెల్లించే విధానం, సీనియారిటీని బట్టి వారికి 10 లక్షల రూపాయల వరకు రుణాలు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం అల్వాల్ సర్కిల్ పరిధిలో 45 గ్రూపులు ఉన్నాయి. వారందరికీ ఇప్పటివరకు 15.50 లక్షల రూపాయల నిధులను బ్యాంకుల నుంచి రుణాలుగా అందించారు. వ్యక్తిగత లోన్‌లను కూడా లక్ష నుంచి ఐదు లక్షల వరకు అందించారు.

అల్వాల్ సర్కిల్ కార్యాలయం

● నైపుణ్య శిక్షణ...

దివ్యాంగులకు జీహెచ్‌ఎంసీ అందజేసే గుర్తింపు కార్డుతో వారికి ఆర్టీసీ బస్‌పాస్‌ల ద్వారా నగరంలో పూర్తి ఉచితంగా, జిల్లాల్లో 50 శాతం రాయితీతో ప్రయాణించే అవకాశం కల్పిస్తోంది. దీంతో పాటు రైల్వేశాఖ దేశంలో ఎక్కడికి వెళ్లినా, కేవలం 25 శాతం రుసుం మాత్రమే తీసుకుని దివ్యాంగులు ప్రయాణించే అవకాశం కల్పిస్తోంది. వీరితో పాటు మరో ఎస్కార్ట్ వ్యక్తి కూడా ఉచితంగా రైల్వేలో ప్రయాణించవచ్చు. జీహెచ్‌ఎంసీ, సార్థక్ సికింద్రాబాద్‌లోని ఎడ్యుకేషన్ ఫౌండేషన్‌తో కలిసి దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలపై ఉచితంగా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ అందిస్తోంది. మూడు నెలల పాటు జరిగే ఈ శిక్షణలో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, స్పోకెన్ ఇంగ్లీష్, ఉద్యోగ నైపుణ్యం, టైపింగ్, ఇంటర్వ్యూలను ఎదుర్కొనే విధంగా శిక్షణ ఇప్పించి పూర్తయిన వారికి సంస్థలతో మాట్లాడి ఉద్యోగావకాశాలను ఇప్పిస్తున్నారు. ఇప్పటివరకు ఎంతో మంది దివ్యాంగులు ఈ విధంగా ఉద్యోగాలు పొందారు. దీంతో పాటు వికలాంగుల సర్టిఫికేట్లతో ప్రస్తుతం ప్రభుత్వ సంస్థల ఉద్యోగాల్లో 3 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. వికలాంగుల కార్పొరేషన్ నుంచి రుణాలు పొందేవారికి 50 శాతం సబ్సిడీని వికలాంగుల కార్పొరేషన్ అందజేస్తోంది.

● వికలాంగుల కార్య సంకల్పం (వికాసం)లో

గ్రూపులుగా ఏర్పడితేనే ప్రయోజనం

జీహెచ్‌ఎంసీ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నడుస్తున్న వికలాంగుల కార్య సంకల్పంలో దివ్యాంగులు ఐదుగురు చొప్పున గ్రూపులుగా ఏర్పడితే వారికి బ్యాంకులు రుణాలు అందిస్తున్నాయి. ఇలా ఇప్పటివరకు సర్కిల్ పరిధిలో 45 గ్రూపుల వారికి బ్యాంకులు రుణాలు అందజేస్తున్నాయి. గ్రూపుల కోసం వయోపరిమితి లేదు. మానసిక దివ్యాంగులు ఉంటే తల్లిదండ్రులను సంరక్షకులుగా పెట్టుకునే అవకాశాన్ని జీహెచ్‌ఎంసీ కల్పిస్తుంది. చాలామంది వికలాంగులకు సదరమ్ సర్టిఫికేట్లు లేవు. సదరమ్ సర్టిఫికేట్ తీసుకుంటే వికలాంగులకు గుర్తింపు ఉంటుం ది. ఏవైనా ఇబ్బందులు ఉంటే అల్వాల్ సర్కిల్ కార్యాలయంలోని యూసీడీ విభాగాన్ని సంప్రదిస్తే తాము సూచనలు, సలహాలు అందిస్తామన్నారు.

- వెంకట్‌రెడ్డి, వీఆర్‌పీ అల్వాల్ సర్కిల్

● దివ్యాంగులు గ్రూపులుగా ఏర్పడితేనే వారికి లాభం

దివ్యాంగులు స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పడితేనే వారికి ఆర్థికాభివృద్ధి సాధించుకోడానికి అవకాశం కలుగుతుంది. బ్యాంకులు కూడా గ్రూపులుగా ఉన్న వారికే వ్యక్తిగత రుణాలను అందజేస్తుంది. వికలాంగుల కార్పొరేషన్ నుంచి రుణాలు పొందే వారికి 50 శాతం సబ్సిడీని వికలాంగుల కార్పొరేషన్ అందజేస్తుంది. ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన దివ్యాంగులకు జీహెచ్‌ఎంసీ తరపున శిక్షణ అందిస్తున్నాం. ఇప్పటి వరకు అనేక మందికి శిక్షణ అందించాం.

- రత్నారాణి, ప్రాజెక్టు అధికారి, అల్వాల్

అల్వాల్‌లోని రోడ్లు అధ్వానం

● గ్రేటర్ లోక్‌సత్తా పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ

అల్వాల్‌లో గుంతలమయమైన రోడ్లు

అల్వాల్: ఓల్డ్ అల్వాల్‌లోని పలు కాలనీల్లో మంగళవారం లోక్‌సత్తా గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ పర్యటించారు. చాలావరకు రోడ్లు వర్షం కారణంగా అధ్వానంగా మారాయని, దీంతో చాలామంది పాదచారులు, వాహనదారులు గాయాలపాలవుతున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే జీహెచ్‌ఎంసీ అధికారులు స్పందించి అధ్వానమైన రోడ్లకు మరమ్మతులు చేయాలని ఆయన డిమాండ్‌చేశారు. ఓల్డ్ అల్వాల్ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల నుంచి ఆనంద్‌రావునగర్, జానకినగర్, వాసవినగర్‌కు వెళ్లే కాలనీ వాసులు నరకయాతనకు గురవుతున్నారని, గుంత ఎక్కడ ఉందో రోడ్డు ఎక్కడ ఉందో తెలియని పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు.

వర్షాకాల నేపథ్యంలో
పెండింగ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి : కార్పొరేటర్

అధికారులు, వార్డుసభ్యులతో మాట్లాడుతున్న ముంతాజ్‌ఫాతిమా

మౌలాలి : మౌలాలి డివిజన్‌లో వర్షాకాలం నేపథ్యంలో పలు సమస్యలపై దృష్టి సారించి అధికారుల సమన్వయంతో వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ ముంతాజ్ ఫాతిమా అమినుద్దీన్ పేర్కొన్నారు. మంగళవారం డివిజన్‌లోని తన నివాసంలో ఇంజనీరింగ్, జలమండలి, శానిటేషన్ అధికారులు, వార్డు సభ్యులతో కార్పొరేటర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. డివిజన్‌లో వర్షానికి వెంకటేశ్వరనగర్, ద్వారకామయినగర్, దీన్‌దయాళ్‌నగర్, భరత్‌నగర్ కాలనీలలో వర్షానికి నాలాలు ఉప్పొంగి మురుగునీటితో ఇబ్బందులకు గురవుతున్నారని అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సువర్ణ, ఏఈ సృజన, జలమండలి మేనేజర్ శ్రీనివాస్, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, వార్డు కమిటీ సభ్యులు మోహన్ గౌడ్, శంకర్, మసూద్, గాయత్రి, వినోద యాదవ్, విద్యారాణి, టీఆర్‌ఎస్ నాయకులు ఆసర్ల శ్రీకాంత్, జోగు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో అభివృద్ధి పనుల ప్రారంభం

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు

మల్కాజిగిరి : జీహెచ్‌ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ ఆకుల నర్సింగరావు మంగళవారం ప్రారంభించారు. తాళ్లబస్తీలో రూ.12లక్షలతో, ప్రశాంత్‌నగర్‌లో రూ. 10 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన కోఆప్షన్ సభ్యురాలు జ్యోతిగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేంకుమార్, నరేష్‌కుమార్, నవీన్‌యాదవ్, ఉపేందర్, భిక్షపతి, సత్యనారాయణ, సంతోష్, నాగకుమారి, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

● మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాంతారావు

అల్వాల్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాంతారావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జగదీష్, బీజేపీ సీనియర్ నాయకులు సంతోష్‌గౌడ్, శ్రీశైలం ఆధ్వర్యంలో మంగళవారం అల్వాల్ తహసీల్దార్ సరళకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కొన్ని పర్యాయాలుగా డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అధికారికంగా నిర్వహించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో దండుగుల వెంకటేష్, అనిల్‌సింగ్, శ్రీనివాస్ ముదిరాజ్‌లు ఉన్నారు.

ఓబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం

ప్రధాని నరేంద్రమోదీ ఓబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కాంతారావు అన్నారు. మంగళవారం ఓల్డ్ అల్వాల్ చౌరస్తాలో నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మేడ్చల్ జిల్లా ఓబీసీ, బీసీ మోర్చా కన్వీనర్లు నటరాజ్‌గౌడ్, వెంకటేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముదిరాజ్, రాజసింహారెడ్డి, రాములు, నర్సింగరావు, పర్వతాలు, శ్రీనివాస్, మల్లికార్జున్ యాదవ్, సంతోష్‌గౌడ్, శ్రీశైలం, బాబుగౌడ్, గణేష్, అనిల్‌రాజ్, సత్యనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'ఉచిత వైద్యశిబిరాలను వినియోగించుకోవాలి'

మందులు పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచ్ మల్లేష్, తదితరులు

యాప్రాల్ : ఉచిత వైద్యశిబిరాలను పేదలు వినియోగించుకోవాలని జవహర్‌నగర్ గ్రామ సర్పంచ్ మల్లేష్ అన్నారు. మంగళవారం నిగ్వా, జెర్రి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో జవహర్‌నగర్‌లోని బీజేఆర్ నగర్ తులసి హైస్కూల్‌లో నిర్వహించిన ఉచితవైద్యశిబిరాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పేదలకు తరచూ ఆరోగ్య పరీక్షలను స్వచ్ఛంద సంస్థల ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేస్తే మేము సహకరిస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, ఎంపీటీసీలు మంజుల, శంకర్, స్థానిక నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-50, వంకాయ-31, బెండకాయ-25, పచ్చిమిర్చి-23, కాకరకాయ- 25, బీరకాయ-25, క్యాబేజి-16, బీన్స్-38, క్యారెట్-44, కాలిఫ్లవర్-18, దొండకాయ-28, చిక్కుడు-50, గోకరకాయ-23, బీట్‌రూట్-23, కాప్సికం-31, ఆలుగడ్డ-15, కీరా-13, దోసకాయ-13, సొరకాయ-15, పొట్లకాయ-13, కందగడ్డ-21, అరటి-10, చామగడ్డ-33, ముల్లంగి-9.

గరిక పూజలో శ్రీ విజయగణపతి మూల విరాట్

శృంగేరి శంకరమఠంలో..

ఘనంగా లక్ష గరికపూజ

వెంకటాపురం/యాప్రాల్ : వినాయక నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా శ్రీ విజయగణపతి ఆలయంలో లక్షగరిక పూజ వైభవంగా నిర్వహించారు. సైనిక్‌పురి శృంగేరిమఠం శ్రీవిజయగణపతి ఆలయంలో వినాయక నవరాత్రులు ఈనెల 25 నుంచి వచ్చేనెల 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఇందులోభాగంగా మంగళవారం శ్రీ విజయగణపతిని లక్ష గరకలతో పూజించడం జరిగిందని ఆలయ నిర్వాహకులు పాండరి శర్మ తెలిపారు. నవరాత్రులలో రోజుకొక ప్రత్యేక పూజ నిర్వహిస్తున్నామని అన్నారు. పూజల్లో పాల్గొని లంబోదరుని కృపకు పాత్రులు కావాలని కోరారు. లక్ష గరిక పూజ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది.

ఆలయంలో లక్ష గరిక పూజలో పాల్గొన్న భక్తులు

జై.. జై.. గణేశా..!

మౌలాలిలోని మహత్మాగాంధీనగర్ కాలనీ మహంకాళీ ఆలయంలో ఏర్పాటుచేసిన మండపంలో పూజలు అందుకుంటున్న లంబోదరుడు **- మౌలాలి**

ఎమ్మెల్సీ మైనంపల్లి హనుమంతరావు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వెంకటాపురంలో మహా గణపతిని ఏర్పాటుచేసిన యూత్ సభ్యులు కుట్టి విశాల్, రమణ్, అభిషేక్, సాయి, రోహిత్ తదితరులు. **- వెంకటాపురం**

శ్రీకృష్ణానగర్ ఆదిత్యనగర్ కాలనీలో లక్ష్మణ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద ప్రత్యేక పూజలు చేస్తున్న కాలనీవాసులు. **- మౌలాలి**

మౌలాలి కమాన్ చౌరస్తాలో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద స్థానిక నాయకుడు గున్నాల లక్ష్మణ్‌గౌడ్, కన్నయ్యయాదవ్, పరమేశ్వర్‌గౌడ్, సంతోష్, స్థానికులు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 9985908909

మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్, చర్లపల్లిల్లోని పలు వినాయక మండపాల వద్ద మంగళవారం అన్నదాన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చక్రీపురం కాలనీలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, చర్లపల్లిలోని వినాయక మండపం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రుద్రగోని రామచంద్రంగౌడ్, నర్సింగ్‌గౌడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

మల్కాజిగిరిలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

● నిమజ్జన ఏర్పాట్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ ● ఏదైనా జరిగితే ఇంటికే పంపిస్తా

సఫిల్‌గూడ మినీట్యాంక్‌బండ్‌పై నిమజ్జన ఏర్పాట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి, బతుకమ్మ చీరల పంపిణీపై సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

మల్కాజిగిరి : 'నిమజ్జన ఏర్పాట్లలో ఏదైనా అపశృతి జరిగితే మీదే బాధ్యత, అన్ని శాఖలు బాధ్యతాయుతంగా పనిచేయండి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడండి. ఏదైనా జరిగితే అందుకు బాధ్యత అధికారులదే.. బాధ్యతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎవరైనా ఇంటికి వెళ్లాల్సిందే' నంటూ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఎంవీరెడ్డి అధికారులను క్లాస్ తీసుకున్నారు.

మంగళవారం మల్కాజిగిరిలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా వినాయక నిమజ్జనం నిర్వహించే సఫిల్‌గూడ మినీ ట్యాంక్‌బండ్‌పై నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. క్రేన్ ఆపరేటర్‌తో స్వయంగా మాట్లాడారు. 'ఎన్ని గంటలు పనిచేస్తున్నావు. క్రేన్‌కు నీవు మాత్రమే డ్రైవర్ వా లేదంటే మరొకరు ఉన్నారా. ఏదైనా రిపేర్ వస్తే ఏం చేస్తావు. ఒక్కడివే అన్ని గంటలు పనిచేయడం కష్టం కాదా' అని అడిగితే 'అపుడప్పుడు మా సహాయకుడు సైతం క్రేన్‌ను ఆపరేట్ చేస్తాడని చెప్పడంతో 'అలా ఎలా చేస్తాడు. ఏదైనా జరిగితే బాధ్యులు ఎవరు? ఇద్దరు డ్రైవర్లు ఉండాలిగా' అంటూ ఇరిగేషన్ అధికారులను క్లాస్ తీసుకున్నారు. మీ వద్ద అందరి వివరాలు పూర్తిగా ఉండాలి.. నిమజ్జనంలో ఎలాంటి అశ్రద్ధ వహించిన అందుకు బాధ్యులు మీరే అవుతారంటూ హెచ్చరించారు.

దాతల సహకారం తీసుకోండి..

భక్తుల కోసం మంచినీటి ఏర్పాట్లను సైతం చేయడం లేదని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తేగా అందుకు కలెక్టర్ సీరియస్ అయ్యారు. అధికారులకు సౌకర్యాల కల్పన చేతకాకపోతే దాతల సహకారం తీసుకోండి అంతే కాని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రావద్దంటూ హెచ్చరించారు. తప్పకుండా మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

ఇంటింటి ఓటరు సర్వేను పరిశీలన

ఇదిలా ఉండగా మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని నర్సింహరెడ్డినగర్‌లో ఆకస్మికంగా కలెక్టర్ ఎంవీరెడ్డి ఓ ఇంట్లోకి వెళ్లాడు. అక్కడ జిహెచ్‌ఎంసీ ఓటరు విభాగం అధికారులు వచ్చారా. ఓటరు లిస్టును పరిశీలించారా. అంటే బీఎల్‌ఓ తన ట్యాబ్‌లో ఆ ఇంటికి సంబంధించిన ఓటరు సమాచారాన్ని పూర్తి చేశాడా లేదా అన్నది తనిఖీ చేశారు. వందకు వందశాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకే ఈ ఇంటింటి ఓటరు సర్వేను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఒకవేళ ఓటరు లిస్టులో పేరులేని కొత్తవారు ఎవరైనా ఉన్నా చేరికలు గాని తొలగింపులు గాని అక్కడికక్కడే నిర్వహిస్తారని తెలిపారు. ఈ విధానంతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విదంగా ఉంటుందని ఆయన తెలిపారు.

ఫుడ్‌సెక్యూరిటీ కార్డు ఆధారంగా బతుకమ్మ చీరల పంపిణీ

కాగా ఇకపై బతుకమ్మ పండుగకు మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం బతుకమ్మ పండుగకు ముందుగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ప్రభుత్వం తరపున బతుకమ్మ చీరలు (చేనేత వస్త్రాలు) పంపణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందుకుగాను ఆయన జిల్లా పరిషత్ పాఠశాలలో ఆయా శాఖల అధికారులు, స్థానిక కార్పొరేటర్లతో సమీక్ష నిర్వహించారు. సివిల్ సప్లై అధికారులు, ఎమ్మార్వో, ఆర్డీవో, ఇతర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. అయితే ప్రతి ఒక్క డివిజన్‌లో ఎన్ని రేషన్ షాపులు ఉన్నాయి. ఎంతమందికి ఫుడ్‌సెక్యూరిటీ కార్డులు ఉన్నాయి. 18 సంవత్సరాలు నిండిన మహిళలు ఎంతమంది ఉన్నారు. వీరందరికి ఒకేచోట కాకుండా వారివారికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను ఎంపిక చేయాలని అక్కడే వారికి చీరల పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజా ప్రతినిధులు, అధికారులకు తెలిపారు. ఇందుకు సంభందించి పూర్తి సమాచారం త్వరగా ఇవ్వాలని ఆయన కోరారు.

ఘనంగా గణనాథుడి ఉత్సవాలు

గౌతంనగర్ : మల్కాజిగిరి ప్రాంతంలో గణేశ్ ఉత్సవాలు ఘణంగా జరగుతున్నాయి. ఉత్సవ కమిటీలు నిత్యపూజలు, ప్రత్యేక కార్యక్రమాతో సందడి చేస్తున్నారని భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ మల్కాజిగిరి ఏరియా కన్వీనర్ పిట్ల మోహన్‌రాజ్ పేర్కొన్నారు. మంగళవారం భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ మల్కాజిగిరి ఏరియా సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలు జరుగుతున్న తీరుపై చర్చించారు. నియోజకవర్గ వ్యాపితంగా సంఘాలు, సంస్థలు యూత్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో గణేశ్ ఉత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయన్నారు. ఈ సమావేశంలో స్వచ్ఛ భారత్ కన్వీనర్ నాగరాజ్, సదానంద్ గౌడ్, రాజ్యలక్ష్మి, సురేఖ, వాసంసెట్టి శ్రీనివాస్, బీకే శ్రీనివాస్, డివిజన్ల వారీగా ఉన్న కన్వీనర్లు పాల్గొన్నారు.

ఉత్సవ ఏర్పాట్లు ఘనం..

సాయినగర్ వినాయక మండపంలో టీఆర్ఎస్ గ్రేటర్ నాయకులు ఏకే మురుగేష్ తదితరులు

గౌతంనగర్ : డివిజన్ పరిధిలో వినాయక ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన పలు వినాయ మండపాలను గ్రేటర్ టిఆర్ఎస్ నాయకులు ఏకే మురుగేష్ సందర్శించారు. ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఉత్సవ కమిటీలు ఆయనకు శాలువాతో సత్కరించారు. ఆయన మట్లాడుతూ.. గణేష్ నవ రాత్రులు మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలందరు భక్తి శ్రద్ధలతో సంతోషంగా నిర్వహించుకోవాన్నారు. అందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.

మల్లన్న ఆలయంలో వినాయక ఉత్సవాల సందర్భంగా మంగళ వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన అన్న వితరణ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- గౌతంనగర్

నేరేడ్‌మెట్‌లోని జెజెనగర్‌లో ఏర్పాటు చేసిన భారీ గణపతి విగ్రహం దగ్గర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పిచ్చయ్య ముత్తువేలు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్మిక విభాగం అధ్యక్షురాలు కొమ్ము ఉమాదేవియాదవ్‌లు మంగళవార ఉదయం నిర్వహిచిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున్న అన్నదాన కార్యక్రమం జరిపారు.

- నేరేడ్‌మెట్

ప్రగతిపథంలో సిటిజన్ సొసైటీ

గౌతంనగర్: సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ 20 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా హన్‌మాన్‌పేట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కస్టమర్స్ మీట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం గళవారం బ్రాంచి మీటింగ్‌హాల్‌లో నిర్వహించారు. సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ సుబ్బయ్యచౌదరీ డైరెక్టర్ వైఎస్ఆర్ మూర్తి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. వారు మట్లాడుతూ గత 20 ఏళ్లుగా కష్టమర్లకు సొసైటీ అందిస్తున్న సేవలను వివరించారు. తెలుగు రాష్ట్రాలతో కలిపి ఆరు రాష్టాల్లో 42 బ్రాంచిలతో వేలాది మంది కస్టమర్లకు సొసైటీ సేవలందిస్తుంది. కస్టమర్ల అభినందనలు అందుకుంటు ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఈ సందర్భంగా సిటిజన్ బోనంజా ఆఫర్, సభ్యుల కొరకు ప్రత్యేక డిపాజిట్ పథకాలు 1, ద్వి దశాబ్ది క్యుములేటివ్ పథకం, 2 ద్వి దశాబ్ది క్యుములేటివ్ డిపాజిట్ పథకం వాటి ప్రయోజనాలను ప్రకటించారు. కస్టమర్లు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

ఘనంగా మహాలక్ష్మీ వ్రతం

మల్కాజిగిరి : మరట్వాడా సంస్కృతిలో భాగమైన భాద్రపద మాసంలో గణేశ్ ఉత్సవాల్లో భాగంగా భాద్రపద బహుళ సప్తమి నుంచి నవమి వరకు జరిపే మహాలక్ష్మీ వ్రతాన్ని మల్కాజిగిరి పరిసర ప్రాంతాల్లో స్థిరపడిన తెలంగాణలోని మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాలైన ఆదిలాబాద్, నిజామాబాద్, జిల్లా వాసులు ఘనంగా నిర్వహిస్తున్నారు. సప్తమి ఘడియలైన సోమవారం సంధ్యాసమయంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి తమతమ గృహాలకు ఆహ్వానించి తొలిపూజ నిర్వహించారు. అనంతరం అష్టమి ఘడియలైన మంగళవారం ఉదయం వివిధ రకాల పూలమాలలతో అలంకరించిన మంగళ మండపంలో కొల్హాపూర్‌లో వేంచేసి ఉన్న మహాలక్ష్మీమాతతోపాటు అష్టలక్ష్మిల అవతారాలను ప్రతిష్టించి ప్రాణ ప్రతిష్ఠాపన పూజలు నిర్వహించారు.

ఓ ఇంట్లో సంప్రదాయ బద్దంగా నిర్వహిస్తున్న మహాలక్ష్మీ వ్రతం

అమ్మవారి అలంకరణ, పూజా విధానం

ప్రతిఏట తమ ఇళ్లల్లో నిర్వహించే ఈ మహాలక్ష్మి పూజల్లో అమ్మవారి ప్రతిమలను తమ వంశపారంపర్యంగా నిర్వహించే పూజాధికాలతో తమ గృహాల్లో ప్రతిష్టించి నిర్వహించే ప్రథమపూజ తర్వాత ప్రతిఏటా ఆ ప్రతిమలను తిరిగి సంప్రోక్షణచేసి వేర్వేరుగా ఉన్న అంగభాగాలన్నింటికీ మళ్లీ అలంకరించి కొత్త పట్టువస్త్రాలతో సుందరంగా అలంకరిస్తారు. ఉత్తర భారత పద్ధతిలో అలంకరించిన వైభవం చూడడానికి రెండుకళ్లు సరిపోవు. అనంతరం షోడషోపచార పూజలతో మహాలక్ష్మి వ్రతాన్ని నిర్వహించి బంధుమిత్రులను ఆహ్వానించి అమ్మవారి తీర్థప్రసాదాలతో పాటు భోజనతాంబూలాలు ఇస్తారు. ప్రాంతమేదైనా ఊరు ఏదైనా తమ పూర్వీకుల నుంచి వచ్చే ఆచార సంప్రదాయాలను మర్చిపోకుండా నిర్వహించడం హర్షనీయం.

'ఆధునీకరణ డ్రైనేజీతో వరద నివారణ'

భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్పలతారెడ్డి, పాల్గొన్న నాయకులు.

నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్‌లో పెరిగిన జనాభాకు అనుగుణంగా ఆధునిక భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుతో వరద నివారణను అరికట్టవచ్చని కార్పొరేటర్ బద్దం పుష్పలతారెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని ఈస్ట్ వెస్ట్ కాకతీయనగర్‌లో 12 లక్షల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ అభివృద్ధి పనులను ఆమె ముఖ్యఅతిథిగా ప్రారభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న భారీవర్షాలను దృష్టిలో పెట్టుకొని ముంపుప్రాంతాల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. మునిసిపల్ వారి సహకారంతో ముంపు ప్రాంతాల్లో సమస్యలను నివారించడానికి తగిన చర్యలు తీసుకొన్నామని ఆమె చెప్పారు. ఓపెన్ నాలాలు, డ్రైనేజీలు వరదనీటితో ఉధృతంగా ప్రవహించే సమయంలో అటువైపు ఎవరు వెళ్లరాదన్నారు. డివిజన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, అందరి సహకారంతో ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పరుశురాంరెడ్డి, నాయకులు, వార్డు సభ్యులు ఏకే మురుగేష్, కృష్ణస్వామి, ప్రసాదురావు, జగన్‌రావు, నాగేష్, ప్రదీప్, ప్రమోదు, శ్రీదేవి, ప్రభాకర్‌రెడ్డి, అరుణ, రజిత, అరుందతి, సురేష్, నర్సింగ్, తదితరులు వాలనీ వాసులు పాల్గొన్నారు.

త్యాగరాయగానసభలో ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, కాచం ఫౌండేషన్ ఛైర్మన్ డా.కాచం సత్యనారాయణగుప్తాకు జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి, సుప్రీంకోర్టు న్యాయవాది మూర్తి, జర్నలిస్ట్ సంధ్యారాణి (చిక్కడపల్లి)

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.

రాంనగర్, అడిక్‌మెట్ డివిజన్లు	: 99854 11018
ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్లు	: 9393004039
కవాడిగూడ డివిజన్	: 93933 80080
గాంధీనగర్ డివిజన్	: 93911 01017

ఎల్ఈడీ లైట్లను ప్రారంభిస్తున్న ముఠా పద్మానరేశ్

'ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుకు కృషి'

చిక్కడపల్లి: తక్కువ విద్యుత్ వినియోగంతో వెలిగే ఎల్ఇడి బల్బులను డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు గాంధీనగర్ కార్పొరేటర్ ముఠా పద్మనరేశ్ అన్నారు. డివిజన్‌లోని ఆర్టీసీ క్రాస్‌రోడ్స్ శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం లేన్‌లో ఎల్ఈడీ బల్బుల ఏర్పాటును ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఎల్ఈడీ బల్బుల వాడకంతో కరెంట్ ఆదా అవుతుందన్నారు. వెలుతురు అద్భుతంగా వస్తుందన్నారు. హైమాస్ట్ లైట్లు ఉన్నచోట్ల ఎల్ఈడీ బల్బులను ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు ముఠా నరేశ్, ముఠా జయసింహ, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, గుండు జగదీశ్, గడ్డమీది శ్రీనివాస్, పీఎస్.శ్రీనివాస్, సుధాకర్, ముదారపు రాకేశ్‌కుమార్, అరుణశ్రీ, పద్మ, వనజ, మంజుల, శ్రీధర్, ఉమ, రమ, రాజ్‌కుమార్, గౌస్, గజేందర్, వినోద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేస్తున్న సిబ్బంది

'ఎంఆర్ వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి'

కవాడిగూడ: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తట్టు, రుబెల్లా టీకాలను సద్వినియోగం చేసుకోవాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి ఎ.చంద్రశేఖర్ సూచించారు. మంగళవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లోని పాఠశాలలో 450 మంది విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాల బాలబాలికలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎ.చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.వైదేహి, సిబ్బంది వనమా మోహన్‌రావు, కె.సాయికిరణ్, అనితా జైస్వాల్, సురేఖ పాల్గొన్నారు.

'నవరాత్రి ఉత్సవాలకు విశిష్ట స్థానం'

బర్కత్‌పుర: భారతీయ ఆధ్యాత్మికతలో వినాయక నవరాత్రి ఉత్సవాలకు విశిష్ట స్థానం ఉందని హైందవి విద్యాసంస్థల ఛైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆధ్యాత్మికతను పెంపొందించడంలో గణపతి ఉత్సవాలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. బర్కత్‌పురలోని హైందవి డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాన్ని మంగళవారం నిమజ్జనానికి హుస్సేన్‌సాగర్‌కు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటాపాటలు, నృత్యాలతో సందడి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. మతసామరస్యానికి ప్రతీకగా భాగ్యనగరం నిలిచిందని, దాన్ని కాపాడుకోవాలన్నారు.

బంగారు వర్ణంతో మండపాల అలంకరణ

- దేవాలయాలను తలపిస్తున్న వినాయక మండపాలు
- కోల్‌కతా కళాకారులచే వస్త్రాలతో ముస్తాబు
- విద్యుత్ కాంతుల వెలుగుల జిలుగులు

భరత్‌నగర్‌లో భారత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో బంగారు వర్ణంతో ఏర్పాటుచేసిన మండపం

ముషీరాబాద్ స్వామి వివేకానంద అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం

ముషీరాబాద్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వినాయక మండపాలు దేవాలయాల నమూనాలో రూపొందించారు. విద్యుత్ కాంతుల వెలుగులు, రంగురంగుల దీపాలతో చూడముచ్చటగా ముస్తాబుచేశారు. రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన దేవాలయాల నమూనాలో మండపాలను తయారుచేసేందుకు వివిధ రాష్ట్రాల నుంచి కళాకారులను తీసుకువచ్చారు. 50వేల నుంచి లక్ష రూపాయలకుపైగా మండపాల తయారీకి ఉత్సవ నిర్వాహకులు వెచ్చించారు. ముషీరాబాద్‌లో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాలు కలకత్తా కళాకారులచే వస్త్రాలతో తయారు చేయించారు. భరత్‌నగర్‌లో బంగారు వర్ణంతో వివిధ దేవతామూర్తుల ప్రతిమలను ఏర్పాటుచేసిన భక్తులను ఆకర్షిస్తున్నారు. ఏక్‌మినార్ వద్ద దేవాలయ ముఖద్వారాలు ఏర్పాటు చేసిన నమూనాలో మండపాన్ని రూపొందించారు. లక్ష్మమ్మ పార్కు సమీపంలో భారీ మండపం అందరినీ ఆకర్షిస్తోంది. చీకటి పడిందంటే విద్యుత్ కాంతుల వెలుగుల్లో మండపాలు మరింత అందంగా కనిపిస్తున్నాయి. మండపం నుంచి రోడ్డుకు ఇరువక్కల రంగురంగుల విద్యుత్ దీపాలు, డిజిటల్ లైట్లతో ప్రతిమలను ఏర్పాటుచేయడంతో మండపాలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి.

కళాకారులచే మండపం ఏర్పాటు

కలకత్తా కళాకారులచే మండపాన్ని రంగురంగుల వస్త్రాలతో తయారు చేయించాం. 50ఫీట్లు ఎత్తు ఉండేవిధంగా మండపాన్ని దేవాలయ నమూనాలో తయారుచేయించాం. ప్రతియేటా మండపాన్ని వివిధ రూపాలలో తయారుచేయిస్తున్నాం. ఈ సంవత్సరం కూడా రంగురంగుల వస్త్రాలతో మండపాన్ని ముస్తాబుచేశాం. మండప తయారీకే ఎనిమిది రోజుల సమయం పట్టింది.

– ఎం.నవీన్‌గౌడ్, అధ్యక్షుడు, స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్

బంగారు వర్ణంలో ప్రతిమలు

మండపాన్ని బంగారు వర్ణంలో తీర్చిదిద్దాం. మండప ముఖద్వారం వివిధ దేవతామూర్తుల ప్రతిమలను ఏర్పాటుచేశాం. స్థానిక కళాకారులచే ఈ మండపాన్ని తయారుచేయించాం. వారం రోజుల సమయంలో ఈ మండపాన్ని కళాకారులు రూపొందించారు. మరింత అందంగా కనిపించేందుకు రంగురంగుల విద్యుత్ దీపాలు ఏర్పాటుచేశాం.

జి.రాజు, భారత్ సేవాసమాజ్ ప్రధాన కార్యదర్శి

ఇంటర్ డీసిప్లినరీ నీడ్స్ ఫర్ రియల్ వరల్డ్ ప్రాబ్లమ్స్ అనే అంశంపై మాట్లాడుతున్న సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాఘవేందర్‌రావు

'విద్యార్థులు పరిశోధన వైపు మక్కువ చూపాలి'

రాంనగర్: విద్యార్థులు పరిశోధన వైపు మక్కువ చూపాలని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాఘవేందర్‌రావు సూచించారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని అరోరా డిగ్రీ కళాశాలలో ఇంటర్ డీసిప్లినరీ నీడ్స్ ఫర్ రియల్ వరల్డ్ ప్రాబ్లమ్స్ అనే అంశంపై సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన రాఘవేందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు దేశభవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పరిశోధన చేయాలని సూచించారు. విద్యార్థులు తమ రంగంలో ప్రత్యేక దృష్టిసారించి మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ మాట్లాడుతూ విద్యార్థులు దురాలవాట్లకు బానిసలు కాకుండా భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. క్వాంటం కంప్యూటర్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సదస్సులో అరోరా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కోట సత్యనారాయణ, కో-ఆర్డినేటర్ సుధీర్ పాల్గొన్నారు.

రేపు యువజన సంఘాలకు అవగాహన సదస్సు

ముషీరాబాద్: నెహ్రూ యువ కేంద్రం, యువ సేవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 31న ఉదయం 10 గంటలకు ముషీరాబాద్‌లోని సెట్విన్ కార్యాలయంలో యువజన సంఘాలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించే సదస్సు నిర్వహిస్తున్నామని యువసేవ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ మంగళవారం తెలిపారు. సదస్సులో నియోజకవర్గంలోని యువజన సంఘాలు, మహిళా సంఘాలను నెహ్రూ యువ కేంద్రంలో అనుసంధానం చేసేందుకు, యువజన సంఘాలను గుర్తించి వారిని ప్రోత్సాహించడంతో పాటు ప్రభుత్వ పథకాలు వారికి అందేలా సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. అవకాశాన్ని ముషీరాబాద్ నియోజకవర్గంలోని యువజన సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు ఫోన్ నెం.7036703451ను సంప్రదించాలన్నారు.

వీణను అభినందిస్తున్న హరిబాబుయాదవ్, టి.సోమన్, ఆకుల పద్మ

వీణకు టీఆర్ఎస్ నేతల అభినందనలు

ముషీరాబాద్: ముషీరాబాద్‌లో నివాసముంటున్న పేద కుటుంబానికి చెందిన వీణ మెడిసిన్‌లో సీటు సంపాదించడంతో ముషీరాబాద్ టీఆర్ఎస్ నాయకులు మంగళవారం సత్కరించారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్, జీహెచ్ఎంసీ వార్డు కమిటీ సభ్యులు టి.సోమన్, ఆకుల పద్మ, ఉమామహేశ్వరి, ముషీరాబాద్ డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భక్తియార్ వీణను సత్కరించారు. వారు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డురాదని వీణ నిరూపించిందన్నారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత విద్యనభ్యసించాలని ఆకాంక్షించారు.

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని లక్ష్మీగణపతి దేవాలయంలో జరుగుతున్న వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న ఆలయ ఛైర్మన్ శ్రీనివాసరావుయాదవ్, చిత్రంలో కార్పొరేటర్లు ముఠా పద్మనరేశ్, శ్రీనివాస్‌రెడ్డి, ముఠా గోపాల్ (చిక్కడపల్లి)

'విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరిపించాలి'

బర్కత్‌పుర: నారాయణ కళాశాలలో జరుగుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై హైకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని ఏబీవీపీ విద్యానగర్ జోన్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ డిమాండ్‌చేశారు. నారాయణ విద్యాసంస్థల్లో నాగసాయి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేస్తూ మంగళవారం బర్కత్‌పుర చౌరస్తా వద్ద ఏపీ మంత్రి నారాయణ దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రమోద్ కుమార్ మాట్లాడారు.

నిర్వహణలేమితో కుంటుపడుతున్న ఆలయ అభివృద్ధి

• రాంనగర్ శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ కమిటీ ఏర్పాటులో తీవ్ర జాప్యం

రాంనగర్: ముషీరాబాద్ నియోజకవర్గం అడిక్‌మెట్ డివిజన్‌లో పేరొందిన రాంనగర్ శ్రీసీతారామాంజనేయస్వామి (రాంనగర్ రామాలయం) ఆలయ కమిటీ ఏర్పాటులో దేవాదాయ శాఖ జాప్యం చేస్తుండడంతో ఆలయ నిర్వహణ, అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతోంది. నియోజకవర్గంలోని దేవాదాయ శాఖలో కొనసాగుతున్న ఆలయాలకు ఇప్పటికే దేవాదాయ శాఖ ధర్మకర్తల మండలి ఏర్పాటుచేశారు. చైర్మన్‌లుగా నియమితులయ్యారు. ఆలయాల్లో అభివృద్ధి పనులతో పాటు ఆలయ నిర్వహణ సక్రమంగా జరుగుతుంది. కానీ రాంనగర్ శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయ ధర్మకర్తల నియామకంలో రాజకీయ పార్టీలు జోక్యం చేసుకోవడంతో ధర్మకర్తల ఏర్పాటులో జాప్యం జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆలయానికి ధర్మకర్తల మండలిని ఏడుగురితో నియమించాల్సి ఉంది. ఇందులో ఒకరు ఆలయ అర్చకుడితోపాటు మొత్తం ఏడుగురు ధర్మకర్తలను నియమించాల్సి ఉంది. ఇందుకోసం ఆరు నెలల క్రితం దేవాదాయ శాఖ ఆసక్తిగల వారి నుంచి దరఖాస్తులు చేసుకోవాలని నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈమేరకు ఆసక్తి గల వారు ధర్మకర్తల మండలి పదవుల కోసం దరఖాస్తులు కూడా చేసుకున్నారు. వీరిలో ప్రస్తుతం కొనసాగుతున్న ఆలయ చైర్మన్ పి.ఆర్.రాజుతోపాటు ప్రస్తుత ధర్మకర్త శోభ నూతనంగా టీఆర్ఎస్ నాయకులు వి.లక్ష్మణ్‌రావు, బీజేపీ నాయకులు ఎంఎన్.చారి, వి.నర్సింగ్‌రావు, స్థానికులు సూర్యనారాయణమూర్తి, వెంకటరమణతోపాటు మరికొంత మంది దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారిలో ఆలయ అభివృద్ధికి నిస్వార్థం సేవ చేసేవారిని ధర్మకర్తలుగా నియమించాలని అడిక్‌మెట్ కార్పొరేటర్ బి.హేమలతజయరాంరెడ్డి దేవాదాయ శాఖ అధికారులకు తెలియజేసింది. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి కూడా ఈ విషయం తెలియజేశారు. ఆలయ ధర్మకర్తల ఎంపిక విషయంలో బీజేపీకి చెందిన ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ కూడా తమ పార్టీ వారికి అవకాశం కల్పించాలని పట్టుబడుతున్నారు. దీంతో టీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన వారిలో ఎవరికి అవకాశం కల్పించాలనే అంశంపై దేవాదాయ శాఖ అధికారులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. ఇప్పటివరకు పడిన ఆలయ కమిటీలు హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఆయన అల్లుడు రాంనగర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి మద్దతు ఇచ్చిన వారే ధర్మకర్తలు, ఆలయ చైర్మన్‌లు అయ్యారు. రాంనగర్ రామాలయం ధర్మకర్తలు, చైర్మన్ పదవి కూడా వారు సూచించిన వారికే అవకాశం కనిపిస్తోంది. ఈ ఆలయానికి గత రెండు పర్యాయలుగా పనిచేసిన ధర్మకర్తలు, చైర్మన్ ఆలయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. మరోసారి తమకే అవకాశం కల్పిస్తే ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ప్రజాప్రతినిధులకు ఇప్పటికే తెలియజేశారు. ఈ విషయంపై ప్రజాప్రతినిధులు ఎవరికి అవకాశం ఇవ్వాలనే అంశంపై తేల్చుకోలేక పోవడంతో నే ఆలయ కమిటీ వేయడంలో జాప్యం జరుగుతుందని స్థానికులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పదవిని మరోసారి పి.ఆర్.రాజుకు ఇవ్వాలని అడిక్‌మెట్ కార్పొరేటర్ బి.హేమలతజయరాంరెడ్డి హోంమంత్రి నాయిని, కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డికి తెలియజేసినట్లు తెలిసింది. అతనిపై సానుకూలంగా ఉన్నప్పటికీ రెండు పర్యాయాలు పనిచేశారు, ఈసారి అతనికే అవకాశం ఇవ్వాలా లేదా కొత్త వారికి అవకాశం కల్పించాలనే ఆలో చనతో ఉన్నట్లు తెలిసింది. ఏది ఏమైనా రాంనగర్ ఆలయ ధర్మకర్తల కమిటీని వెంటనే ప్రకటించి కొంతకాలంగా నెలకొంటున్న ఉత్కంఠకు తెరదించాలని రాంనగర్ రామాలయం భక్తులు కోరుతున్నారు.

రాంనగర్ శ్రీ సీతారామాంజనేయస్వామి ఆలయం

లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని భారీ మట్టి గణనాథుడికి పూజలు నిర్వహించిన నాయిని నర్సింహారెడ్డి, వి.శ్రీనివాస్‌రెడ్డి, ముఠా గోపాల్

మట్టి గణనాథులను పూజించాలి

హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి

కవాడిగూడ: గోగ్రీన్ గణేశ్ నినాదంతో లోయర్ ట్యాంక్‌బండ్‌లో ఏర్పాటుచేసిన భారీ మట్టి పర్యావరణ వినాయకుడిని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి లోయర్ ట్యాంక్‌బండలో మోతిలాల్‌నెహ్రూనగర్‌లో ఏర్పాటు చేసిన 65 అడుగుల మట్టి గణనాథుడికి హోంమంత్రి నాయిని, రాంనగర్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠా గోపాల్ పూజలు నిర్వహించారు. నాయిని మాట్లాడుతూ నగరంలోనే అతి పెద్ద మట్టి వినాయకుడిని ఏర్పాటుచేసిన యంగ్‌మెన్ అసోసియేషన్ నిర్వాహకులు మురళి మిత్రబృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిజన్ బండ జుగేందర్, మాజీ అధ్యక్షుడు కాటారం దినేష్, కల్యాగోపి, టీఆర్ఎస్ నాయకులు కావలి సుధాకర్, వై.శ్రీనివాస్, యంగ్ మెన్ అసోసియేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో గణనాథులకు ఐదోరోజు ఘనమైన పూజలు

జోన్‌బృందం: ముషీరాబాద్ నియోజకవర్గంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఐదో రోజు మంగళవారం ఘనంగా కొనసాగాయి. మండపాల వద్ద ఆలయ నిర్వాహకులు పెద్దఎత్తున పూజా కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో గల కొన్ని వినాయకులు మంగళవారం నిమజ్జనం కోసం హుస్సేన్‌సాగర్‌కు తరలివెళ్లాయి. ఊరేగింపులను తిలకించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. నియోజకవర్గంలో జరిగిన పూజా కార్యక్రమంలో హోంశాఖ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్, గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్లు వి. శ్రీనివాస్‌రెడ్డి, బి.హేమలతరెడ్డి, భాగ్యలక్ష్మియాదవ్, ముఠా పద్మానరేష్, లాస్యనందిత, టీఆర్ఎస్ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ముఠా గోపాల్, టీడీపీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, టీపీసీసీ అధికార ప్రతినిది ఎం.నాగేష్‌ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు, పార్టీల నాయకులు గణనాథులకు పూజలు నిర్వహించారు.

రాంనగర్‌లో గణనాథుడికి పూజలు నిర్వహిస్తున్న డాక్టర్ కె.లక్ష్మణ్, విన్నుముదిరాజ్, ధీరజ్, రవి, కిరణ్

అడిక్‌మెట్‌లో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చిట్టి, నేత శ్రీనివాస్

కవాడిగూడ ఉన్నికోట వద్ద పూజలో పాల్గొన్న శ్రీనివాస్‌రెడ్డి, జుగేందర్, బి.రమేష్, దినేష్, కల్యగోపి, రాజశేఖర్

అంబేద్కర్‌నగర్‌లో పూజలు నిర్వహించిన బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం.నర్సింగ్‌రావుగౌడ్, దీన్‌దయాల్‌రెడ్డి

మోహన్‌నగర్‌లో పూజలు నిర్వహిస్తున్న టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల హరిబాబుయాదవ్, సయ్యద్ అహ్మద్

శివాలయం చౌరస్తా వద్ద గణనాథుడికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రాజాసింగ్, సందీప్

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
గోవిందరావు : 97036 18721
అంజిరెడ్డి : 99859 21362

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

బౌద్ధనగర్: ప్రజా సమస్యలను పరిష్కరించటంలో టీఆర్ఎస్ ప్రభు త్వం విఫలమైందని గ్రేట ర్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సందీప్‌రాజు అన్నారు. మంగవారం స్థానిక కార్యకర్తలతో వారాసిగూడలో ర్యాలీని నిర్వహించి అనంతరం జీహెచ్ ఏంసీ వద్ద జరిగే ధర్నా కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ గ్రేటర్‌లోని పలు ప్రాంతాల్లో మురికినీరు నిత్యం రోడ్లపై పారుతోందని, రోడ్లు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, మంచినీటి సవ్యంగా సరఫరా కావడం లేదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం విస్మరిస్తోందన్నారు.

విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తున్న జాతీయ కబడ్డీ ప్లేయర్ శుక్రునాయక్, గోక నవీన్‌కుమార్, విజయకుమార్

'విద్యార్థులు క్రీడల్లో రాణించాలి'

రాంనగర్: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని రాంనగర్‌లోని జాతీయ కబడ్డీ ప్లేయర్ శుక్రునాయక్, కాకతీయ హైస్కూల్ డైరెక్టర్ గోక నవీన్‌కుమార్, ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమార్ సూచించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం కాకతీయ హైస్కూల్‌లో నిర్వహించారు. జాతీయ హాకీ ప్లేయర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జాతీయ క్రీడోత్సవాలు జరుగుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ధ్యాన్‌చంద్ ఒలంపిక్స్‌లో మూడుసార్లు గోల్డ్ మెడల్ సాధించారని, అతని జీవిత చరిత్రను విద్యార్థులు తెలుసుకుని క్రీడల్లో రాణించాలని సూచించారు. క్రీడల్లో రాణించేవారు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందుతారన్నారు. కబడ్డీకి ప్రాధాన్యం పెరిగిందన్నారు. ఏవో జ్యోతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శంకరమఠంలో నృత్యప్రదర్శన చేస్తున్న నాగసాయి పవిత్ర

ఆకట్టుకున్న కూచిపూడి నృత్యప్రదర్శన

రాంనగర్: నల్లకుంటలోని శృంగేరీ శంకరమఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి జాన్సన్ గ్రామర్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని పెమ్మరాజు వెంకట నాగసాయి పవిత్ర కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా బ్రహ్మాంజలి, తరంగం, హిమగిరి, తనయే హేమలతే, జయంజయం తననా వంటి కూచిపూడి అంశాలపై నాగసాయి పవిత్ర నృత్యప్రదర్శన అందరికీ ఆకట్టుకుంది. చిరుప్రాయంలోనే తనదైన నృత్యప్రదర్శనలో రాణిస్తుందని, భవిష్యత్‌లో ఎంతో నృత్యకళాకారిణిగా రాణిస్తుందని శంకరమఠం నిర్వాహకులు అభినందించారు.

'మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి'

హిమాయత్‌నగర్: గణేష్ ఉత్సవాలు ముగిసే వరకు మండపాల నిర్వాహకులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సెంట్రల్‌జోన్ డీసీపీ జోయల్‌డేవిస్ సూచించారు. నారాయణగూడ పీఎస్ పరిధిలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలలోని ప్రధానమైన మండపాలను మంగళవారం ఆయన సందర్శించారు. మండపాల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. భద్రతా పరంగా సూచనలను పాటిస్తున్నారా, లేదా అనే విషయాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.

జీఎస్.రామకృష్ణ మిత్రమండలి ఆధ్వర్యంలో మంగళవారం త్యాగరాయగానసభలో అంతర్జాతీయ జానపద దినోత్సవం -2017 సందర్భంగా నిర్వహించిన జానపద కవి- గాయక సమ్మేళనంలో భాగంగా ప్రముఖ జానపద గాయకులు పీవీ చలపతిరావును సన్మానిస్తున్న సంస్థ నిర్వాహకులు, గాయకులు జీఎస్.రామకృష్ణ, కళా జనార్ధన మూర్తి, కవి డా.నాళేశ్వరం శంకరం, సాహితీవేత్త డా.టి.గౌరీశంకర్, తంగిరాల చక్రవర్తి **(చిక్కడపల్లి)**

విద్యతోపాటు క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే లక్ష్మణ్

విద్యార్థులకు క్రీడా కిట్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్

ముషీరాబాద్: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ సూచించారు. మంగళవారం ముషీరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో అప్సా స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఎంపర్‌మెంట్ ఆఫ్ చిల్డ్రన్స్ త్రూ స్పొట్స్ (ఇటీఎస్) ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మూడు ప్రభుత్వ పాఠశాలలకు రూ.3 లక్షల విలువ చేసే ఆట పరికరాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే లక్ష్మణ్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ప్రశాంతత లభించడంతోపాటు సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆయా రంగాలలో ప్రావీణ్యం సాధించాలని సూచించారు. ముషీరాబాద్‌లో క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు ఎమ్మెల్యే బడ్జెట్ నుంచి రూ.16లక్షలు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం నిధులు మంజూరుచేశామని తెలిపారు. అప్సా డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు వారికి క్రీడా పరికరాలు అందజేయడంతోపాటు ఇద్దరు కోచ్‌లను సహితం అందుబాటులో ఏర్పాటుచేశామని తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముషీరాబాద్ డిప్యూటీ డీఈవో చిరంజీవి, బీజేపీ నాయకులు దీన్‌దయాల్‌రెడ్డి, మహేష్‌కుమార్, ఆర్.విశ్వం, నిత్యానంద్, ఎన్టీసీపీ డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజేందర్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, దేవదాస్, హిమాయత్, ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ సురేష్, రాజుయాదవ్, రమేష్, పార్వతి, సంధ్య, సుమతి, విజయ్, మహేష్, నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

వందకుపైగా ఎమ్మెల్యే సీట్లు గెలవాలి

రాంనగర్: రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ వందకుపైగా అసెంబ్లీ స్థానాలు గెలిపించేందుకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. చిక్కడపల్లిలో ముషీరాబాద్ నియోజకవర్గం బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గం ఐటీ సెల్ సదస్సుకు లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జాతీయ, అంతర్జాతీయ విధానాలను బీజేపీ ఐటీ సెల్ వలంటీర్లు ఫేస్‌బుక్, ట్విట్టర్, వాట్సప్ గ్రూప్‌లలో విరివిగా ప్రచారం చేసి పార్టీని పటిష్టం చేయడానికి కృషిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం, బీజేపీపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ఆరోపణలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా ఖండిస్తూ వాస్తవాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. బీజేపీ ఐటీ సెల్ రాష్ట్ర కన్వీనర్ వెంకటరమణ మాట్లాడుతూ సోషల్ మీడియాను బీజేపీ వాడుకుని పార్టీకి ప్రయోజనం జరిగేలా ఐటీ సెల్ కార్యకర్తలు, వలంటీర్లు కృషిచేయాలన్నారు. 2019లో జరిగే ఎన్నికల్లో ఐటీ సెల్ కీలకపాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో ఐటీ సెల్ రాష్ట్ర నాయకులు వివేకానంద, బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి గౌతమ్, భరత్‌గౌడ్, వినయ్, మద్దురి శివాజీ, తులసీ, కలకొట అరుణ్, జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో వైభవోపేతంగా భస్మార్చన

చిక్కడపల్లి: ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో జరుగుతున్న నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో భక్తుల జయజయధ్వానాల మధ్య భస్మార్చన మహోత్సవం మంగళవారం నేత్రపర్వంగా సాగింది. ఉదయం స్వామివారికి సుప్రభాతం, బిందెతీర్థం అనంతరం మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, గణపతి హోమం నిర్వహించారు. మహిళల ఆధ్వర్యంలో సామూహిక లలిత, విష్ణుసహస్రనామ పారాయణోత్సవాలు నిర్వహించారు. భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పల్లకిసేవ, బలిహరణ, నివేదన, హారతి, మంత్రపుష్పం జరిపించారు. తర్వాత స్వామివారికి అన్నపూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ బీఎన్.శ్రీనివాసరావు యాదవ్, ఈవో దేవనాథం, ప్రధాన అర్చకులు కాశీనాథశర్మ, ధర్మకర్తలు చింగి శ్రీనివాసరావు, మురళీధర్, కిషోర్‌కుమార్, వై.చంద్రశేఖర్, ప్రభాకర్, భక్తబృందం సభ్యులు పాల్గొన్నారు. బుధవారం స్వామివారికి సకలసుగంధ ద్రవ్యపూజ జరుగుతుందని నిర్వాహకులు వివరించారు.

కారు ఢీకొట్టిన ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలి మృతి

చిక్కడపల్లి: రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టిన సంఘటనలో తీవ్ర గాయాలపాలైన వృద్ధురాలు మృతిచెందని సంఘటన చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ మంత్రి సుదర్శన్ కథనం ప్రకారం బాగ్‌లింగంపల్లి ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్‌కు చెందిన సుక్క రుతవ్వ(65) సోమవారం ఉదయం చిక్కడపల్లి కల్లేపల్లి బ్రదర్స్ వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని ఇండికా కారు ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలైన రుతవ్వను 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు సీఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇండికా కారు నంబర్ కోసం ఆరా తీస్తున్నట్లు వివరించారు.

త్యాగరాయగానసభలోని కళాలలిత కళావేదికలో పరిశోధనా శేఖరులు వేటూరి ప్రభాకరశాస్త్రి వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్రపటంవద్ద నివాళులు అర్పిస్తున్న ద్రవిడ విశ్వవిద్యాలయం పూర్వ వీసీ రవ్వ శ్రీహరి, గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి, సాహితీవేత్త డా.ద్వానాశాస్త్రి, పూర్వ తెలుగు లెక్చరర్ డా.రామచంద్రశాస్త్రి **(చిక్కడపల్లి)**

త్యాగరాయగానసభలోని కళాదీక్షితులు కళావేదిక ప్రారంభోత్సవం సందర్భంగా ఐదు రోజులపాటు నిర్వహిస్తున్న సినీ సంగీత విభావరిలో భాగంగా మంగళవారం గాయకులు డా. అక్కిరాజు సుందరరామకృష్ణను సన్మానిస్తున్న తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు డా.ఎల్లూరి శివారెడ్డి, గాయనీగాయకులు వైఎస్.రామకృష్ణ, లలిత **(చిక్కడపల్లి)**

అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్న టీఆర్ఎస్ నాయకుడు హరిబాబుయాదవ్ (ముషీరాబాద్)

ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో వర్షం నీరు నిలిచిపోవడంతో బురదమయంగా మారింది. విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. **(ముషీరాబాద్)**

దుండిగల్:	9392480853
నిజాంపేట్:	8500820093
కుత్బుల్లాపూర్:	9440053793
జీడిమెట్ల:	9440053793
జగద్గిరిగుట్ట:	9652702514
షాపూర్‌నగర్:	9396508482
పేట్‌బషీరాబాద్:	9652702514
గాజుల రామారం:	9392480853

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhra Jyothi

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సమస్యలను నెంబర్లకు ఫోన్ చేసి తెలప వచ్చు, ఫొటోలను ఈ వాట్సప్‌కు పంపొచ్చు

లోకల్ గైడ్
localguide

పోలీస్ స్టేషన్

జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ సమాచారం

పోలీస్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ఆయా సెక్టార్లలోని ఎస్సైలకు సమాచారం అందించగలరు .

జగద్గిరిగుట్ట సెక్టార్ - 1

అంజయ్యనగర్, జగద్గిరినగర్, సంజయ్‌పురి కాలనీ, దేవమ్మబస్తీ, బీరప్పనగర్, మగ్దుమ్‌నగర్, సీసలబస్తీ, రింగ్‌బస్తీ, దావుద్‌బస్తీ, రాజీవ్ గృహకల్ప, కూనమహాలక్షీనగర్, షిర్డీహిల్స్. ప్రాంతాలలోని జరుగుతున్న నేరాలపై ఎస్సై గణేష్‌పటేల్ 9491399770

సెక్టార్-2

వేంకటేశ్వరనగర్, పాపిరెడ్డినగర్, ఆర్‌పీకాలనీ, దీనబందుకాలనీ, కమల ప్రసన్ననగర్, ఆ ప్రాంతం చుట్టుపక్కల ఉన్న కాలనీల ప్రజలు ఎస్సై పాండు 8333993533

సెక్టార్ -3

ఎల్లమ్మబండ, ఆల్వీన్‌కాలనీ, ఫేజ్1,ఫేజ్ 2, శుభోదయకాలనీ, సాయి నగర్, సిక్కులబస్తీ, ధరిణీనగర్,
ఎస్సై భీంనాయక్ 9491030061

సెక్టార్ - 4

రోడామేస్త్రీనగర్, శ్రీనివాస్‌నగర్, ఇందిరానగర్, జహంగీర్‌బస్తీ, సుభాష్‌చంద్రబోస్ నగర్, గాజులరామారం, ఉషోదయకాలనీ, మహదేవపురం ఎస్సై మురళీ 9491399771

జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్‌కు ఎప్పుడైన సమాచారం అందించాలంటే 9441399772 ఈ నెంబర్‌కు సమాచారం ఇవ్వచ్చు.

పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ సమాచారం

సాయిశేఖర్ బాలానగర్ జోన్ డీసీపీ - 9491060901

శ్రీనివాస్‌రావు	ఏసీపీ	- 9490617467
డీవీ.రంగారెడ్డి	సీఐ	- 9490617229
శ్రీనివాస్	ఎస్‌ఐ	- 9491039068
వెంకటేశం	ఎస్‌ఐ	- 9491030068
శ్రీనాథ్	ఎస్‌ఐ	- 9490617268
ప్రేమ్‌కుమార్	ఎస్‌ఐ	- 9493549406
సత్యనారాయణ	క్రైం ఎస్‌ఐ	- 9849801505

గాజుల రామారం సర్కిల్ అధికారుల సమాచారం

ఎం.విజయ్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ 9959703332

ఇంజనీరింగ్ విభాగం..

మహేశ్వర్‌రెడి,	ఎగ్జిగ్యూటివ్‌ఇంజనీరింగ్	9849906122
సంపత్	హెచ్‌డీ ఇంజనీరింగ్	7331189479
రాంచందర్‌రాజు	డిప్యూటీ, ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరింగ్	7702775297
శిరిషా	అ.ఎగ్జిగ్యూటివ్ ఇంజనీరింగ్	9000115410
కళ్యాణ్	అసిస్టెంట్, ఇంజనీరింగ్	7995077953
సతీష్	అసిస్టెంట్, ఇంజనీరింగ్	7995077962

మాకు అడ్డెవరూ..?

బాచుపల్లి, గాజులరామారం రహదారిలో ప్రధాన రోడ్లపై మధ్యలో సేద తీరుతున్న పశువులు. ఇబ్బందులు పడుతున్న వాహనాదారులు

- దుండిగల్

మూణ్ణాళ్ల ముచ్చగానే తనిఖీలు

- ➢ విచ్చలవిడిగా వ్యర్థాల డంపింగ్
- ➢ ఆగని అక్రమ కెమికల్ దందా
- ➢ పీసీబీ నిబంధనలు బేఖాతర్
- ➢ ఇబ్బందులు పడుతున్న స్థానికులు

జీడిమెట్ల పరిధిలోని పరిశ్రమలలో నిల్వ ఉంచిన కెమికల్ డబ్బాలు

జీడిమెట్ల:నగర శివార్లలోని పరిశ్రమల నిర్వాహకులు ప్రమాదకరమైన వ్యర్థరసాయన జలాలు, వ్యర్థ పదార్థాలను తీసుకొచ్చి జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలోని దూలపల్లి రోడ్డు, ఫాక్స్‌సాగర్, వెంకటేశ్వర కో-ఆపరేటీవ్ సొసైటీ, గంపలబస్తీ, సుభాష్‌నగర్ ప్రాంతాల్లో డంపింగ్‌కు పాల్పడుతున్నారు. గత ఐదు నెలల క్రితం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల అధికారులతో సమన్వయ కమిటీ ఏర్పాటుచేసి జీడిమెట్ల పారిశ్రామికవాడ ప్రాంతంలో నడుస్తున్న కెమికల్ గోదాంలను గుర్తించారు. వాటిని మూసివేస్తూ ఆదేశాలు జారీచేసినా కొందరు అవినీతి అధికారుల అండదండలతో మళ్లీ ఆగోదాంలు యథావిధిగా నడుస్తున్నాయి. కొన్ని గోదాంలను అధికారులు మూసివేసినా, కళ్లుగప్పి గుట్టు చప్పుడు కాకుండా కొనసాగిస్తున్నారు. ప్రధానంగా దూలపల్లి రోడ్డులోని చైనా బజార్‌లో అక్రమంగా కొనసాగుతున్న కెమికల్ గోదాంలకు పంచాయతీ అధికారుల అండదండలు ఉన్నాయని బాహాటంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఈప్రాంతంలో అనేకసార్లు అగ్ని ప్రమాదాలు సంభవించాయి. ఈఅగ్ని ప్రమాదాలతో ప్రజలు భీతిల్లిపోయారు. ఈగోదాంలను తక్షణమే మూసివేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నా, పరిశ్రమలు నడుపుతున్న వారిపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదనేది ప్రశ్నార్థకంగా మారింది. కెమికల్ గోదాంల నిర్వాహకులు రాత్రి వేళల్లో ట్యాంకర్లద్వారా వ్యర్థరసాయన జలాలను తీసుకొచ్చి ఫాక్స్‌సాగర్‌లో డంపింగ్ చేస్తున్నారన్నా విమర్శలు ఉన్నాయి. దీంతో అనేక సార్లు ఫాక్స్‌సాగర్‌లో చేపలు చనిపోయి వాటిపై ఆధారపడి బతుకుతున్న కుటుంబాలు లబోదిబో మంటున్నాయి. అదే విధంగా వెంకటేశ్వర కో-ఆపరేటీవ్ సొసైటీ, జీడిమెట్ల పారిశ్రామికవాడలలో భారీ ఎత్తున అక్రమ కెమికల్ గోదాంలు, బ్లాక్ అయిల్ దందా కొనసాగుతున్నా పీసీబీ అధికారులు కళ్లు మూసుకుంటున్నారు. సుభాష్‌నగర్, గంపలబస్తీ ప్రాంతాల్లో నాలా వెంబడి ఉన్న కొన్ని గోదాంల నిర్వాహకులు డీసీఎం వ్యాన్లలో డబ్బాల ద్వారా వ్యర్థ కెమికల్స్‌ను తీసుకు వచ్చి సరాసరి నాలాల్లో రాత్రి వేళల్లో డంప్ చేస్తున్నారు. అదే విధంగా కొందరు వ్యక్తులు స్క్రాప్ బిజినెస్, గంపల తయారీ ముసుగులో భారీ ఎత్తున డంపింగ్ చేస్తున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు పశ్నిస్తున్నారు.

నాలాల్లో పొంగిపొర్లుతున్న వ్యర్థాలు

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలను కొన్ని రసాయన పరిశ్రమలు అనుకూలంగా మార్చుకుంటున్నాయి.వ్యర్థ రసాయనాలను ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు పంపించకుండా కొంతకాలంగా నిల్వ చేసుకున్న వ్యర్థ రసాయన జలాలను వర్షాలు రాగానే సరాసరి నాలాల్లోకి వదిలి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో నాలాలన్ని వ్యర్థరసాయన జలాలతో పారుతున్నాయి. నాలా వెంబడి నివసిస్తున్న ప్రజలు దుర్వాసన భరించలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. వ్యర్థ రసాయన జలాలలను డంపింగ్ చేస్తున్నా వాటి గురించి పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే వ్యర్థాల డంపింగ్‌ను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నాలాల్లో పారుతున్న వ్యర్థాలు

గత నాలుగు రోజులుగా వర్షాలు పడుతుండటంతో జీడిమెట్ల పారిశ్రామికవాడలోని కొన్ని రసాయన పరిశ్రమలు అక్రమంగా వదులుతున్న రసాయన జలాలలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. దుర్వాసన భరింలేకపోతున్నాం. ఇళ్లముందు మురుగు చేరడంతో పడరాని పాట్లు పడుతున్నాం.

- గిరి, స్థానికుడు

కాలువ పనులను పరిశీలించిన జేసీ

అంభీర్ చెరువులోకి నీరు వెళ్లే విధంగా చూడాలి

నిజాంపేట్‌లో వరద కాలువను పరిశీలించి డీఈతో మాట్లాడుతున్న జేసీ ధర్మారెడ్డి

నిజాంపేట్: నిజాంపేట్ గ్రామంలో వర్షాభావ పరిస్థితులపై మేడ్చల్ జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి మంగళవారం పర్యటించారు. ఇరిగేషన్, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో కలిసి బండారి లే అవుట్ మొదలుకొని పాపయ్యకుంట వరకు వర్షపునీరు వెళ్లే కాలువలను, నీరు నిలువ ఉన్న ప్రాంతాలను జేసీ పాదయాత్రచేసి పరిశీలించారు. ప్రస్తుతం బండారి లేఅవుట్‌లో నిలువ ఉన్న నీటిని బయటకు పంపించడానికి ఇరిగేషన్, పంచాయతీ అధికారులు కాలువలు తవ్వే కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానికంగా కొందరు కాలువలు తవ్వద్దని అడ్డు చెప్పారనే విషయాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్న జాయింట్ కలెక్టర్ పర్యటించారు. ప్రస్తుతం కొనసాగుతున్న వరదనీటి కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బండారీ లేఅవుట్‌లో నీరు నిలువ ఉండకుండా కాలువలద్వారా అంభీర్ చెరువులోకి వర్షపునీటిని పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ సుధాకర్, ఈఈ, ఏఈలు, సర్పంచ్ ప్రమీల, తహసీల్దార్ పద్మప్రియ, ఆర్ఐ శ్రీదేవి, పంచాయతీ సెక్రటరీ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి: కార్పొరేటర్

మార్కెట్ రోడ్డులో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ సత్యనారాయణ

షాపూర్‌నగర్: బస్తీలు, కాలనీల్లో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం పని చేస్తున్నట్లు సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం సర్కిల్ అధికారులతో కలసి షాపూర్‌నగర్ మార్కెట్ రోడ్డులో పర్యటించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే వ్యాధుల నివారణకు చర్యలు తీసుకొంటామన్నారు. ప్రజలు రోగాల బాన పడకుండా ముందస్తు జాగ్రత్తగా నివారణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలను కలుపుకొని అభివృద్దే ధ్యేయంగా ముందుకు పోతున్నామన్నారు. సమస్యలుంటే తనదృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ శిరీష, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ బక్కా శంకర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు నాగిళ్ళ శ్రీనివాస్ ఎండీ. సిద్ధిక్, పుప్పాల భాస్కర్, డీ.శ్రీనివాస్, రామిరెడ్డి, స్థానిక బస్తీల ప్రజలు పాల్గొన్నారు.

నేడు కుత్బుల్లాపూర్‌లో పరిటాల రవీందర్ జయంతి

పేట్‌బషీరాబాద్: నేడు కుత్బుల్లాపూర్ డివిజన్ సాయిబాబానగర్‌లో పరిటాల రవీందర్ జయంతిని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పరిటాల రవీందర్ మెమోరియల్ ట్రస్ట్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు కే. రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పరిటాల జయంతి సందర్భంగా బస్తీలో చేపడుతున్న రక్తదాన శిబిరంలో స్థానికులు, యువత పాల్గొని రక్తదానం చేసేందుకు ముందుకురావాలని ఆయన కోరారు.

నకిలీ బ్యాంకు ఉద్యోగి అరెస్ట్... రిమాండ్

పేట్‌బషీరాబాద్: నకిలీ ఎస్‌బీఐ బ్యాంకు ఉద్యోగిని పేట్‌బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పేట్‌బషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్‌సీఎల్ నార్త్ కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాస్ కుమారుడు విజయ్ చందర్ దేశ్‌పాండే బ్యాంకు రికవరీ అఫీసర్ అంటూ తక్కువ ధరకే ఇన్నోవా వాహనాలను ఇప్పిస్తానని బొల్లారంకు చెందిన శివుడికి ఇన్నోవా వాహనాన్ని విక్రయించాడు. వాహనం పత్రాలను అడగడంతో తప్పించుకొని తిరుగుతున్నాడు. ఇన్నోవా అసలు యజమాని రమేష్ తన వాహనం బొల్లారంలో ఉందని తెలుసుకొని వచ్చి ఇన్నోవా వాహనం తనదని చెప్పగా ఈనెల 11వ తేదీన పేట్‌బషీరాబాద్ పోలీసులకు శివుడు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పేట్ బషీరాబాద్ పోలీసులు విజయ్‌చందర్ దేశ్‌పాండేను అదుపులోకి తీసుకొని విచారించగా ఓఎల్‌క్స్‌లో ఎవరికి వాహనం అవసరమో కనుగొని వారిని ఫోన్ ద్వారా సంప్రదించి మాయమాటలు చెప్పి మోసం చేసేవాడు. ఇతనిపై గతంలో హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు అయ్యింది. ఇతనిని అరెస్ట్ చేసిన పేట్ బషీరాబాద్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

వర్షానికి చిత్తడిగా మారిన రహదారి

నిజాంపేట్: నిజాంపేట్ గ్రామంలోని విజ్ఞాన్ స్కూల్ వెనుక గేట్ ప్రాంతంలోని రోడ్డు కురుస్తున్న వర్షాలకు బురుద మయంగా మారింది. పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు రాకపోకలకు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇటూ పంచాయతీ వారు ఆటూ పాఠశాల వారు ఆ రోడ్డు గురించి పట్టించుకోవడం లేదు. కనీసం ఈ రోడ్డుపై బురుద లేకుడా చేస్తే బాగుంటుంది. కానీ ఏవరు పట్టించుకోడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కనీసం పంచాయతీ వారు ఇటూ వైపు దృష్టి సారించి తాత్కాలికంగానైన మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. అదే విధంగా చైతన్య బాలికల కళాశాల నుంచి పలు కాలనీలకు వెళ్లే రోడ్డు వర్షం వచ్చిన ప్రతిసారి వర్షపునీటితో నిండిపోతుంది. దీంతో ఆ రోడ్డు నుంచి రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు, స్థానికులు ఇబ్బందులు పాడుతున్నారు.

బురుదమయంగా మారిన రహదారి

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

పేట్‌బషీరాబాద్: నాలా ఫెన్సింగ్ పనులను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని వెంకటేశ్వర్‌నగర్, గణేష్‌నగర్, పాపయ్యయాదవ్‌నగర్, నాలా చుట్టూ రూ.10లక్షలతో చేపట్టనున్న ఫెన్సింగ్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలాన్ని దృష్టిలో పెటుకుని పనులను తొందరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం. గౌరిష్, వార్డు కమిటీసభ్యులు సత్తిరెడ్డి, నర్సింహ, మల్లేషం, నజీర్, జాకీర్, పాల్గొన్నారు.

నాలా ఫెన్సింగ్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వివేకానంద్

గాయత్రి కాలేజీ వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

నిజాంపేట్: బాచుపల్లిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభించింది. బాచుపల్లి మైటాస్ ఎదురుగా ఉన్న గాయత్రి కాలేజీ పక్కన కుంట నీటిలో పడి ఉన్న 25 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మహిళ మృతదేహన్ని గుర్తించిన స్థానికులు బాచుపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని కుళ్లి పోయి ఉన్న మహిళ మృతదేహన్ని పరిశీలించి రెండు మూడు రోజుల క్రితమే చనిపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. మృతురాలి వివరాలు ఇప్పటి వరకు తెలియవన్నారు. మృతురాలి ఒంటిపై ఆకుపచ్చ పైజామా, నలుపురంగు ప్యాంటు ధరించి ఉందని, మృతదేహం పూర్తిగా గుర్తు పట్టరాని విధంగా ముఖం, కళ్లు ఉబ్బి ఉన్నాయని పోలీసులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

LOST DOCUMENT

I, KADIGA NIRMALA, W/o. K.SHIVA KUMAR, aged about: 45 yrs, R/o. H.No.5-53/11 in Plot No.227, Ram Reddy Nagar, Quthubullapur Mandal, Medchal, Malkajgiri District. I am the owner and possessor of House bearing No.05-053/241/A, 100. Sq.feet of ACC, (Out of 200.0 Sq. feet) land admeasuring 100.0 Sq. yards in Survey No.292, Situated at Ram Reddy Nagar of Jeedimetla Village, Quthubullapur Mandal, Ranga Reddy District, on 14.07.2017 at about 10.30 A.M. while I am taking Xerox copies at shapur Nagar I lost original link Document bearing No.425 of 2006.
Contact No: 9392465395

PUBLIC NOTICE

The general public hereby informed that P. SUJATHA W/O. P.LAXMI NARAYANA, Pragathi Nagar, Hyd. has approached for obtaining loan from the Shriram City Union Finance Ltd., Balanagar Branch, Hyd, by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned.

SCHEDULE OF THE PROPERTY

All that the Semi Finished Flat bearing No.303 in Third Floor, with a plinth area of 1540 SFT (including common area) together with an undivided share of land admeasuring 52 Sq.Yds (Out of total land admeasuring 533.32 Sq.Yds) in the building known as HALLMARK TOWERS in Plot bearing Nos. 1758 and 1729, in Block Nos. 110 & 116, located in SRINIVASA AVENUE in Part of Sy. Nos. 165, 166, 167, 178 and 179, situated at Bachupally Village, Quthbullapur, R.R. Dist., and bounded as follows:
Entire Land Boundaries : NORTH: 40' Wide Road, **SOUTH:** Plot Nos.1717 & 1718, **EAST:** Plot No.1727, **WEST:** Plot Nos.1730 & 1731. **Flat No. 303 in 3rd Floor** : **NORTH:** Open to Sky, **SOUTH:** Open to Sky, **EAST:** Corridor & Staircase, **WEST:** Open to Sky.

Sd/- **R. VENKATESHWAR RAO**
ADVOCATE
Kukatpally, Hyderabad-500 072.
Cell : 8519985749

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
పున్నారావు : 9985921366

భౌరంపేట్‌లో పదో తరగతి విద్యార్థి అదృశ్యం

దుండిగల్: భౌరంపేట్ గ్రామంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఇందిరమ్మ కాలనీ 28/23 బ్లాకులో నివాసం ఉంటున్న షేక్ బాబావలీ అలియాస్ చిన్నా(17) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఈనెల 5వతేదీ ఉదయం 8.30గంటలకు స్కూల్‌కు వెళ్తున్నాని చెప్పిన బాబావలి ఆరోజు నుంచి తిరిగి ఇంటికి రాలేదు. ఆ తర్వాత తల్లిదండ్రులు ఎక్కడ వెతికినా అచూకి లభించలేదు. దీంతో మంగళవారం తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

లోకల్ గైడ్
localguide

కుత్బుల్లాపూర్ సర్కిల్ సమాచారం

కుత్బుల్లాపూర్ సర్కిల్-25 రంగారెడ్డినగర్ (127), సుభాష్‌నగర్ (130), కుత్బుల్లాపూర్ (131), జీడిమెట్ల (132) డివిజన్‌ల పరిధిలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది.ఫోన్‌నెంబర్‌లు, వివరాలు

ఎన్.సుధాంష్,	డిప్యూటీ కమిషనర్ అడ్మిన్	9963854999
రాజ్‌కుమార్	ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్	8008068822
రమేష్	డిప్యూటీ ఈఈ	9908732030
ఏ.వీ.లక్ష్మీ	ఏఈ.హెచ్‌డీ	7331189497
సురేందర్‌నాయక్	ఏఈ (130)	7331186859
మల్లారెడ్డి	ఏఈ (131)(127)	7995020431
భానుప్రకాశ్‌నాయుడు	ఏఈ(132)	9701365523
శ్రీనివాస్	ఏఈ (ఎలక్ట్రికల్)	9959226643
శ్రీనివాస్‌యాదవ్	ఏసీపీ	9949994016
సాయిబాబా	టీపీఎస్	9030086036
వాణీ	టీపీబీవో	7995020443
రామకృష్ణ	జూనియర్ అసిస్టెంట్	9866484843
ఆర్.పద్మావతి	సీనియర్ అసిస్టెంట్	9000994013
సిహెచ్‌కృష్ణ	ఏఎంసీ	8978901241
ఎం.శ్రీనివాస్‌రెడ్డి	సీనియర్ అసిస్టెంట్	9000994024
ఏ.హరిబాబు	సీనియర్ అసిస్టెంట్	9000994012
కె.సత్యనారాయణ	సీనియర్ అసిస్టెంట్	9849907685
ఎస్‌ఏ.మంజూర్ అహ్మద్	ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్	9704990970
సయ్యద్ అజీమొద్దీన్	ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్	9989930445
పిఎస్.నారాయణ	ట్యాక్స్‌ఇన్‌స్పెక్టర్	9000115347

అంగన్‌వాడీ కేంద్రాల్లో సమస్యల పరిష్కారానికి ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

ఉదయశ్రీ	ప్రాజెక్ట్ అధికారిణి	9032104600

చింతల్, జీడిమెట్ల, జగద్గిరిగుట్ట సెక్టార్లు

శబరి	సూపర్‌వైజర్	7095557532

గాజులరామారం, సుభాష్‌నగర్, సూరారం సెక్టార్లు

సునంద	సూపర్‌వైజర్	7095557534

కుత్బుల్లాపూర్, రంగారెడ్డినగర్ సెక్టార్లు

సరోజనిదేవి	సూపర్‌వైజర్	7095557533

పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ సమాచారం

సాయిశేఖర్	బాలానగర్ జోన్ డీసీపీ	9491060901
శ్రీనివాస్‌రావు	ఏసీపీ	9490617467
రవిచంద్ర	సీఐ	9490617229
వెంకటేశం	ఎస్‌ఐ	9491030068
శ్రీనాథ్	ఎస్‌ఐ	9490617268
ప్రేమ్‌కుమార్	ఎస్‌ఐ	9493549406
శ్రీనివాస్	ఎస్‌ఐ	9491039068
సత్యనారాయణ	ఎస్‌ఐ	9849801505
గౌతమ్	ఎస్‌ఐ	990578260
పరుశురాం	క్రైం ఎస్‌ఐ	8333993510

జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ సమాచారం :

పోలీస్‌స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ఆయా సెక్టార్లలోని ఎస్సైలకు సమాచారం అందించగలరు .

జగద్గిరిగుట్ట సెక్టార్ - 1

అంజయ్యనగర్, జగద్గిరినగర్, సంజయ్‌పురి కాలనీ, దేవమ్మబస్తీ, బీరప్ప నగర్, మగ్దుమ్‌నగర్, సీసలబస్తీ, రింగ్‌బస్తీ, దావుద్‌బస్తీ, రాజీవ్ గృహకల్ప, కూనమహాలక్షీనగర్, షిర్డీహిల్స్. ప్రాంతాలలోని వారు...

ఎస్సై గణేష్‌పటేల్ 9491399770

సెక్టార్-2

వేంకటేశ్వరనగర్, పాపిరెడ్డినగర్, ఆర్‌పీకాలనీ, దీనబంధుకాలనీ, కమల ప్రసన్ననగర్, కాలనీల వారు...

ఎస్సై పాండు 8333993533

సెక్టార్ -3

ఎల్లమ్మబండ, ఆల్వీన్‌కాలనీ, ఫేజ్1, ఫేజ్ 2, శుభోదయకాలనీ, సాయినగర్, సిక్కులబస్తీ, ధరిణీనగర్ ప్రాంతాల వారు...

ఎస్సై భీంనాయక్ 9491030061

సెక్టార్- 4

రోడామేస్త్రీనగర్, శ్రీనివాస్‌నగర్, ఇందిరానగర్, జహంగీర్‌బస్తీ, సుభాష్ చంద్రబోస్‌నగర్, గాజులరామారం, ఉషోదయకాలనీ, మహదేవపురం..

ఎస్సై మురళీ 9491399771

జగద్గిరిగుట్ట స్టేషన్ 9441399772 నెంబర్‌కు సమాచారం ఇవ్వొచ్చు.

సమస్యలకు పరిష్కారమెప్పుడో...?

- సంజయ్‌గాంధీనగర్‌లో... పారిశుధ్యం అస్తవ్యస్తం
- నీటి సరఫరాలో అవకతవకలు
- శిథిలావస్థలో రహదారులు
- నత్తనడకన పైపులైన్ పనులు

1. బస్తీలో ఓరోడ్డుపై నిలిచిన మురుగునీరు 2. శిథిలావస్థకు చేరిన సీసీ రోడ్డు

షాపూర్‌నగర్: బస్తీ ఏర్పడి ఏళ్ళు గడుస్తున్నా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని బస్తీప్రజలు మండిపడుతున్నారు.కుత్బుల్లాపూర్, గాజులరామారం జంటసర్కిళ్ళ పరిధిలోని సుమారు 70మురికి వాడల్లో సంజయ్‌గాంధీనగర్ అతిపెద్ద మురికి వాడగా ప్రసిద్ధి చెందింది.ఈబస్తీలో ఒకపక్క పనులు చేస్తుంటే మరో పక్క సమస్యలు పునరావృతం కావడంతో అధికారులకు బస్తీలో సమస్యలు కొరకురాని కొయ్యగా మారాయి. బస్తీలో సుమారుగా 3,500వందల ఇళ్లు, 12 వేల జనాభా, 5వేలకుపైగా ఓటర్లు ఉన్నారు. 1970లో బస్తీ ఏర్పడి దినదినాభివృద్ధి చెందడంతో జనాభా విపరీతంగా పెరిగిపోయారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలు పెరగడంతో సమస్యలు అధికమయ్యాయని స్థానికులు వాపోతున్నారు. బస్తీలో ఎక్కడ చూసినా ఇరుకుగా ఉండే ఇళ్లు దర్శనమిస్థాయి. స్థలాలు లేక రోడ్లను ఆక్రమించిన యాజమానులు, నిత్యం పాఠశాల విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులతో బస్తీయావత్తు రద్దీగా ఉంటుంది. 60, 80, 100 గజాల ఇళ్లే ఎక్కువగా ఉంటాయని, అన్నిరకాల పనులు చేసేకార్మికులు, ఉద్యోగులు, తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికులు ఇలా అన్నిరకాల ప్రజలు నివసించడంతో దీనిని మినీ హైదరాబాద్ అనడంలో సందేహం లేదు.

సమస్యల వలయంలో...

బస్తీలో శిథిలావస్థకు చేరుకొన్న రోడ్లు, ఎప్పుడో వేసిన తాగునీటి పైపులైన్లు, పారిశుధ్య సమస్య, అస్తవ్యస్తంగా డ్రైనేజీ నిర్మాణం... ఇలా బస్తీ అంతటా సమస్యలమయం. అధికారులు మారినా, ప్రజాప్రతినిధులు ఎంతమంది వచ్చినా మా బతుకులు మారడం లేదని వాపోతున్నారు. సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు బస్తీ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహారించడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆరోపిస్తున్నారు.పాతపైపులైను స్థానంలో కొన్ని చోట్ల కొత్త పైపులైను వేసినా కొన్ని వీధుల్లో పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల రహదారిలోని వార్డు కార్యాలయం చెత్త డంపింగ్‌కు అడ్డాగా మారింది.

ప్రభుత్వ స్థలంలో కమ్యూనిటీహాల్ నిర్మించాలి

బస్తీలోని ప్రభుత్వ ఆస్పత్రి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ప్రజల అవసరాలకు ఉపయోగపడే విధంగా మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలి. ఈప్రభుత్వ స్థలంపై కబ్జాదారుల కన్ను పడకముందే బస్తీ వాసుల అవసరాలకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలి. బస్తీలో జనాభాకు అనుగుణంగా వసతులు కల్పించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలం అవుతున్నారు. శిథిలావస్థలో రోడ్లు, ఆరోడ్లపై పారుతున్న డ్రైనేజీ మురుగునీరుతో భరించలేని దుర్గంధం వెదజల్లుతుంది. నివారణకు అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.

- కీలుకాని లక్ష్మణ్, సీపీఎం నాయకుడు

పర్మిషన్లు లేవంటూనే... పెనాల్టీ వేస్తున్నారు

ఇళ్లకు పర్మిషన్‌లు లేవని అధికంగా పెనాల్టీలు వేస్తున్నారు. ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ ప్రభుత్వం సంజయ్‌గాంధీనగర్‌లో 100గజాలకు తక్కువ ఉన్న ఇళ్లను రెగ్యులరైజ్ చేస్తామని, పట్టాలు ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఇవ్వలేదు. ఈబస్తీలో ఉండేవారంత పేదవారని, పెద్ద మురికి వాడని తెలిసినా, పెనాల్టీలు వేస్తున్నారు. అనర్హులకు ఆసరా, ఒంటరి మహిళా పింఛన్లు ఇస్తూ... అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వకపోవడం విచారకరం. ఇరుకుగా ఉండే బస్తీలో మొక్కలు పెంచేందుకు ప్రజలు ఆసక్తి చూపాలని, తద్వారా పరిసరాలలో కాలుష్యాన్ని నివారించాలి.

- ధర్మపురి, స్థానికుడు

రైల్వే ఫ్లాట్‌ఫాం వద్ద కిందపడి.. మహిళకు గాయాలు

నాంపల్లి: రైల్వేస్టేషన్ ఫ్లాట్ ఫాం వద్ద నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళా ప్రమాదవశాత్తు కిందపడి గాయాలకు గురైంది. వెంటనే ప్రయాణికులు గమనించి 108లో ఉస్మానియా ఆస్పత్రికి పంపించారు. ఈ సంఘటన ఖైరతాబాద్ రైల్వేస్టేషన్‌లో ఫ్లాట్‌ఫారం వద్ద సోమవారం జరిగింది. గుర్తు తెలియని (40) మహిళ ఫ్లాట్‌ఫారం నుంచి కిందికి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడింది.

అక్కడే సదరు మహిళా చికిత్స పొందుతుందని పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు సాగిస్తున్నామని తెలిపారు.

రాజీవ్ గృహకల్పలో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న యూత్ సభ్యులు

- జగద్గిరిగుట్ట

పదో తరగతి విద్యార్థిని అదృశ్యం

కిడ్నాప్ చేశారంటూ పోలీసులకు ఫిర్యాదు

మౌనిక (ఫైల్‌ఫొటో)

మియాపూర్: పాఠశాలకు వెళ్లిన విద్యార్థిని స్కూల్ నుంచి ఇంటికి తిరిగిరాలేదు. విద్యార్థినీ ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు తమ కూతురుని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ కాలనీలోని శ్రీనిలయం అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న సురేష్ బాబు కూతురు మౌనిక(14) మదీనాగూడలోని సెయింట్ ఆన్స్ పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఈనెల 28వ తేదీన పాఠశాలకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల అన్ని ప్రాంతాలు వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తల్లిదండ్రులు మంగళవారం తమ కూతురిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశా రు. ఎస్సై లింగ్యా కిడ్నాప్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఆరోగ్య ఉపకేంద్రంలో పిల్లలకు టీకాలు

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ పరిధి వివేక్‌నగర్‌లోని ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రంలో బుధవారం చిన్న పిల్లలకు టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఉపకేంద్ర ఇన్‌చార్జి శాంతి తెలిపారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 16ఏళ్లలోపు వయస్సు ఉన్న పిల్లలకు పలు వ్యాధుల నివారణకు సంబంధించిన టీకాలు వేయనున్నారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని, కూకట్‌పల్లి ప్రాంత వాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఉపకేంద్రం ఇన్‌చార్జి శాంతి తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhra Jyothi
మీ ప్రాంతంలోని సమస్యలను
ఈ నెంబర్‌లకు ఫోన్ చేసి తెలపొచ్చు

బేగంపేట -	9985411082
అమీర్‌పేట -	9393482469
పద్మారావునగర్-	9291347147
సనత్‌నగర్-	9866305718
రాంగోపాల్‌పేట-	9000532942

లోకల్ గైడ్

● బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో పూజలు

ఉదయం 5 గంటల నుంచి 6.30 గంటల వరకు ఎల్లమ్మ అమ్మవారి నిజరూప దర్శనం. అభిషేకం, అలంకారం, బాలభోగం, నీరాజనం, 6.30 గంటల నుండి 8.15 వరకు స్వర్ణపుష్పార్చన. 6.30 గంటల నుండి 8.30 వరకు అతిశీఘ్ర దర్శనం. ఉదయం 7.30 గంటలకు కుంకుమార్చన, బోణం, ఒడి బియ్యం. ఉదయం 9 గంటలకు నిత్యహోమం, 10 గంటలకు ఆది, మంగళ వారాలు మినహా నిత్య కళ్యాణం. 9 గంటలకు విశేష చండీహోమం, ప్రతీ పౌర్ణమికి సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి ప్రత్యేక పంచహారతులు, ఆది, మంగళ వారాల్లో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంట ల వరకు అమ్మవారికి మహానివేదన, సాయంత్రం 5.30 గంట లకు అమ్మవారికి వాహనసేవ, ప్రతి ఆది, మంగళవారాల్లో మాత్రమే. ప్రతి సోమ, బుధ, గురు, శనివారాల్లో సాయంత్రం 5.30 గంటలకు తిరువీధి సేవ, ప్రతి ఉదయం 7.30 గంటలకు సా యంకాల అవసర నివేదన, నీరాజనం, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, రాత్రి 8.30 గంటలకు పవళింపు సేవ, దేవాలయ ద్వారా బంధనం.

● శ్రీ కట్టమైసమ్మ మహాలక్ష్మి దేవాలయంలో

ఉదయం 6 గంటలకు సుప్రభాతం..
ఉదయం 7 నుంచి 7.30 వరకు అభిషేకం..
ఉదయం 8 నుంచి 8.15 వరకు బాల భాగం..
ఉదయం 8.15 నుంచి మధ్యాహ్నం 1 వరకు అర్చనలు.. సర్వదర్శనం..
మధ్యాహ్నం 1.15 నుంచి 1.30 వరకు మహానివేదన..
సాయంత్రం 5 నుంచి 5.30 వరకు అర్జిత సేవలు...
సాయంత్రం 5.30 నుంచి రాత్రి 8.30 వరకు

సర్వదర్శనం.. అర్చనలు..

రాత్రి 8.45 నుంచి 9 వరకు మంగళ హారతి.. పవళింపు సేవ...
సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో

సనత్‌నగర్ హనుమాన్ దేవాలయంలో ఉదయం 6గంటలకు ఆంజ నేయస్వామి వారికి అభిషేకం, సింధూర, ఆకుపూజ, విశేషార్చనలు, దుర్గామాతకు ఉదయం 6గంటల నుంచి అభిషేకాలు, అలంకరణ, విశేష కుంకుమార్చన, మధ్యాహ్నం 3గంటలకు రాహుకాల పూజలు.

● **సోమవారం**

హనుమాన్ దేవాలయంలో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు స్వామివారికి సామూహిక అభిషేకం, 11గంటలకు విశేష అలంకరణ, మహా నివేదన హారతి, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు అర్చనా కార్యక్రమం.

● **మంగళవారం**

హనుమాన్ దేవాలయంలో ఉదయం 6 గంటలకు అభిషేకం, మూల విరాట్ మధ్యాహ్నం 3 గంటలకు రాహుకేతువుల విశేష పూజలు.

● **బుధవారం**

ఉదయం హనుమాన్ దేవాలయంలో 5 గంటల నుంచి 6 గంటల వరకు గణపతి హోమం నిర్వహిస్తారు.

ప్రతిరోజు ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, 6 గంటలకు అభిషేకం, అష్టాభిషేకం, గంధం, విభూతి కనకాభిషేకం, 7 గంటలకు మహాహారతి, 8గంటలకు నిత్యార్చనలు, ఉదయం 11.30 గంటలకు మహా నైవేద్యం.

● **గురువారం**

ఉదయం 6 గంటలకు కాగడ హారతి, 7 గంటల నుంచి అభిషేక పంచామృత, అలంకరణ, అష్టోత్తరం, మహా హారతి కీర్తిప్రసాదం, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6.30 గంటల నుంచి ధూపహారతి,సేజ హారతి 9 గంటల వరకు.

● **శుక్రవారం**

ఉదయం 6 గంటలకు అమ్మవారికి కుంకుమార్చనలు, 7 గంటలకు పూజలు, 10.30 గంటలకు రాహుకేతువుల పూజ, మధ్యాహ్నం అభిషేకం, సింధూర పూజ, తమలపాకుల పూజ, అష్టోత్తరం

● **శనివారం**

ఉదయం 6 గంటల నుంచి దీపారాధన, సుప్రభాత సేవ, సహస్రనామార్చన, బాలభోగం, అర్చనలు.

బేగంపేట పోలీస్, విభాగాల అధికారుల నెంబర్లు

● ఏసీపీ .. రంగారావు...	9490616418
● సీఐ.. జగన్	9490616419
● డీఐ ... బలరాం రెడ్డి..	9490616420
● అడ్మిన్ ఎస్సై.. నాగరాజు .	9490616850

'సంచార' కూర గాయాలు

తూకంలో వ్యాపారుల మోసం ● రైతు బజారు ధర కంటే రెట్టింపు ● కొనుగోలుదార్ల జేబులకు చిల్లు

డీసీఎంలో కూరగాయలను విక్రయిస్తున్న వ్యాపారి

సనత్‌నగర్: ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని రైతు బజార్‌లో ఉన్న ధర కంటే రెట్టింపు ధరలు అమ్ముతూ ప్రజలకు చుక్కలు చూపిస్తున్నారు. రైతు బజార్ ముసుగులో కొందరు వ్యాపారుల అక్రమార్జనకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. కొనుగోలుదారుల జేబులకు చిల్లులు పడే విధంగా అధిక ధరలకు అమ్ముతూ సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సంచార రైతు బజార్‌లే కాకుండా వారం వారం కూరగాయల వ్యాపారులు తమ వ్యాపార సామ్రాజ్యాలను పెంచుకుంటూపోతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూరగాయల ధరలు కొనుగోలు చేయలేని స్తోమత, పేదలు, మధ్యతరగతి ప్రజలు రైతు బజార్‌ల ధరలు ఊరటనిస్తుంటాయి. ఈ నేపథ్యంలో రైతు బజార్‌లో అందుబాటులో లేని ప్రాంతాలకు సంచార వాహనాల ద్వారా రైతులు కూరగాయలను తరలించి విక్రయిస్తుంటారు. ఎర్రగడ్డ రైతుబజార్ ద్వారా వివిధ వాహనాల్లో సంచార రైతు బజార్‌లను నిర్వహిస్తుంటారు. సాధారణంగా రైతు బజార్‌లలోని ధరలకంటే కేజీకి రూపాయి నుంచి మూడు రూపాయల వరకు అధిక ధరలకు విక్రయించాలనే ప్రభుత్వ నిబంధన. ప్రధానంగా ఉల్లిగడ్డలు, టమాటాలు మాత్రమే కేవలం రెండు రూపాయలు మాత్రమే పెంచాల్సి ఉంటుంది. అయితే సంచార బజార్‌ల వ్యాపారులు కొనుగోలుదారుల అవసరాలను ఆసరాగా తీసుకుని సొమ్ము చేసుకుంటున్నారు.

కొన్ని ప్రాంతాలలో.......

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కిలో టమాటా రూ.40 ధర ఉంది. దీనిని సంచార రైతు బజార్‌లో రూ.43 రూపాయల ధరలోపు అమ్మకోవాలి. కానీ నిబంధనలకు విరుద్ధంగా రూ.50 నుంచి రూ.60 వరకు ధరలు పెంచుకుంటూ వ్యాపారం సాగిస్తున్నారు. ఇక ఉల్లిగడ్డల ధరలకైతే అడ్డూఅదుపు లేకుండా పోతోంది.

అన్ని కూరగాయల పరిస్థితి అంతే......

ఉల్లిగడ్డలు, టమాటాలే కాకుండా అన్ని కూరగాయల ధరలను విపరీతంగా పెంచేస్తూ వారికి ఇష్టం వచ్చిన ధరకు విక్రయిస్తున్నారు. ప్రధాన నిబంధన ఏమిటంటే రైతు బజార్‌లు అందుబాటులోలేని ప్రాంతాలలో మాత్రమే సంచార వాహనాల ద్వారా కూరగాయలను విక్రయించాలి. అంటే ఎర్రగడ్డ రైతుబజార్‌కు కనీసం 5 కిలో మీటర్ల దూరంలో కూరగాయలను అమ్ముకోవచ్చు. అయితే రైతు బజార్‌కు సమీపంలోఉన్న జెక్ కాలనీ, సుందరనగర్, మోడల్ కాలనీ, ఎస్ఆర్‌టీ, జయప్రకాష్‌నగర్, సంజీవరెడ్డి నగర్ ప్రాంతాలలోని సంచార రైతు బజార్ వాహనాలను ఆ ప్రాంతాలలో నిలిపివేసి కూరగాయల విక్రయాలను కొనసాగిస్తున్నారు. దీంతో ఇంటి ముందే తాజా కూరగాయలు దొరుకుతున్నాయనే కొనుగోలుదార్ల ఆశ వ్యాపారులకు వరమైంది. రైతు బజార్‌కు వెళ్లే అవసరం లేదనుకుని సంచార రైతు బజార్‌లో కొనుగోలు చేస్తున్నారు. తీరా ఇంటికి వెళ్లిన తరువాత ఆ మార్కెట్‌లో ఉన్న ధరలను పోల్చుకుంటే పెద్ద ఎత్తున తేడా ఉండడంతో కొనుగోలుదార్లు లబోదిబో మంటున్నారు. అంతేకాకుండా పక్కపక్కనే కూర్చుని కూరగాయలు అమ్ముకునేవారు ఎవరికీ ఇష్టం వచ్చిన రీతిలో వారు అమ్ముకుంటూ ఇ కొన్నాళ్లుగా కొనుగోలుదారుల జేబులకు చిల్లులు పడేలా చేస్తున్నారు.

రోడ్డుపైనే పాడైన, వ్యార్థాల పారబోత

కూరగాయల వ్యాపారులను డివిజన్‌లోని జెక్ కాలనీ, ఎస్ఆర్‌టీ, జయప్రకాష్‌నగర్, మోడల్ కాలనీ, సుందరనగర్, టీఆర్‌టీ, కైలాష్‌నగర్ తదితర ప్రాంతాలలో వారానికి ఒకరోజు చొప్పున వ్యాపారం చేస్తూ మిగిలిన కూరగాయలతో పాటు పాడైన కూరగాయలను, చెత్తాచెదారాన్ని రోడ్డుపైనే పారేసి వెళ్లిపోతున్నారు. దీంతో సమీప ప్రాంత ఇళ్ల వాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కూరగాయలు, ఉల్లి కుళ్లిపోయి ఈగలు వ్యాప్తి చెందుతున్నాయని, ఇలా రోడ్డుపై పడేసి వెళ్తున్న వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మరికొంత మంది ఏయే ప్రాంతాలలో కూరగాయల వ్యాపారం కొనసాగిస్తున్నారో వారి వద్ద నుంచి పైసలను కూడా వసూలు చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

అడ్డూఅదుపు లేని ధరలు

వారం వారం నెహ్రూ పార్క్ సమీపంలోని ఎస్ఆర్‌టీ, జెక్ కాలనీ, జయప్రకాష్‌నగర్‌లో కూరగాయల అమ్మకానికి వివిధ ప్రాంతాలకు చెందిన సంచార రైతు బజార్‌ల పేరిట కూరగాయల అమ్మకానికి రోడ్డుకు ఇరువైపులా దుకాణాలను ఏర్పాటుచేసుకుని వ్యాపారం కొనసాగించి వ్యాపారులు సమీపంలోని ఎర్రగడ్డ రైతుబజార్‌లో కిలో ధర రూ.50 ఉంటే, ఇక్కడ వీరు రూ.70పైన అమ్ముతూ సాధారణ ప్రజలను మోసం చేస్తున్నారు. అంతేకాకుండా తూకాలలోకూడా మోసాలు జరుగుతున్నాయి. వీరిని అరికట్టాలి.
- శ్రీనివాస్, ఎస్ఆర్‌టీ

మత సామరస్యానికి ప్రతీక గులాం అలీ

ప్రతేక పూజలు నిర్వహిస్తున్న గులాం అలీ తదితరులు

రాంగోపాల్‌పేట్: వినాయక చవితి అంటే కేవలం హిందువులే కాదు ముస్లింలు కూడా జరుపుకుంటారనడానికి నిదర్శనం గులాంఅలీ. సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులోని క్రాబ్రా కాంప్లెక్స్‌లో స్టీలు వ్యాపారం చేసే గులా అలీ కాంప్లెక్స్‌లో గణేష్ ఉత్సవ సమితి వారు నెలకొల్పే వినాయక విగ్రహాన్ని కొనిప్పడమే కాక పూజల్లో కూడా పాలు పంచుకుంటాడు. హిందువులు సోదర సమానులని అందుకే వారితో పాటు ఈ వినాయక చవితి వేడుకల్లో పాల్గొంటానని అనే గులాం అలీ అన్ని మతాల సారం ఒక్కటే అంటాడు. ఈ మండపం వద్ద ప్రతీ రోజు దాదాపు 2 వేల మందికి పైగా అన్నదానం నిర్వహిస్తారు. మధ్యాహ్నం అయ్యిందంటే అన్నదానంలో పాలు పంచుకోవటానికి ప్రజలతో ఇక్కడి రహదారులు కిటకిలాడుతాయి. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వినయ్ కుమార్, సతీష్, డి.శ్రీనివాస్, బి.శ్రీనివాస్(వాసు)లు మాట్లాడుతూ వినాయక నిమజ్జనం వరకు శ్రీ రోజు అన్నదానం నిర్వహిస్తామని అన్నారు.

భూకుంభకోణంలో నిందితులపై చర్యలు తీసుకోవాలి: కూన వెంకటేశ్ గౌడ్

ధర్నాలో పాల్గొన్న కూన వెంకటేశ్‌గౌడ్

బేగంపేట: టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కూన వెంకటేశ్‌గౌడ్ అన్నారు. టీ టీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు సనత్‌నగర్ నియోజకవర్గం నుంచి కూన వెంకటేశ్‌గౌడ్ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలను మాటలతో మోసం చేస్తోందన్నారు. నాయకులు రాంకుమార్, ప్రకాశ్‌గౌడ్, రవికుమార్, రవియాదవ్, నర్సింగ్, కనకయ్య పాల్గొన్నారు.

ఎర్రగడ్డ రైతు బజార్‌లో కూరగాయల ధరలు(కి. రూపాయలలో)

ఎర్రగడ్డ: టమాట 43, నల్లవంకాయ 23, పొడుగు వంకాయ 23, బెండకాయ 25, పచ్చిమిర్చి 23, బజ్జి మిర్చి 30, క్యాప్సికం 37, పచ్చ కాకరకాయ 18, తెల్ల కాకర 13, పందిరి బీర 21, బీర 15, క్యాబేజి 15, క్యారెట్ 40, దొండకాయ 13...26, బీన్స్ 33, గింజ చిక్కుడు 43, చిక్కుడు 23, గోకరకాయ 21, కీర 13, దోసకాయ 18, బీట్‌రూట్ 23, ఉల్లిగడ్డ 26, ఆలుగడ్డ 14, చామగడ్డ 25, కందగడ్డ 18, కాలీఫ్లవర్ 13, సొరకాయ 13, పొట్లకాయ 13, అల్లం కోహిర్ (పావు కిలో)15, తెల్ల అల్లం (పావుకిలో) 15, వెల్లుల్లి (పావుకిలో) 20.

దండాలయ్యా..ఉండ్రాళ్లయ్యా

● వాడవాడలా వైభవంగా గణపతి పూజలు ● మండపాలకు భక్తుల తాకిడి ● నిత్య అన్నదాన కార్యక్రమాలు

మోడల్ కాలనీ సాంస్కృతిక భవన్‌లో ఎస్‌ఎస్ సంకీర్తన సమాజం భజన-అమీర్‌పేట కనకదుర్గ ఆలయం గణేష్ మండపంలో శేషుకుమారి

అమీర్‌పేట: వాడవాడలా కొలువుదీరిన విఘ్నేశ్వరునికి పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి. చెంతకు పిల్లా పాపలతో కలిసి బొజ్జ గణపయ్యకు ఉండ్రాళ్లను నైవేద్యంగా సమర్పిస్తున్నారు. రోజు రోజుకూ మండపాల వద్ద భక్తుల తాకిడి పెరిగిపోతోంది. నిత్యం మండపాల ముందు అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఓ పక్క నిమజ్జనానికి వినాయకులను తరలిస్తుండగా మరో పక్క ఆటాపాటలు, భక్తిగీతాలు, భజనలు సంకీర్తనలతో రక్తికట్టిస్తున్నారు. మంగళవారం మోడల్ కాలనీలోని సాంస్కృతిక భవనంలో ఎస్.ఎస్. సంకీర్తణ భజన సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక భజన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సారిపల్లి కొండల్‌రావు, కార్యదర్శి జేఎస్‌టి సాయి, ఉపాధ్యక్షుడు బుచ్చిబాబు, శశికాంత్ పాల్గొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బల్కంపేటలోని ఎల్లమ్మ ఆలయం వద్ద దళిత సంఘం నేత, సీనియర్ టీఆర్‌ఎస్ నాయకుడు వనం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానంలో కార్పొరేటర్ శేషుకుమారి పలువురికి భోజనాలను వడ్డించారు.

అమీర్‌పేట కనకదుర్గ ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో మంగళవారం స్థానిక కార్పొరేటర్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో అంజనారెడ్డితో పాటు సూపరింటెండెంట్ రంగారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు సత్యనారాయణ యాదవ్, కుమార్, వనం శ్రీనివాస్, గుడిగె శ్రీనివాస్‌యాదవ్, నారాయణరాజు, నరేందర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

బల్కంపేట దళిత సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..

అమీర్‌పేట: గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ సనత్‌నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి శ్రీశైలంగౌడ్ పలువురికి స్వీట్లను పంపిణీ చేశారు. రోజు పూజా కార్యక్రమాల్లో భాగంగా శ్రీశైలంగౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు అవినాశ్, ఆశిష్‌లతో కలిసి సుమారు 200 మందికి లడ్డూలు, జిలేబీ, అరటిపండ్లను పంపిణీ చేశారు.

వైద్య శిబిరాల ఏర్పాటు

అభినందనీయం: అతెల్లి అరుణ

రాంగోపాల్‌పేట్: యువకులు గణేష్ మండపాల వద్ద నిత్య పూజలే కాక వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ అతెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం ఓల్డ్ ఘాస్‌మండిలోని శ్రీనివాస భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. ప్రజాహిత కార్యక్రమంలో యువత ఎల్లప్పుడు ముందుండాలని అన్నారు. వైద్య శిబిరంలో వాసన్ ఐ కేర్ (సికింద్రాబాద్), హార్ట్ ఈఫ్ యూత్ (సైదాబాద్), గురునానక్ కేర్ హాస్పిటల్ (ముషీరాబాద్) ల నుంచి నిపుణులైన డాక్టర్లు హాజరయ్యారు. డాక్టర్ కిరణ్ (ఎండి,ఫిజీషియన్, కేర్ హాస్పిటల్),డాక్టర్ శ్రీనివాస్ (వాసన్ ఐ కేర్ మార్కెటింగ్ మేనేజర్), డాక్టర్ సతీష్ (జనరల్ ఫిజీషియన్)లు పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, టీనా గౌడ్ నిర్వాహకులు సంతోష్, సాయిరాం, నితీష్, వినయ్, చక్రం తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన మండపంలో స్వీట్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

బోయగూడ ఐడీహెచ్ కాలనీలోని ఫైవ్‌స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సనత్‌నగర్ మాజీ శాసనసభ్యుడు మర్రి శశిధర్‌రెడ్డి -పద్మారావునగర్

లోకల్ గైడ్

ఎస్‌ఆర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సెక్టార్లు..

అమీర్‌పేట: సంజీవరెడ్డినగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనాలు,కొట్లాటలు,ప్రమాదాలు, అసాంఘిక కార్యకలాపాలు, మోసాలు తదితర వాటిపై పోలీసులకు సమాచారం అందించవచ్చు. పీఎస్‌లో 24గంటలపాటు సిబ్బంది అందుబాటులో ఉం టారు.

- ఏ.వెంకటేశ్వరరావు-డీసీపీ, పశ్చిమమండలం 9490616552
- ఎం.వెంకటేశ్వర్లు - ఏసీపీ, పంజాగుట్ట 9490616609
- వాహిదుద్దిన్ - సీఐ, ఎస్‌ఆర్‌నగర్ 9490616619
- సతీష్ - డీఐ, ఎస్‌ఆర్‌నగర్ - 9490616232
- ఎస్‌ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ నెంబర్ - 27852386
- బోరబండ ఔట్‌పోస్ట్ నెంబర్ - 27852302

సెక్టార్ -1:
లక్మణ్ - ఎస్సై 9490616734 ఈ సెక్టార్ పరిధిలో మైత్రివనం, శ్రీనివాస్ నగర్ ఈస్ట్, ఎస్ఆర్ నగర్ ఎస్‌ఆర్‌టి, కుమ్మర్ బస్తీ, కనకదుర్గ టెంపుల్, గురుద్వార, సిక్వాడి, డీకే రోడ్, బేగంపేట ఫ్లై ఓవర్, బీజేఆర్ నగర్, ప్రకృతి చికిత్సాలయం, ప్రశాంత్ నగర్, శ్యామ్‌కరం రోడ్, లీలానగర్, రేణుకా నగర్, ఈడెన్ అపార్ట్‌మెంట్‌లు ఉన్నాయి.

సెక్టార్-2: నవీన్‌కుమార్ - ఎస్సై 9490616371. ఈ సెక్టార్ పరిధిలో బల్కంపేట, ఎస్‌ఆర్‌నగర్, బాపునగర్, ఈఎస్‌ఐ క్వాటర్స్, పెట్రోల్ బంక్, శ్రీరామ్ నగర్, లింగయ్య నగర్, ఆదిత్య నగర్, ఉదయ్‌నగర్, చాణుక్యనగర్, సీటైప్ కాలనీ, దాసారం బస్తీ, శామాల కుంట, మోడల్‌కాలనీ, సుందర్‌నగర్ కాలనీ, నెహ్రూ నగర్‌కాలనీలు

సెక్టార్-3: నరేష్‌కుమార్ - ఎస్సై 9490616088 ఈ సెక్టార్ పరిధిలో మధురా నగర్, వెంగళ్‌రావు నగర్, ఏజీ కాలనీ, కళ్యాణ్‌నగర్, ఎల్లారెడ్డిగూడ, యూసుఫ్‌గూడ, సుల్తాన్ నగర్, నటరాజ్ నగర్, జెక్‌కాలనీ, ఎర్రగడ్డ, వికాస్‌పూర్ కాలనీ, సిద్దార్థ నగర్, అమీర్‌పేట ఎక్స్ రోడ్ ఉన్నాయి.

సెక్టార్-4: సుధీర్‌కుమార్ - ఎస్సై 8333900183 దీని పరిధిలో ఎస్‌ఆర్‌నగర్ మెయిన్‌రోడ్ సిగ్నల్ నుండి కళ్యాణ్‌నగర్ చౌరస్తా, జీటీఎస్ కాలనీ, శ్రీరామ్ నగర్ చౌరస్తా, ఎర్రగడ్డ రైతుబజార్, గోకుల్ థియేటర్, సనత్‌నగర్ ఎక్స్‌రోడ్, మోతీనగర్ చౌరస్తాలు ఉన్నాయి.

సెక్టార్-5: నగేష్ - ఎస్సై 8333900182 ఈ సెక్టార్ పరిధిలో బోరబండ, శ్రీరామ్‌నగర్, మోతీనగర్, సారధిసోసైటీ, కళ్యాణ్ నగర్, వీఆర్ నగర్, ప్రభాత్ నగర్, స్వరాజ్ నగర్, బాబాసైలాని నగర్, రాజునగర్, ఇందిరానగర్, హెచ్‌ఎస్ నగర్, హెచ్‌ఆర్ ఫేజ్2, ఇందిరా ఫేజ్2, అంకమ్మ బస్తీ, అంజయ్య నగర్, కూసల బస్తీ, హెచ్‌ఆర్‌టీ నగర్, పెద్దమ్మ నగర్, శిల్పా నగర్, తులసీ నగర్, బంజార నగర్, సాయిబాబా నగర్, భరత్‌నగర్, మధురా నగర్, ఎన్‌ఆర్‌ఆర్‌పురంలోని సైట్1, సైట్2, సైట్3, సైట్4, సైట్5, అన్నా నగర్, బ్రాహ్మణ్‌వాడి,అంబేద్కర్ నగర్, సంతోష్‌నగర్ ఉన్నాయి.

PUBLIC NOTICE

The general public hereby informed that A.K. RAMESH S/O. LATE. ARCOT KANNABIRAN, Begumpet, Hyd, has approached for obtaining loan from the shriram City Union Finance Ltd., Balanagar, Hyd., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Entire first floor having its built-up area 5500 SFT, (including common areas) in the building known as "ARCAT HOUSE" together with undivided share of land admeasuring 149.4 Sq.yards (out of 747.0 Sq.yards) constructed on premises No.1-11-252/49, in survey No.56 to 58, situated at Motilal Nagar, Begumpet, Secunderabad and bounded as follows:-

NORTH: 25' Wide Road, **SOUTH:** Neighbours Land, **EAST:** House No.1-11-256/K1, **WEST:** 30' Wide Road.

Sd/- **R. VENKATESHWAR RAO**
ADVOCATE
Kukatpally, Hyderabad-500 072.
Cell : 8519985749

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS, CHITTOOR DISTRICT AT CHITTOOR
A.R.C.P.No. 39 of 2017

Deal Well Chit Fund Pvt. Ltd., Tirupati Rep. by its Branch Manager M.Sidda Reddy .. Disputant
Vs
B.Srinivasa Rao & others ...Opponents

NOTICE TO OPPONENT NO.1, 2 & 4

R1) Sri.B.Srinivasa Rao, S/o B.Aadaiah, R/o H.No.7-2-1796, Flat No.315, Shanthi Vihar Apartments, CZECH colony, Street No.2, Sanath Nagar, Hyderabad-500018.

R2)Smt.V.Adilakshmi,W/o B.SrinivasaRao, R/o H.No.7-2-1796, Flat No.315, Shanthi Vihar Apartments, CZECH colony, Street No.2, Sanath Nagar, Hyderabad-500 018.

R4) Sri.B.Ramesh, S/o B.Venkat Rao, R/o Plot No.75/B, Ground floor, M.I.G.H, Near Community Hall,S.R.Nagar,Hyderabad -500 038.

Whereas the above named disputant has instituted a claim for recovery of Rs.53,561/- against you, you are hereby summoned/notice to appear in this Tribunal in person on the 16th day of September 2017 at the office of District Registrar, Chittoor at 10.30 A.M. in the fore noon, to answer the claim, and you are directed to produce on that day all the documents upon which you intend to reply in support of your defense.

Take notice that in default your appearance on the before mentioned date, the claim will be heard and determined in your absence.

Date of hearing 16-09-2017

B.UDAYA KUMAR
ADVOCATE , Flat No.102 & 103, V.V.PLAZA, R & R COLONY, TIRUPATI

ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి

హరిబాబు : 9985411086
అశోక్ : 9985401223

ఆంధ్రజ్యోతి
18
సనత్‌నగర్ నియోజకవర్గం
హైదరాబాద్ బుధవారం 30 ఆగస్టు 2017

ప్రమాదంలో గాయపడిన వృద్ధురాలి మృతి

చిక్కడపల్లి: రోడ్డు దాటుతుండగా కారు ఢీకొట్టిన సంఘటనలో తీవ్ర గాయాలపాలైన వృద్ధురాలు మృతి చెందని సంఘటన చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బాగ్‌లింగంపల్లి ఈడబ్ల్యూఎస్ క్వార్టర్స్‌కు చెందిన సుక్కరుతవ్వ(65) సోమవారం ఉదయం చిక్కడపల్లి కల్లేపల్లి బ్రదర్స్ వద్ద రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని ఇండికా కారు ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలైన రుతవ్వను చికిత్స నిమిత్తంఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు సీఐ తెలిపారు.

మురుగును తొలగించరూ!

బీజేఆర్‌నగర్‌లో వారం రోజులుగా పొంగుతున్న డ్రైనేజీ నీరు - అమీర్‌పేట

హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని సతీమణి సువర్ణ, ఈవో అన్నపూర్ణ

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు

బీకేగూడ పార్క్‌వద్ద పూజలు నిర్వహిస్తున్న సత్యనారాయణ, శ్రీనివాస్, జనార్దన్.. దాసారం బస్తీలో పూజలు నిర్వహిస్తున్న శేఖర్, తదితరులు..
బుట్టి రాజశేఖర్ ఏర్పాటుచేసిన వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న సీఐ వహీదుద్దీన్, కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

సనత్‌నగర్: గణనాథులకు వాడవాడలా భక్తులు ఘనంగా నీరాజనాలు పలుకుతున్నారు. హనుమాన్ దేవాలయంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సతీమణి, ఈవో అన్నపూర్ణ వినాయకుడికి పూజలు నిర్వహించారు. దాసారం హరిజన బస్తీలో ఏర్పాటు చేసిన వినాయకుడికి అధ్యక్షుడు శేఖర్ పూజల్లో పాల్గొన్నారు. బీకేగూడలో బుట్టి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడిని అమీర్‌పేట సీఐ వహీదుద్దీన్, కార్పొరేటర్‌లు లక్ష్మీబాల్‌రెడ్డి, శేషుకుమారి పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదిత్య నగర్‌కమిటీ ఆధ్వర్యంలో బీకేగూడ కంజర్ల లక్ష్మీనారాయణపార్క్ ఎదురుగా ఏర్పాటుచేసిన భారీ వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వినాయకుడికి నిర్వాహకులు సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్, చందు, సాయిబాబా, పాల్గొని పూజలు నిర్వహించి అన్నదాన చేశారు. టీఆర్ఎస్ నాయకులు సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి దండే విఠల్, ఖలీల్‌బేగ్, కరుణాకర్ రెడ్డి, గుడిగె శ్రీనివాస్, గోపిలాల్ చౌహన్, ప్రవీణ్ రెడ్డి, బాల్‌రెడ్డి, సరఫ్ సంతోష్, సారంగపాణి, యాదగిరిచారి, తదితరులు పాల్గొన్నారు.

దోభీఘాట్‌లో అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

స్థానికులతో మాట్లాడుతున్న కవితారెడ్డి, టీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి

బంజారాహిల్స్: పంజాగుట్ట దోభీఘాట్‌లో అక్రమ నిర్మాణాన్ని కూల్చేందుకు వచ్చిన రెవెన్యూ అధికారులను స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దోభీఘాట్ వ్యవహారంపై కోర్టులో వివాదం ఉంది. తదుపరి తీర్పు ఇచ్చేంత వరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని కోర్టు స్టే విధించింది. ఈ క్రమంలో బస్తీలో ఉండే ఓ మహిళ తన యాభై గజాల పట్టా స్థలంలో ఉన్న నిర్మాణం వర్షానికి కూలడానికి సిద్ధంగా ఉండడంతో దాన్ని కూల్చివేసి కొత్త నిర్మాణం చేపట్టింది. స్టే ఉండగా నిర్మాణం జరుగుతున్నట్టు ఖైరతాబాద్ రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో ఆర్ఐ తన సిబ్బందితో కలిసి నిర్మాణం కూల్చేందుకు వచ్చారు. స్థానికులు అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న వెంకటేశ్వరనగర్‌కాలనీ కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, టీఆర్ఎస్ ఖైరతాబాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి తహసీల్దార్‌తో మాట్లాడారు. భవిష్యత్తులో బస్తీలో ఎలాంటి నిర్మాణాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో అధికారులు కూల్చివేతలు చేయకుండా వెనుదిరిగారు. బంజారాహిల్స్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఝాన్సీకి మంత్రి పరామర్శ

ఝాన్సీ రాణిని పరామర్శిస్తున్న మంత్రి

సనత్‌నగర్: నీలిమా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు ఝాన్సీ రాణిని మంత్రి తలసాని మంగళవారం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఝాన్సీ రాణి గత మూడు రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిందని, ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. పరామర్శించిన వారిలో కార్పొరేటర్‌లు కొలను లక్ష్మీబాల్‌రెడ్డి, నామన శేషుకుమారి, టీఆర్ఎస్ నాయకులు ఖలీల్ బేగ్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థిని కిడ్నాప్..

మౌనిక

మియాపూర్: పాఠశాలకని వెళ్లిన విద్యార్థిని స్కూల్‌కివెళ్లలేదు, ఇంటికి తిరిగి రాలేదు. దీనిపై తల్లిదండ్రులు తమ కూతురును గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ కాలనీలోని శ్రీనిలయం అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న సురేష్ బాబు కూతురు మౌనిక(14) మదీనగూడలోని సెయింట్ యాన్స్ పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఈనెల 28న పాఠశాలకని వెళ్లి తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల వెతికినా అచూకీ లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై లింగ్యా కిడ్నాప్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులు పరిశోధన వైపు మక్కువ చూపాలి: ప్రొ. రాఘవేందర్

రాంనగర్: విద్యార్థులు పరిశోధన వైపు మక్కువ చూపాలని సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ రాఘవేందర్‌రావు సూచించారు. మంగళవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని అరోరా డిగ్రీ కళాశాలలో ఇంటర్ డీసీప్లీనరీ నీడ్స్ ఫర్ రియల్ వరల్డ్ ప్రాబ్లమ్స్ అనే అంశంపై సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన రాఘవేందర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు దేశభవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పరిశోధన చేయాలని సూచించారు. విద్యార్థులు తమ రంగంలో ప్రత్యేక దృష్టిసారించి మంచి ఫలితాలు తీసుకురావాలని సూచించారు. ప్రొఫెసర్ శ్రీనాథన్ కన్నన్ మాట్లాడుతూ విద్యార్థులు దురాలవాట్లకు బానిసలు కాకుండా భవిష్యత్‌కు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు.

'విజయా డెయిరీ మిల్క్ వెండర్స్‌ను కొనసాగించాలి'

మంత్రి తలసానికి వినతిపత్రం అందజేస్తున్న మిల్క్‌వెండర్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

పంజాగుట్ట: జంట నగరాల్లో విజయా డెయిరీ మిల్క్ వెండర్స్‌ను కొనసాగించాలని ట్విన్ సిటీస్ మిల్క్‌వెండర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ అధ్యక్షులు వి.హనుమంతరెడ్డి మంగళవారం మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు డెయిరీ యాజమాన్యాలతో పోలిస్తే విజయా డెయిరీ మిల్క్ తక్కువ కమిషన్ ఇస్తున్నా కూడా ప్రజలకు తెల్లవారు జామునే పాలను సరఫరా చేస్తున్నామన్నారు. జంట నగరాల్లో సుమారు 4వేల మంది మిల్క్ వెండర్స్ కొన్ని సంవత్సరాలుగా పాలను సరఫరా చేస్తున్నారన్నారు. యాజమాన్యం వెండర్స్ లేకుండానే డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా పాలను సరఫరా చేయడానికి నిర్ణయం తీసుకున్నారని, దీనివల్ల వెండర్స్‌తో పాటు డెయిరీ కూడా ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి మిల్క్ వెండర్స్‌ను ఆదుకోవాలని ఆయన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ సలహాదారులు శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు సుధాకర్, శామ్యూల్ పాల్గొన్నారు.

లోకల్ గైడ్

localguide

ఉజ్జయిని మహంకాళి ఆలయంలో పూజలు

ప్రతినిత్యం (సోమ, బుధ, గురు, శని వారాల్లో)

ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం,6 గంటల నుంచి 11.30 వరకు అర్చనలు, మధ్యాహ్నం 12 గంటల వరకు షోడషోపచార పూజ, హారతి, మహానివేదన, ద్వారబంధనం.
సాయంత్రం 4 నుంచి 5.30 గవ. వరకు అర్చనలు. సా. 5.30 నుంచి 6.30వరకు సంధ్యాహారతులు. సా. 6.30 నుండి రాత్రి 8.30 నిమిషాల వరకు అర్చనలు.
రాత్రి 8గం. అమ్మవారి పవళింపు సేవ (అద్దాల మండపంలో)

శుక్రవారం

ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు నిజ అభిషేకం.
ఉదయం 6 గంటల నుంచి మ. 12.30 వరకు అర్చనలు.

మధ్యాహ్నం

12.30 నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వారబంధనం.
సాయంత్రం 5.30 నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 వరకు అర్చనలు.

రాత్రి

8 గంటలకు అమ్మవారి పవళింపు సేవ(అద్దాల మండపంలో)
రాత్రి 9.30 నుంచి రాత్రి 10 గంటలవరకు షోడషోపచార పూజ, హారతి,మంత్రపుష్పం,అవదారాయలు,పవళింపుసేవ,ద్వారబంధనం.

మంగళ వారం, ఆదివారం

ఉదయం 5 గంటల నుంచి 6 గంటల వరకు అభిషేకం.
ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు అర్చనలు.
మ.1నుంచి 1.30 వరకు షోడషోపచార పూజ, ద్వార బంధనం.
సాయంత్రం 4 గంటల నుంచి 5.30 నిమిషాల వరకు అర్చనలు.
సాయత్రం 5.30 నిమిషాల నుంచి 6.30 వరకు సంధ్యాహారతులు.
సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8.30వరకు అర్చనలు
రాత్రి 8 గంటలకుఅమ్మవారి పవళింపుసేవ (అద్దాల మండపంలో)
రాత్రి 8 నుంచి 9 గంటల వరకు షోడషోపచారపూజలు, హారతి, మంత్రపుష్పం అవదారాయాలు, పవళింపు సేవ, ద్వారభందనం.

బొల్లారం రైతుబజారులో కూరగాయల ధరలు

తిరుమలగిరి: కిలో ఒక్కింటికి రూపాయల్లో.. టమాట-50, వంకాయలు- 31, బెండ కాయలు-25, క్యారట్-44, దోసకాయలు-13, చిక్కుడుకాయలు-50, పొట్లకాయ-19, సొర కాయ-15, మునగ-38, గోకరకాయలు-23, బీన్స్-38, బీట్‌రూట్-23, దొండకాయలు-28, ఆలుగడ్డ-15, కాకరకాయలు-25, చామగడ్డ-33, బీరకాయలు-25, కీర-19, క్యాప్సికం-31, పచ్చి మిర్చి-23, క్యాబేజి-16, క్యాలిఫ్లవర్-15, ఉల్లిగడ్డ-26.

హలో.. ఆంధ్రజ్యోతి (Hello Andhra Jyothi)

మీ ప్రాంతంలోని సమస్యలను ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలపొచ్చు

సికింద్రాబాద్ 99854 11024, బోయిన్ పల్లి 8179335234
మారేడ్‌పల్లి 90145 32199, చిలకలగూడ9849821758
బౌద్ధనగర్ 90000 44454, అడ్డగుట్ట 99854 13813
తిరుమలగిరి 89784 41431

'సమస్యల పరిష్కారానికి కృషి'

అధికారులతో కార్పొరేటర్ భార్గవి

చిలకలగూడ: డివిజన్ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మెట్టుగూడ కార్పొరేటర్ పీఎ న్.భార్గవి అన్నారు. మంగళవారం డివిజనల్ ఇంజినీర్ ఇంద్రబాయ్‌తో కలిసి విస్తృతంగా పర్యటించారు. చెత్త కుప్పలు, పొంగి పొర్లుతున్న నాలాలు అపరిశుభ్రంగా మారిన బావులను పరిశీలించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ చెత్త కుప్పలు తొలగించడానికి చర్యలు చేప ట్టాలని, నాలాల సమస్య పరిష్కరించాలని, బావులు పరిశుభ్రం చేయిం చాలని కోరారు. డివిజనల్ ఇంజినీర్ సమస్యలు త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈమె వెంట తెరాస డివిజన్ అధ్యక్షుడు ఎ.కృష్ణ, సనీల్, ప్రకాష్, సాయి, నర్సింగ్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు

బ్రాహ్మణబస్తీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న దృశ్యం

బౌద్ధనగర్: సీతాఫల్‌మండి డివిజన్ బ్రాహ్మణబస్తీ ప్రభుత్వ పాఠ శాలలో మంగళవారం విద్యార్థులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని నిర్వ హించారు. పాఠశాలలో ఎనభైమంది విద్యార్థులకు తట్టు, రుబెల్లా టీకా లను చిలకలగూడ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు వేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సునీతా, సుమతి పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

సందీప్‌రాజును అరెస్ట్ చేసిన పోలీసులు

బౌద్ధనగర్: ప్రజా స మస్యలను పరిష్కరించ టంలో టీఆర్ఎస్ ప్రభు త్వం విఫలమైందని గ్రేట ర్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సందీప్‌రాజు అన్నారు. మంగవారం స్థానిక కార్యకర్తలతో వారా సిగూడలో ర్యాలీని నిర్వ హించి అనంతరం జీహె చ్‌ఎంసీ వద్ద జరిగే ధర్నా కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ గ్రేటర్‌లోని పలు ప్రాంతాల్లో మురికినీరు నిత్యం రోడ్లపై పారుతోందని, రోడ్లు అస్త వ్యస్తంగా తయారయ్యాయని, మంచినీటి సవ్యంగా సరఫరా కావడం లేదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం విస్మరిస్తోందన్నారు. జీహెచ్ ఎంసీ ప్రధానకార్యాలయం వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహ్మా, అభిషేక్, రవిశంకర్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పూజలందుకొంటున్న గణనాథుడు

వాడవాడల మండపాల్లో కొలువుదీరిన గణనాథుడు పూజలు అందుకొంటు న్నాడు. లష్కర్‌లో భక్తులు గణపయ్యకు పూజలు చేసేందుకు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా మండపాలకు వెళ్తున్నారు. ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయ కులు, భక్తజన మండళ్లు, యువజన సంఘాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన వినాయక మండ పాల్లో ఆధ్యాత్మిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

-జోన్ బృందం

సికింద్రాబాద్ స్టేషన్ రోడ్డులోని శ్రీగణపతి దేవస్థానంలో పూజలందుకుంటున్న వినాయకుడు

మెట్టుగూడ డివిజన్ కిందిబస్తీలో ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని మంత్రి పద్మారావు, కార్పొరేటర్ పీఎన్.భార్గవి దర్శించుకున్నారు

బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ వద్ద రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచే సిన విఘ్నేశ్వరుడిని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్, జంపన ప్రతాప్, శ్రీనివాస్, రాము, వేణు దర్శించుకున్నారు

టీఆర్‌టీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీఆర్‌టీ కాలనీలో ఏర్పాటు చేసిన మహరాజ్ వినాయకుడికి పూజలు చేసిన సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ తదితరులు

శ్రీనివాస్‌నగర్ సవరాలబస్తీలో జైభజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేసిన వార్డుసభ్యుడు సోమన్, నిర్వాహకులు భువనరావు, వెంకట్, కొండ, సాయి

మధురానగర్‌కాలనీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పూజలు చేస్తున్న కాలనీ అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, మహిళలు

తుకారాంగేట్‌లోని టీఆర్ఎస్ వార్డు కమిటీ సభ్యుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేసిన అడ్డగుట్ట కార్పొరేటర్ విజయ కుమారి

రసూల్‌పురలో గణేశుడికి పూజలు చేసిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సాదా కేశవరెడ్డి

పోలీసుల అదుపులో భర్త

అడ్డగుట్ట: చిన్నపాటి గొడవ కారణంగా భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించిన భర్త కనకరాజు పోలీసులు అదుపులో ఉన్నాడు. గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భార్య అంజలి పరిస్థితి విషమంగానే ఉందని పోలీసులు తెలిపారు. బాధితురాలి నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేసిన న్యాయమూర్తి వివరణ ప్రకారం భర్త కనకరాజు రెండు రోజుల్లో అరెస్టు చేసి రిమాండుకు తరలిస్తామని, ముందుగా అంజలి ఆరోగ్య పరిస్థితి మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ సామ్యానాయక్ తెలిపారు.

పొట్టేళ్ల విక్రయాలకు ఏర్పాట్లు

- బక్రీద్‌కు చిలకలగూడ మార్కెట్‌లో గొర్రెల విక్రయశాల
- పనులు చేపట్టిన జీహెచ్ఎంసీ
- పారిశుధ్య నిర్వహణ-శాంతిభద్రతల ప్రాధాన్యం

సికింద్రాబాద్: పారిశుధ్య నిర్వహణ, శాంతి భద్రతలకు పూర్తి ప్రాధాన్యమిస్తూ బక్రీద్‌కు చిలకలగూడ మార్కెట్ స్థలంలో గొర్రె పొట్టేళ్ల విక్రయశాలను ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ యంత్రాంగం నిర్ణయించింది. దీనికి సంబంధించిన పనులు చురుగ్గా సాగుతున్నాయి.

బక్రీద్ పండుగను పురస్కరించుకుని ప్రతి ఏడాది సికింద్రాబాద్ రహదారులపై గొర్రె పొట్టేళ్ల విక్రయాలు జరుగుతుంటాయి. ముఖ్యంగా.. చిలకలగూడ, వారాసిగూడ, సీతాఫల్‌మండి, పార్శీగుట్ట, లాలాగూడ తదితర ప్రాంతాలలోని రహదారులపై గొర్రె పొట్టేళ్లను విక్రయిస్తుంటారు. సికింద్రాబాద్‌లోని వివిధ ప్రాంతాలతోపాటు ముషీరాబాద్, రాంనగర్, మల్కాజిగిరి, మౌలాలి తదితర ఏరియాల కస్టమర్లు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, పొట్టేళ్లను కొనుగోలు చేస్తుంటారు. ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లపై పొటేళ్ల విక్రయాలు జరుగుతుండడంతో పారిశుధ్య సమస్య తదితర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనితోపాటు వినాయక చవితి ఉత్సవాలు కూడా ఇదే సీజన్‌లో జరుగుతుండడం, గణేశ్ విగ్రహాల నిమజ్జ ఊరేగింపు జరుగుతుండడంతో శాంతిభద్రతల నిర్వహణ కూడా తలనొప్పిగా మారుతోంది. వీటన్నింటికీ విరుగుడుగా జీహెచ్ఎంసీ, పోలీసు విభాగాలు సరికొత్త పరిష్కారాన్ని గతేడాది కనిపెట్టారు. వేర్వేరు ప్రాంతాల్లో గొర్రె పొట్టేళ్ల విక్రయాలు జరగకుండా, ఒకే చోట విక్రయాలు జరిగేలా చూడాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా శ్రీనివాస్‌నగర్ ప్లేగ్రౌండ్‌లో గతేడాది పొట్టేళ్ల విక్రయశాలను ఏర్పాటు చేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లో విక్రయాలు జరిపే వారు ఒకే చోటకు చేరారు. ఒకే చోట విక్రయాలు జరుగుతుండడంతో కొనుగోలుదారులకు కూడా సౌలభ్యంగా మారింది. పోలీసులకు కూడా ఉపశమనం కలిగింది. గతేడాది మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఒకే చోట విక్రయశాలలను ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. ఈసారి చిలకలగూడ మార్కెట్ స్థలాన్ని ఎంపిక చేశారు. సెప్టెంబర్ 2న బక్రీద్ ఉండడంతో ఇప్పటి నుంచే చిలకలగూడ మార్కెట్ ఏరియాలో ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం ఏరియాను చదును చేయడం, రెండు వైపులా గేట్లు ఏర్పాటు చేయడం తదితర పనులు చేపడుతున్నారు. 30మందికిపైగా వ్యాపారులు వరంగల్, మెదక్, ఆదిలాబాద్, ఖమ్మం తదితర ప్రాంతాలతోపాటు పొరుగు రాష్ట్రాలు, మహారాష్ట్ర, కర్నాటకల నుంచి కూడా గొర్రె పొట్టేళ్ల తీసుకువచ్చి, ఇక్కడ విక్రయించనున్నారు.

చిలకలగూడ మునిసిపల్ కాంప్లెక్స్ స్థలం

ఒకేచోట విక్రయాలు

చిలకలగూడ మార్కెట్ ఏరియాలో గొర్రె పొట్టేళ్ల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం. తాత్కాలిక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నాం. వర్తకులు, కొనుగోలుదారులకు సౌలభ్యంగా ఉండేలా చర్యలు చేపడు తున్నాం. రోడ్లపై విక్రయాలు చేపట్టడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని, ఒకే చోట విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం. మంత్రి టి.పద్మారావు, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శంకరయ్య ఆదేశాల మేరకు పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఒకటి, రెండు రోజుల్లో పనులు పూర్తవుతాయి.

- కె.రవికుమార్, జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ సర్కిల్ ఉపకమిషనర్

సంజీవపురంలో ప్యాచ్‌వర్క్ పనులు

పనులు చేయిస్తున్న కార్పొరేటర్ ధనంజనగౌడ్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బౌద్ధనగర్: రోడ్డు తవ్వారు.. పనులు మధ్యలో ఆపివేశారు. అనే శీర్షికన మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి బౌద్ధనగర్ కార్పొరేటర్ బి.ధనంజనగౌడ్, అధికారులు స్పం దించారు. మంగళవా రం కార్పొరేటర్ సంజీవ్‌పురంలో సీసీ రోడ్డు ప్యాచ్‌వర్క్ పనులను చేయిం చారు. దీంతో స్థానికులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

సంజీవ్‌పురంలో ఎల్ఈడీ వెలుగులు

బౌద్ధనగర్: బౌద్ధనగర్ డివిజన్ సంజీవపురంలో మంగళవారం కార్పొరేటర్ బి.ధనంజనగౌడ్ ఎల్ఈడీ లైట్లును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో వెయ్యి లైట్ల వరకు ఏర్పాటు చేస్తున్నామని, ప్రసుత్తం నాలుగువందల లైట్లు ఏర్పాటు చేశామన్నారు. ఇక నుంచి వీధి దీపాల సమస్య ఉండదని కొత్త ఎల్ఈడీ లైట్లలతో ఆయా ప్రాంతాలకు కొత్తవెలుగు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కో-కన్వీనర్ బి.దయానంద్‌గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యుడు కందినారాయణ, డివిజన్ అధ్యక్షుడు అశోక్‌ముదిరాజ్, కోశాధికారి గంగాపురం ఆంజనేయులుగౌడ్, వార్డుసభ్యులు పాల్‌రాజ్, మందజగన్, అనిల్, సుమలత, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

కార్తీక్ ఎన్‌క్లేవ్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న బోర్డు సిబ్బంది

బోయిన్‌పల్లి: బోయిన్‌పల్లి కంటోన్మెంట్ 6వ వార్డు పరిధిలో నిబంధనలను అతిక్రమించిన అక్రమ నిర్మాణాలను బోర్డు సిబ్బంది కూల్చివేశారు. 6వ వార్డు పరిదిలోని కార్తీక్ ఎన్‌క్లేవ్‌లో ఓ వ్యక్తి బోర్డు నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా నిర్మిస్తున్న భవనాన్ని మంగళవారం బోర్డు ఇంజినీర్ రాములు పర్యవేక్షణలో బోర్డు డిమాలిషన్ సిబ్బంది కూల్చివేశారు. ఈ సందర్భంగా ఇంజినీర్ రాములు మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షిమని హెచ్చరించారు.

సమస్యలు ఉంటే చెప్పండి: కార్పొరేటర్

అడ్డగుట్ట ఏ సెక్షన్‌లో పర్యటించిన కార్పొరేటర్ విజయ కుమారి

అడ్డగుట్ట: సమస్యలు ఉంటే వెంనటే తన దృష్టికి తీసుకరావాలని అడ్డగుట్ట కార్పొరేటర్ విజయ కుమారి సూచించారు. మంగళవారం అడ్డగుట్ట ఏ సెక్షన్‌లో బస్తీలో పర్యటించారు. ఏ సెక్షన్‌లోని సమస్యలపై తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేస్తున్నామని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. డివిజన్‌లో మంచినీటి సమస్యపై జలమండలి అధికారులతో మాట్లాడి నీటి ప్రెషర్‌ను పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు హంజరాజు, అడ్డగుట్ట వార్డు కమిటీ సభ్యురాలు ఆస్మా, సామ్‌సన్, బాబు, సురేష్, సాయి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి: నళినీకిరణ్

డ్రైనేజీపనులను ప్రారంభిస్తున్న నాల్గవవార్డు సభ్యురాలు నళినీకిరణ్

మారేడుపల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికి కృతనిశ్చయంతో పనిచేస్తున్నామని కంటోన్మెంట్ నాల్గవవార్డు సభ్యురాలు నళినీకిరణ్ తెలిపారు. వార్డుపరిధిలోని రాందాస్‌గార్డెన్‌లో ఆరులక్షల రూపాయలతో నిర్మించనున్న పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. కాలనీలు, బస్తీల అవసరాలను గుర్తించి వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో బోర్డుమాజీ సభ్యుడు వెంకట్రావు, కాలనీసభ్యులు పాల్గొన్నారు.

దండు మారెమ్మ ఆలయంలో వైద్య శిబిరం

సికింద్రాబాద్: బాలంరాయి దండుమారెమ్మ ఆలయంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.బి.మాధవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని కంటోన్మెంట్ 3వ వార్డు సభ్యురాలు అనిత ప్రారంభించారు. వైద్యులు ఆర్.అనితాలక్ష్మి, బీఎన్.అజయ్‌కుమార్ వైద్యపరీక్షలు నిర్వహించారు. సామాజికవేత్త నరసింహాచారి, పద్మావతి పాల్గొన్నారు.

ఆటోను ఢీ కొన్న కారు.. డ్రైవర్‌కు గాయాలు

మారేడుపల్లి: రోడ్డుపక్కన నిలిపిన ఆటోను కారు ఢీ కొంది. ఈ ఘటనలో డ్రైవర్‌కు గాయాలయ్యాయి. డీఐ అప్పలనాయుడు తెలిపిన వివరాల ప్రకారం బన్సీలాల్‌పేటకు చెందిన సయ్యద్ హాబీబ్(42) ఆటోడ్రైవర్. మంగళవారం ఉదయం 8:30కు మారేడుపల్లి నెహ్రూనగర్ ఎంసీహెచ్ పార్కు సమీప మలుపులో రోడ్డుపక్కన ఆటోను నిలిపాడు. అదే మార్గం నుంచి వేగంగా వచ్చిన కారు ఆటోను ఢీ కొట్టింది. అనంతరం కారు ఫుట్‌పాత్‌కు ఢీకొట్టి ఆగిపోయింది. గాయాలపాలైన ఆటోడ్రైవర్‌ను 108లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. కారు నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మారేడుపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. స్కూల్ సమయం కావడంతో విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఘటన చూసి భయానికి గురయ్యారు.

● చెక్కుల అందజేత

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న, మార్కెట్ వైస్‌చైర్మన్ టీఎన్ శ్రీను (మారేడుపల్లి)

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
అంజయ్య : 99859 21364
డి.వి.అశోక్ : 99859 21365

సికింద్రాబాద్
నియోజకవర్గం

భౌరంపేట్‌లో విద్యార్థి అదృశ్యం

దుండిగల్: భౌరంపేట్ గ్రామంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి అదృశ్యమయ్యాడు. ఇందిరమ్మ కాలనీ 28/23 బ్లాకులో నివాసం ఉంటున్న షేక్ బాబావలీ అలియాస్ చిన్నా(17) గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఈ నెల 5వ తేదీ ఉదయం 8.30గంటలకు స్కూల్‌కు వెళ్తున్నాని చెప్పిన బాబావలి ఆరోజు నుంచి తిరిగి ఇంటికి రాలేదు. ఆ తర్వాత తల్లిదండ్రులు ఎక్కడ వెతికినా అచూకి లభించలేదు. దీంతో మంగళవారం తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

లోకల్ గైడ్
localguide

సికింద్రాబాద్ సంగీత్ చౌరస్తా వద్ద ఎయిర్‌పోర్ట్‌కెళ్లే బస్సుల వేళలు

సికింద్రాబాద్ సంగీత్ చౌరస్తా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు అరగంటకో ఆర్టీసీ బస్సు నడుస్తోంది.
బస్సులకు సంబంధించి మరిన్ని వివరాల కోసం సెల్ నెంబరు 7382925971ను సంప్రదించవచ్చు.

సికింద్రాబాద్ సంగీత్ నుంచి శంషాబాద్‌కు..

సికింద్రాబాద్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు వెళ్లే బస్సులు తార్నాక, ఉప్పల్ చౌరస్తా, ఎల్బీనగర్, పహాడిషరీఫ్ మీదుగా వెళతాయి.

రూట్ "ఏ" బస్సులు

ఉదయం: 04:00. 05:00, 06:00, 07:00, 8:00, 9:00, 10:30, 12:30, 13:30, 15:00, 16:00, 17:00, 17:45, 18:00, 19:00, 19:45, 20:30, 21:30, 21:45, 22:30, 23:30.

బస్సు చార్జీల వివరాలు

సికింద్రాబాద్ నుంచి శంషాబాద్‌కు 250-00, (ఒక్కరికి)
తార్నాక నుంచి శంషాబాద్‌కు 250-00 (ఒక్కరికి)
ఉప్పల్ నుంచి శంషాబాద్‌కు 200-00 (ఒక్కరికి)
ఎల్బీనగర్ నుంచి శంషాబాద్‌కు 200-00 (ఒక్కరికి)

సికింద్రాబాద్ నుంచి మెహిదీపట్నం మీదుగా శంషాబాద్‌కు వెళ్లే బస్సుల వేళలు...

రూట్ "ఏ2 "

03:30, 4:30, 5:30, 6:30, 7:30, 08:30, 9:30, 11:30, 13:00, 14:00, 15:30, 16:30, 17:30, 18:30, 19:30, 20:00, 21:00, 22:00, 23:00 ఇలా ఉన్నాయి.

బస్సు చార్జీలు...

సికింద్రాబాద్ నుంచి ఒక్కొక్కరికి 250-00
ఏసీ గార్డు నుంచి ఒక్కొక్కరికి 200-00
సచివాలయం నుంచి ఒక్కొక్కరికి 200-00
ఎన్ఎండీసీ నుంచి ఒక్కొక్కరికి 200-00

ప్రమాదకరంగా కల్వర్టు

- చెత్తాచెదారం వేస్తున్న స్థానికులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

బోయిన్‌పల్లి: బాలానగర్ నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్లే రహదారిలో బోయిన్‌పల్లి మూలమలుపులో ఉన్న కల్వర్ట్ ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. కంటోన్మెంట్ 1వ వార్డు పరిధిలోని బోయిన్‌పల్లి చెక్‌పోస్టు సమీపంలో అభివృద్ధి పనుల్లో భాగంగా కల్వర్టును నిర్మించారు. కానీ కల్వర్ట్‌కు ముందూ వెనక అడ్డు గోడలు నిర్మించకుండా వదిలేశారు. ఈ కల్వర్ట్‌ను ఆనుకుని పెన్షన్‌లైన్ అనే కాలనీ ఉంది. ఆయా కాలనీల ప్రజలు చెత్తాచెదారాన్ని కల్వర్ట్‌కు రోడ్డుకు మధ్యలో ఉన్న కాలువలో వేస్తున్నారు. దీంతో ఇక్కడ కల్వర్ట్ పూర్తిగా కనబడకుండా పోయింది. ఈ నేపథ్యంలో బాలానగర్ నుంచి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న వాహనదారులకు ఇక్కడ ఉన్న కల్వర్ట్ దానికి ఆనుకుని ఉన్న కాలువ కనిపించకపోవడంతో కాలువలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి కల్వర్ట్‌కు ఇరువైపులా అడ్డుగోడ నిర్మించి సమీపంలోని స్థానికులు చెత్త వేయకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

బాలానగర్- సికింద్రాబాద్ వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న బోయిన్‌పల్లి కల్వర్ట్

బాల నేరస్థుడి అరెస్ట్..13 తులాల బంగారం స్వాధీనం

బౌద్ధనగర్: చెడుసావాసాలు పట్టి, విలాసాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్న ఓ బాల నేరస్థుడితో పాటు దొంగ బంగారం కొంటున్న మరోవ్యక్తిని మంగళవారం చిలకలగూడ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 13తులాల బంగారు నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా జగన్నాథపురానికి చెందిన ఓ బాలుడు (17) తిమ్మాపురం ప్రభుత్వ రైల్వే స్కూల్‌లో ఐదో తరగతి వరకు హాస్టల్‌లో ఉంటూ చదువుకున్నాడు. బాలుడు తల్లితండ్రులు నగరానికి వలస వచ్చి వారాసిగూడలో ఉంటున్నారు. తర్వాత బాలుడు నామాలగుండులోని ఓ ప్రైవేట్‌స్కూల్‌లో ఏడో తరగతి వరకు చదివి మానేశాడు. బాలుడు స్థానిక బాలురలతో తిరుగుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడ్డాడు. అయితే ఈనెల 11వ తేదీన మధురానగర్‌కాలనీలో నివశించే మిర్యాల లోకేష్‌కుమార్ తన ఇంట్లో దొంగలు నగలు దోచుకెళ్లారని చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసును నమోదు చేసుకున్న పోలీసులు సోమవారం వారాసిగూడలో అనుమానస్పదంగా తిరుగుతున్న బాలుడిని అదుపులోని తీసుకుని విచారించగా చేసిన దొంగతనాన్ని ఒప్పుకున్నాడు. దొంగిలించిన బంగారాన్ని కాకినాడ రామయ్యపేటలో ఉండే ఆటోడ్రైవర్ అయిన తన బావ టేకుమూడి శ్రీనివాస్‌రావు(42)కు అమ్మానని చెప్పాడు. బాలుడిని పోలీసులు జువైనల్ హోమ్‌కు తరలించగా.. బంగారం కొన్న శ్రీనివాస్‌రావును అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. ఈ సంవత్సరం ఏప్రియల్‌లో గాంధీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో బాలుడు జువైనల్ హోమ్‌కు వెళ్లాడు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హరీష్‌కౌశిక్ ఆధ్వర్యంలో డీఐ కావేటి శ్రీనివాసులు, డీఎస్ఐ వెంకట్రాది కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● బహుమతి ప్రదానం

సికింద్రాబాద్ జింఖానా మైదానంలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలల పిల్లలకు హాకీ, కబడ్డీ, వాలీబాల్ క్రీడల్లో పోటీలు నిర్వహించారు. విజేతలకు కంటోన్మెంట్ 3వ వార్డు సభ్యురాలు బి.అనిత, జాతీయ ప్రో కబడ్డీ క్రీడాకారుడు సతీష్, జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎన్.సుధాకర్‌రావు బహుమతి ప్రదానం చేశారు.
- సికింద్రాబాద్

నాలా విస్తరణ పనుల పరిశీలన

నాలా విస్తరణ పనుల పర్యవేక్షణలో పాల్గొన్న అధికారులు, కార్పొరేటర్

లాలాపేట్: తార్నాక డివిజన్ లాలాపేట్‌లో జరుగుతున్న నాలా విస్తరణ పనులపై ప్రజలు అపోహలు పెట్టుకోవద్దని, ప్రజలకు అనుకూలంగానే నిర్మాణ పనులు చేపడుతున్నామని జీహెచ్ఎంసీ ఈఈ ఇందిరా, కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి తెలిపారు. మంగళవారం నాలా విస్తరణ పనులను పర్యవేక్షించారు. నాలా విస్తరణ పనుల కారణంగా ఇందిరానగర్, లక్ష్మీనగర్‌కు వెళ్లే దారులు పూర్తిగా మూసుకుపోయె ఆవకాశం ఉందని, నిర్మాణం పూర్తయితే తమకు భవిష్యత్‌లో లాలాపేట మెయిన్ రోడ్డుకు చేరుకోవాడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే ఆవకాశం ఉందని అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్ ఏలాంటి ఇబ్బందులు రాకుండా నిర్మాణం చేపడుతున్నామని అధికారులు వివరించారు. ఈ పరిశీలనలో డీఈ ప్రసాద్, ఏఈ శశిదర్, మాజీ కార్పొరేటర్ వరప్రసాద్, టీఆర్ఎస్ నాయకులు హరి, వేణుగోపాల్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, తదితరులు ఉన్నారు.

'పురాతన గడీ గోడలను పరిరక్షించాలి'

కూల్చివేతకు గురైన గడీ గోడను చూపిస్తున్న నాయకులు

లాలాపేట్: లాలాపేట్‌లోని పురాతన గడీ గోడలను పరిరక్షించాలని సీపీఐ సికింద్రాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నం వీరేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లాలాపేటలో ప్రభుత్వ స్థలాల్లో ఉన్న గడీ గోడలను కొంత మంది కూల్చివేసి ఆక్రమించుకుంటున్నారని, వెంటనే వారిపై పురావస్తు శాఖ, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ మేరకు ఆయన సీపీఐ నాయకులతో కలిసి మంగళవారం లాలాపేటలోని తోట ప్రాంతంలో ఉన్న ఓ ఆపార్ట్‌మెంట్ వ్యక్తి గడీ గోడను పూర్తిగా కూల్చివేసి ప్రహరి నిర్మించేందుకు యత్నించగా సీపీఐ నాయకులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూముల్లో ఉన్న గడీ గోడలకు రక్షణ కల్పించాలని డిమండ్ చేశారు. ఈ పరిశీలనలో పార్టీ తార్నాక డివిజన్ కార్యదర్శి క్రిష్ణమూర్తి, రాజు తదితరులు ఉన్నారు.

లక్ష్మీనగర్‌లో...

లక్ష్మీనగర్‌లో మరో అపార్ట్‌మెంట్ వ్యక్తి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ప్రహరీ నిర్మించి అపార్ట్ మెంట్‌కు కావల్సిన దారిని నిర్మించుకున్నాడని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక మహిళలు ప్రహరీ గేటు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.భవిష్యత్‌లో తమ కాలనీ వారికి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని వెంటనే ఈ దారిలో గేటును మూసివేయాలని డిమండ్ చేశారు.

● గణపతికి పూజలు

లాలాపేటలో భజనసమాజ్ వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు చేసిన తార్నాక కార్పొరేటర్ ఆలకుంట సరస్వతి (లాలాపేట్)

లాలాపేటలో పోచమ్మ తల్లి ఫ్రెండ్స్ అసోసియెషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి టీఆర్ఎస్ సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు మల్లన్న, కిషోర్ యాదవ్, సాయి యాదవ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'భూ కుంభకోణంలో నిందితులపై చర్యలు తీసుకోవాలి'

బేగంపేట: టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కూన వెంకటేశ్‌గౌడ్ అన్నారు. టీటీడీపీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు సనత్‌నగర్ నియోజకవర్గరం నుంచి వెంకటేశ్‌గౌడ్ నాయకత్వంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ప్రభుత్వం ప్రజలను మాటలతో మోసం చేస్తోందని ఆయన అన్నారు. నాయకులు రాంకుమార్, ప్రకాశ్‌గౌడ్, రవికుమార్, రవియాదవ్, నర్సింగ్, కనకయ్య పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, సంబంధిత చిత్రాలు, సమాచారాన్ని వాట్సప్ ద్వారా పంపాలన్నా ఆంధ్రజ్యోతి ప్రతినిధిని ఈ కింది సెల్ నెంబర్లలో సంప్రదించండి

మియాపూర్: 9885619096
మాదాపూర్: 9703663744
రాయదుర్గం: 9246394121
శేరిలింగంపల్లి: 9989299155
చందానగర్: 8498809082
భెల్‌కాలనీ: 9348999990
ఐడీఏబొల్లారం: 9550604756
హైదర్‌నగర్: 9985400078
గచ్చిబౌలి: 9949848421,
వివేకానందనగర్: 9390881116

వర్షం పడితే పరిశ్రమలకు పండగే

వరదలో కాలుష్య జలాలు వదులుతున్న కంపెనీలు.. 100 చెరువులు కలుషితం

ఐడీఏబొల్లారం: వర్షం వస్తే పరిశ్రమ వర్గాలకు పండగే... వర్షపు నీటితోపాటు పరిశ్రమల్లో వ్యర్థరసాయనాలు వదులుతూ పర్యావరణం కాలుష్యమయం చేస్తున్నారు. కురుస్తున్న వర్షాలు పరిశ్రమ యాజమాన్యాల పాలిట వరంలా మారాయి. వర్షపు నీటితో వ్యర్థ రసాయన జలాలలను ఔట్‌లెట్ల ద్వారా వదులుతూ చేతులు దులుపుకుంటున్నారు. ఐడీఏ బొల్లారం, గడ్డపోతారం, ఖాజిపల్లి ప్రాంతాల్లోని సుమారు 100 వరకు రసాయన పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో సుమారు అన్ని పరిశ్రమల్లో తమ ఉత్పత్తులు కొనసాగించే సమయంలో వేస్ట్ కెమికల్స్ వస్తాయి. వీటిని జీడిమెట్ల, పటాన్ చెరులోని ఈటీపీ (వ్యర్థ రసాయనాల శుద్ధి కేంద్రం) ప్లాంట్‌లకు తరలించాల్సి ఉంటుంది. ఇది అధిక ఖర్చుతో కూడిన పని కావడంతో పరిశ్రమవర్గాలు వర్షం వస్తే వాటితో పాటు పరిశ్రమల ఆవరణలో పారబోసి చేతులు దులుపుకుంటున్నారు.

శనివారం నుంచి కురిసిన వర్షం పరిశ్రమ వర్గాలకుఅనుకూలంగా మారింది. పరిశ్రమల్లో డ్రమ్ములు, సెప్టిక్ ట్యాంక్‌లు, ఈటీపీ ప్లాంట్‌లలో నిల్వ ఉంచిన రసాయన వ్యర్థ జలాలను గుమ్మడిదల, బొంతపల్లి, ఐడీఏబొల్లారం, ఖాజీపల్లి, తదితర పారిశ్రామిక ప్రాంతాల్లో వర్షపు నీటిలోకి వదిలి చేతులు దులుపుకున్నారు. గడ్డపోతారం పారిశ్రామిక వాడలోని ఓ పరిశ్రమకు సంబంధించిన కెమికల్ ట్యాంకర్ ద్వారా గుట్టు చప్పుడు కాకుండా కెమికల్ తీసుకువచ్చి పారాబోస్తుండగా పది రోజుల క్రితం స్థానికులు పట్టుకొని పీసీబీ అదికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ పరిశ్రమకు మూసివేత ఉత్తర్వులను జారీ చేశారు. ఐడీఏబొల్లారంలోని ఓపరిశ్రమ నెలరోజుల క్రితం రాత్రి సమయాల్లో వ్యర్థరసాయనాలను నాలాల్లోకి వదులుతున్న విషయం తెలుసుకున్న టాస్క్‌ఫోర్సు అధికారులు దాడిచేసి పరిశ్రమకు జరిమానా విధించారు.

ఖాజీపల్లి పారిశ్రామిక వాడ నుంచి వస్తున్న కాలుష్యపు నీరు.. వర్షపు నీటిలో పారబోసిన వ్యర్థ రసాయనాలు

ఘాటైన వాసనలతో ఇబ్బందులు..

కురుస్తున్న వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం వరదలో పరిశ్రమలు వ్యర్థ రసాయనాలను వదలడంతో నీటిలో అవి ప్రవహించి ఐడీఏబొల్లారం, గడ్డపోతారం, ఖాజీపల్లి, బొంతపల్లి తదితర పారిశ్రామిక ప్రాంతాలతో పాటు వాటిని ఆనుకొని ఉన్న బాచుపల్లి, మల్లంపేట్,మియాపూర్, మాధారం, జిన్నారం, సుల్తాన్‌పూర్, అమీన్‌పూర్, చెట్లపోతారం, లంబాడీ తండా, కిష్టాయపల్లి, కిష్టారెడ్డిపేట, దాయర, జానకంపేట్‌లోని 30 గ్రామల ప్రజలు ఘాటైన వాసనలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కాలుష్య మయమైన చెరువులు..

కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలకు ఐడీఏ బొల్లారం, గడ్డపోతరం, ఖాజిపల్లి పారిశ్రామిక ప్రాంతాల్లోని చెరువులతో పాటు వాటి కింద గ్రామాలైన సుల్తాన్‌పూర్, గండిగూడెం, కిష్టారెడ్డిపేట, పటాన్‌చెరు, తదితర గ్రామాల్లోని సుమారు 100వరకు చెరువులు కాలుష్య జలాలతో నిండిపోయాయి. గడ్డపోతారం, ఖాజీపల్లి పరిశ్రమల నుంచి వచ్చిన వ్యర్థ రసాయన జలాలు నీరు జిల్లేల వాగు గుండా గండి చెరువులోకి, అక్కడ నుంచి గండివాగు గుండా కిష్టారెడ్డి పేట్ మీదగా పటాన్‌చెరువులోని నక్కవాగులో కలిసి మంజీరా నదిలో కలుస్తాయి. అయితే జిల్లేల వాగు నుంచి ప్రవహిస్తున్న ఈ రసాయన వ్యర్థాలు ప్రవాహానికి ఆనుకొని ఉన్న అన్ని చెరువుల్లోకి ప్రవహించడంతో ఆయా గ్రామాల చెరువులు రసాయన మయంగా మారుతున్నాయి.

పట్టించుకోని పీసీబీ...

వర్షం వస్తే వ్యర్థ రసాయనాలు నీటిలోకి వదిలి చేతులు దులుపుకోవడం సర్వ సాధారణంగా మారింది. పరిశ్రమలు నుంచి వస్తున్న కాలుష్య జలాలపై స్థానికులు ఫిర్యాదు చేయడం వారు వచ్చి చూసిపోవడం మామూలయిందని స్థానికులు అంటున్నారు. అయితే ఇంత జరుగుతున్నా కాలుష్యాన్ని నియంత్రించాల్సిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్ప పట్టించుకోవడంలేదని, శాంపిల్స్ తీసుకువెళ్లినా ఇంత వరకు ఏ పరిశ్రమపైనా చర్యలు తీసుకున్న సందర్భాలు లేవని అంటున్నారు. ఇప్పటికైనా పీసీబీ అధికారులు పట్టించుకొని చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కాలుష్యాన్ని అరికట్టాలి...

పగలు రాత్రి అనే తేడా లేకుండా కాలుష్యాన్ని వదలడంతో కళ్లు, ముక్కు మంటలు వస్తున్నాయి. తీవ్ర అనారోగ్యం పాలవుతున్నాం. పశువులు చెరువుల్లోని నీటిని తాగితే అస్వస్థతకు గురవుతున్నాయి. కాలుష్యాన్ని అరికట్టేందుకు అధికారులు చొరవ చూపాలి.

- ప్రభాకర్, ఖాజీపల్లి

అధికారులపై ఒత్తిడి తెస్తా...

పరిశ్రమలు అవలంభిస్తున్న విధానాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గతంలో ఎన్నో మూగజీవులు మృతి చెందిన సంఘటనలు చోటు చేసుకున్నాయి.వర్షంనీటిలో కాలుష్య జలాలు వదిలే పరిశ్రమలపై చర్యలు తీసుకొనేవిధంగా పీసీబీ అధికారులపై ఒత్తిడితెస్తాం. ఇప్పటికే ఇక్కడ భూములు పనికి రాకుండా బీడుగా మారాయి.

- ఆకుల మమత, ఖాజీపల్లి సర్పంచ్

జ్యోతి వారధి

విద్యుత్ సమస్య ఉందా ?

‘ఆంధ్రజ్యోతి’ దృష్టికి తీసుకురండి

మీ ప్రాంతంలో విద్యుత్ సమస్యలు ఉన్నాయా అయితే మీ మస్యలు ఆంధ్రజ్యోతికి తెలపండి.. అధిక బిల్లులు లో,హై ఓల్టేజ్ ఉందా కొత్త మీటర్లు మంజూరులో జాప్యం? విద్యుత్ సరఫరాలో అంతర్యాయం? ఇంకా మీ ప్రాంతంలో విద్యుత్ సరఫరా కోసం స్తంభాలు వేశారా? విద్యుత్ వృధా అవుతోం.. వంటి విద్యుత్ సమస్యలు ఉంటే ఆంధ్రజ్యోతి దృష్టికి మీ పేరు, ప్రాంతం, అక్కడి సమస్యల గురించి చెప్పండి. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తాం -రాయదుర్గం

ఫోన్ చేయాల్సింది ఈ ప్రాంతాల వారు..

రాయదుర్గం, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, గచ్చిబౌలి, టెలికాంనగర్, మధురానగర్, జీపీఆర్‌ఏక్వార్టర్స్, గౌలిదొడ్డి, గోపన్‌పల్లి, జర్నలిస్టు కాలనీ, ఎన్‌టీఆర్‌నగర్, తాజ్‌నగర్, నలగండ్ల హుడాకాలనీ, నలగండ్ల గ్రామం, తారాగనర్, లింగంపల్లి, గోపీనగర్, నెహ్రూనగర్, గుల్‌మొహర్‌కాలనీ, నేతాజీనగర్, సుదర్శన్‌నగర్, అంజయ్యనగర్, మసీదుబండ, సిద్దిక్‌నగర్, కొండాపూర్, శ్రీరానగర్, కేమ్‌లేట్ లేఔట్, ఇందిరానగర్, చందానగర్, హుడాకాలనీ, ఆర్టీసీ కాలనీ, హఫీజ్‌పేట్, మియాపూర్, దీప్తిశ్రీనగర్, ఏపీహెచ్‌బీ కాలనీ, వినాక్‌నగర్, లక్ష్మీఎన్‌క్లేవ్, కొత్తగూడ, ప్రశాంత్‌నగర్, గోపాల్‌రెడ్డి నగర్, భిక్షపతినగర్, జూబ్లీఎన్‌క్లేవ్, మార్తాండనగర్, రాఘవేంద్రకాలనీ

తేదీ: ఈ నెల 30, 31 (బుధ, గురువారం)

సమయం: ఉ. 8 నుంచి మ. 10 గంటల వరకు

సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు

ఫోన్, వాట్సప్ చేయాల్సిన నెం: 92463 94121

email: slpzone99@gmail.com

లోకల్ గైడ్ localguide

నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: (కిలో రూపాయాల్లో) టమాట 45, వంకాయ 30, బెండకాయలు 40, బీరకాయ 30, క్యాబేజీ 15, క్యారెట్ 35, దొండకాయలు 38, చిక్కుడు కాయలు 50, గోరుచిక్కుడు 40, ఆలుగడ్డ 23, దోసకాయ 25, చామగడ్డలు 40, క్యాప్సికం 40, బీన్స్ 50, కాకర 45, ఉల్లిగడ్డ 30, పచ్చిమిర్చి 50, కీరా 30, సొరకాయ(ఒకటి) 20, పాలకూర 10కి 4కట్టలు, కొత్తిమీర20కి 4కట్టలు, మెంతికూర 10కి 4కట్టలు, తోటకూర 10కి 4, గోంగూర 10కి 4 కట్టలు, ములక్కాయలు 20కి 5.

బుధవారం సంతలు

మియాపూర్: న్యూహఫీజ్‌పేట మార్తండ్‌నగర్‌లో సంత.
రాయదుర్గం: రాయదుర్గంలో సంత.
చందానగర్: రాజీవ్‌గృహకల్ప స్వగృహ ఖాళీప్రదేశంలో సంత.
ఐడీఏబొల్లారం: ఐడీఏబొల్లారం వైఎస్సార్ కాలనీలో సంత.

ఆధ్యాత్మికం

మియాపూర్: బుధవారం ధర్మపురిక్షేత్రంలోని అయ్యప్పదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

మాదాపూర్: అయ్యప్ప సొసైటీలో కొలువైన అయ్యప్పస్వామి దేవాలయంలో పూజా కార్యక్రమాలను ఉ. 6నుంచి నిర్వహిస్తారు.

చందానగర్: రెడ్డికాలనీ రామాలయంలో ఉ.5.30-8.30 వరకు అర్చనలు, అభిషేకాలు జరుగుతాయి.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోటుపుస్తకాల పంపిణీ

శేరిలింగంపల్లి: లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ప్రాణహిత శేరిలింగంపల్లి, మంజీర శబరి, భీమమిత్ర క్లబ్స్ ఆర్థిక సహకారంతో చందానగర్ వేముకుంట, గోపన్‌పల్లిలో 600మంది ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోట్‌పుస్తకాలను, ఇద్దరు టీచర్లకు జీతాల కోసం రూ.10వేల చప్పున ప్రతినెల ఇచ్చేవిధంగా ఆర్థికసహాయాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్స్‌క్లబ్ బాబురావు హాజరయ్యారు. లయన్స్‌క్లబ్ సభ్యులు అన్వర్‌షరీఫ్, శ్రీనివాస్, వెంకటేష్, సుబ్బారావు, సాయికుమార్,అశోక్ గౌడ్, హమీద్, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొని విద్యా ర్థులకు నోటు పుస్తకాలు అందజేశారు.

నోటు పుస్తకాలను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ బాబురావు

తెలుగు భాషాభివృద్ధికి గిడుగు కృషి ఎనలేనిది

- ప్రొఫెసర్ విజయలక్ష్మి

శేరిలింగంపల్లి: గిడుగు రామ్మూర్తి తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషి ఎనలేనిదని సెంట్రల్‌యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు శేరిలింగంపల్లి ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తారానగర్‌లోని విద్యావాణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందుకు గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ఫ్రెండ్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ అధ్యక్షత వహించారు. ‘విద్యార్థులచే తెలుగు భాషను రక్షించుకుందాం... తెలుగే మా ఊపిరి, తెలుగే మాశ్వాస’ అంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు రామాచారి, ప్రిన్సిపాల్ కనకదుర్గ, సంక్షేమ సంఘం సభ్యులు వెంకటేశ్వరరావు, మల్లేశం, సలీం తదితరులు పాల్గొన్నారు.

ఐటీ పరిశ్రమలకు కృషి: జయేష్‌రంజన్

మాదాపూర్: ఐటీ పరిశ్రమలను ప్రొత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని ఐటీశాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్ అన్నారు. మంగళవారం మాదాపూర్‌లోని హెచ్‌ఐసీసీలో ఏర్పాటు చేసిన హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ 7వవార్షిక వేడులకు ఆయన హాజరయ్యారు. చిన్న, మధ్యతరగతి ఐటీ సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం తమ వంతు కృషిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం హైసీ అధ్యక్షుడు గంగపోతుల మాట్లాడుతూ చిన్నతరహా పరిశ్రమలకు ప్రభుత్వం ఆర్థికసాయం అందించడంతో పాటు ప్రొత్సహిస్తుందన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

ప్రసంగిస్తున్న శాట్స్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, పక్కన ఎండీ దినకరబాబు

గచ్చిబౌలి: గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో మంగళవారం జాతీయ క్రీడా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ విగ్రహానికి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ ఏ. వెంకటేశ్వరరెడ్డి, ఎండీ దినకర్‌బాబు పూలమాలలువేసి నివాళులర్పించారు. చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెరగాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలవైపు ప్రోత్సహించాలని ఆయన కోరారు. దినకరబాబు మాట్లాడుతూ గచ్చిబౌలి స్టేడియంలో క్రీడలకు సంబంధించిన అన్ని వసతులు ఉన్నాయని, క్రీడాకారులు వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, శాట్స్ డీడీ శోభ, గచ్చిబౌలి స్టేడియం పరిపాలనాధికారి వి. శ్రీనివాసగౌడ్‌తో పాటు పలువురు కోచ్‌లు పాల్గొన్నారు.

చేనేత హస్తకళలపై విద్యార్థులకు అవగాహన

మాదాపూర్: చేనేత హస్తకళల ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు శిల్పారామంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కూకట్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శిల్పారామం డిప్యూటీ జనరల్ మేనేజర్ అంజయ్య అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిల్పారామం సొసైటీ ప్రాచీన కళలతోపాటు చేనేత హస్తకళలను ప్రొత్సహించేందుకు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. భవిష్యత్ తరానికి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేసే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి: జగదీశ్వర్

డ్రైనేజీ మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

మాదాపూర్:డివిజన్‌లోని సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ అన్నాడు. మంగళవారం డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో పర్యటించి సమస్యలను పరిశీలించారు. కొన్నిరోజులుగా భూగర్భడ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానన్నారు. డివజన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కృష్ణ, పింటు, సహదేవ్, రాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

మేడికుంట చెరువుకు గండి..

అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపంవల్లే.. మరమ్మతు పనులు చేపట్టిన అధికారులు

రాయదుర్గం: చెరువులను పటిష్ఠం చేస్తున్నామని చెబుతున్న అధికారుల మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు మేడికుంట చెరువు వర్షపు నీటితో నిండింది. నానక్‌రాంగూడ ఐటీ జోన్‌లోని మేడికుంట చెరువులోకి వర్షపు నీరు వచ్చి చేరడంతో నిండు కుండలా ఉంది. దీంతో చెరువు తూము వద్ద కట్టకు మంగళవారం గండి పడింది. కట్టకు ఏర్పడిన గండిలో నుంచి నీరు దిగువకు వెళ్లడంతో కట్టకు ఉన్న మట్టి కోసుకుపోతుంది. దీంతో విషయం తెలుసుకున్న నానక్‌రాంగూడ గ్రామస్తులు కార్పొరేటర్ సాయిబాబా దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన వెంటనే ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో ఇరిగేషన్ ఏఈ నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని ఇసుకబస్తాలతో గండిని పూడ్చే ప్రయత్నం చేశారు. నీటి ప్రవాహం ఆగకపోవడంతో చెరువులోని నీటి మట్టాన్ని కొంత మేరకు తగ్గించేందుకు తూమును అర అడుగు మేరకు ఎత్తి నీటిని విడుదల చేశారు.

గండి పడి(ఇన్‌సెట్)న ప్రాంతాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సాయిబాబా, ఏఈ నాగరాజు

నాణ్యాతా లోపంతోనే గండి..

మేడికుంట చెరువు అభివృద్ధి కోసం ఇరిగేషన్ విభాగం సంవత్సరం క్రితం పనులను చేపట్టింది. ఇందులో భాగంగా చెరువు కరకట్ట ఎత్తును పెంచి పటిష్ఠపరిచి తూము మరమ్మతులు చేపట్టారు. అలుగు నిర్మాణం చేపట్టి చెరువుకు ఒక వైపు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి చెట్లు నాటారు. అయితే వాకింగ్ ట్రాక్ మధ్యలో కల్వర్టులు నిర్మించాల్సి ఉండగా ఆ పనులను మధ్యలో వదిలేశారు. వాకింగ్ ట్రాక్‌ను ఒక వైపు మాత్రమే నిర్మించి అసంపూర్తిగా వదిలేశారు. దీంతో వాకింగ్ ట్రాక్ ప్రజలకు ఉపయోగంలోకి రాకుండా పోయిందని స్థానికులు ఆరోపిసున్నారు. చెరువు కట్ట పనులు జరిగేటప్పుడు పనుల్లో నాణ్యత లోపిస్తున్నట్లు ఆరోపణలు వచ్చినా అధికారులు పట్టించుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నేడు చెరువుకు గండి పడిందని.. చెరువు కట్ట ఎత్తును పెంచే క్రమంలో వేసిన మట్టి పనులు సరిగ్గా లేకపోవడంతో చెరువులో నీటిమట్టం పెరగటంతో పనుల్లో లోపాలు కరకట్టకు ఏర్పడిన గండి రూపంలో బయటపడ్డాయని గ్రామస్తులు చెబుతున్నారు. తూము మరమ్మతు పనుల్లో నాణ్యతా లోపాల కారణంగా తూమును ఎత్తితే తూము పైపు నుంచి నీళ్లు సరిగ్గా వెళ్లటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు అలుగు నుంచి దిగువలకు నీరు వెళ్లే నాలా కుచించుకుపోయిందని నాలాను సరిచేసి తూము మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

చెరువు కట్టపై వాహనాల రాకపోకలు..

మేడికుంట చెరువు కట్టపై వాహనాలు తిరుగుతుండటంతో ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు. కట్టకు ఏర్పడిన గండివల్ల కట్ట లోపల మట్టి కోసుకుపోతుంది. దీంతో కట్ట పైనుంచి వెళ్తే కుప్పకూలే ప్రమాదం ఏఈ నాగరాజు కట్టపై వాహనాల రాకపోకలను నిలిపివేయించారు.

నాణ్యతా లోపంవల్లే..

చెరువు కట్ట ఎత్తు పెంచే పనుల లోపాలతోనే కట్టకు గండి పడింది. పాత కట్ట ఎత్తు వరకు నీటి మట్టం చేరినా సమస్య రాలేదు. కొత్తగా వేసిన మట్టితోనే గండి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు పనుల్లో నాణ్యత ఉండేలా చర్యలు తీసుకోవాలి.

-ముత్యంరెడ్డి, నానక్‌రాంగూడ గ్రామం

రెండు రోజుల్లో మరమ్మతులు

రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో మరమ్మతులు చేస్తాం. ఇసుక బస్తాలు వేసి కట్టకు ఏర్పడిన గండి పూడ్చటం జరిగింది. తూము గేటును 6 అంగులాలు పైకి ఎత్తాం. మట్టితో గండి వలన ఏర్పడిన ఖాళీ ప్రాంతాన్ని పూడ్చితే సమస్య తీరుతుంది. సంబంధిత అధికారి ఇతర పనుల్లో ఉండటం వలన ఈ పనులను పర్యవేక్షిస్తున్నాను.

-నాగరాజు, ఏఈ ఇరిగేషన్ విభాగం

సమస్య తలెత్తకుండా చర్యలు..

కట్టకు ఏర్పడిన గండిని వెంటనే పూడ్చి వేయాలని అధికారులను చెప్పటం జరిగింది. వెంటనే పనులు ప్రారంభించారు. సమస్య పెద్దది కాకుండా అరికట్టారు. భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండ మరమ్మతులు చేపట్టాలని అధికారులకు చెప్పడం జరిగింది.

-కొమిరిశెట్టి సాయిబాబా, కార్పొరేటర్

'గృహకల్పలో ఎర్తింగ్ సమస్య పరిష్కరించాలి'

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ రాజీవ్‌గృహకల్పలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం, ఇళ్లల్లో ఎర్తింగ్ సమస్యలు వస్తున్నాయని ప్రజలు కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు.

మంగళవారం కార్పొరేటర్ విద్యుత్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించారు. గత సంవత్సరం కాలనీలోని 9వ బ్లాక్‌వద్ద విద్యుతాఘాతంతో బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మళ్లీ అదే సమస్యలు వస్తున్నాయని.. దీంతో గత సమస్యలు మళ్లీ పునరావృతం కారాదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయా బ్లాకుల్లోని ఫ్యానల్ బోర్డులు పనిచేయడంలేదని, వెంటనే మరమ్మతులు చేయాలని ప్రజలు కార్పొరేటర్ రాగం దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలోని అన్ని బ్లాకుల్లో ఫ్యానల్ బోర్డులు పనిచేయడంలేదని, వైర్లు మార్చాల్సి వస్తుందని విద్యుత్ అధికారి సురేష్ వివరించారు. రాజీవ్ గృహకల్ప, వాంబే గృహకల్ప తదితర ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు ఉన్నాయని ఆయా ప్రాంతాలకు చెందిన మహిళలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ మాట్లాడుతూ కాలనీలోని సమస్యలన్నింటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామన్నారు. ప్రజలు కూడా తమ ఇళ్లల్లోని విద్యుత్ వైర్లను మార్చుకోవాలని సూచించారు. రాజీవ్ గృహకల్పలో తరచూ విద్యుత్ అంతరాయం కలగడమే కాకుండా హెచ్చుతగ్గులు వస్తున్నాయని, దీంతో విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటుచేస్తామని ప్రజలు హామీచ్చారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ, విద్యుత్ అధికారులు, కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

నిమజ్జనాలకు సిద్ధమవుతున్న దుర్గంచెరువు

వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్న దృశ్యం

మాదాపూర్:మాదాపూర్‌లోని దుర్గంచెరువు వినాయక విగ్రహల నిమజ్జనానికి సిద్ధమౌతోంది. జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో నిమజ్జనం చేసే ప్రాంతంలో మట్టిని చదును చేస్తున్నారు. అదే విధంగా విద్యుత్‌శాఖ అధికారులు లైట్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాటు చేశామని అధికారులు పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతంలో రెండు బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
హరిబాబు : 9985411086
బాలరాజు : 9985410659
సతీష్‌బాబు : 9985921392

నేడు డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం

భెల్‌కాలనీ: ఎంఐజీకాలనీలోని దిగుడు ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం నూతన పైప్ లైన్ పనులను చేపడుతున్నామని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కాలనీలో పర్యటించి డ్రైనేజీ సమస్య ఉన్న ప్రాంతవాసులతో సమావేశమయ్యారు. దాదాపు రూ.10లక్షలతో నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను బుధవారం ప్రారంభిస్తున్నామని తెలిపారు. కాలనీ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో కాలనీవాసులు భాగస్వామ్యులు కావాలని కోరారు.

నిమజ్జనానికి పెద్దచెరువు కోనేరు సిద్ధం

మట్టి వినాయకుడితో ప్రక్రియను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి: చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారం పెద్దచెరువులో వినాయకుల నిమజ్జనం కోసం ఏర్పాటుచేసిన కోనేరును మంగళవారం స్థానిక కార్పొరేటర్ నవతారెడ్డి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.

వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరు ఎంతో భక్తితో పూజించిన విఘ్నేశ్వరుడిని మురుగునీటిలో నిమజ్జనం చేయడం మంచిదికాదని ప్రభుత్వం భావించి అన్ని డివిజన్లలో కోనేరులను నిర్మించడం జరిగిందని తెలిపారు. నేటినుంచి గంగారంకోనేరు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. కోనేరును ఈ ప్రాంత ప్రజలంతా ఉపయోగించుకోవాలని ప్రజలు పిలుపునిచ్చారు. రూ.65లక్షలతో కోనేరును నిర్మించడం జరిగిందని, గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల కాంట్రాక్టర్‌ను ఎమ్మెల్యే, కార్పొరేటర్ నవతారెడ్డి, అధికారులను అభినందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఆయా కాలనీలసంక్షేమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కోనేరులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేస్తున్న గాంధీ, నవతారెడ్డి

విమర్శించే హక్కు కాంగ్రెస్‌కు లేదు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో చేసిన పాపాలను తాము అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాలుగా కడుకోవడానికే సరిపోతుందని,శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగాంధీ, చందానగర్ కార్పొరేటర్ నవతారెడ్డి ఆరోపించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నాలాలను విస్తరించడంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ యుజన కాంగ్రెస్ నాయకులు జోనల్ కార్యాలయం ముందు ధర్నా చేయడాన్ని వారు ఖండించారు.

మంగళవారం సాయంత్రం చందానగర్‌లో ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలాలు పూర్తిగా కాంగ్రెస్ పాలనలోనే కబ్జాకు గురయ్యాయని, అప్పుడు పట్టించుకోని వారు ఇప్పుడు మాట్లాడడం సబబుగాలేదని హితవు పలికారు. నియోజకవర్గంలో నాలాల ఆక్రమణకు కాంగ్రెస్ పాలనలోనే అంకుర్పాణ జరిగిందని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత కొంతవరకు నివారించామని అన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత నాలాల విస్తరణ పనులు ప్రారంభం అవుతాయని వారు పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రూపొందించి అమలు మరుస్తున్న ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు.

ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధినిచూసి దేశ విదేశాలు మెచ్చుకోవడం వారికి కనబడడంలేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీర్‌ను విమర్శించే హక్కులేదని వారు హితవుపలికారు. ఇక ముందు ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తే సహించమని వారు హెచ్చరించారు.

కార్యక్రమంలో నాయకులు విజయారెడ్డి, పలువురు మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటన

రాయదుర్గం: డివిజన్ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించటమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అన్నారు. ఖాజాగూడ గ్రామంలో ఆయన మంగళవారం జీహెచ్‌ఎంసీ డీఈ కిష్టప్పతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు ఆయన దృష్టికి తెచ్చిన పలు సమస్యలను పరిశీలించారు.వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. కార్యక్రమంలో భిక్షపతి, వెంకటేశ్, లింగమ్,మస్కూరి శ్రీనివాస్,అద్దంకిజయవంత్, తదితరులుపాల్గొన్నారు.

ఖాజాగూడలో సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ సాయిబాబా

తెలుగుకు అధిక ప్రాధాన్యం: రామహనుమాన్

భెల్‌కాలనీ: మాతృభాషపై పట్టు ఉంటేనే ఇతర భాషలపై పట్టు సాధించగలుగుతామని, మాతృభాషను ఎన్నటికీ మరువరాదని భారతీయ విద్యాభవన్స్ పాఠశాల ప్రిన్సిపాల్ రామహనుమాన్ అన్నారు. తెలుగుభాష దినోత్సవం సందర్భంగా సోమవారం పాఠశాలలో తెలుగుభాష దినోత్సవం నిర్వహించారు. ప్రపంచ భాషలల్లో తెలుగుభాషకు అధిక ప్రాధాన్యత ఉందని దేశభాషలందు తెలుగులేస్స అన్నారు. తల్లిదండ్రులు బాల్యదశ నుంచే చిన్నారులకు తెలుగుబాష ప్రాధాన్యతను వివరించాలని తెలిపారు. తెలుగుభాష ఎంతో గొప్పదని దాని అభివృద్ధికి గిడుగు వెంకటరాంమూర్తి చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు తెలుగుభాష తోడ్పడుతుంది. విద్యార్థులు తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, గురువులను, మాతృభాష, మాతృభూమిని మరువరాదన్నారు.

డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా కృషి: పూజిత

డ్రైనేజీలో మట్టితొలగింపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పూజిత

మియాపూర్: అభివృద్దే ధ్యేయంగా డివిజన్‌లోని సమస్యలను పరిష్కరిస్తున్నట్లు కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని హుడాకాలనీమంజీర రోడ్డులో డ్రైనేజీలో వర్షానికి మట్టిపెరుకుపోవడంతో శానిటేషన్ సిబ్బందితో డ్రైనేజీలో ఉన్న మట్టిని తొలగించి డ్రైనేజీ వాటర్ సాఫిగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు చేయాలి

గుంతల మయంగా మారిన రోడ్డు

రాయదుర్గం: కొంతకాలంగా కురుస్తున్న వర్షాలకు గోపన్‌పల్లి ఎన్టీఆర్‌నగర్‌లో రోడన్నీ అస్తవ్యస్థంగా మారాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

టెన్త్ విద్యార్థిని కిడ్నాప్..

మౌనిక

మియాపూర్: పాఠశాలకని వెళ్లిన విద్యార్థిని స్కూల్‌కివెళ్లలేదు, ఇంటికి తిరిగి రాలేదు. దీనిపై తల్లిదండ్రులు తమ కూతురును గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆర్టీసీ కాలనీలోని శ్రీనిలయం అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న సురేష్‌బాబు కూతురు మౌనిక(14) మదీనగూడలోని సెయింట్‌యాన్స్ పాఠశాలలో 10వ తరగతి చదువుతోంది. ఈనెల 28న పాఠశాలకని వెళ్లి తిరిగి రాలేదు. దీంతో చుట్టుపక్కల వెతికినా అచూకీ లభ్యం కాకపోవడంతో తల్లిదండ్రులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై లింగ్యా కిడ్నాప్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

'కార్మికులకు సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి'

భెల్‌కాలనీ: పరిశ్రమల్లో కార్మికులతో కలిసి సమానంగా పనిచేస్తున్న సొసైటీ, కాంట్రాక్టు కార్మికులకు సమానపనికి సమానవేతనం చెల్లించేవరకూపోరాటం సాగించాలని బీహెచ్‌ఈఎల్ కాంట్రాక్టు వర్కర్స్‌యూనియన్ అధ్యక్షుడు గంగాధర్‌రావు పిలుపునిచ్చారు. భెల్ టౌన్‌షిప్‌లోగల బీయూఈటీయూసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ సొసైటీ-కాంట్రాక్టు కార్మికులకు సమానవేతనం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటం చేపట్టనున్నట్లు తెలిపారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సమానపనికి సమావేతనం ఇవ్వాలని తీర్పునిచ్చి దాదాపు ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకూ పలు పరిశ్రమల్లో అమలుకావడం లేదన్నారు. ముఖ్యంగా బీహెచ్‌ఈఎల్‌లో కాంట్రాక్టు, సొసైటీ కార్మికులు వెట్టి చాకిరీ, శ్రమదోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని, మొండి వైఖరిని అవలంబిస్తోందని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సొసైటీ కార్మికులకి సెలవులు, నైట్‌షిఫ్ట్ అలవెన్సను పెంచాలని, గ్రాట్యుటీ 5లక్షలు ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. క్రేన్ ఆపరేటర్లుగా శిక్షణ పొంది ఏడాది గడుస్తున్నా వారికి బ్లాకుల్లోకి బదిలీ చేయడం లేదని, శిక్షణ పొంది సర్టిఫికేట్‌లను తీసుకున్న వారిని వెంటనే బ్లాకుల్లోకి బదిలీ చేయాలని కోరారు. సొసైటీ కార్మికులకు సంస్థలు 30 ఏళ్ల నుండి పనిచేస్తున్నారని, వారికి హైరిస్క్ ఆపరేటర్ల జీతం ఇవ్వాలన్నారు. బకాయిలను చెల్లించి, వేతనాలు పెంచాలన్నారు. సొసైటీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తే పోరాటం సాగిస్తామని హెచ్చరించారు. యూనియన్ ఉపాధ్యక్షుడు ఎం.సాయిలు, ప్రధాన కార్యదర్శి ఓరుగంటి జీతయ్య, సొసైటీ డైరెక్టర్లు యాదిరెడ్డి, ఎస్‌వి. సుబ్బయ్య, రంగారావు, ఎం.సాయిలు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ డే అవార్డులు

నేషనల్ స్పోర్ట్స్ డేను పురస్కరించుకొని మంగళవారం ఖాజాగూడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్పోర్ట్స్ అవార్డు ఫంక్షన్ నిర్వహించారు. అవార్డు గ్రహీతలతో ప్రిన్సిపాల్ గీత విశ్వనాథన్ , ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు

'రుబెల్లా టీకా వేయించడం అభినందనీయం'

చిన్నారులకు టీకా వేస్తున్న సిబ్బంది

శేరిలింగంపల్లి: తట్టువ్యాధి నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషి అమోఘమని విద్యావాణి పాఠశాల వ్యవస్థాపకులు నర్సింహారెడ్డి అన్నారు. మంగళ వారం పాఠశాలలోప్రభుత్వం ప్రారంభించిన రుబెల్లా టీకా మందును విద్యార్థులకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తట్టువ్యాధి వల్ల ప్రతి సంవత్సరం లక్షలాదిమంది చిన్నారులు మృతిచెందుతున్న విషయాన్ని గమనించిన ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. మంగళవారం పాఠశాలలోని 1200మంది విద్యార్థులు టీకా మందును వేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మమతారెడ్డి, ప్రిన్సిపాల్ బాలత్రిపురసుందరీ, లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కుషాయిగూడ మార్కెట్‌లో కూరగాయల ధరలు

ఏఎస్‌రావునగర్: కుషాయిగూడ మార్కెట్‌లోని హోల్‌సెల్, రిటైల్‌లలో కూరగాయల ధరలు మంగళవారం కేజీ చొప్పున ధర రూపాయల్లో ఈ విధంగా ఉన్నాయి. బీన్స్-40, బీరకాయ-30, పచ్చిమిర్చి-30, టమోట-40, బెండకాయ-35, వంకాయ-32, కాకరకాయ25, గోకరకాయ-40, క్యాప్సికమ్-30, ఆలుగడ్డ-15, కీర-20, దోసకాయ-35, సోరకాయ ఒక్కటి-25, చామగడ్డ-20, బీట్‌రూట్-40, క్యాబేజి-20, క్యారెట్-50, ఉల్లిపోర-40, ఉల్లిగడ్డ-30, గుమ్మడికాయ-25, నిమ్మకాయలు డజను-24, మునక్కాయ ఒక్కటి-2, చొప్పున అమ్ముకాలు జరుగుతున్నాయి.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

ఉప్పల్ - 93910 50676, కాప్రా - 9347516565
నాచారం - 9703261459, ఏఎస్‌రావునగర్ -9848266193
రామంతాపూర్ - 9849046476, బోడుప్పల్ - 9394969799, మేడిపల్లి - 9703026910

కమిషనర్‌కు సమస్యను వివరిస్తున్న కార్పొరేటర్

పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి

● *గ్రేటర్ కమిషనర్‌కు కార్పొరేటర్ శాంతి వినతి*

నాచారం: నాచారం డివిజన్ పరిధిలోని ఏపీ ఫుడ్స్ సమీపప్రాంతంలో గత కొన్నేళ్లుగా ఎంతోమంది పేద ప్రజలు గుడిసెల్లో నివసిస్తూ జీవనాన్ని గడుపుతున్నారని, వారికి డబుల్ బెడ్‌రూమ్‌లను నిర్మించి ఇవ్వాలని కోరుతూ నాచారం కార్పొరేటర్ శాంతి మంగళవారం జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్దన్‌రెడ్డిని కలిసి విన్నవించారు. అదే విధంగా డివిజన్‌లోని పలు సమస్యలను ఆమె కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆమె తెలిపారు. ఇందిరానగర్, రాఘవేంద్రనగర్‌లో గత కొన్నిరోజులుగా డ్రైనేజీనీరు, వరదనీరు సమస్య కారణంగా స్థానిక ప్రజల ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి రెండు కోట్ల రూపాయల నిధులను కేటాయించినందుకు ఆమె కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిజెన్ శేఖర్, రాజేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బృందావన్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడికి బీజేవైఎం మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల పవన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నేషనల్ ఎస్సీ మోర్చా కార్యదర్శి, త్రిపుర స్టేట్ ఇన్‌చార్జి బంగారు శృతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్, కాలనీవాసులు యాదగిరి, సత్యనారాయణ, రాములు, స్వామి, రాజేశ్వర్‌రెడ్డి, గంజి శ్రీనివాస్, నవీన్, కార్తీక్, పరశురాం, శ్రీకాంత్, కిషన్, సిల్వేరు శంకర్, బజారు కిరణ్ తదితరులు పాల్గొన్నారు. - బోడుప్పల్

నాచారం కాంగ్రెస్ నాయకుడు ఎం.డి.వసీముద్దీన్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో జరిగే సేవాదళ్ సమావేశానికి కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు గ్యార కిరణ్, రాజు, భద్రయ్య, రుక్మాజీ, లింబోజీ, చంద్రయ్య, ఖాసీంబాయ్, పయోద్దీన్, ఇంత్యాజ్, కళావతి తదితరులు పాల్గొన్నారు. - నాచారం

సత్ఫలితాలను ఇస్తున్న బయో టాయిలెట్

బోడుప్పల్: పీర్జాదిగూడ మున్సిపాలిటీని మలమూత్ర విసర్జనరహిత పట్టణంగా ప్రకటించినప్పటికీ ఇక్కడి ప్రజలు ఎవరూ ప్రధాన రహదారుల్లో బహిరంగ మలమూత్ర విసర్జన చేయకుండా ప్రధాన రహదారుల్లో మహిళలకు షీ టాయిలెట్స్, కమ్యూనిటీ టాయిలెట్లను నిర్మించడంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహించారు. ప్రధానంగా జనసంచారం, రద్దీగా ఉండే ప్రాంతాల్లో మరుగుదొడ్లను నిర్మించేందుకు ఇబ్బందులు తలెత్తడం, వీటి నిర్మాణానికి కావాల్సిన మౌలిక సదుపాయాలు (డ్రైనేజీ పైప్‌లైన్, కావాల్సినంత స్థలం) లేకపోవడంతో ఇలాంటి ప్రదేశాల్లో మరుగుదొడ్ల నిర్మాణం సాధ్యపడకపోవడంతో బయో టాయిలెట్ నిర్మాణానికి మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు.

బుద్ధనగర్ కమ్యూనిటీహాల్ వద్ద నిర్మించిన షీ టాయిలెట్ , ఉప్పల్ డిపో వద్ద నిర్మించిన బయో టాయిలెట్

బయో టాయిలెట్ ఉపయోగాలు

- తక్కువ స్థలంలో ఈ టాయిలెట్‌ను నిర్మించవచ్చు.
- డ్రైనేజ్ పైప్‌లైన్ వ్యవస్థ అవసరం లేదు.
- మలమూత్రాలను అక్కడే డికంపోజ్ చేయవచ్చు.
- దోమలు వృద్ధిచెందవు - దుర్గంధం వెలువడదు.
- 20 ఏళ్ల వరకు టాయిలెట్ల మన్నిక ఉంటుంది.
- ఎక్కువ జన సంచారం ఉన్న ప్రదేశాల్లో ఉపయోగం

రాష్ట్రంలో మొదటి బయో టాయిలెట్

తెలంగాణలో మొదటి బయోటాయిలెట్‌ను పీర్జాదిగూడ మున్సిపాలిటీలోని జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతమైన ఉప్పల్ బస్ డిపో వద్ద నిర్మించారు. మొట్టమొదటి బయో టాయిలెట్ కావడంతో ప్రయోగాత్మకంగా ఒక టాయిలెట్‌ను నిర్మించిన అధికారులు ఈ టాయిలెట్లు సత్ఫలితాలు ఇవ్వడంతో మరిన్ని టాయిలెట్లను ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నారు.

బయో టాయిలెట్ పనిచేసే విధానం

బయో టాయిలెట్లు ప్రత్యేకంగా అతి తక్కువ స్థలంలో నిర్మించడంతోపాటు డ్రైనేజీ వ్యవస్థ లేకుండా ఒక సెప్టిక్ ట్యాంక్, సోక్‌పిట్‌ని నిర్మించి టాయిలెట్‌పై నీటిట్యాంకును ఏర్పాటు చేయాలి. మలమూత్ర విసర్జన వెళ్లే సోక్‌పిట్‌లో ప్రత్యేకమైన బ్యాక్టీరియాను ప్రవేశపెట్టడం ద్వారా మలమూత్రాలను ఆ బ్యాక్టీరియా డికంపోజ్ చేయడంతోపాటు దుర్వాసన, దోమలు వృద్ధి చెందకుండా చేస్తోంది. ఈ ప్రత్యేకమైన బయోటాయిలెట్ 20 సంవత్సరాలు మన్నిక ఉంటుంది.

మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం

పీర్జాదిగూడ మున్సిపాలిటీని ఇప్పటికే బహిరంగ మలమూత్ర విసర్జనరహిత పట్టణంగా తీర్చిదిద్దారు. రద్దీగా ఉండే ప్రాంతాల్లో ప్రజలకు, మహిళలకు మలమూత్రవిసర్జనకు ఇబ్బంది కలుగకుండా ప్రధాన కూడళ్ల వద్ద టాయిలెట్లను ఏర్పాటు చేశాం. మరుగుదొడ్ల నిర్మాణానికి సరిపడా మౌలిక వసతులు లేని ప్రాంతాల్లో బయో టాయిలెట్లు ఎంతో ఉపయోగపడుతాయనే ఉద్దేశంతో రాష్ట్రంలోనే ప్రయోగాత్మకంగా మొట్టమొదట బయోటాయిలెట్‌ను పీర్జాదిగూడలో నిర్మించాం.

- కృష్ణమోహన్‌రెడ్డి, కమిషనర్, పీర్జాదిగూడ

మహిళలకు ఎంతో ఉపయోగం

దూరప్రాంతాల నుంచి వచ్చే మహిళలు మలమూత్ర విసర్జనకు ఇన్నిరోజులుగా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఉప్పల్ డిపో వద్ద బయోటాయిలెట్‌ను నిర్మించడం ద్వారా ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంది. ఇలాంటివి జనసంచారం ఉన్న ప్రదేశాలను గుర్తించి మరిన్ని ఏర్పాటు చేయాలి. బయో టాయిలెట్‌ను నిర్మించినందుకు ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

- శేరి సవితారెడ్డి, పీర్జాదిగూడ

యోగాతో మానసిక పరివర్తన : మాన్సి గులాటి

చర్లపల్లి కేంద్ర కారాగారంలో ఒకరోజు యోగా శిక్షణ తరగతులు

ఏఎస్‌రావునగర్: యోగాతో మానసిక పరివర్తన చెందవచ్చని ప్రముఖ యోగా మాస్టర్ మాన్సి గులాటి పేర్కొన్నారు. చర్లపల్లి కేంద్ర కారాగారంలో మంగళవారం ఒకరోజు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాతో ఎన్నో దీర్ఘకాలిక రుగ్మతలను దూరం చేసుకోవచ్చని, మానసిక ప్రశాంతం పొందవచ్చన్నారు. ప్రతిఒక్కరూ దైనందిన జీవితంలో యోగా చేయడం ఓ భాగంగా చేసుకోవాలన్నారు. అన్నిరకాల మానసిక, శారీరక సమస్యలకు యోగా ఒక్కటే పరిష్కారమన్నారు. ప్రపంచంలోని అనేక దేశాల్లో తాను యోగా శిక్షణ ఇచ్చానని తెలిపారు. మానసిక ఆందోళనను దూరంచేసే యోగా క్రియలను ఆమె ఖైదీలను నేర్పించారు. కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ ఎం.ఆర్ భాస్కర్, డిప్యూటీ జైలు సూపరింటెండెంట్ చింతల దశరథం, జైలర్లు రత్నం, దైవలానాయక్, డిప్యూటీ జైలర్లు జనార్దన్‌రెడ్డి, కుటుంబరాజు, మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యోగా ప్రాముఖ్యాన్ని వివరిస్తున్న మాస్టర్ మాన్సి గులాటి, శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఖైదీలు

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి: టీయూటీఎఫ్

వినతిపత్రం అందజేస్తున్న టీయూటీఎఫ్ నాయకులు

బోడుప్పల్: ఉద్యోగ పాలిట శాపంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని (సీపీఎస్)ను రద్దు చేయాలని టీయూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమేష్ పేర్కొన్నారు. మంగళవారం సీపీఎస్ రద్దును కోరుతూ ఘట్‌కేసర్ మండల విద్యాధికారి నర్సింహారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సెప్టెంబర్ 1 చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనాలని కోరారు. బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో నల్లరిబ్బెన్‌లను ధరించి నిరసన చేపడుతున్నట్లుగా టీయూటీఎఫ్ మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి సీహెచ్ వెంకటేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ఘట్‌కేసర్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సోమయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మేడిపల్లి అధ్యక్షుడు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్ పరిధిలోని జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహకల్పలో ఎంపికైన లబ్ధిదారులు కొంత మంది ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతున్నారన్న విషయం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో ఆయన మంగళవారం మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారి వై.సురేందర్‌రావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తీగుళ్ల శ్రీనివాస్ గౌడ్, ఎండి ఆల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు. - నాచారం

ఏకదంతుడి నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

- కొనసాగుతున్న గణనాథుల నిమజ్జనం
- పర్యవేక్షిస్తున్న అధికారుల బృందం

ఏఎస్‌రావునగర్: వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని గణనాథుల విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వివిధ శాఖల అధికారుల బృందం ఆ ఏర్పాట్లలో నిమగ్నమైంది. చర్లపల్లి చెరువులో సదరు ఏర్పాట్లు ఇప్పటికే దాదాపు పూర్తి కావడంతో గణనాథుల నిమజ్జనం రెండు రోజులుగా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 150 విగ్రహాలు ఈ చెరువులో నిమజ్జనం జరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. జీహెచ్ఎంసీ, రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, విద్యుత్, ఆర్అండ్‌బీ, ఎఫ్‌డీసీ అధికారులు సమన్వయంతో పనులను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. చర్లపల్లి చెరువులో వినాయక నిమజ్జనం కోసం గత ఏడాది రూ.70లక్షల వ్యయంతో ప్రత్యేక కొలను నిర్మించారు. ఇందులో సులువుగా విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు కొలను నాలుగు వైపులా విశాలమైన మెట్లు ఏర్పాటు చేశారు. 13 అడుగుల లోతు, 43 అడుగుల వెడల్పుతో దీన్ని నిర్మించారు. చర్లపల్లి ప్రధాన రహదారి నుంచి చెరువు వరకు రూ.85లక్షల వ్యయంతో సీసీ రోడ్డును నిర్మించారు. కొలను చుట్టూ వాహనాలు తిరిగేలా ప్రత్యేక రోడ్డును, బారికేడ్లను ఏర్పాటు చేశారు. విద్యుత్‌లైట్ల కోసం చెరువు వద్ద 10 విద్యుత్ స్తంభాలు, 160కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం నిమజ్జన పనుల్లో భాగంగా కొలను రెండు చోట్ల ప్రత్యేక లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశారు. నిమజ్జనం చివరి రెండు రోజులు ఇక్కడ అవసరమైన క్రేన్‌లను కూడా సిద్ధం చేయనున్నారు. వినాయక విగ్రహాలను చెరువు, కొలను నుంచి ఎప్పటికప్పుడు తొలగించేందుకు 10 మందితో కూడిన ప్రత్యేక శానిటేషన్ విభాగం, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బృందం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు, భక్తులకు మంచినీటి సదుపాయం కల్పించేందుకు జలమండలి సిబ్బంది, అత్యవసర పరిస్థితులో వైద్య సదుపాయం కోసం వైద్య బృందాన్ని నియమించారు. ఈసీఐఎల్, కుషాయిగూడ, చర్లపల్లి ప్రాంతాల నుంచి చెరువు వద్దకు వచ్చే రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపడుతున్నారు. ఇక్కడ జరుగుతున్న ఏర్పాట్లను రాచకొండ ఇంచార్జి పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎస్.పంకజ, కాప్రా తహసీల్దార్ గౌతమ్‌కుమార్, కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ కే.చంద్రశేఖర్‌లు ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇస్తూ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

చర్లపల్లి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లు, ప్రత్యేక లైటింగ్ సిస్టం
కొలనులో గణనాథులను నిమజ్జనం చేస్తున్న భక్తులు

భక్తులకు అసౌకర్యాలు కలగనీయం

సర్కిల్ పరిధిలోని చర్లపల్లి చెరువు వద్ద వినాయక విగ్రహాల నిమజ్జనానికి వివిధ శాఖల అధికారుల సమన్వయంతో దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జీహెచ్ఎంసీ నుంచి కూడా ప్రత్యేక నిధులు కేటాయించి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాం. ముఖ్యంగా పారిశుధ్యం, రోడ్ల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించాం. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నాం, నిమజ్జనం పూర్తయ్యే వరకు పూర్తి అప్రమత్తతో ఉంటాం.

- ఎస్.పంకజ, డిప్యూటీ కమిషనర్ కాప్రా సర్కిల్

తొలిసారిగా చర్లపల్లిలో కొలను నిర్మాణం

గత ఏడాది నగరంలోనే తొలిసారిగా చర్లపల్లి చెరువులో వినాయక నిమజ్జనం కోసం ప్రత్యేక కొలను నిర్మాణం చేపట్టారు. మేయర్, స్థానిక కార్పొరేటర్ బొంతు రామ్మోహన్ కృషి వల్ల చర్లపల్లి చెరువు అభివృద్ధికి నోచుకుంది. ఇక్కడ వినాయక కొలను నిర్మాణం వల్ల చర్లపల్లి, ఈసీఐఎల్, కుషాయిగూడ, ఏఎస్‌రావు నగర్‌తోపాటు నాగారం, రాంపల్లి గ్రామాలకు గణనాథుల నిమజ్జనం కోసం ఎంతో సౌకర్యంగా ఉంది. ఈ ఏడు ఇక్కడ నిమజ్జన రద్దీ పెరుగుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.

- పాండాల శివకుమార్‌గౌడ్, కుషాయిగూడ

బతుకమ్మ చీరల పంపిణీ ఏర్పాట్లపై డీసీ సమీక్ష

ఉప్పల్: దసరా పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ ఏర్పాట్లపై జీహెచ్ఎంసీ ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ యాదగిరిరావు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సమగ్ర ఓటరు సర్వే కార్యక్రమాన్ని ఇంటింటికి వెళ్లి సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఉప్పల్ తహసీల్దార్ రమేష్‌కుమార్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ దుర్గాప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

చక్రీపురం కాలనీలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్

మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

ఏఎస్‌రావునగర్: ఏఎస్‌రావునగర్, చర్లపల్లిల్లోని పలు వినాయక మండపాల వద్ద మంగళవారం అన్నదాన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చక్రీపురం కాలనీలో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, చర్లపల్లిలోని వినాయక మండపం వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రుద్రగోని రామచంద్రంగౌడ్, నర్సింగ్‌గౌడ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, రాఘవేంద్రనగర్‌లో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ నీరు, వరదనీరు కాలనీల్లో నిలిచిపోవడంతో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బీఎస్ బోస్, ఎం.డి.జానీలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిలిచిపోయిన వరదనీరు, మురుగునీటి కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న నేపథ్యంలో సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పలువురు సీపీఐ నాయకులు పాల్గొన్నారు. - నాచారం

ఆకట్టుకుంటున్న హరితవన వినాయకుడు

ఉప్పల్: ఉప్పల్ బీరప్పగడ్డలోని వాటర్ ట్యాంకుల వద్ద హరితవన వినాయక మండపం ఎంతగానో ఆకట్టుకుంటుంది. శ్రీ లక్ష్మీనర్సింహ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ మండపంలో 108 మట్టి వినాయకులతోపాటు 108 మొక్కలను ఏర్పాటు చేశారు. సమాజంలో పర్యావరణం పచ్చదనంపై అవగాహనను పెంపొందించేందుకు వినాయక పూజల్లో సైతం పర్యావరణాన్ని జోడించి వినూత్న తరహాలో మండపం ఏర్పాటు చేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన వినాయకులను చెట్లు ఏర్పాటు చేసిన తొట్లలోనే నిమజ్జనం చేయనున్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన మొక్కలను కావాలనుకునే వారు మండప నిర్వాహకులకు తెలియజేయాలని వారు పేర్కొన్నారు. మంగళవారం జరిగిన ప్రత్యేకపూజల్లో స్థానిక కార్పొరేటర్ గోపు సరస్వతి సదానంద్, మండప నిర్వాహకులు అనూప్‌చారి, శ్రీ గిరి ఆనంద్‌చారి, అరవింద్‌చారి, రాహుల్, నరేష్, సాయి, బండారి రంజిత్, అరుణ్, రామకృష్ణ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న హరితవన వినాయక మండపం

కాప్రా డివిజన్‌లోని ఈశ్వరిపురికాలనీలో హ్యాపీ సెరామిక్ టైల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద మంగళవారం ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్లు స్వర్ణరాజ్, గొల్లూరి అంజయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇక్కడ అన్నదాన కార్యక్రమాన్ని మేయర్ సతీమణి బొంతు శ్రీదేవి ప్రారంభించారు. మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, టీఆర్ఎస్ నాయకులు మహ్మద్ బద్రుద్దీన్, రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు. - కాప్రా

కాప్రా డివిజన్‌లోని జనప్రియ టౌన్‌షిప్ సమీపంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న కల్వర్టును మంగళవారం ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పరిశీలించారు. ఇక్కడి కల్వర్టుపై స్లాబ్ ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి డి.ఇందిరాగౌడ్, హైమావతి, నాగలక్ష్మి, నిర్మల, అమర్‌నాథ్, బాలకృష్ణారెడ్డి, రహీం తదితరులు పాల్గొన్నారు. - కాప్రా

PUBLIC NOTICE

The general public are hereby informed that our client Shriram City Union Finance Limited, Habsiguda Branch, is dealing with financing business in the course of business Sri Dasari Raj Kumar S/o Late Muthyam, Adilabad dist. has approached our client for trade finance and offered to deposit his title deeds in respect of his property.

SCHEDULE OF PROPERTY

All that the Newly constructed RCC Semi Finished House on Plot No.17, in Survey Number 76/14 & 76/15 admeasuring 150 Sq. Yards or 125.4 Sq.Mts With Plinth area of 882 Sq.Feet Situated at Venkata Sai Nagar, Phase-IV, Chengicherla and bounded as under:- **ON NORTH BY:** Plot No.16, **ON SOUTH BY:** Plot No.18, **ON EAST BY:** 25 Feet Wide Road, **ON WEST BY:** Plot No.22 towards security for the loan availed by him if any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication.

Sd/- (M. UDAY KUMAR)
ADVOCATE
Malkajgiri, Hyd.

ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా ఇవ్వదలచుకుంటే సంప్రదించండి
నరేష్ : 99859 08909
ఎం. అరుణ్ : 99854 02127

సాయినాథ్‌పురంలో గణపతి దగ్గర లడ్డూ చోరీ

నేరేడ్‌మెట్ : సాయినాథ్‌పురంలో నవయుగ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద గల లడ్డూను మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తి దొంగిలించాడు. మండపంలో ఇద్దరు నిదురిస్తున్నప్పుడు మండపంలోకి ప్రవేశించిన దొంగ.. విగ్రహం దగ్గర ఉన్న చిన్న లడ్డూను ఎత్తుకుపోయాడు. ఈ అలికిడికి నిద్రలేచిన సిద్ధు అనే వ్యక్తి దొంగను వెంబడించినా ఫలితం దక్కలేదు. సీసీటీవీ పుటేజిలో నిక్కరు ధరించిన ఓ వ్యక్తి లడ్డూను దొంగిలించిన దృశ్యం రికార్డు అయ్యింది. విషయం పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ ఘటనా స్థలాన్ని సందర్శించారు.

వరద, మురుగు నీటితో తీవ్ర ఇబ్బందులు

- కాలనీల్లోకి భారీగా చేరిన వరద, మురుగు నీరు
- తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న స్థానికులు
- భూగర్భ డ్రైనేజీ మూసుకుపోయి సమస్య తీవ్రం
- చర్యలను చేపట్టాలంటున్న ప్రజలు

నాచారం: గత పాలకుల నిర్లక్ష్యం, అధికారుల ముందు చూపులేకపోవడంతో గత రెండు, మూడు రోజులుగా నాచారం డివిజన్ పరిధిలోని ఇందిరానగర్, రాఘవేంద్రనగర్ కాలనీవాసుల అవస్థలు అన్నీ, ఇన్నీ కావు. శనివారం కురిసిన భారీవర్షానికి ఇందిరానగర్‌లో సిల్ట్ చాంబర్ మ్యాన్‌హోల్ ఊడిపోవడంతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మూసుకుపోయి డ్రైనేజీ నీరు, వరదనీరు ముందుకు వెళ్లకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులను పడుతున్నారు. డ్రైనేజీ నీరు మాత్రమే కాకుండా వరదనీరు సైతం భారీగా చేరడంతో ఇందిరానగర్ కాలనీలోని పలుచోట్ల దారులన్నీ జలమయం కావడంతో స్థానిక ప్రజలు రాకపోకలకు తీవ్రమైన ఆటంకం నెలకొంది. దీంతో స్థానికులు బయటకు వెళ్లలేని పరిస్థితి. వరదనీరు, డ్రైనేజీనీటితో సవాసంచేస్తూ జీవనం గడుపుతున్నారు. ఇందిరానగర్, రాఘవేంద్రనగర్ ఫేస్-3లో డ్రైనేజీనీరు, వరద నీరు ఇళ్లలోకి రావడంతో వచ్చే దుర్వాసనను తట్టుకోలేక రాత్రివేళలో చిన్న పిలల్లతో అక్కడి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రెం డురోజులుగా కాలనీల్లో భారీగా నిలిచిపోయిన మురుగునీరు, వరదనీటి కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. ఎన్నో సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నేడు పెరిగిన జనాభా కారణంగా డ్రైనేజీ వ్యవస్థ సరిపోకపోవడం, ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్‌ల సైజు చిన్నదిగా ఉండటంతో అది సరిపోకపోవడంతో ఇందిరానగర్‌లోని సిల్ట్ చాంబర్ మ్యాన్‌హోల్ ఊడిపోవడం, పైప్ లో సిల్ట్ భారీగా చేరిపోవడంతో సమస్య జఠిలంగా మారింది. దీంతో స్థానికుల పరిస్థితి షరా మాములే అయింది. అధికారులు, ప్రజాప్రతినిధులు వర్షాకాలంలో సమస్య తలెత్తిన ప్రతిసారీ సందర్శించి వెళుతున్నారే తప్పా శాశ్వత పరిష్కారానికి ఎందుకు చొరవ చూపడం లేదంటూ పలువురు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గత కొన్నిరోజులుగా ఇంట్లో నుంచి బయటకు కాలుపెట్టలేని పరిస్థితి నెలకొందని, అంతేకాకుండా దైనందిన జీవితానికి తీవ్రమైన ఆటంకంగా మారిందని, రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా ఎలాంటి పనులు చేసుకోలేకపోతున్నామని పలువురు స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇందిరానగర్, రాఘవేంద్రనగర్‌లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని సమస్యను తాత్కాలికంగా పరిష్కరించి వదిలేయకుండా సమస్య పునరావృత్తం కాకుండా శాస్వత పరిష్కారం చేసే దిశగా కృషి చేయాలని అక్కడి స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇందిరానగర్‌లో నీట మునిగిన ఇల్లు, కాలనీల్లో భారీగా చేరిన వరద, మురుగు నీరు

శాశ్వత పరిష్కారం దిశగా కృషి

ఇందిరానగర్, రాఘవేంద్రనగర్‌లో వరదనీరు, మురుగునీటి కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డికి విన్నపించిన నేపథ్యంలో ఆయన జోనల్ కమిషనర్ గంగాధర్‌రెడ్డి, కాప్రా సర్కిల్ డీసీ పంకజలతో కలిసి పరిస్థితిని సమీక్షించాం. డ్రైనేజీ సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేసే దిశగా రూ. రెండు కోట్లు మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు విన్నవించాం. వీలైనంత త్వరగా నిధులను మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. నిధులు మంజూరు కాగానే పనులను ప్రారంభించి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తాం.

\- శాంతి, కార్పొరేటర్

డ్రైనేజీ నీటితో తీవ్ర ఇబ్బందులు

శనివారం కురిసిన భారీ వర్షానికి వరదనీరు కాలనీల్లో నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నాం. అంతేకాకుండా డ్రైనేజీ నీరు సైతం ముందుకు వెళ్లకపోవడంతో నిలిచిపోయిన మురుగునీరు, వరద నీటితో రోజువారీ కార్యక్రమాలకు ఆటంకంగా మా రింది. సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ దిశగా తగిన చర్యలను చేపట్టాలి.

\- మాధురి, స్థానికురాలు

సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలి

అస్తవ్యస్తమైన డ్రైనేజీ, ఎన్నోఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ నేడు సరిపోకపోవడం, సిల్ట్ చాంబర్‌లోని మ్యాన్‌హోల్ మూత ఊడిపోవడంతో భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ మూసుకుపోవడంతో డ్రైనేజీ నీరు, వరదనీరు ముందుకు వెళ్లక నిలిచిపోవడంతో గత కొన్నిరోజులుగా మురుగునీటి, వరద నీటితో సావాసం చేస్తూ జీవనాన్ని గడుపుతూ తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నాం. సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలి.

\- విజయలక్ష్మి,స్థానికురాలు

నాలా పైకప్పు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయండి: ఈఈ

ఉప్పల్ ప్రధాన రహదారిలో ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఉప్పల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉప్పల్ ప్రధాన రహదారిలో నెలకొన్న సమస్యపై ఆంధ్రజ్యోతి దినపత్రికలో 'మళ్లీ భారీ వర్షం పడితే' అనే శీర్షికతో సోమవారం ప్రచురించిన కథనానికి జీహెచ్ఎంసీ, ఉప్పల్ సర్కిల్ అధికారులు స్పందించారు. ఈ మేరకు ఉప్పల్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజయ్య, టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జంగయ్యలు కలిసి మంగళవారం సమస్య తలెత్తిన ప్రాం తాన్ని సందర్శించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉప్పల్ ప్రధాన రహదారిలో డివైడర్‌ను నిర్మించడంతోపాటు రోడ్డు కింద నుంచి ఉన్న పురాతన నాలా మూసుకుపోవడంతోనే వరదనీరు రోడ్డుపై నిలిచి దుకాణాలను ముంచెత్తిందన్న విషయాన్ని వారి పరిశీలనలో తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే నాలా చెత్తాచెదారంతో కూరుకుపోకుండా పైకప్పు వేయాలని, అందుకోసం వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా సంబంధిత ఇంజనీర్లను ఈఈ రాజయ్య ఆదేశించారు. వరదనీరు సాఫీగా వెళ్లేలా రోడ్డు డివైడర్‌కు పైపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో ఎలాంటి వరద నీటిముంపు తలెత్తదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ నరేందర్, ఏఈ తదితరులు పాల్గొన్నారు.

కాప్రా డివిజన్‌లోని వలువర్‌నగర్ చర్చిలో మంగళవారం జరిగిన వేలాంగని మాతోత్సవాలకు మేయర్ బొంతు రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్, టీఆర్ఎస్ నాయకులు మహ్మద్ బద్రుద్దీన్, పులి చేరాలు, గిల్‌బర్ట్, వంజరి ప్రవీణ్, కొండల్‌గౌడ్, పవన్, లల్లూ తదితరులు పాల్గొన్నారు. - కాప్రా

హెచ్‌బీకాలనీ డివిజన్‌లోని కృష్ణానగర్‌లో మంగళవారం కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య పర్యటించారు. ఇక్కడి డ్రైనేజీ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ తిరుమలయ్య, టీఆర్ఎస్ నాయకులు సుశీల్, నాగేష్ యాదవ్, స్థానికులు ఉదయ్ చంద్ర, మల్లారెడ్డి, అనంతచారి, రోహిణి, దీప, ఉమారాణి, బేబి తదితరులు పాల్గొన్నారు. - కాప్రా

'వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేయండి'

ఉప్పల్/కాప్రా: వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గంలో తగిన ఏర్పాట్లు చేయాలని భాగ్యనగర గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రేవెల్లిరాజు మేడ్చల్ జిల్లా జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డిని కలిసి విన్నవించారు. మంగళవారం గణేష్ ఉత్సవ సమితి నాయకులు ఆయనను కలిసి వినాయక నిమజ్జనం రోజు ఊరేగింపుగా వెళ్లే వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి నాయకులు తీగ విఠల్‌రావు, పాండుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రావణ్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డిని కలిసిన భాగ్యనగర్ ఉత్సవ సమితి నాయకులు

కాప్రా చెరువులో కొనసాగుతున్న నిమజ్జనాలు

కాప్రా చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనాలు కొనసాగుతున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి గణనాథులను ఊరేగింపుగా తీసుకువచ్చి ఈ చెరువులో నిమజ్జనం చేస్తున్నారు. పెద్ద విగ్రహాలను క్రేన్‌ల సహాయంతో చెరువులో నిమజ్జనం చేస్తుండగా చిన్న విగ్రహాలను పక్కనే ఉన్న ప్రత్యేక కొలనులో నిమజ్జనం చేస్తున్నారు. మంగళవారం వరకు ఇక్కడ 320 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు సర్కిల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.పి.బాలకృష్ణ తెలిపారు. కాగా చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎస్.పంకజ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

'ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలి'

ఉప్పల్ : ప్రతిభ కబరుస్తున్న క్రీడాకారులను ప్రోత్సహిస్తే క్రీడల్లో చక్కటి విజయాలు సాధిస్తారని ఉప్పల్ కార్పొరేటర్ మేకల అనలారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉప్పల్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జోనల్‌స్థాయి క్రీడాపోటీల ప్రారంభోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ముఖ్యంగా క్రీడల్లో పాల్గొనేవాని ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఉప్పల్ అడ్మిన్‌ఎస్ఐ వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా క్రీడల కార్యదర్శి రామకృష్ణ, పీఈటీలు, 25 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ అనలారెడ్డి తదితరులు

చర్చికాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కారం

ఉప్పల్ డివిజన్ పరిదిలోని రామంతాపూర్ చర్చికాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు సత్వర చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ మేకల అనలారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజయ్య, ఇతర అధికారులతో కలిసి డివిజన్ పరిదిలోని చర్చికాలనీలో పర్యటించారు.

Hello Andhra Jyothi
హలో.. ఆంధ్రజ్యోతి
మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ కింది నెంబర్లలో సంప్రదించండి.
●హిమాయత్‌నగర్- 9985406882
●అఫ్జల్‌గంజ్ -9985499090
●బర్కత్‌పుర- 9391109283
నాంపల్లి - 9885034776

లోకల్ గైడ్

విద్యుత్ సరఫరా నిలిచిపోతే.. ఫిర్యాదు చేయాల్సిన ఫోన్ నెంబర్లు

అఫ్జల్‌గంజ్ : గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని టీఎస్‌ఎస్‌పీడీసీఎల్ బేగంబజార్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఈ క్రింది నెంబర్లకు ఫోన్ చేయాలి..

● కోఠి డీహెచ్‌ఎంఎస్, కుత్బిగూడ, బడిచౌడి, కాచిగూడ క్రాస్‌రోడ్స్, ఈడెన్‌బాగ్, తిలక్‌రోడ్, బొగ్గులకుంట, నయాబజార్ తదితర ప్రాంతాలు సుల్తాన్‌బజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీసర్ పరిధిలోకి వస్తాయిన ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే ఫ్యూజ్ కాల్ ఆఫీసర్ నెంబర్ 94906 19830 నెంబర్‌లో ఫిర్యాదు చేయాలి. అదేవిధంగా ఏడీఈ 9440812948, ఏఈ 94408 12966, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్ నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● ఉస్మాన్‌గంజ్, ముక్తియార్‌గంజ్, అఫ్జల్‌గంజ్, మహబూబ్‌గంజ్, రిసాలాఅబ్దుల్లా, జాంబాగ్, పూలమార్కెట్, ట్రూప్ బజార్, ప్రాంతాలు ట్రూప్ బజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్‌కు వస్తాయి ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 9490619832, ఏడీ ఈ 9440812948, ఏఈ 9440812967, సీబీడీ ఏడీఈ 9440812948 నెంబర్‌లకు ఫిర్యాదు చేయాలి.

● నింబోలిఅడ్డా తక్కిజాలి, చాదర్‌ఘాట్, ఇసామియాబజార్, ఉస్మాన్‌షాహి, అఫ్జల్‌గంజ్, బసేరా హోటల్ తదితర ప్రాంతాల్లో పుత్లిబౌలి ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ 94906 19834, ఏడీఈ 94408 12948, ఏఈ 94408 14321, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు

● అఫ్జల్‌గంజ్ బస్‌స్టాప్, అఫ్జల్‌గంజ్ అపోజిట్ దర్గా, గోల్‌మసీద్, సీనాహోటల్, చగన్‌లాల్ స్వీట్ హౌజ్, బేగంబజార్ లక్ష్మీమాత ఆలయం, కోల్సావాడి, నర్సరీ, ఉస్మానియా ఎస్‌ఎస్ డెంటల్ కళాశాల ప్రాంతాలు ఫీల్‌ఖానా ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్: 9490619836, ఏడీఈ 9440812930, ఏఈ 94408 12968, సీబీడీ ఏడీఈ 9440812948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● జుమ్మెరాత్‌బజార్, ఊంట్‌వాడీ, కోఫియానాకా, బేదర్‌వాడీ, దాల్‌మండీ, బేగంబజార్, ఛత్రి, చాక్నావాడీ, పాన్‌మండీ తదితర ప్రాంతాలు చుడీబజార్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వసాత్యఇ. ఆయా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 94906 19838, ఏడీఈ 9440812930, ఏఈ 94408 12970, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● దారుస్సలాం, గోడెకీఖబర్, ఏక్‌మినార్ మసీదు, మాలకుంట, హిందీనగర్, అఫ్జల్‌సాగర్, టేకీమసీద్, ఫటాఫట్‌గల్లీ తదితర ప్రాంతాలు సీతారాంపేట్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాలలో విద్యుత్ సమస్య తలెత్తితే ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ 94906 19840, ఏడీ ఈ 94408 12930, ఏఈ 94408 12969, సీబీడీ ఏడీఈ 94408 12948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

● మల్లేపల్లి జెట్‌కేఫ్, ఆసిఫ్‌నగర్, కవేలి మసీద్, సేవాదళ్, టప్పాచబుత్రా, కోమటిపురా, మగ్రా, బంగ్లాదేశ్, అజీజ్‌బాగ్, హబీబ్‌నగర్ తదితర ప్రాంతాలు మంగళ్‌హాట్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి.

ఆయా ప్రాంతాలవారు విద్యుత్ సమస్యల గురించి ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ నెంబర్ 9490619842, ఏడీఈ 9440812930, ఏఈ 9440812964, సీబీడీ ఏడీఈ 94408 12948 ఫోన్‌నెంబర్‌లలో పిర్యాదు చేయాలి.

● మొఘల్‌కానాలా, మొగల్‌నగర్, కేడీ కాలనీ, కేడీ బస్తీ, కమేళా ఇండస్ట్రియల్, పోలీస్‌కాలనీ, జోషివాడీ కాంప్లెక్స్, తాళ్లగడ్డ తదితర ప్రాంతాలు కార్వాన్ ఫ్యూజ్‌కాల్ ఆఫీస్ పరిధిలోకి వస్తాయి. ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలపై 9490619844, ఏడీఈ 9440812930, ఏఈ 9440812963, సీబీఈ ఏడీఈ 9440812948 నెంబర్లలో ఫిర్యాదు చేయాలి.

రైల్వే ఫ్లాట్‌ఫాం వద్ద కిందపడి.. మహిళకు గాయాలు

నాంపల్లి: రైల్వేస్టేషన్ ఫ్లాట్ ఫాం వద్ద నడుచుకుంటూ వెళుతున్న ఓ మహిళా ప్రమాదవశాత్తు కింద పడిపోయి గాయాలకు గురైంది. వెంటనే ప్రయాణికులు గమనించి 108ను రప్పించి అందులో ఉస్మానియా ఆస్పత్రికి పంపించారు.

ఈ సంఘటన నాంపల్లి రైల్వేస్టేషన్ పరిధిలోని ఖైరతాబాద్ రైల్వేస్టేషన్‌లో ఫ్లాట్‌ఫారం వద్ద సోమవారం జరిగింది. గుర్తుతెలియని (40) మహిళ ఫ్లాట్‌ఫారం నుంచి కిందికి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడింది. ఈ ప్రమాదంలో గాయాలకు గురైన ఆమెను అక్కడున్న ప్రయాణికులు వెంటనే 108 అంబులెన్స్‌లో వైద్యచికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు కేసును నమోదుచేసుకుని దర్యాప్తు సాగిస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఆరోగ్యశాఖలో కీలకం..ఐపీఎం

- నారాయణగూడ కేంద్రంలో ఆహార, తాగునీటి కల్తీ నిర్ధారణ పరీక్షలు
- యాంటీ రేబిస్, విదేశాలకు వెళ్లే వారికీ వ్యాక్సినేషన్ ఇక్కడే
- అందుబాటులో బ్లడ్ బ్యాంక్, ఆరోగ్య పరీక్షలు
- నాచారంలో ప్రధాన కార్యాలయం

నారాయణగూడలోని ఐపీఎం ప్రధాన కార్యాలయం

హిమాయత్‌నగర్: ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రీవెంటీవ్ మెడిసిన్(ఐపీఎం) ఆరోగ్య శాఖలో కీలకమైన విభాగం. మంచినీరు, ఆహార దినుసులు, ద్రవ, ఘన పదార్థాలలో కల్తీని నిర్ధారించే పరీక్షలు ఇందులోనే నిర్వహిస్తారు. నారాయణగూడ వైఎంసీఏ సర్కిల్ నుంచి కాచిగూడకు వెళ్లే ప్రధాన రహదారిలో ఎడమవైపు ఐపీఎం ప్రధాన కార్యాలయం ఉంది. డైరెక్టర్, డిప్యూటీ డైరెక్టర్ సహా ప్రధాన పాలనాధికారులు, పరీక్ష కేంద్రాల నిర్వహణాధికారులు కూడా ఇక్కడే ఉంటారు.

ఐపీఎంలో మరో రెండు ప్రధాన విభాగాలు కూడా ఉన్నాయి. కుక్కలు కరిస్తే వాటికి యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేసే కేంద్రం కూడా ఇక్కడే ఉంది. బ్లడ్‌బ్యాంక్ కూడా మరో ప్రధాన విభాగం. ప్రభుత్వ దవాఖానాలు, అవసరాన్ని బట్టి ప్రైవేట్ ఆస్పత్రులకు చెందిన రోగులు కూడా ఇక్కడ బ్లడ్ కొనుగోలు చేయవచ్చు. ఇక విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ఇక్కడే వ్యాక్సిన్ వేస్తారు. ఐపీఎం ప్రధాన పరీక్షా కేంద్రం నాచారంలో ఉంది. పెద్దమొత్తంలో నిర్ధారణ పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నప్పుడు వాటిని నాచారం కేంద్రానికి పంపిస్తారు.

నారాయణగూడలో..

మంచినీటి పరీక్షల కేంద్రం: మనం తాగే మంచినీరు నిజంగా మంచిదేనా, అందులో ఏమైనా ప్రమాదకరమైన కారకాలు మిలితమై ఉన్నాయా అని సంశయం వస్తే ఇక్కడ నిర్ధారించుకోవచ్చు. షాంపిల్స్‌ను తీసుకువచ్చి ఇక్కడ పరీక్షా కేంద్రంలో అందచేస్తే పదిహేనురోజుల తర్వాత వారు నిర్ధారణ నివేదికను మనకు అందిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా తాగునీటి నాణ్యత, స్వచ్ఛత నిర్ధారణ పరీక్షలు ఇక్కడే నిర్వహిస్తారు.

అంతర్జాతీయ వాక్సినేషన్: విదేశాలకు వెళ్లాలనుకునేవారి శరీర సామర్థ్యం, ఆరోగ్య పరమైన సమర్థత, ఇతర దేశాలలో వాతావరణాన్ని తట్టుకునే శక్తి(ఇమ్యూనిటీ పవర్) ఉందా? లేదా? అనే విషయాన్ని వ్యాక్సిని ద్వారా ఇక్కడ నిర్ధారిస్తారు. విదేశాలకు తొలిసారి వెళ్లాలనుకునేవారు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాల్సిందే. వ్యాక్సినేషన్ లేకుండా అనుమతి లభించదు. డిఫ్తీరియా, హైపటైటిస్-బి, ఓపీవీ, హెచ్‌ఏవీ, యెల్లో ఫీవర్, ఇతర వ్యాదులకు సంబంధించిన వ్యాక్సిన్‌ను కూడా వెళుతున్న దేశాన్ని బట్టి నిర్ధారించి వేస్తారు. ఈ వ్యాక్సినేషన్ కోసం ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.

కుక్కల దవాఖానా : కుక్క కరిస్తే 72గంటల్లోగా యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేయించుకోవాలి. ఇక్కడ ప్రతీ రోజు ఉదయం తొమ్మిది గంటలనుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు యాంటీరేబీస్ వ్యాక్సిన్ వేస్తారు. ఐపీఎం కార్యాలయం అంటే తెలియనివారు కూడా కుక్కల దవాఖానా అంటే మాత్రం సులువుగా గుర్తుపట్టేలా ఈ ఆసుపత్రి ప్రసిద్ధి పొందింది.

రక్తనిధి కేంద్రం

ఐపీఎం ప్రాంగణంలోనే రక్తనిధి సేవల కేంద్రం ఉంది. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొందే రోగులకు రక్తం అవసరమైన పక్షంలో ఇక్కడ ఉన్న రక్తనిధి నుంచి డాక్టర్ల సూచనపై అందచేస్తారు. ప్రైవేట్ రక్త నిధులతో పోలిస్తే తక్కువ ధరలో ఇక్కడ రక్తం లభ్యమవుతుంది.

డయాగ్నోస్టిక్ సెంటర్

వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఇతరత్రా డాక్టర్లు సూచించే పరీక్షలను ఇక్కడ అతితక్కువ ధరలో నిర్వహిస్తారు. అత్యాధునిక పరికరాలతో కూడిన డయాగ్నాస్టిక్ సెంటర్ ఇక్కడ ఉంది.

● మంచినీరు, కల్తీ నిర్ధారణ కేంద్రాల వివరాల కోసం, ఇతర సేవల వివరాల కోసం ఫోన్ నెంబర్ -040-27557700

● బ్లడ్ బ్యాంక్ వివరాల కోసం 040-27557733 నెంబర్లలో సంప్రదించవచ్చు

● ఇంటర్నేషనల్ వ్యాక్సినేషన్ కోసం 040-27557728 నెంబర్లలో సంప్రదించవచ్చు?

విమోచన దినాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి: బీజేపీ

కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న శ్రీనివాస్, భజరంగ్‌శర్మ, నాగేశ్వరరావు తదితరులు

అఫ్జల్‌గంజ్: తెలంగాణ విమోచన దినాన్ని సెప్టెంబర్ 17న ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకుల బృందం మంగళవారం ర్యాలీగా తరలివెళ్లి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ యోగితారానాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని అధికారంలోకి రాకముందు కేసీఆర్ ప్రకటించారని, అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బేగంబజార్ కార్పొరేటర్ జి. శంకర్ యాదవ్, పార్టీ గ్రేటర్ హైదరాబాద్ నగర కార్యదర్శి పాండు యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠం, నగర ఉపాధ్యక్షుడు గోవింద్‌రాఠి, నియోజకవర్గం మాజీ కన్వీనర్ శ్రీరామ్ వ్యాస్, రమేష్‌లాల్ యాదవ్, దానం హరి, నారాయణ్ సార్థా, రాజన్ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి: ముఖేష్‌సింగ్

డీసీ సేవానాయక్‌కు వినతిపత్రాన్ని ఇస్తున్న ముఖేష్ సింగ్

అఫ్జల్‌గంజ్: గోషామహల్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ ముఖేష్‌సింగ్ ఆదేశించారు. జీహెచ్‌ఎంసీ డిప్యూటీ కమిషనర్ సేవానాయక్, ఏఈలు బార్గవి, మహేష్, వెంకటేష్, ఎఎంహెచ్‌ఓలు వెంకటరమణలతో కలిసి డివిజన్‌లో నెలకొన్న సమస్యలపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముఖేష్‌సింగ్ మాట్లాడుతూ ప్రస్తుతం వరుసగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్లు అధ్వాన్నంగా మారాయన్నారు. రాత్రి సమయాల్లో వెలుగని విద్యుత్ దీపాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి డివిజన్‌లో ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో వాటిని గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వార్డు కమిటీ సభ్యులు సుమలత, నాగభూషణం, లలిత, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.